



Scanned with CamScanner




# రాష్ట్రపతి, ప్రధానులతో నా విదేశీ పర్యటనలు




నాలుగు దశాబ్దాలుగా స్వాతి సంపాదకునిగా 'తెలుగు మేగజైన్ మొఘల్'గా **శ్రీ వేమూరి బలరామ్** సాధించిన విజయపరంపరలోని ఓ భాగం ఆయన రచించిన **రాష్ట్రపతి, ప్రధానులతో నా విదేశీ పర్యటనలు** నలభై ఆరు లక్షలమంది పాఠక దేవుళ్ళకు అక్షర లక్షల విలువైన సమాచారాన్ని అందిస్తూ ప్రపంచదేశాల మధ్య వారధిగా స్వాతి సచిత్ర మాసపత్రిక, స్వాతి సపరివార పత్రిక సారథిగా స్వాతిఖ్యాతిని, తెలుగువారి కీర్తిని, తెలుగు పత్రికల ప్రతిభను ఖండాంతరాలలో చాటిన సంపాదక మేధావి.

ఉజ్బెకిస్తాన్, కజికిస్తాన్, రష్యా, స్విట్జర్లాండ్,జర్మనీ, ఈజిప్ట్, పోర్చుగల్, కొలంబియా, అమెరికా, ఇటలీ,వాటికన్ సిటీ,పెరూ, బ్రెజిల్, పాకిస్తాన్, మలేషియా,సైప్రస్, డెన్మార్క్,బ్రిటన్, నైజీరియా, టాంజానియా, దక్షిణాఫ్రికాలను రాష్ట్రపతులు శ్రీ కె.ఆర్.నారాయణన్, శ్రీ ఎ.పి.జె. అబ్దుల్ కలాం- ప్రధానులు శ్రీయుతులు పి.వి.నరసింహారావు, హెచ్.డి. దేవెగౌడ, అటల్ బిహారీ వాజ్‌పేయిలతో పర్యటించి చారిత్రాత్మక సదస్సులలో పాల్గొని ఆ యా దేశాలగురించిన ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల గురించి విపులీకరించిన సమగ్ర విశ్లేషణం.

**రాష్ట్రపతి, ప్రధానులతో నా విదేశీ పర్యటనలు శ్రీ వేమూరి బలరామ్**

**ఈ పుస్తకం మీ హస్తభూషణమైతే ప్రపంచాన్ని చుట్టినట్టే**

స్వాతి పబ్లికేషన్స్, అనిల్ బిల్డింగ్స్, సూర్యారావుపేట, పోస్ట్ బాక్స్ 339, విజయవాడ 520 002

**అన్ని ప్రముఖ బుక్ షాపులలో లభించును ❀ విడి ప్రతి వెల :₹ 99/-**

Scanned with CamScanner

ESTABLISHED 1984 | సంపుటి 37 | 9.4.2021 | సంచిక 40 | అనిల్ బిల్డింగ్స్ | సూర్యారావుపేట | పోస్ట్ బాక్స్ 339 | విజయవాడ 520 002

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి ©

సపరివార పత్రిక



FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

# అనుభవం ముఖ్యం

ఓ యువకుడికి పెళ్ళీడు వచ్చిందని అతని తల్లిదండ్రులు వివాహంచేశారు. భార్య కాపురానికివచ్చింది. కానీ ఆమెకు వంటచేయడం చేతకాదు. రోజూ హోటల్‌నుండి క్యారియర్ తెప్పించుకోవడం కష్టమైన పని. బోలెడుఖర్చు.అందుకని వంటచేయడానికి నిశ్చయించుకున్నారు ఆ దంపతులు.

ఆ ఊరులోని పుస్తకాల కొట్టుకు వెళ్ళి 'పాకశాస్త్రం' అనే పుస్తకం తెచ్చుకుని క్షుణ్ణంగా చదివారు. ఇక ఆ పుస్తకంలో విషయాలను ఆచరణలో పెట్టడానికి పూనుకొని మొదట అన్నంవండాలని నిశ్చయించుకున్నారు. వారిద్దరూ పుస్తకాన్ని తెరిచి దానిలో అన్నం వండేందుకు చేయవలసిన పనులన్నీ యథావిధిగా నిర్వహించారు. పొయ్యిని అలికారు.

పాత్రను తోమి దానిపై పెట్టారు. కొలత ప్రకారం నీరు పోశారు. బియ్యంకడిగి ఆ నీటిలో వేశారు. కానీ అరగంట ఆగినా బియ్యం ఉడకలేదు. కారణం ఏమిటని ఆలోచిస్తే పొయ్యికింద నిప్పుపెట్టమని ఆ పుస్తకంలో చెప్పనందువల్ల వాళ్ళు ఊరికినే కూర్చుండి కాలక్షేపంచేశారు. పుస్తకంలో చెప్పినట్లే చేశారు కాబట్టి వారివంటకం తయారుకాలేదు. వంట పని అనుభవం వున్నవారి దగ్గర నేర్చుకున్నట్లయితే వారికి అన్ని విషయాలు క్షుణ్ణంగా తెలిసివుండేవి.

గుణపాఠం: పుస్తకాలద్వారా విద్య నేర్చుకోవడం మంచిదే కాని,అనుభవం గడించిన వానివద్ద విద్య గడించడం మరీ మంచిది.

ఆధ్యాత్మిక విద్య ఎక్కువగా అనుభవానికి సంబంధించినదగుటవల్ల తత్వం బంధమయిన గ్రంథాలు చదివినప్పటికిని, అనుభూతి పొందిన సద్గురువు వద్ద దానిని నేర్చుకుంటే అన్ని విషయాలు చక్కగా బోధపడతాయి. సంశయాలన్నీ తొలగిపోతాయి. లక్ష్య ప్రాప్తివల్ల పరమశాంతి చేకూరుతుంది.

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి

## పాఠక దేవుళ్ళకు నమస్కారం





మేనేజింగ్ ఎడిటర్
**మణిచందన**

ఎడిటర్
**వేమూరి బలరామ్**

అసోసియేట్ ఎడిటర్స్ : సత్యాచౌదరి * నిత్యాచౌదరి

## సీరియల్స్

| | | |
|---|---|---|
| నీ కనులలో నేను... | గొర్లి శ్రీనివాసరావు | 24 |
| ఎంతెంత దూరం | పుట్టగంటి గోపీకృష్ణ | 38 |
| గాడ్‌గిఫ్ట్ | సూర్యదేవర రామ్‌మోహనరావు | 52 |
| టార్గెట్... షాడో | మధుబాబు | 64 |

## కథలు

| | | |
|---|---|---|
| అనంగ యజ్ఞం | డా॥ శైలకుమార్ | 14 |
| ఒక చిన్న కాంప్లిమెంట్ | పుట్టగంటి గోపీకృష్ణ | 32 |
| ప్రియురాలికోసం కట్టిన అద్దాల మేడ | వంశీ | 46 |
| బెంగాలీ కోడలు (బహుమతి కథ) | సింహప్రసాద్ | 58 |

## స్పెషల్ ఫీచర్స్

| | |
|---|---|
| 'ఉచిత' రాజకీయాలు | 10 |
| జస్టిస్ ఎన్.వి.రమణ | 12 |
| World Health Day | 17 |
| మళ్ళిన వయసులో మజా | 20 |
| కుక్కలకు భయపడే పిల్లలు | 44 |
| కుకింగ్ మెథడ్స్ | 50 |
| ఈ వికాసం ఎంతో ఆనందదాయకం | 62 |

ముఖచిత్రం రెజీనా


## శీర్షికలు

ఒక చిన్నమాట 7 వరఫలం 10 అంతా రాజకీయమే 11 నేనెవరో తెలుసా! 22 అనిల్ 23 సత్యాన్వేషణ 29 ఎయిర్‌పోర్ట్ 30 పర్సనల్ ఎజెండా 31 ఫర్ U 35 సెక్స్ & సైకాలజీ 36 చందమామ రావే 43 గురవాయణం 57 కదిలే బొమ్మల కబుర్లు 70 చివరిరోజుల్లో... 73 ఈ శీర్షిక మీదే 74

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com

విడిప్రతి ₹30  12 నెలలకు ₹1590
విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిల్) ₹7260 (102 డాలర్లు)

Scanned with CamScanner



# ఏకపీఠంపై శ్రీ బాలపార్వతీ సమేత శ్రీ జలధీశ్వరస్వామి
# ఘంటసాల 521 133 కృష్ణాజిల్లా A.P.

జలం జీవులకు ప్రాణాధారం. దేహాన్ని పరిశుద్ధం చేసేదీ, ఆరోగ్యాన్నిచ్చేదీ, ఆయుష్షును పెంచేదీ జలమే. జలంనుంచి జనించి జలధీశ్వరునిగా భక్తులచే పూజలందుకుంటున్న కృష్ణా జిల్లా ఘంటసాలలోని శ్రీ బాలపార్వతీ సమేత శ్రీ జలధీశ్వర స్వామిని దర్శించండి. ఆరోగ్యవంతులుకండి.

జయ జయశ్రీ జలధీశ్వరస్వామివారికి జలమంటే ఇష్టం. కాసిన్ని నీళ్ళతో ఆయన్ని అభిషేకిస్తే చాలు, తృప్తిపడి కరుణతో మన శరీరంలో వున్న వ్యాధులన్నింటినీ ఆయన కడిగేస్తాడు. భక్తులు అభిషేకించిన నీరే తీర్థమై, ఆ తీర్థమే మహౌషధమై, సర్వరోగాలను హరించివేస్తుంది.ఆరోగ్యవంతుల్ని చేస్తుంది.

ఈ స్వామి ఆరోగ్యప్రదాత. శ్రీ జలధీశ్వరస్వామికి మూడు ప్రదక్షిణలు చేసి అభిషేక తీర్థాన్ని సేవిస్తే, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. ఎందరో భక్తులకు అనుభవైకవేద్యమది. ఏక పీఠంపై వెలసిన శ్రీ బాలపార్వతీ సమేత శ్రీ జలధీశ్వర స్వామి విశిష్టత ఇది.

సతీసమేతంగా కొలువైన నవగ్రహ మండపం ఇక్కడి ప్రత్యేకత. ఒకే ఆవరణలో తన కుమారులైన విఘ్నేశ్వర సుబ్రహ్మణ్యేశ్వరులతో శ్రీ బాలపార్వతీ సమేత శ్రీ జలధీశ్వరస్వామి దర్శనభాగ్యం, భక్తుల పాలిటి మహద్భాగ్యం.

ఇక్కడి సుబ్రహ్మణ్యస్వామికి సుబ్రహ్మణ్యషష్ఠినాడు విశేషమైన పూజలు జరుగుతాయి. గ్రహానుగ్రహంకోసం, గ్రహదోషాలను పోగొట్టుకోదలచినవారు ఈ సతీసమేత నవగ్రహాలను వ్యక్తిగతంగా ఆరాధిస్తే, అత్యంత త్వరగా తమ సమస్యలన్నింటినుండి బయటపడతారు.

బస్సు మార్గం : విజయవాడ నుంచి ఘంటసాలకు (ఉయ్యూరు, కూచిపూడిల మీదుగా) దూరం 40 మైళ్ళు.
మోపిదేవి నుంచి ఘంటసాలకు - 8 మైళ్ళు, కూచిపూడి నుంచి ఘంటసాలకు - 8 మైళ్ళు.

సమగ్ర సమాచారంకోసం సెల్ : 99494 92410 E-mail : jaladheeswara@gmail.com

## ఆరోగ్యప్రదాతా! జలధీశ్వరా! పాహిమాం రక్షమాం!

Scanned with CamScanner

వచ్చేవారం స్పెషల్
ఉగాది సంచిక



సాక్షి

**26.3.2021**

**జి**న్నూరు శ్రీ నాన్నగారి ఉవాచ ననుసరించి 'దయ', 'వివేకం' రెంటినీ అలవాటుచేసుకోవాలని,మనసు విజృంభణ ఆపుచేసుకుంటే వ్యక్తి విజృంభణ ఆగిపోయి మనస్సు ఆత్మాకారంచెందుతుందని అవగతమయింది. సమ్మర్ సూట్స్ భామలు 'హాట్'గా అదరగొట్టారు. 'విశ్వమోహనం' పాలమారి న జ్ఞాపకాల్లో 'వంశీ'గారి (స)హృదయం చవిచూడగలిగాం.

'అంతా మనసే' కథాకర్తకు అభినందనలు. 'చివరిరోజుల్లో' వాన్‌గోహ్.. ఆర్ట్ మన్ననలకు నోచుకోకపోయినా తదనంతరం ఆయనకు సజీవతకు సత్కారం లభ్యమైనట్టైంది.

*ఎన్నెస్.సి.బోస్ విశాఖపట్టణం*

**మ**నలోని లోపాలే, పాపాలే మనకు చిక్కులను తీసుకునివస్తున్నాయి అనే విషయాన్ని సంపాదకీయము 'ఏది నిజం?'లో గుర్తించాం. 'కొత్తిమీర', 'శ్వాస సమస్య పరిష్కార ముద్రలు' ఫీచర్‌లలో ఆరోగ్యానికి మేలుచేసే విషయాలను చదివి తెలుసుకున్నాము.

ప్రతి వారం మా మైండ్‌సెల్లకు ఆలోచనవైపుకు పరుగులు పెట్టిస్తోంది 'నేనెవరో తెలుసా!'. వంశీగారి 'విశ్వమోహనం'లో కళాతపస్వి విశ్వనాథ్ గారి గురించి ఎంతో తెలిపింది.

*గొలుగూరి వెంకటరెడ్డి అనపర్తి*

**ఎ**వరైనా మనల్ని వారి ఇష్టంవచ్చినట్లు ఆడితే మనం వాటిని పట్టించుకుంటేనే మనకు బాధ కలుగుతుంది అనే మాటలు 'నిందాస్తుతులు'లో తెలుసుకునే అవకాశం కలిగింది.

యువతులకు సరికొత్త మోడల్స్‌ని పరిచయం చేసింది 'సమ్మర్‌సూట్స్' 'యవ్వనానికి ఇవే కావాలి' ద్వారా యువతులకు మంచి విషయాలను తెలియజేసింది. ఎక్కువ నీటిని సేవించాలని 'జలదినోత్సవం'లో తెల్సుకున్నాం. 'పతిదేవుడు' కథ బాగుంది.

*తేనేటి రమ్యదీప్తి సత్తెనపల్లి*

**జ**నులయొక్క పొగడ్తలకు దూషణములకు ప్రభావితుడుకాక నిత్య వ్యవహారమందు బహు మెలకువతో నుండమని చక్కని సలహా ఇచ్చారు శ్రీ స్వాములవారు.

'ఒక చిన్నమాట'లో నిరాశగురించి వివరణ దానిని ఎదుర్కొనే విధానాన్ని చక్కగా వివరించారు. 'గురువాయణం'లో లిటిల్ సోల్జర్స్ సినిమాగురించి వివరిస్తూ పాత రోజులు జ్ఞాపకం చేశారు. 'అనిల్'లో పిల్లలు పాటించవలసిన నియమాలు అలరించాయి.

*ఉమ దండేటి తాడేపల్లిగూడెం*

# ఇది మంచి సమయం



**1.4.2021 నుండి 7.4.2021 వరకు శ్రీ శార్వరి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, ఫాల్గునమాసం, కృష్ణపక్షం**

**1.4.2021 గురువారం**
**తిథి:** ఫాల్గున బహుళ చవితి ప. 11.00 వరకు
**నక్షత్రం:** విశాఖ ఉ. 7.22 వరకు. అనూరాధ తె. 5.19 వరకు
**వర్జ్యం:** ప. 11.02-12.30 వరకు
**దుర్ముహూర్తం:** ప. 10.04-10.53 వరకు. మ. 2.58-3.47 వరకు
**రాహుకాలం:** మ. 1.39-3.11 వరకు
**మంచి సమయం:** సా. 4.00 నుండి 5.50 వరకు
**సూర్యోదయం:** 5.59కి
**సూర్యాస్తమయం:** 6.14కి

**2.4.2021 శుక్రవారం**
**తిథి:** పంచమి ప. 8.16 వరకు
**నక్షత్రం:** జ్యేష్ఠ రా. 3.44 వరకు
**వర్జ్యం:** ప. 10.32-12.02 వరకు
**దుర్ముహూర్తం :** ప. 8.25-9.14 వరకు. మ.12.31-1.20 వరకు
**రాహుకాలం:** ప. 10.34-12.06 వరకు
**మంచి సమయం:** లేదు
**సూర్యోదయం:** 5.58కి
**సూర్యాస్తమయం:** 6.14కి

**3.4.2021 శనివారం**
**తిథి:** షష్ఠి ఉ. 5.59 వరకు. తదుపరి సప్తమి తె. 4.13 వరకు
**నక్షత్రం:** మూల రా. 2.38 వరకు
**వర్జ్యం:** ప. 11.22-12.54 వరకు
**దుర్ముహూర్తం:** ఉ. 5.58-7.36 వరకు
**రాహుకాలం:** ప. 9.02-10.34 వరకు
**మంచి సమయం:** సా. 4.00 నుండి 5.50 వరకు
**సూర్యోదయం:** 5.58కి
**సూర్యాస్తమయం:** 6.15కి

**4.4.2021 ఆదివారం**
**తిథి:** అష్టమి రా. 3.00 వరకు
**నక్షత్రం:** పూర్వాషాఢ రా. 2.06 వరకు
**వర్జ్యం:** మ. 12.01-1.35 వరకు
**దుర్ముహూర్తం:** సా.4.36-5.25 వరకు
**రాహుకాలం:** సా. 4.43-6.15 వరకు
**మంచి సమయం:** లేదు
**సూర్యోదయం:** 5.57కి
**సూర్యాస్తమయం:** 6.15కి

**5.4.2021 సోమవారం**
**తిథి:** నవమి రా. 2.19 వరకు
**నక్షత్రం:** ఉత్తరాషాఢ రా. 2.05 వరకు
**వర్జ్యం:** ప. 10.05-11.41 వరకు
**దుర్ముహూర్తం :** మ. 12.30-1.19 వరకు. మ. 2.58-3.47 వరకు
**రాహుకాలం:** ఉ. 7.28-9.01 వరకు
**మంచి సమయం :** ఉ. 4.50-5.30 వరకు. సా. 5.00-5.55 వరకు
**సూర్యోదయం:** 5.57కి
**సూర్యాస్తమయం:** 6.15కి

**6.4.2021 మంగళవారం**
**తిథి:** దశమి రా. 2.10 వరకు
**నక్షత్రం:** శ్రవణం రా. 2.35 వరకు
**వర్జ్యం:** ఉ. 6.09-7.47 వరకు
**దుర్ముహూర్తం:** ప. 8.23-9.12 వరకు. రా. 10.55 నుండి 11.44 వరకు
**రాహుకాలం:** మ. 3.10 నుండి 4.43 వరకు
**మంచి సమయం:** లేదు
**సూర్యోదయం:** 5.55కి
**సూర్యాస్తమయం:** 6.15కి

**7.4.2021 బుధవారం**
**తిథి :** ఏకాదశి రా. 2.29 వరకు
**నక్షత్రం:** ధనిష్ఠ రా. 3.33 వరకు
**వర్జ్యం:** ఉ. 6.44-8.24 వరకు
**దుర్ముహూర్తం:** ప. 11.40 నుండి 12.29 వరకు
**రాహుకాలం:** మ. 12.05 నుండి 1.38 వరకు
**మంచి సమయం:** సా. 4.50 నుండి 6.00 వరకు
**సూర్యోదయం:** 5.54కి
**సూర్యాస్తమయం:** 6.15కి

* మీరు అసలు దేనినీ లెక్కచేయరు.



Scanned with CamScanner


# ఒక చిన్నమాట



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

ఒక యోగి చెట్టుకింద మౌనంగా ధ్యానంలో ఉండటం గమనించిన రాజుకు అతని పట్ల శ్రద్ధ పెరిగింది. తన కుతూహలాన్ని దాచుకోలేక తన గుర్రాన్ని ఆపి "యోగివర్యా, క్షమించండి మీ ధ్యానానికి భంగం కలిగిస్తున్నాను" అన్నాడు.

యోగి కళ్ళు తెరిచి "రాజా మీరు క్షమాపణ కోరనవసరంలేదు. నేను ధ్యానం చేయటంలేదు. నేనే ధ్యానాన్ని. దాన్నెవరూ భంగం చేయలేరు. మీరడగదలచినది అడగండి" అన్నాడు.



"మిమ్మల్ని రాజభవనానికి తీసుకెళ్ళాలని ఉంది. మిమ్మల్ని శ్రద్ధగా చూసుకుంటాను. ఈ చెట్టుక్రింద మీరుండనవసరంలేదు. బుద్ధునిలా మీరు మౌనంగా ఉండటం చూసి నేను ముగ్ధుడినయ్యాను. మిమ్మల్ని రాజభవనానికి ఆహ్వానిస్తున్నాను" అని రాజు జవాబిచ్చాడు.

పైకి అలా మాట్లాడాడు గాని రాజు మనస్సులో "ఈ యోగి నా ఆహ్వానాన్ని తిరస్కరిస్తే బాగుండును, లేకపోతే భోగభాగ్యాలమీద ఇతనికి ఇంకా మక్కువ ఉందని తోస్తుంది..." అనుకున్నాడు.

యోగి వెంటనే నిల్చుని "నేను వస్తున్నాను" అన్నాడు.

రాజు మనసులో "ఇతనేమంత గొప్ప యోగికాదు" అనుకున్నాడు. యోగి అంతా గమనిస్తున్నాడు కాని ఏమీ మాట్లాడలేదు. రాజు యోగిని రాజభవనానికి తీసుకువెళ్ళి సకల మర్యాదలు చేశాడు. ఆయనకు కావలసినవన్నీ సమకూర్చాడు. సేవలకు పరిచారికలను నియమించాడు. ప్రతి ఏర్పాటుతో రాజుకు యోగిపట్ల చులకనభావం పెంపొందింది.

యోగి తనను కావాలనే మోసగించాడనిపించింది. అతికష్టంమీద ఆరునెల్లపాటు ఆ యోగిని రాజు సహించాడు.ఒక ఉదయంఇద్దరూ తోటలో విహరిస్తున్నప్పుడు "మిమ్మల్ని ఒక ప్రశ్న అడగాలని ఉంది. దీనిమూలంగా సరైన నిద్రకూడా పట్టటంలేదు" అన్నాడు రాజు.

"ఏ ప్రశ్నైనా అడగండి" అన్నాడు యోగి.

"మీకూ, నాకూ తేడా ఏమిటి? ఇద్దరం రాజభోగాల మధ్య జీవిస్తున్నాము కదా!"

"ఈ ప్రశ్న ఏదో ఒకరోజు వస్తుందని నాకు తెల్సు. ఎప్పుడో అడగవలసిన ప్రశ్న. ఇన్నాళ్ళు జాప్యమెందుకు చేశారు? మీ ప్రశ్నకు జవాబిస్తానుకాని మీ రాజ్యపు సరిహద్దులు దాటాలి..." అన్నాడు యోగి.

ఇద్దరూ సరిహద్దులు దాటారు. నదిని దాటారు.

ఆవల ఒడ్డున నిల్చున్న యోగి "నేను ముందుకు వెళుతున్నాను. నాతో పాటు వస్తారా?" అని అడిగాడు.

దానికి జవాబుగా రాజు అన్నాడు- 'నేను ఎలా వస్తాను? రాజనగరు ఉంది. రాజ్యముంది. భార్య, పిల్లలు ఉన్నారు. నేను పరిష్కరించవలసిన సమస్యలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ వదిలి మీతో నేను ఎలా రాగలను?"

అప్పుడు యోగి అన్నాడు- "తేడా తెలిసిందా? నేను వెళుతున్నాను. రాజభవనం లేదు. భార్య లేదు. సమస్యలు లేవు. ఆ చెట్టుకింద ఉన్నంత ఆనందంగానే రాజభవనంలోనూ ఉన్నాను. అడవిలో ఉన్నా, రాచనగరులో ఉన్నా నా ఎరుక ఒకలాగే ఉంటుంది"

"నన్ను క్షమించండి. రాజభవనానికి రండి" అని రాజు ప్రార్థించాడు.

'నేను వచ్చినా మళ్ళీ అదే ప్రశ్న మిమ్మల్ని బాధిస్తుంది. నాకూ, అతనికి తేడా ఏమిటి అని అనుకుంటారు" అని యోగి తన దారిన తాను వెళ్ళాడు.

జ్ఞానోదయం కలిగిన వ్యక్తి సుఖదుఃఖాలకు ఒకే విధంగా స్పందిస్తాడు. అన్నీ సమానంగానే ఉంటాయి. కొన్ని సూత్రాలు పాటిస్తే జీవితంలో మరింత ఆనందాన్ని పొందగలుగుతారు.

మీ విషయంలోగాని, ఇతరుల విషయంలోగాని నిర్ణయాత్మకంగా ఉండకండి. నిర్ణయించటంలో మన భావాలే ప్రతిఫలిస్తాయి. మనకు ఆవల ఏదీ లేదు. అందరినీ క్షమించాలని గుర్తుంచుకోండి... అహంభావాన్ని తొలగించుకోవాలి. ఆనందం లేకుండా ఉన్నతస్థాయి చేరుకోలేరు.

'నేను' అనే భావానికి, ఆనందానికి పొసగదు. అహాన్ని అధిగమించవలసే ఉంటుంది. బేషరతుగా ప్రేమించటంలోని ఆనందాన్ని ఆస్వాదించండి. మీపట్ల ఇరుగుపొరుగువారి పట్ల దయతో వ్యవహరించండి... ఎరుకతో ప్రేమించండి.

మీపట్ల మీకెంత గౌరవం, ప్రేమ ఉంటే ఇతరులు మిమ్మల్ని అంతగానే గౌరవిస్తారు, ప్రేమిస్తారు. పరిపూర్ణంగా ఉండటానికి పాటుపడాలి. నిన్నటి పరిపూర్ణత నేటి పరిపూర్ణతకు దోహదం చేస్తుంది.

భవిష్యత్తు కూడా పరిపూర్ణంగా ఉంటుందనే నమ్మకం కల్గుతుంది. పరిపూర్ణతను ఆహ్వానించండి.

మీ లక్ష్యమేమిటో కనుక్కోండి. భవిష్యత్తును పరిపూర్ణంగా, ఆనందప్రదంగా ఊహించుకోండి.

మిమ్మల్ని మీరు శరీరంలో ఉన్న దేవుడిగా గ్రహిస్తే ద్వంద్వ భావం పోతుంది. ఏదో పోగొట్టుకున్నభావం వచ్చినప్పుడే ఒంటరిగా, క్రుంగుబాటుకు లోనవుతారు. దేనినుండీ మీరు విడిగా లేరు అనే భావమున్నప్పుడు ఏదీ మిమ్మల్ని విడిచిపోతుందనిపించదు.

జ్ఞానోదయం పొందిన వ్యక్తి గుణాలు ఎలా ఉంటాయి? అతనెల్లప్పుడూ అన్ని సమస్యలకూ పరిష్కారముంటుందనే ఆశావాదిగా ఉంటాడు. అతనికి భయముండదు. ప్రశాంతంగా ఉంటాడు. బాధనుండి విముక్తి లోపలినుండి వస్తుందని గ్రహిస్తాడు.

ప్రేమతో, కరుణతో వ్యవహరిస్తాడు. స్వప్రయోజనంపట్లే శ్రద్ధ వహించడు. భావోద్వేగాలలో స్థిరత్వం ఉంటుంది. ఓపిగ్గా, అవగాహనతో ఉంటాడు. వినయంగా ఉంటాడు. అంతర్బలం ఉంటుంది. ఇతరులకు తానొక ఉదాహరణగా ఉంటాడు.

భౌతిక, మానసిక,భావోద్వేగ ఆరోగ్యంపట్ల శ్రద్ధగా ఉంటాడు. ఆధ్యాత్మిక ఆచరణలకు కట్టుబడివుంటాడు. ఇతరులను తెలుసుకోవటం వివేకమైతే తనని తాను ఎరుగటం జ్ఞానోదయమౌతుంది. ఉన్నదున్నట్లు స్వీకరించటమే జ్ఞానోదయమని అంటారు.



Scanned with CamScanner

# 'ఉచిత' రాజకీయాలు

స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవానికి ఒక భారీ ప్రణాళికనే ఇటీవల ప్రకటించారు.అన్ని రాజకీయపార్టీలు అందులో భాగస్వాములే. కాని వారంతా ఆ ఉత్సవాన్ని మరో జాతరలా జరుపుకోవాలని అనుకుంటున్నారేకాని 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ రాజకీయ ప్రగతి సమీక్షలా జరుపుదామనుకోవటంలేదు.

నేటి రాజకీయ పార్టీలకు ఎన్నికలలో గెలుపు, ఐదేళ్ళ అధికారం, ఆ అధికారం మాటున మరుసటి ఎన్నికల్లో గెలుపుకు నిధులు పోగేసుకోవటం అనేది తప్పించి, ఈ దేశ ప్రగతి బాటను కొత్త పద్ధతిలో నిర్మిద్దామన్న కోరిక కనిపించటంలేదు.

ప్రజలు కోరుకుంటున్నది తమ సమస్యల పరిష్కారం. అందులో పేదరికం నిర్మూలన, మౌలిక సౌకర్యాల కల్పన, ఉపాధి, ఉద్యోగ, వ్యాపారాలలో సమాన అవకాశాల కల్పన.

కాని పార్టీలు అందిస్తున్నవి నినాదాలు. 'గరీబీ హటావో'తో పేదలందరినీ ఒక పార్టీ ఆకట్టుకుంటే, అటువంటి ఆకర్షణీయ నినాదాలను మరో రూపంలో నేడు ఇతర పార్టీలు అందిస్తున్నాయి. వాస్తవంలో ప్రజల జీవితంలో వచ్చిన మార్పు స్వల్పమే.

జాతీయ గణాంకాల ప్రకారం కోట్లమందిని పేదరికంనుండి పైకి తీసుకువచ్చారు.ఆకలి చావులు ఆగి

## అన్ని పార్టీలది అదే బాట

పోయాయి. విద్య, వైద్యసౌకర్యాలు విస్తరించాయి. ప్రజల జీవితాలు మెరుగయ్యాయి.

అదే నిజమైతే 2021 ఎన్నికల సమయంలో కూడా ఈ ఉచితాలతో కూడిన మేనిఫెస్టోలు ఎందుకు! మెరుగైన జీవనస్థాయిని మరింత ఉన్నతంగా చేసే ప్రణాళికలు కదా మేనిఫెస్టోలో కనిపించాల్సింది.

అన్ని పార్టీలు దశాబ్దాలుగా చెపుతూ వచ్చిన సామాజిక న్యాయం అందుబాటులోకి రాలేదు. చదువుకున్న, మేధోసంపత్తి కల్గిన యువతకు తగిన ఉపాధి దేశంలో కనిపించదు. చివరికి మన మేధోసంపత్తితో సేవలు అందించేందుకు వేల సంఖ్యలో యువత విదేశాలకు వెళుతున్నారు. అలా అమెరికా చేరినవారు అక్కడి పాలనా వ్యవస్థలో కీలక స్థానాల్లో పని చేసే అవకాశం సంపాదించుకోవటం చూసి ఇక్కడినుండి గర్విస్తున్నాం. కాని వారి మేధస్సుకు తగిన అవకాశాలు స్వదేశంలో ఎందుకు కరువయ్యాయనే ప్రశ్న వేసుకోవటం లేదు. ఓటర్లు కూడా ప్రభుత్వాలు అందించే ఉచితాలతో ఆ యా రాజకీయ పార్టీలకు బానిసలుగా మారుతున్నారు.

రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలు ఏవీ ఆ యా పార్టీ నిధులనుండి రావు. ప్రజల నుండి పన్నులరూపంలో వసూలుచేసినవే.ఆకర్షణీయ పథకాల పేర్లతో, నాయకుల వ్యక్తిగత పేర్లు తగిలించి, విస్తృత ప్రచారంతో ప్రజలకు అందిస్తాయి.

ఈ సూక్ష్మం ఆ ఉచితాలు అందుకుంటున్న వర్గాలు అర్థంచేసుకోవటంలేదో లేక ఈ ప్రభుత్వాలు ఇంతకన్నా మన జీవితాలను ఉద్ధరించేది లేదుకాబట్టి దక్కినదేదో తీసుకుని కుటుంబాన్ని మెరుగుపరుచుకుందాం అనుకుంటున్నారో తెలియదు. ఉచితాలు ప్రారంభమై 50 ఏళ్ళు దాటింది. 1960ల్లో ఆకలిచావులు వున్న దేశం మనది.

అమెరికా నుండి దిగుమతి అయ్యే గోధుమల కోసం ఎదురుచూస్తున్న సమయం అది. ఇందిరాగాంధీ ప్రధానిగా దేశ తిండిగింజల సమస్యను పరిష్కరించేందుకు హరిత విప్లవ విధానాలను తెచ్చింది.

క్రమంగా పంటల ఉత్పత్తి పెరిగింది. దేశం తిండిగింజల విజయంలో స్వయంసమృద్ధివైపు అడుగులు వేస్తున్నది.సరిగ్గా ఆ సమయంలో తిండిగింజల ఉత్పత్తిని పెంచిన ఇందిరా గాంధీని కాదని, ఓటర్లు తమవైపుకు మొగ్గే పథకం తమిళనాడులోని డి.ఎమ్.కె. చేసింది.

'పడి బియ్యం రెండురూపాయలకే' నినాదం మొత్తం గ్రామీణ ఓట్లనుకొల్లగొట్టి 1967లో డి.ఎమ్.కె అధికారంలోకి వచ్చింది.ఆ విధంగా అది తొలి ఉచిత పథకంగా రాజకీయాల్లో నిలిచిపోయింది.



మద్రాసులో సినీ నటుడిగా ఎదిగిన ఎన్టీఆర్‌కి తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు కిలో రెండు రూపాయల బియ్యం పథకం బహు సులువుగా దొరికింది. ఎన్నికల్లో గెలు పుకు దోహదపడింది.

> విశ్వవిద్యాలయాలకు భావవ్యక్తీకరణ అనేది ఆత్మవంటిది. దానిని నలిపి వేయవద్దు. -రఘురామరాజన్
> ఆర్.బి.ఐ. మాజీ గవర్నర్

అలా మొదలైన ఉచిత ఆహార గింజల పథకం క్రమంగా దేశమంతటా విస్తరించింది. జాతీయ పార్టీలను ఎదుర్కొనేందుకు అన్ని రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ఆ 'ఉచిత ఆహారం' పథకా లనే పలు ఇతర మార్గాలలో అనుసరించారు.

ఆ ఉచితాల బాటలో ఉన్న రాజకీయ లబ్ధిని అర్థంచేసు కున్న జాతీయ రాజకీయ పార్టీలు ఉచిత బాటలోనే ప్రయాణం మొదలుపెట్టాయి. నేడు పార్టీల మేనిఫెస్టోలన్నీ ఉచితాలతో కూడినవే.

ఒకసారి ఉచితంగా ఇచ్చినది ఆ తర్వాత వెనక్కి తీసుకోవటం అంత సులభం కాదన్న విషయం రిజ

## మేనిఫెస్టోలనిండా ఉచితాలే

ర్వేషన్ల విధానంలో అర్థం అయినా, తాత్కాలిక రాజకీయ లబ్ధి, ఎన్నికల్లో గెలుపుకు ఉచితాలనే నమ్ముకుంటున్నారు. పైగా వాటిని సంక్షేమ పథకాలు అని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.

ఇది నేటి మన రాజకీయ పార్టీల దిగజారుడుతనం. విస్తృత పరిధిలో లబ్ధి చేకూర్చే అంశాలకన్నా ఎంపిక చేసిన వర్గాలకు ఉచితాలు అందించేవే మేనిఫెస్టోల్లో వున్నాయి. సైద్ధాంతికపరంగా భిన్న ధృవాలమని చెప్పుకునే బి.జె.పి, కాంగ్రెస్, సి.పి.ఎమ్. లదికూడా ఉచితాలదగ్గర తేడాలే కన్పించటంలేదు.

బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వం శిశువు గర్భంలో పడినప్పటినుండి పెరిగి, ముసలివార్లై కాటికి చేరేవరకు ప్రతి దశలో ఏదో ఒక ఉచిత పథకం ప్రజలకు అందిస్తున్నామని గర్వంగా ప్రకటించింది. బహుశ ఆ విషయంలో మమతా బెనర్జీకి దక్షిణాది రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తున్నట్టున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోవిడ్ కాలంలో కూడా సంక్షేమ పథకాలు ఆపకుండా అందించామని గర్వంగా చెప్పుకుంటుంది. కాని సంక్షేమ పథకాలద్వారా రాష్ట్ర ప్రభుత్వంమీద పడుతున్న రుణభారం ఎంత! అది పరోక్షంగా రాష్ట్ర ప్రజలమీదపడే భారమేగా. స్వతంత్ర భారతదేశంలో ప్రజలు ఆశించింది కనీస అవసరాలయిన విద్య, ఆరోగ్యం ప్రభుత్వాలు బాధ్యతగా స్వీకరించాలనేది. మౌలిక సదుపాయాలు,ఉపాధి కల్పనకు సంబంధించిన పథకాల అమలు



Scanned with CamScanner

> అణ్వాయుధాలపై ఆంక్షలు కొన్ని దేశాలకే పరిమితం కాకూడదు...అన్ని దేశాలలో అవి వుండకూడదు.-జవేద్ జారిఫ్
> ఇరాన్ విదేశాంగ మంత్రి



ఆశించారు. కాని ఆ సౌకర్యాలను సరిగ్గా అందించలేక పోయిన ప్రభుత్వాలు ఓటర్లలోని అసంతృప్తి పారద్రోలేందుకు ఉచిత మార్గాలను ఎంచుకుంటున్నాయి.

విద్యార్థులకు ఉచిత విద్య స్కూల్ స్థాయివరకు అందించాల్సిందే. అది నాణ్యమైన విద్య, వారి భవిష్యత్తుకు బంగారు బాటవేసే విద్య అవ్వాలి.కాని పాఠాలు బోధించే ఉపాధ్యాయులను నియమించటం మరచిపోతున్నాయి ప్రభుత్వాలు. మధ్యాహ్న భోజనంకోసం విద్యార్థులు పాఠశాలలకు వస్తున్నారు.

ఆయా వర్గాలను సంతృప్తిపరిచేందుకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్‌లు, ఆడపిల్లలకు సైకిళ్ళు, తాజాగా 'నాప్కిన్స్' ఇలా అన్నింటినీ ఉచితంగా అందిస్తున్నారు. చదువువల్ల స్వయం ఉపాధిని చూసుకోగలగాలి. ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోయి-

ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాలు వెనకబడి చివరికి నిరుద్యోగ భృతి అందించి యువతను బుజ్జగించే పథకాలు అమలవుతున్నాయి.

తమిళనాడులో పార్టీలు, ముఖ్యంగా డి.ఎమ్.కె., అన్నా డి.ఎమ్.కెలు ప్రకటించిన ఉచితాలతో మేనిఫెస్టో నిండిపోయింది. ప్రతి కుటుంబానికి ఉచితంగా చీరలు గతంలో ఇస్తే ఇప్పుడు ఆ చీరలు ఉతుక్కునేందుకు ఉచిత వాషింగ్ మిషన్లు ప్రకటించారు.

ఉచితంగా సార స్టౌవ్, దోమలు చంపేందుకు బ్యాట్ లేదా దోమలనుండి రక్షణకు దోమతెరలు వారి మేనిఫెస్టోలో వున్నాయి.

మిక్సీలు, గ్రైండర్లు, విద్యార్థులకు కంప్యూటర్లు, ట్యాబ్‌లు గతంలో ఇస్తే ఇప్పుడు అవి వాడేందుకు 2జి ఇంటర్నెట్ ఉచితమైంది. గతంలో టి.విలు ఉచితంగా ఇచ్చిన ద్రవిడ పార్టీలు ఇప్పుడు ఉచిత కేబుల్ కనెక్షన్స్ ఇస్తామన్నారు. ఇన్ని రకాల విద్యుత్ పరికరాలు ఉచితంగా ఇచ్చినతర్వాత వాటిని ఉపయోగించుకునేందుకు ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందే కదా. అందుకే అది కూడా మేనిఫెస్టోలో చేర్చారు. ఇదివరలో రైతులకు ఉచిత విద్యుత్ వాగ్దానం దాదాపుగా అన్ని పార్టీలు చేసినవే. ఆ వాగ్దానం నిలబెట్టుకోలేక విద్యుత్ ఉత్పత్తి సంస్థలు నష్టాలకు గురవుతున్నాయి.

### « రాష్ట్రాలు అప్పుల ఊబిలో

బ్యాంక్ లోన్లు ఏదో ఒక పేరుతో గతంలో ఇప్పించారు. ఆ బ్యాంక్ లోన్లు రద్దు గతంలో చేశారు. ఇప్పుడు విద్యార్థులు తీసుకున్న విద్యారుణాల మాఫీ వాగ్దానం చేస్తున్నారు. పండుగలకు ఉచిత బహుమతులు ఇస్తున్నారు. వివాహాలకు మంగళసూత్రాలు, షాదీ ముబారక్‌లు, గర్భిణీలకు ఉచిత పరీక్షలు, అమ్మాయి పుడితే వారి పేరుతో డిపాజిట్లు అన్నీ ఉచితమే. నేడు 45 ఏళ్ళకే వృద్ధాప్య పెన్షన్.

ఇంటికే రేషన్ సరఫరా. ప్రజలు కోరినవి తప్పించి మిగిలినవన్నీ సంక్షేమం పేరున ఉచితంగా అందిస్తున్నారు. ఇంటింటికీ ఉద్యోగము, ఉచితంగా ఇళ్ళ స్థలాలు,ఇళ్ళ నిర్మాణం- ఉచితంగా విత్తనాల పంపిణీ, భీమా సౌకర్యం వంటి ఉచితాలు పెరిగిపోతున్నాయి. ప్రజలు కోరుకోని కోణంనుండి రాజకీయ పార్టీలు చూసి ఉచితాలను పంచివ్వటం నేటి మేనిఫెస్టోల్లో కనిపిస్తున్న విషయం. ఈ ఉచిత భారం భరించలేనిదిగా తయారవటాన్ని గమనించిన ఒక వ్యక్తి 2012లోనే సుప్రీమ్ కోర్టును ఆశ్రయించాడు.

మేనిఫెస్టోలో ఉచితాలపై అదుపు అవసరం అని ఆ పిటీషనర్ చేసిన వాదనతో సుప్రీమ్‌కోర్టు అంగీకరించింది. ఆ విషయంలో పార్టీలు ఇస్తున్న ఉచితాలు అనుచితమని సుప్రీమ్ కోర్టు పేర్కొన్నది.

### « ప్రాంతీయ పార్టీల ఉచితాలు అధికం

పార్టీలు ఉచితాలను ప్రకటించలేదు. మేనిఫెస్టోల్లో ఉచిత పథకాలద్వారా ప్రజలను ఆకట్టుకునే పద్ధతి ఆగిపోవాలి. ఇలా వర్గాల ఆధారంగా ప్రకటించే ఉచిత పథకాలవల్ల ప్రజా స్వామ్య మూలసూత్రాలకే భంగం కలుగుతుందని సుప్రీమ్‌కోర్టు అభిప్రాయపడింది.

2009-2013 మధ్యకాలంలో వివిధ పార్టీలు ఇచ్చిన ఉచిత హామీలను పిటీషనర్ సుప్రీమ్‌కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో రాజ్యాంగవిరుద్ధమైన ఇతర హామీలు వుండటాన్ని ఎత్తిచూపారు.

ఇటువంటి మేనిఫెస్టోలు అంగీకారయోగ్యంకాదని, వీటిపై ఏదో ఒక చర్య తీసుకోవాలని సుప్రీమ్‌కోర్టు భావించింది. 2013లో నచ్చిన సుప్రీంకోర్ట్ మాటలను నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ వ్యతిరేకించగా నాడు ప్రతిపక్షంలో ఉన్న బిజెపి స్వాగతించింది.

మేనిఫెస్టో ప్రకటన రాజకీయ పార్టీల హక్కులని, దానిని ప్రశ్నించే అధికారం ఏ రాజ్యాంగ వ్యవస్థకు లేదని కాంగ్రెస్ పార్టీ వాదించింది. బయటపడకపోయినప్పటికీ దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలది అదే అభిప్రాయం. తామిష్టం వచ్చినరీతిలో వాగ్దానాలు చేయటం అనుమతించాల్సిందేనని, ఎవరూ జోక్యం చేసుకునేందుకు వీలులేదన్న ధీమా వారు విడుదల చేస్తున్న మేనిఫెస్టోలనుబట్టి అర్థమవుతుంది.

సుప్రీమ్‌కోర్టు సూచన తర్వాత పార్టీల మేనిఫెస్టోల విషయంలో ఎన్నికల సంఘం ఒక ప్రయత్నం చేసింది. ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాలలోని పరిస్థితులను అధికారికంగా సేకరించారు.

చాలా తక్కువ దేశాల్లోమాత్రమే రాజకీయ పార్టీల మేనిఫెస్టోల విడుదలకు ముందు ఆ దేశ ఎన్నికల సంఘం అనుమతి తప్పనిసరి అనే నిబంధన వుంది.

మిగిలిన ప్రజాస్వామ్యదేశాలు ముఖ్యంగా అమెరికా, బ్రిటన్‌వంటి దేశాలలో ఇటువంటి నిబంధన ఏదీలేదు. ఫలితంగా ఎన్నికల సంఘం ఆ విషయంలో ఒక నిర్ణయానికి రాలేదు.

ఈలోగా 2014 ఎన్నికలు వచ్చాయి. కేంద్రంలో అధికారం బి.జె.పి. చేతిలోకి వచ్చింది. నాటినుండి ఆ పార్టీ పెత్తనం చెలాయిస్తున్నప్పటికీ ఉచితాల విషయంలో ఒక నిర్ణయం తీసుకోలేదు.

జాతీయ పార్టీలు రెండూ ఒక అభిప్రాయానికి రాకుండా ప్రాంతీయ పార్టీల ఉచితాలను నిలువరించటం కుదిరేది కాదు. ఎన్నికల సంఘం మాత్రం తమ నివేదికల్లో ఉచిత రాజకీయాలు దానితో వున్న ప్రమాదాలగురించి పేర్కొంటూనే వున్నది.

దాదాపు 17 ఎన్నికల మేనిఫెస్టోలను ఎన్నికల సంఘం సమీక్షించింది. అందులోని వాగ్దానాలను ఆరు వర్గాలుగా గుర్తించింది.

రుణాల మంజూరు, రుణాల రద్దు, సబ్సిడీలు, వస్తువుల బహూకరణ, నేరుగా నగదు బదిలీ, ఆహార వస్తువుల ఉచితాలు, ఇళ్ళు, స్థలాలువంటివన్నీ ప్రభుత్వాలమీద భారంగా మారుతున్నాయి.

ప్రభుత్వాలు ఆదాయం పెంపుదల మరచిపోయి, ఉచితాలతో ఎన్నికల్లో గెలిచే కొత్త విధానం అనుసరిస్తున్నారు. అన్ని వర్గాలకు ఏదో ఒక రకంగా సబ్సిడీ లేదా ఉచితాలు అందుతున్నాయి. కాబట్టి ఓటర్లలో వ్యతిరేకత రావటం లేదు. అయితే ఉచితాల భారం దేశం ఎంతో కాలం భరించలేదు.

ఏదో ఒకరోజున ఆర్థికవ్యవస్థ 'ఉచితం'గా దెబ్బతింటుంది. రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. అభివృద్ధి పథకాలకు నిధులు లేవు.

ఉద్యోగ కల్పనలో వెనకపడిపోతున్నాం. ఇప్పటికైనా ఉచిత రాజకీయాల విషయంలో ఓటర్లు మేల్కొనాలి. ప్రభుత్వాలను నిలదీయాలి. రాజకీయ పార్టీలకు హెచ్చరిక చేయటం అవసరం.

**డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు**



Scanned with CamScanner

# వారఫలం

సెల్ : 94921 56064

ఏప్రిల్ 1 నుండి 7, 2021 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి

**మేషం:** అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఈ వారములో తలపెట్టుకొన్న పనులు నెమ్మదిగా పూర్తవుతాయి. మానసిక ఆందోళనలను ఏర్పరచుకొంటారు. రావలసిన డబ్బు ఆలస్యంగా అందుతుంది. కుటుంబాన ఒంటరిపోరు తలపించగలరు. ఉద్యోగులు ఒత్తిడులకు గురికాబడు సూచనలున్నాయి. ఆరోగ్యమునకై ఔషధసేవలు అవసరమవ్వగలవు. ప్రయాణాలలో జాగ్రత్తలకు ప్రాధాన్యతనివ్వుకోండి. వీరికి సోమ, బుధ వారములలో ముఖ్య పనులను తలపెట్టుకోండి.

**వృషభం:** కృత్తిక 2, 3, 4పా, రోహిణి, మృగశిర 1, 2పా. కుటుంబాన ప్రోత్సాహకర స్థితులు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితాలేర్పరచుకోగలరు. ఖర్చులను నియంత్రించుకొంటూ సాగగలరు. ఊహించనివిధంగా అదనపు ఆదాయాలేర్పడుటచే రుణాలను తగ్గించుకొనేందుకు యత్నించుకొంటారు.ఆరోగ్యం అనుకూలం. యంత్ర వాహనాదులతో జాగ్రత్తలు పాటించుకోండి. విద్యా, ఉద్యోగాలలో చిన్నతరహా ఒత్తిడులు వుంటాయి. ఆది, శని వారములందు జాగ్రత్తలు పాటించుకోండి.

**మిథునం:** మృగశిర 3, 4పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3పా. బంధుమిత్రాదులచే ఒత్తిడులు, ఊహించుకొన్న కార్యక్రమాలను చేపట్టుకోలేకపోవుట ఉంటాయి. ఆర్థికంగా కొంత వెసులుబాటుతనం ఉండగలదు. చెల్లింపులను పూర్తిచేసుకోగలరు. షేర్ల క్రయవిక్రయాలకు, స్పెక్యులేషన్లకు దూరంగా ఉండండి.ఉత్తర, ప్రత్యుత్తరాల నిర్వహణలో జాగ్రత్తలు అవసరం.ఆరోగ్యం పరవాలేనివిధంగా ఉంటూ సంతృప్తినివ్వగలదు.సోమ, మంగళ, బుధ వారములందు అన్నిటా మెలకువలు అవసరం.

**కర్కాటకం:** పునర్వసు 4పా, పుష్యమి, ఆశ్లేష. ఈ వారమున అన్నిటా ఆశాజనకంగా ఉంటుంది. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో మంచి అవకాశాలను పొందగలుగుతారు. రావలసిన అనుమతులు, ఆర్డర్లు, ఆర్థిక మొత్తాలను పొందగలుగుతారు. కుటుంబమున మీ నిర్ణయాలను అమలుచేయగలరు. వ్యాపారాలలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోగలరు. విభేదించినవారే ఆప్తులవ్వగలరు. శని, ఆది, సోమ, బుధ వారములలో ముఖ్య పనులను చేపట్టుకోండి.

**సింహం:** మఖ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని 1వ పా. ఒత్తిడులు, శ్రమలు వంటివి ఉంటున్నా అనుకొన్నవి కొంచెమటు ఇటుగా పూర్తిచేసుకొంటారు. ఖర్చులు ఒకదానిపై ఒకటి ఏర్పడి చిన్నతరహా అప్పులను చేయువలసిరావచ్చును. విద్యార్థులు, మార్కెటింగ్ ఉద్యోగులు టార్గెట్ విధానాలు పాటించుట మంచిది. బంధుమిత్రులతో అంతంత మాత్రముగా వ్యవహరించుకొనుట మంచిది. ఆదిత్యారాధనలు చేసుకోండి. ఈ రాశివారికి సోమ, మంగళ, బుధ వారములు అనువైనవి.

**కన్య:** ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త చిత్త 1, 2పా. ఈ వారమందు తృప్తి, వ్యాపకాలలో బిజీగా ఉంటారు. నూతన పనులను చేపట్టుకోగలరు. సోదర వర్గంతో కొన్ని వాదప్రతివాదములు ఉండగలవు. ముఖ్యమైన విషయాలపై చర్చలు ఏర్పడగలవు. ఆదాయారోగ్యాలు సంతృప్తిని ఇస్తాయి. గుర్తింపును ఏరచుకొనేవిధంగా వృత్తి, ఉద్యోగాలందు బాధ్యతలను నిర్వహించగలరు. గురు, శుక్ర, శని వారములు అనువైనవి.

**తుల:** చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3పా. దైనందినములు సమయ సందర్భాలరీత్యా నిర్వహించుకోగలరు. ఒత్తిడులు, శ్రమలుంటున్నా మనస్సు పెట్టి పనులను చేసుకోగలుగుతారు. ఖర్చులను లెక్కచేయకుండా పనులను చక్కబెట్టుకొనువిధంగా యత్నములను కొనసాగిస్తారు. కుటుంబ వ్యక్తులచే ఉత్సాహాలు సిద్ధిస్తాయి. ఆరోగ్యమున మంచిమార్పులు ఉంటాయి. బంధుమిత్రుల వేడుకలలో పాల్గొనగలరు. ఈ రాశివారికి సోమ, మంగళ, బుధ వారములు అనువైనవి.

**వృశ్చికం:** విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. కుటుంబంలో అదనపు బాధ్యతలను నిర్వహించవలసిరావచ్చును. ప్రయాణాలు కొన్ని వద్దనుకొన్న చేయవలసిరావచ్చు. విద్యార్థులు, మార్కెటింగ్ ఉద్యోగులు టార్గెట్ విధానాలు పాటించుకోవాలి. వ్యాపార లావాదేవీలలో అనుభవజ్ఞుల సలహాలుండేటట్లు చూసుకోండి.సుబ్రహ్మణ్యారాధనలు తప్పనిసరి చేయండి. గురు, శుక్ర, సోమ, బుధ వారములు అనువైనవి.

**ధనుస్సు:** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. కుటుంబాన అనారోగ్యభావనలు, ఔషధసేవలుంటాయి. పూర్వార్జితాలతో అవసరాలు తీర్చుకోగలరు. బంధు, స్నేహవర్గం రాకపోకలుంటాయి. రిపేర్లు, సౌకర్యాల ఏర్పాట్లపై దృష్టిపెట్టు సూచనలున్నాయి. సంతానంనకు విద్య, వివాహ విషయాలందు శుభములేర్పడగలవు. వ్యాపారాలందుసర్దుబాట్లు ఏర్పడతాయి. శని, ఆది, సోమ వారాల్లో ముఖ్య పనుల్ని చేపట్టుకోగలరు.

**మకరం:** ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. శ్రమకు తగిన ప్రతిఫలములేర్పరచుకోగల్గుతారు. మీ అభీష్టములకు తగిన వ్యక్తుల పరిచయాలుంటాయి. సోదర వర్గముచే సహకారాలు పొందుతారు. కుటుంబాన ఏకవాక్యతలు, వ్యాపార భాగస్వామ్యవర్గంచే అదనపు అవకాశాలు సిద్ధించగలవు. జీవనోపాధి నిర్ణయాలు కొంత మందికి ఏర్పడగలవు. గురు, శుక్ర, సోమ, బుధ వారములు అనువైనవి.

**కుంభం:** ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. పట్టుదలలు చూపితే అనుకొన్నవి పూర్తిచేసుకోగలరు. ఆర్థిక అవసరాలను ముందుగా ఊహించుకొని 2-3 రకముల ఏర్పాట్లు చేసుకోవాలి. వృత్తి, ఉద్యోగాలందు దేనిని తేలికగా తీసుకోకుండా అవకాశాలను అందిపుచ్చుకొను రీతిలో సాగుట మంచిది. కుటుంబాన సంతోషంగా గడపగలుగుతారు. గురు, శుక్ర, శని, ఆది వారములు అనువైనవి.


**మీనం:** పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. ముఖ్యమనుకొన్న పనులను పూర్తిచేసుకొంటారు. పెట్టుబడులపట్ల ఆసక్తి చూపుటయేకాక గత ఋణాలను తీర్చుకోగలుగుతారు. కుటుంబాన మీపై గౌరవాభిమానాలను పెంచుకోగలుగుతారు. మంచివారితో సలహాలు ఇచ్చిపుచ్చుకోగలుగుతారు. కాంట్రాక్టర్లకు, వ్యాపారులకు నూతన అవకాశాలు ఏర్పడగలవు. వివాహాది శుభాల యత్నములు నిశ్చితార్థదిశగా సాగగలవు. శని, ఆది, సోమ, బుధ వారములు అనువైనవి.

సమయాన్ని సరిగా వినియోగించుకునేవాడికి మిగతా మంచి అలవాట్లుకూడా వాటంతట అవే అలవడతాయి.



Scanned with CamScanner

# అంతా రాజకీయమ్



అమెరికా స్వాతంత్ర్య దినోత్సవమైన జూలై 4కల్లా కరోనారహిత అమెరికాను తయారుచేస్తా.

**జోబైడన్, అమెరికా అధ్యక్షుడు**

## ఆశ బారెడు

'ఆస్తి మూరెడు ఆశ బారెడు' అనే తెలుగు సామెత గుర్తుకువచ్చితీరుతుంది తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన బడ్జెట్ చూస్తే. రెండు లక్షల పైచిలుకు అంచనాలతో సమర్పించిన బడ్జెట్ అది. తెలంగాణ ఏర్పడినప్పటినుండి ఏటికేడు బడ్జెట్ అంచనాలు పెంచుతూనేవున్నారు.

సంయుక్త ఎ.పి.లో చివరి బడ్జెట్ లక్షా 17వేల కోట్లు అయితే 7 ఏళ్ళ కాలంలో అది 2 లక్షల కోట్లను దాటించాం చూశారా అని ప్రచారం చేసుకునేందుకు పనికొస్తుందేమోకాని, వాస్తవ ఆర్థిక బలం రాష్ట్రందగ్గర అంత లేదు.

గత సంవత్సరం బడ్జెట్‌లోను అంచనాలకు, ఖర్చుకు తేడా ఉన్న విషయం ఆర్థికమంత్రే అంగీకరించారు. ఆదాయ మార్గాలు పెరగక, రాజకీయ లబ్ధి పథకాలమీద అధికంగా ఖర్చులున్నప్పుడు బడ్జెట్ అంచనాలు ఇలానే తారు మారవుతుంటాయి. అందుకే రెండులక్షల బడ్జెట్ సమర్పించినా, ఆ సమయంలో ఆర్థికమంత్రి హరీష్‌రావు ముఖంలో ధీమా అంతగా కనిపించలేదు. ◆

## రెండు నాలుకలు

అయ్యప్ప దేవాలయంలోకి మహిళలను అనుమతించాలని సుప్రీమ్‌కోర్టు తీర్పు ఇవ్వగానే దాని అమలుకు అత్యంత ఉత్సాహం చూపింది. కేరళలోని సి.పి.ఎమ్. నేతృత్వంలోని వామపక్ష ప్రభుత్వం. పోలీసులను ఇచ్చి మరీ మహిళలను అయ్యప్ప మందిరంలోకి పంపింది.

ఆ విషయంమీద తీవ్ర వ్యతిరేకత రావటంతో ఇప్పుడు ఓటర్లను గందరగోళంలోకి నెడుతూ రెండు నాలుకల ధోరణి మొదలుపెట్టారు.

దేవాలయాల శాఖామంత్రి సురేంద్రన్ నాడు సుప్రీమ్‌కోర్టు తీర్పు అమలుచేసినందుకు క్షమాపణలు కోరుకుంటున్నాడు.

అలా చేయకుండా ఉండాల్సింది, భక్తుల మనోభావాలు గౌరవించాలి కదా అంటున్నాడు. కాని సి.ఎమ్. విజయన్‌మాత్రం సుప్రీమ్‌కోర్టు తీర్పు అమలుచెయ్యాల్సిందే కదా అంటున్నాడు. మరి కొందరు సి.పి.ఎమ్ నాయకులు ఆ తీర్పును సమీక్షించాలని సుప్రీమ్‌కోర్టుని కోరుతున్నారు. ◆

## 'దేశం' ఏమౌతుంది

మునిసిపల్ ఎన్నికలు ముగిశాయి. వాటిని కూడా అధికార పార్టీ భారీ స్థాయిలో గెలుచుకుంది. ఒకే ఒక్క మునిసిపాలిటీ తెలుగుదేశంకి దక్కింది. గెలుపు సంగతి అలా ఉంచితే, ఓడిన పార్టీ ఓటమిని అర్థంచేసుకోలేకపోతున్నది. కింద పడిన చాలా పార్టీలు తిరిగి పైకి లేచాయి.

ఐతే పడిన స్థితిలో ఎంతోమంది సహాయం, పోరాటం, కార్యకర్తల హుషారు అవసరం. అవే నేడు తెలుగుదేశంలో కరువైనవి. కేడర్ చెదరలేదు, కాని పదవులు పొందినవారు మనకెందుకీ ఎన్నికల గోల అని ఇంటిపట్టున కూర్చున్నారు.

ఆ జడత్వం వదిలించే శక్తి నాయకుడికి ఉందా! ముఖ్య నాయకుడే అలసిపోయివుంటే పార్టీ గతి ఏమి అగునోయ్! ◆

## పోలీసు డొంక

తీగెలాగితే డొంక కదిలిందనేది సామెత. ఇప్పుడు మహారాష్ట్రలో ఒక కారు లాగితే మొత్తం పోలీసు డొంక కదులుతోంది.

ముఖేష్ అంబానీ ఇంటిముందు కనుగొన్న బాంబులతో కూడిన వాహనంతో మొదలై ఇప్పుడు ఆ రాష్ట్ర హోంమంత్రే అతి పెద్ద 'దాదా' అనేదగ్గర ఆగుతోంది. ఆ సిటీలో పోలీసులే అతి పెద్ద 'అండర్‌గ్రౌండ్' వ్యాపారం నడిపిస్తున్నారని, అందుకు మూలం హోంమంత్రి దేశ్‌ముఖ్ అని తెలుతోంది. ఆఫీసర్లని దగ్గరికి తీసి మీకు మంచి పోస్టింగ్ ఇస్తాం, మీ ఇష్టం వచ్చినంత దండుకోండి కాని నా వాటాగా ఇన్ని వందల కోట్లు నెలకు ఇవ్వండి అని బేరం కుదుర్చుకుంటున్నారు.

ఇది స్వయంగా నిన్న మొన్నటివరకు సిటీ పోలీస్ కమిషనర్‌గా చేసిన ఆఫీసరే బయటపెట్టిన విషయం. ఎన్‌కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే భక్షకులైనట్లు సినిమాల్లో చూపించే దంతా నిజమే అనుకునే రీతిలో ఉంది మహారాష్ట్ర పోలీసుల వ్యవహారం. ◆

## వద్దంటే వద్దు

మధ్యప్రదేశ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ మాకు వద్దంటే మాకు వద్దంటున్నారు మహిళా ఎమ్.ఎల్.ఎ.లు. మరో శాఖ ఇవ్వండి, ఇది ఎవరైనా మగాళ్ళకివ్వండి అంటున్నారు. స్త్రీ సంక్షేమశాఖకి మేము మంత్రులం ఏమిటి! అని మగవాళ్ళు తీసుకోవటంలేదు. చివరికి ఆ శాఖను ఇప్పుడు సి.ఎమ్. చౌహాన్ తీసుకోవాల్సివచ్చింది.

దీనికి కారణం ఆ శాఖకు తగినంత బడ్జెట్ లేకపోవటంకాదు, ఆ శాఖ చేపట్టినవారికి రాజకీయ భవిష్యత్ ఉండదనే నమ్మకం ఏర్పడిపోవటం. నిన్న మొన్నటివరకు ఆ శాఖను నిర్వహించిన ఇమ్రతా దేవి అనే ఆవిడ ఉపఎన్నికలో ఓడిపోయింది.

గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ శాఖ నిర్వహించిన మహిళలు ఆపై ఎన్నికల్లో ఓడిపోవటమే కాదు, ఆ తర్వాత రాజకీయాల్లో పూర్తిగా కనుమరుగయ్యారు. గత పాతికేళ్ళలో అలా నలుగురు మహిళా మంత్రులను, వారి రాజకీయ భవిష్యత్తును చూసిన నేటి మహిళా ఎమ్.ఎల్.ఎ.లు ముందస్తు జాగ్రత్తగా మహిళా శిశు సంక్షేమశాఖ మాత్రం తీసుకోం అంటున్నారు. ◆

## డమ్మీ ఢిల్లీ

ప్రజల తీర్పును కాదనే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఉండదు. ఈ రోజు ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో అధికారంలో ఉండవచ్చు. రేపు మరో పార్టీ అధికారం చేపట్టవచ్చు. ఏదైనా ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అది. పాలనా నిర్ణయాలు ఆ ప్రభుత్వానికి ఉండాల్సిందే. అయితే ఢిల్లీ కేంద్రపాలిత వ్యవస్థకోసం తొలిగా చేసిన చట్టంలోనే బోలెడన్ని హక్కులు లెఫ్టినెంట్ గవర్నర్‌కి ఇచ్చారు.

ఆ చట్టాన్ని సవరించి సి.ఎమ్.ని శక్తివంతుడిని చేయాల్సిన కేంద్రం అతన్ని డమ్మీగా చేస్తామంటే ఎలా! అరవింద్ కేజ్రీవాల్‌తో రాజకీయ పోరాటం చేసి గెలవాలేకాని, ఇలా అడ్డదారి పద్ధతిలో చట్టాలు చేయటం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ⓢ



Scanned with CamScanner



# భారత ప్రధాన న్యాయమూర్తిగా

నూతలపాటి వెంకటరమణని భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రస్తుతప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ఎ.బోబ్డే సిఫార్స్‌చేశాడన్న వార్త వినగానే తెలుగు నేల పులకించింది. దాదాపుగా 55 ఏళ్ళ తర్వాత తిరిగి ఒక తెలుగువాడు దేశంలోని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆక్రమించనున్నాడు.

గతంలో ఆ స్థాయికి చేరినది జస్టిస్ కోకా సుబ్బారావు.ఆ పదవికి రాజీనామాచేసి ఆయన రాష్ట్రపతి బరిలోదిగి సంచలనం సృష్టించాడు జస్టిస్ కోకారావు. నేడు తిరిగి తెలుగు న్యాయమూర్తి జస్టిస్‌వెంకట రమణ ఆస్థానం అందుకునేందుకు ముందు సంచనలం కాకున్నా సందేహాలు నెలకొన్నాయి.

ఆ సందేహాలన్నింటిని పటాపంచలు చేస్తూ, తాను సాంప్రదాయాన్ని ధిక్కరించను అని బహిరంగంగా ప్రకటించకపోయినా, న్యాయవ్యవస్థ హుందాతనాన్ని కాపాడుతూ తాను చేయవలసిన పనిని చేశాడు నేటి ప్రధాన న్యాయమూర్తి శరద్ బోబ్డే.

సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకానికి సీనియారిటీ ప్రాతిపదిక అనేది నేటివరకు అనుసరిస్తూ వచ్చిన విధానం. కేవలం అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో మాత్రమే ఇందిరాగాంధీ సీనియర్లను కాదని తనకు అనుకూలంగా వ్యవహరిస్తాడనుకున్న ఒక జూనియర్‌ని తీసుకువచ్చి ప్రధాన న్యాయమూర్తి కుర్చీలో కూర్చోబెట్టటం జరిగింది.

ఆ తర్వాత మరెన్నడూ సీనియారిటీని కాదన్నది లేదు. అయితే 48వ దేశ ప్రధాన న్యాయమూర్తి ఎవరన్న ప్రశ్నమీద సందేహాలు ఆరునెలలక్రితం మొదలయ్యాయి. న్యాయశాఖ విధివిధానాల ప్రకారం పదవీ విరమణ చేసే ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు ఆధారంగా తదుపరి ప్రధాన న్యాయమూర్తి నియామకానికి సంబంధించిన ఫైల్‌ని కేంద్రమంత్రివర్గం ముందుంచటం, ఆ మంత్రివర్గ ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరటం, ఆపైన లాంఛనంగా ప్రకటన రావటం

- సంచలన తీర్పుల్లో భాగస్వామి
- న్యాయవాదిగా, న్యాయమూర్తిగా ప్రత్యేక గుర్తింపు
- సౌమ్యుడు, భాషాభిమాని, గ్రామీణ ప్రేమికుడు
- సామాన్య కుటుంబంనుండి అసామాన్యుడిగా

జరిగిపోతాయి. ఏప్రిల్ 23న జస్టిస్ ఎన్.వి. రమణ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. 2022 ఆగష్టు చివరివారంవరకు, 16 నెలల పాటు భారత న్యాయవ్యవస్థకు అత్యున్నత స్థాయిలో సేవలు అందించగలుగుతారు.

సుప్రీమ్‌కోర్ట్ న్యాయ మూర్తిగా సంవత్సరంపైన సేవలు అందించటం ఇటీ వలి కాలంలో ఎక్కువే. ఆ అవకాశం జస్టిస్ రమణకి దక్కుతున్నది.

సాదాసీదా కుటుంబంలో పుట్టిన వ్యక్తి స్వయం కృషితో ఏమి సాధించవచ్చో తెలియచెపుతుంది జస్టిస్ వెంకటరమణ జీవితం.ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాలో పొన్నవరం గ్రామంలో పుట్టిన జస్టిస్ ఎన్.వి. రమణ స్థానికంగా హైస్కూల్ చదువు, ధరణి కోటలో కాలేజీ చదువు, నాగార్జున విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు.

విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు ప్రదర్శించాడు. టీనేజ్ వయసులో అత్యవసర పరిస్థితి సమయంలో రహస్యంగా చేసిన లారీ ప్రయాణం గురించి జస్టిస్ రమణ తరచుగా గుర్తుచేసుకుంటారు. ఆ రోజున ప్రజలహక్కులను కాలరాయటానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్న ఆలోచన రావటం, ఆ తర్వాత న్యాయంకోసం ప్రజల తరపున నిలబడే న్యాయవాదిగా నిలబడటం జస్టిస్ ఎన్.వి.రమణ జీవితంలోని కీలక ఘట్టాలు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా నమోదు అయ్యి హైదరాబాద్‌లో ప్రాక్టీస్ మొదలుపెట్టిన కొద్ది కాలంలోనే ఎన్.వి.రమణ న్యాయవాదిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

1983లో ప్రారంభమైన ఆయన న్యాయవాది జీవితంలో పలు సివిల్, క్రిమినల్ కేసులలో వాదనలతో విజయాలను సాధించింది.

రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్‌లోనూ, సుప్రీమ్‌కోర్టులో కూడా తన వాదనలు వినిపించి గుర్తింపు పొందారు. రాజ్యాంగ అంశాలపై పట్టు సాధించాడు. ఆ సమయంలో రాష్ట్రంలో వచ్చిన రాజకీయ మార్పు ఎన్.వి.రమణకు కలిసివచ్చింది.

కాంగ్రెస్‌ని ఓడించి తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకువచ్చాడు ఎన్.టి.ఆర్. ఆయనలోని రాజకీయ అనుభవలేమిని అడ్డుపెట్టుకుని న్యాయస్థానానికి



Scanned with CamScanner

# జస్టిస్ ఎన్.వి.రమణ

తీసుకువెళ్ళే ప్రయత్నం చేశారు ప్రత్యర్థులు.

ఆ సమయంలో ఎన్నికల అంశాలలో న్యాయస్థానం ముందు తన వాదనలను వినిపించి గుర్తింపు పొందారు. ఆ తర్వాతి కాలంలో తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఎన్.వి.రమణ అదనపు అడ్వకేట్ జనరల్‌గా నియమించబడ్డారు.

న్యాయవాదిగా వున్నప్పుడు ఎన్.వి.రమణ అంతర రాష్ట్ర జలవివాదాలు, టాక్సేషన్ కేసులను చేపట్టారు. ఆర్బిట్రేషన్, సర్వీస్ అంశాలలో కూడా పలురకాలకేసులను వాదించి విజయం సాధించారు. న్యాయవాది నుండి న్యాయమూర్తి అయ్యేందుకు ఎన్.వి.రమణకు కేవలం 17 సంవత్సరాల సమయమే పట్టిందంటే ఆయన టాలెంట్ ఎటువంటిదో అర్థం చేసుకోగలరు.

ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ ఎకాడమీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడు జస్టిస్ ఎన్.వి.రమణ. ఆ సమయంలో తీర్పులు మాతృభాషలో వుండాలన్న ప్రతిపాదన చేశారు. న్యాయంకోసం న్యాయస్థానం ఆశ్రయిస్తున్న సామాన్యుడికి ఏమాత్రం అర్థంకాని భాషలో కోర్టులోని వ్యవహారాలు సాగుతున్నాయన్నది జస్టిస్ ఎన్.వి.రమణ అభిప్రాయం.

చివరికి అతనికి అనుకూలంగా వచ్చిన న్యాయస్థాన తీర్పును అతను చదువుకుని, అర్థంచేసుకోలేని పరిస్థితి నెలకొన్నదని కాబట్టి న్యాయపాలిక గ్రామీణులకు చేరువ అవ్వాలంటే తెలుగులో కోర్టు వ్యవహారాలు సాగాలన్నది జస్టిస్ రమణ చేసిన వాదన.

జ్యుడిషియల్ ఎకాడమీ అధ్యక్షుడిగా జస్టిస్ రమణ ఇచ్చిన ప్రోత్సాహంతో రాష్ట్రంలోని వివిధ స్థాయిల్లోని న్యాయమూర్తులు ఆ సమయంలో తీర్పులను తెలుగులో రాసివ్వటం జరిగింది.

ఆ కాలానికి అది ఒక గొప్ప మార్పు. మాతృభాష పట్ల ఆయనకున్న మమకారం, సామాన్య పౌరుడి పరిస్థితిపట్ల ఆయనకున్న ఆవేదన అర్థమవుతుంది జస్టిస్ రమణ తీసుకున్న చొరవతో.

హైకోర్టు న్యాయమూర్తి అవటానికి అవసరమైన కనీస వయసు అర్హతలోగానే ఎన్.వి.రమణను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా సిఫార్స్ చేసింది నాటి ఎ.పి. ప్రభుత్వం. ఆ విధంగా 2000లో హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తి పదవిలో కూర్చున్నారు.

2013లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. అదే సంవత్సరంలో ఢిల్లీ హైకోర్టుకి ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి వచ్చింది.

ఇటీవలి కాలంలో మహిళలకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో వచ్చిన కేసులో జస్టిస్ రమణ చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన తీర్పు మహిళాలోకం మెచ్చింది.

గృహిణికి ఎటువంటి నిర్దిష్ట ఆదాయంలేదు కాబట్టి ఆమెకు నష్టపరిహారం అందించటం కుదరదన్న వాదనతో ఆయన విభేదించారు.

గృహిణి సేవలు వెలకట్టలేనివని, ఆఫీసుకువెళ్ళి భర్తచేసేపనికి ఏమాత్రం తీసిపోని సేవలు ఆమె ఇంటిలో అందిస్తుంది కాబట్టి నష్టపరిహారం చెల్లింపు విషయంలో మహిళలకి ప్రాధాన్యత వారి సేవల ఆధారంగా వుండాలన్న తీర్పును వెలువరించారు.

సమాచార హక్కు పరిధిలోకి తమను తాము తెచ్చుకునేందుకు న్యాయాధికారులు అంత సులభంగా అంగీకరించరు. అటువంటి వేళ ప్రధాన న్యాయమూర్తి కార్యాలయాన్ని సమాచార హక్కు పరిధిలోకి తెస్తూ ఇచ్చిన తీర్పులో జస్టిస్ రమణ భాగస్వామి అయ్యారు.

ప్రజాస్వామ్య హక్కులకు ఎటువంటి భంగం ఏ ప్రాంతంలో జరగటానికి వీలులేదన్నది జస్టిస్ ఎన్.వి. రమణ మాట. అల్లకల్లోల జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రంలో ఇంటర్నెట్ నిషేధ నిర్ణయం కేంద్రప్రభుత్వం తీసుకుంది. ఆ నిర్ణయాన్ని సమీక్షించి ఒక వారంలోగా వాటిని పునరుద్ధరించాలన్న తీర్పు జస్టిస్ రమణ కలంనుండి వచ్చింది.

రాజకీయ నాయకులు బాధ్యతారహితంగా వ్యవహరించటం, అవినీతిమయ జీవితాన్ని గడపటం ప్రజాస్వామ్య మూలసూత్రానికి విరుద్ధమన్నది ప్రజాస్వామ్యవాదిగా జస్టిస్ రమణ భావించిన అంశం. ఆ అభిప్రాయంతో ఏకీభవించనివారెవరూ వుండరు.

రాజకీయ నాయకులు, ముఖ్యంగా ఉన్నత స్థానాలను అధిష్ఠించినవారు ఎదుర్కొంటున్న క్రిమినల్ కేసులను త్వరితగతిన పూర్తిచేసి తీర్పులు వెలువరించాలన్నది జస్టిస్ ఎన్.వి.రమణ ఆధ్వర్యంలోని సుప్రీమ్‌కోర్ట్ బెంచ్ ఇచ్చిన తీర్పు. నత్తనడకన నడుస్తున్న విచారణలపై ఆయన అభ్యంతరం తెలియచేశారు. ఏవేవో సాంకేతికకారణాలతో విచారణలను అడ్డుకుని లబ్ధిపొందుతున్న రాజకీయనాయకులపై కొరడా ఝుళిపించేతీర్పు ఆ ధర్మాసనం ఇచ్చింది.

నిర్దిష్టకాల పరిమితిలో విచారణ ముగించాలని, అందుకు అవసరమైన ప్రత్యేక కోర్టుల ఏర్పాటు జరగాలన్న సూచనతో రాజకీయ నాయకుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించారు జస్టిస్ ఎన్.వి.రమణ.



రాజకీయ, సామాజిక అంశాలపరంగా కీలక తీర్పులు ఇచ్చిన జస్టిస్ ఎన్.వి.రమణ మరో నెల రోజుల్లో భారత ప్రధాన న్యాయమూర్తి అవనున్నారు. న్యాయవాదిగా వాదనా పటిమ, న్యాయమూర్తిగా నిశిత పరిశీలన ప్రదర్శించిన ఎన్.వి.రమణకు సౌమ్యుడిగా పేరుంది.

పేదలపక్షపాతి అన్న గుర్తింపువుంది. తెలుగు భాష అభిమాని. తెలుగు ఆహార్యంపై మక్కువ. గ్రామీణ వాతావరణం ఇష్టపడే వ్యక్తి. ఎంత ఎదిగినా సొంత ప్రాంతాన్ని మరచిపోని మనిషి. పాఠశాల స్థాయినుండి ప్రత్యేకతను ప్రదర్శించిన ఎన్.వి. రమణ భారత ప్రధాన న్యాయమూర్తిగా కూడా అదే ప్రత్యేక తను నిలబెట్టుకుని తీరతారన్నది ఆయనతో పని చేసినవారంతా చెపుతున్నమాట.

ఇటీవలికాలంలో ఏ ప్రధానన్యాయమూర్తికిదక్కని పదవీ కాలం జస్టిస్ ఎన్.వి.రమణకు దక్కుతున్నది. దీర్ఘకాల ప్రభావంచూపేతీర్పులను ఇవ్వగలిగిన అవకాశం వచ్చింది ఆయనకు. జస్టిస్ రమణకున్న న్యాయ పరిజ్ఞానం, సామాజికఅవగాహన కలగలిపి శాశ్వతంగా గుర్తుండిపోయే భారత ప్రధాన న్యాయమూర్తిగా చరిత్రలో నిలిచిపోతారన్నది అందరి మాట.

**డి.వాసుదేవరావు**



Scanned with CamScanner

# అనంగయజ్ఞం



**హిందూ, జైన సాంప్రదాయాలతో చెక్కబడిన శృంగార వేదం ఆ ఆలయం. రాతికళ నేర్పే రాళ్ళు. రహస్యాలు బహిర్గతంచేసే గోడలు. రాతికి నాతికి కూడా చెమటలు పట్టించే చేష్టలు. సిగ్గు, ఆశ్చర్యం ఆమెలో. అవి ఆలయాలు అంటే అందులో దేవుడు వున్నాడు అంటే నమ్మకం కుదరలేదు ఆమెకు.**

తలవంచుకుని తడబడుతున్న అడుగులతో చేతిలో పాలగ్లాసుతో గదిలోకి అడుగు పెట్టింది ఇందుమతి. గదంతా అందంగా అలంకరించబడి వుంది. పూలు చల్లిన పందిరి మంచం, పక్కన రకరకాల స్వీట్లు, సువాసన వెదజల్లుతున్న అగరుబత్తీలు, గాలిలోనే ఏదో మత్తు నిండినట్లు వుంది.

జడనిండా పూలు,పసుపు పచ్చని పట్టుచీర,కాళ్ళకు పారాణి, బుగ్గల్లో సిగ్గు, కళ్ళల్లో భయంతో అడుగు పెట్టిన ఇందుమతిని ఆపాదమస్తకం చూశాడు మనోహర్. చీరరంగు శరీరానికి అంటిందో, శరీరపు కాంతి ప్రతిఫలించి చీర ఆ రంగులో మెరుస్తోందో అర్థం కాలేదు అతనికి. అన్ని సంవత్సరాలుగా తెలిసినా ఆ క్షణం ఆమె కొత్తగా వుంది మనోహర్‌కు.

'ఇందూ' ఆమె దగ్గరగా వచ్చాడు మనోహర్.

'పాలు' కంగారుగా అంటూ గ్లాసు ముందుకు అందించి తాను వెనక్కు జరిగింది. గ్లాసు అందుకుని టీపాయ్ మీద వుంచాడు. ఆమెకు దగ్గరగా జరిగి భుజంమీద చేయి వేయబోయాడు.

డా॥ శైలకుమార్

Scanned with CamScanner

కంగారుగా దూరం జరిగింది ఇందుమతి. ఆమె కళ్ళనిండా భయం.

"కూర్చో ముందు" ఆమె చేయిపట్టి లాగి బలవంతంగా మంచంమీద కూర్చోపెడుతూ అన్నాడు.

'బావా' అంటూ అతనికేసి చూసింది. అంతలో "అయ్యో మర్చిపోయానే" అంటూ లేచి అతని కాళ్ళకు నమస్కరించింది.

'ఇందూ' నవ్వు,విసుగు కలిసిన స్వరంతో అన్నాడు మనోహర్. ఆ సరికే అతను కోరికతో కాగిపోతున్నాడు. ఆమె భుజాలుపట్టి పైకి లేపబోయాడు.

"బావా అదే వద్దనేది" అతని స్పర్శ కంపరం కలిగించినట్లు విడిపించుకుని దూరంగా కూర్చుంది. మెల్లగా దగ్గరకు జరగబోయాడు.

రావద్దు అన్నట్లు సైగ చేసింది.

"ఏమైంది ఇందూ" ఆగలేక అనునయంగా అడిగాడు.

"ఏం లేదు బావా. నీకు ముందే చెప్పాను. నాకు ఇలాంటివి ఇష్టంలేదు నన్ను పెళ్ళిచేసుకోకు అని" ఆమె కళ్ళల్లో లీలగా నీళ్ళు.

ఆ ఇద్దరూ బావా మరదళ్ళు. చిన్నప్పటినుండి ఒకరికొకరు బాగా తెలుసు. ఒకరి ఇల్లు భవానీ నగర్‌లో, మరొకరి ఇల్లు కొత్తవీధిలో వుండేవి. దాదాపు రోజూ కలుసుకునే వారు.

మనోహర్‌పై చదువులు, ఉద్యోగంకోసం బెంగుళూరు వెళ్ళడంతో గత ఐదుసంవత్సరాలుగా తక్కువగా కలుసుకున్నారు.

సంబంధం ఖాయంచేసుకోవడానికి మనోహర్ వాళ్ళు ఇంటికి వచ్చినప్పుడు పక్కకు పిలిచి ఏకాంతంగా ఆ విషయం చెప్పింది ఇందుమతి. కాని దాన్ని సీరియస్‌గా తీసుకోలేదు మనోహర్.

అర్థంకాక మెల్లగా ఆమె దగ్గరికి జరిగాడు మనోహర్. భుజంమీదుగా చెయ్యివేశాడు.

అతనిలో ఆత్రం, కోరిక ఆక్రమించుకోవాలన్న ఆరాటం. ఇందుమతి తలను పైకి ఎత్తాడు. ఆమె కళ్ళల్లో నీళ్ళు. శరీరం సన్నగా కంపిస్తోంది.అది కోరికతో కాదు అని అతనికి అర్థమైంది.

"ఎవరినైనా ప్రేమించావా" అడిగాడు అనుమానంగా. 'ఛీ' అంది అసహ్యంగా ముఖంపెట్టి.

"నేనంటే ఇష్టంలేదా" మెల్లగా అడిగాడు.

"అదేం మాట బావా నువ్వంటే ప్రాణం నాకు" అప్రయత్నంగా అతని దగ్గరకు జరుగుతూ అంది ఇందుమతి.

"మరింక దూరం ఎందుకు" ఆమె నడుంమీద చేయివేసి మరింత దగ్గరకు లాక్కుని పెదవులపై పెదవులు చేర్చబోయాడు కోరికగా.

పెదవులమధ్య చేయి అడ్డుగాపెట్టి ముఖం అవతలకి తిప్పుకుని పక్కకు జరిగింది.

విసుగు, కోపం మనోహర్‌లో. చిన్నప్పటినుంచి ఇందుమతి అంటే ఎంతో ఇష్టం అతనికి. ఎదము లేక ఎదలు రెండూ ఏకం కావలసిన వేళ ఎందుకు అలా చేస్తోందో అర్థంకావడంలేదు.

భయపడుతోందని మాత్రం తెలుస్తోంది.

"నేనంటే ఇష్టమే కదా" అడిగాడు లాలనగా.

"అవును"

"మరి దగ్గరకు రాకుంటే ఎలా"

"నీవంటే ఇష్టం కాని అది ఇష్టం లేదు"

"అది అంటే"

"పెళ్ళి తర్వాత ఆడ... మగ..." ఆగింది చెప్పలేక. "ఎందుకు"

"పాపం బావా అది. బట్టలన్నీ తీసేసి అసహ్యంగా... దేవుడికి ఇష్టం వుండదు" దూరంగా గోడమీద వేలాడుతున్న దేవుడి పటాన్ని చూస్తూ చెప్పింది.

"ఎవరు చెప్పారు" అసహనంగా అడిగాడు.

"అమ్మమ్మ"

"భర్త చెప్పినట్లు వినాలి అని మీ అమ్మమ్మ చెప్పలేదా"

"చెప్పింది కాని... ఎందుకో... దేవుడికి కోపం వస్తుంది"

తలపట్టుకున్నాడు మనోహర్.ఇందుమతి మనసులోని భావం అర్థమైంది అతనికి. అది తొలగిపోతేతప్ప ఆమె సహకరించదు. బలవంతంగా దగ్గరికి తీసుకుంటే మరింత బిగుసుకుంటుంది.

బాధపడుతుంది. తీయని తొలిరేయి జీవితాంతం ఓ చేదు జ్ఞాపకంగా మిగులుతుంది.

"కోపమా బావా" అమాయకంగా అడిగింది.

"తొలిరేయి కోపం కాదు తాపం వుంటుంది. తాచుపాములా చెలరేగాల్సిన సమయంలో తాపీగా కూర్చోపెట్టావు" నిష్ఠూరంగా అన్నాడు.

ఆ తరువాత ఆ రాత్రి అతను ఎంత అనునయించినా ఆమె అంగీకరించలేదు బిగుసుకుపోయింది.

చాలాసేపు అసహనంగా వుండిపోయాడు మనోహర్. తెల్లవారుజామున అతనికి ఓ ఆలోచన వచ్చింది. ఇందుమతికేసి చూశాడు అమాయకంగా నిద్రపోతోంది. ఆమెను లేపి ప్రయాణానికి సిద్ధం కమ్మని చెప్పాడు.

ఉదయాన్నే కూతురు,అల్లుడు ఊరు వెళుతున్నారని తెలిసి కంగారుపడ్డారు అత్తామామ.

"రేయ్ మనూ మూడు నిద్దర్లు పూర్తికాకుండా" అల్లుడికి మాత్రమే వినిపించేంత నెమ్మదిగా చెప్పాడు మామ. "అందుకే తీసుకెళ్తున్నాను మామయ్య.

ఇక్కడ వుంటే కేవలం నిద్రే వుంటుంది... అడ్డు చెప్పకండి" అని నెమ్మదిగా మామకు మాత్రమే వినిపించేలా చెప్పాడు మనోహర్.

'ఇందూ' పిలిచాడు మనోహర్.


"ఒక్క నిమిషం బాబు దేవుడి పూజ చేస్తోంది" చెప్పింది అత్తయ్య.

సరిగ్గా పదినిమిషాల తర్వాత ఇందుమతి, మనోహర్‌లు కూర్చున్న కారు బయలుదేరింది. రెండు గంటల తర్వాత మద్రాసు విమానాశ్రయం చేరుకుంది. దారిలో ఏమీ మాట్లాడలేదు మనోహర్.

'ఎక్కడికి'అని అడిగిందికాని చెప్పలేదుఅతను.

విమానంలోకి ఎక్కగానే చిన్నపిల్లలా ఆనందపడింది ఇందుమతి.

విమానం ఎక్కడం ఆమెకు మొదటిసారి.



## సాహసం సేయరా!

కథానాయికలకు హీరోల్లా ఫైట్లు చేయాలని, యాక్షన్ స్టార్స్ అనిపించుకోవాలని తెగ ఇదిగా ఉంటుంది. అయితే బరిలోకి దిగితేగానీ, అందులో అసలు 'మజా' అర్థంకాదు. యాక్షన్ చేయడం అంత ఈజీకాదనే సంగతి అనుభవంలోకి వస్తే తప్ప అవగతం అవ్వదు.

లక్ష్మీరాయ్ కూడా దాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకుంది. తనకెప్పటినుంచో యాక్షన్ సినిమా చేయాలని తెగ ఆరాటం. ఇటీవల ఓ సినిమాకూడా ఒప్పుకుంది. అయితే ఆ షూటింగ్ సమయంలో యాక్షన్ సీన్ తెరకెక్కిస్తుండగా లక్ష్మీరాయ్‌కి గాయమైంది. దాంతో షూటింగ్‌కి పేకప్ చెప్పేసి, హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

"యాక్షన్‌సన్నివేశాల్లో నటించడంఅంటే మాటలు కాదు. అది నాకిప్పుడు తెలిసొచ్చింది. ఏదేమైనా సినిమాకోసమే కదా...ఇష్టమైన పాత్రల కోసం సాహసాలు చేయాలి.త్వరలోనే మళ్ళీషూటింగ్‌లో పాల్గొంటాను" అని ముక్తాయించింది ఈ సొగసరి.





Scanned with CamScanner

విమానం గాలిలోకి లేచాక మళ్ళీ అడిగింది ఇందుమతి.

"బెంగుళూరుకా బావా"

"వెళ్తున్నాం కదా. తెలుస్తుందిలే" అన్నాడు.

నాగపూర్‌లో ల్యాండ్ అయ్యి అర గంట తర్వాత మళ్ళీ బయలుదేరిన విమానం గంటతర్వాత తిరిగి ల్యాండ్ అయింది. పైకి లేచాడు మనోహర్ ఇక్కడ దిగాలి అన్నట్లు అనుసరించింది ఇందుమతి. టాక్సీ ఎక్కుతూ ఆ ఊరి పేరు చూసింది అది ఖజురహో.

హోటల్ ఛండేలాలో దిగారు.

విశాలంగా, అద్భుతంగా వుంది వారు దిగిన గది. అప్పుడు సమయం మధ్యాహ్నం రెండు అవుతోంది.

"ఖజురహో కదా బావా ఈ ఊరు"

"అవును, ఓ గంటలో బయటికి వెళ్దాం రెడీకా" అని చెప్పాడు.

సరిగ్గా గంట తర్వాత ఖజురహో ఆలయాల సముదాయం దగ్గరికి తీసుకువచ్చాడు ఇందుమతిని. అతను అంతకు ముందే ఆ ఆలయాలు చూసి వున్నాడు.

"ఇందూ ఇవన్నీ దేవాలయాలు. ఛండేలా రాజులు ఎన్నో ఆలయాలు నిర్మించారంట.

చాలా భాగం శిథిలంకాగా నేడు కొన్ని ఆలయాలే మనం చూడగలం. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వున్న ఈ ఊరు చాలా ప్రసిద్ధి" చెప్పాడు ఆమె భుజంమీద చేయివేసి నడిపిస్తూ. తనకు కావలసిన శిల్పాల దగ్గరికి ఆమెను నడిపించాడు మనోహర్.

ఖజురహో ఆలయాల గోడలనిండా వాత్స్యాయన కామసూత్రాల శిల్పాలు చెక్కబడి వున్నాయి.రాతిపై దర్శనమిచ్చే స్త్రీ, పురుష నగ్న శిల్పాలు. పడకగదికి పరిమితం కావలసిన స్త్రీ, పురుష అనంగ క్రీడా భంగిమల అనంత అద్భుతదృశ్యాలు.

హిందూ, జైన సాంప్రదాయాలతో చెక్కబడిన శృంగార వేదం ఆ ఆలయం. రాతికళ నేర్పే రాళ్ళు. రహస్యాలు బహిర్గతంచేసే గోడలు. రాతికి నాతికి కూడా చెమటలు పట్టించే చేష్టలు.

సిగ్గు, ఆశ్చర్యం ఇందుమతిలో. అవి ఆలయాలు అంటే అందులో దేవుడు వున్నాడు అంటే నమ్మకం కుదరలేదు ఆమెకు. కాని ఎదురుగా కనిపిస్తోంది. వివరిస్తున్నాడు మనోహర్.

ఆమెలో ఏదో కదలిక. భుజంమీద వున్న భర్త చేయి ఆమెకు ఆనందం ఇచ్చింది ఆ క్షణం.

"ఇవి ఆలయాలా బావా. ఇందులో దేవుడు వుంటాడా" అడిగింది.

"ఆలయాలే. చూస్తున్నావు కదా.ఇంకా నీకు చాలా చూపించాలి" శ్లేషగా అన్నాడు.



## దేశంలో ఉత్తమ డి.జి.పి. గౌతమ్ సవాంగ్

*ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డి.జి.పి.) గౌతమ్ సవాంగ్ దేశంలోని అత్యుత్తమ డి.జి.పిగా నిలిచారు. 29 రాష్ట్రాల డి.జి.పిల సేవలను, నాయకత్వాన్ని, కేసుల పరిష్కార చొరవ వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాత అత్యుత్తమ డి.జి.పిగా స్కోచ్ అవార్డు గౌతమ్ సవాంగ్‌కి అందించారు.*

*ఎ.పి. పోలీస్ విభాగం గౌతమ్ సవాంగ్ నేతృత్వంలో ఈ ఏడు అత్యుత్తమ పోలీసింగ్‌లో 13 జాతీయ పురస్కారాలు అందుకుంది. గౌతమ్ సవాంగ్ డి.జి.పి. అయితే పిదప వందకు పైగా అవార్డులను ఎ.పి. పోలీసులు గెలుచుకున్నారు.*

*నిత్యం చిరునవ్వుతో, వృత్తిపట్ల నిబద్ధతతో, మెరుగైన ఆలోచనాధోరణితో వ్యవహరించే డి.జి.పి. గౌతమ్ సవాంగ్‌కి 'స్వాతి' అభినందనలు అందచేస్తున్నది. ఇది తెలుగు వారంతా గర్వించదగిన పురస్కారం.* ◆

మొదట చూడటానికే ఇబ్బందిగా భావించిన ఇందుమతి క్రమంగా శిల్పాలను పరిశీలనగా చూడడం గమనించాడు మనోహర్.

ఏడుగంటల సమయంలో ఇద్దరూ గదికి వచ్చారు. గది అద్భుతంగా అలంకరించి వుంది. అలా చేయమని అతను హోటల్ వారికి చెప్పి వెళ్ళాడు.

"ఆలయాల మీద ఆ బొమ్మలు ఏంటి బావా" అడిగింది ఇందుమతి. 'చెబుతాను' అంటూ ఆమెను దగ్గరికి తీసుకున్నాడు. "స్త్రీ, పురుషులు కలుసుకోవడం అంటే యజ్ఞం చేయడం అన్నమాట"

ఆమెను మరింత హత్తుకుంటూ చెప్పాడు.

"నువ్విలాగే అంటావ్‌లే" కొంటెగా అంది కాని దూరం జరగలేదు.

"అనడం కాదు చూపించాను కదా. నీవు గమనించలేదుగాని మన గోవింద రాజ ఆలయం మీద కూడా ఇలాంటి శిల్పాలు వున్నాయి" "అవునా"

"అవును సంసారం చెయ్యడం అంటే అనంగయాగం చేసి సంతాన ఫలాన్ని పొందడం" "స్త్రీ, పురుష సంగమం వాజ్‌పేయి యాగం చేసినంత పుణ్యం ఇస్తుందని బృహదారణ్యక ఉపనిషత్తు చెబుతుంది" మత్తుగా అన్నాడు.

"కామాన్నిశాస్త్రంగా, సంగమాన్నియజ్ఞంగా చూసే సంప్రదాయం మనది"

లాలనగా చెప్పాడు అతనికేసి చూస్తుండిపోయింది ఇందుమతి.

"భాగవతం తెలుసు కదా" "ఊ"

"రాసలీలలో చెలువ యొక్కతె చెక్కు చెక్కుతో మోపిన విభుడు తాంబూల చర్వితము వెట్టె" అంటాడు పోతన. ఓ గోపిక తన చెక్కిలిమీద చెక్కిలి చేరిస్తే తన నోటిలోని తాంబూలాన్ని ఆమె పెదవులకు అందించాడట కృష్ణుడు"

నోరు తెరిచింది ఇందుమతి ఆశ్చర్యంగా.అప్పుడు అందుకున్నాడు ఆమె పెదవులని మనోహర్. దూరం జరగలేదు ఆమె. ఏదో హాయి అనిపించి పెదవులు పెనవేసి అతన్ని హత్తుకుంది.తమకంగా లాక్కున్నాడు తనలో కలిపేసుకోవాలన్నట్లు.

"చెమరించి ఒక బాలసేరిన కొనగోర చతురుడు కుచ ఘర్మ జలమువాపె" అంటూ ఆమె ఎదమీద చేయివేశాడు.

అప్పుడు తెలిసింది దీపం వెలుగులో అన్ని రహస్యాలు అతనికి తెలుస్తున్నాయని సిగ్గుతో ఏం కప్పుకోవాలో తెలియక అతనినే మీదికి లాక్కుంది.

మరోచేత్తో దీపం ఆర్పింది.

దీపం ఆరగానే తాపానికి తన్మయం కలిగింది. తన రహస్యాలు చూశాడన్న కోపంతో బావను బాహువుల్లో బంధించి,తాపకోపంతో పెదవులుకొరికి, ఆచ్ఛాదనలేని ఎదకి అతడిని వస్త్రంగా చేసుకుంది.

ఇద్దరిలో ఒకరినొకరు ముంచెత్తాలన్న వేగం, గట్లు తెగిన ప్రవాహం, నది సముద్రంలో కలిసినట్లు, ఏ సగం ఎవరో తెలియనట్లు, అనంగ యజ్ఞంలో పూర్ణాహుతి చేసినట్లు...

ఉదయం పదకొండుగంటలకు మెలుకువవచ్చింది ఇద్దరికీ... చిలిపిగా ఆమెకేసి చూశాడు మనోహర్.

కళ్ళతో నవ్వి, చెంపమీద కొట్టి, దగ్గరకు లాగింది ఆప్యాయంగా.

ఇంట్లోకి అడుగుపెడుతున్న మనోహర్, ఇందుమతులను చూసి అడిగింది అమ్మమ్మ.

"ఏ ఊరు వెళ్ళారే" అని.

"ఏ ఊరు అయితే ఏం... యజ్ఞం చేసి వస్తున్నాం" తృప్తిగా చెప్పింది ఇందుమతి.



Scanned with CamScanner




ఒకప్పటి రోజుల్లో అందరికీ- ఎవరూ కూడా అనారోగ్యవంతులు కానే కాకూడదనే తీరు ఆలోచన ఉండేది.దాంతో ఆరోగ్య సూత్రాలని పాటల ద్వారా, పద్యాలద్వారా, పండుగల్లో నైవేద్యాలద్వారా ప్రచారం చేస్తూండేవాళ్ళు.

ఈ రోజుల్లో కూడా వ్యాధులగురించిన ప్రచారం ఉందిగాని- ఫలాని వ్యాధి లక్షణాలివీ- ఇలాగాని మీరుంటే ఫలాని వైద్యశాలకి రండి అనే తీరు ప్రకటనలూ, ప్రచారాలూ మాత్రమే ఉంటున్నాయి.

కాళ్ళా గజ్జీ కంకాళమ్మా
వేగూ చుక్కా వెలగామొగ్గా
మొగ్గా కాదూ మోదుగ బావీ
బావీ కాదూ బచ్చలిపండూ...

ఇలా ఉన్న పాటలో కాళ్ళకి గజ్జిగాని వస్తే ఏ తీరు వేరుతో వైద్యం చేసుకోవాలో, దానికి తగ్గనట్లైతే మరి ఇంక ఎన్ని తీరులుగా ఆ గజ్జిని నివారించుకోగల ఔషధాలున్నాయో వాటి వివరణ ఉంది.అలాటి పాటలెన్నో బాల్యంలో పిల్లలకి ఆటపాటల్లో పాడుకునే వాటిగా చేసేసి మంచి ప్రచారాన్ని కల్గించేశారు.

అలాగే బాగా వర్షాలు దిమ్మరించి కురిసే రోజుల్లో వచ్చే వినాయకచవితి పండుగకి-

వినాయకుడికి ఉండ్రాళ్ళు ఇష్టమనే సాకుతో వర్షాకాలంలో ఆవిరిమీద ఉడికిన ఆ ఉండ్రాళ్ళని వైద్యరూపంలో ప్రసాదంగా పంచేవారు- ప్రతి ఇంటా చేసుకునేలా ఆచారాన్ని అమర్చారు.

ఉగాదికి 6 రుచుల పచ్చడీ, శ్రీరామనవమికి పానకం, వడపప్పు, మిగిలిన అన్ని రోజుల్లోనూ ప్రతి దేవాలయంలోనూ దధ్యోదనం, పులిహారలని -

ప్రసాదాలుగా చేసి సార్వకాలీన వైద్య ఔషధాలని మనకి సంప్రదాయంలో భాగంగా అందించేశారు. ఇప్పుడు ఆ విధానాల్లేవు.

## హితం-మితం-సకాలీనం

ఏ రోజు భోజనాన్ని సరైన ఒకే సమయంలోచేయాలంది ఆయుర్వేదం. పాలు తెచ్చేవాడు ఈ రోజున ఆరుగంటలకీ, రేపు ఎనిమిదింటికీ, మరు రోజు తెలవారుజాము నాలుగుగంటలకీ తెస్తే ఆ పాలవాణ్ణి మనం ఉంచుకుంటామా?

అదే తీరుగా పొట్టకూడా సరైన ఓ సమయానికి తనని ఖాళీచేసుకుని అన్నం తినడానికంటూ సిద్ధంగా ఉంటుంది.ఆ సమయంలో తినకుండా రోజుకి ఒక్కో సమయం చొప్పున పొట్టలోకి అన్నాన్ని పడేస్తే ఆ అవయవం ఎంతగా దెబ్బతినదు మరి?

## హెల్త్ ఇన్సూరెన్సులు

చాలామందిలో ఓ కొత్త ఆలోచన వచ్చింది ఇటీవల. దురదృష్టవశాత్తూ రోగం వస్తే మనం కట్టిన హెల్త్ ఇన్సూరెన్సుద్వారా వైద్యమంతా ఉచితమే కదా! ఇబ్బందేముందని. ఈ ఊహ చాలాతప్పు.

అనారోగ్యం ఒకరికంటూ కుటుంబంలోవస్తే అతని నిమిత్తం ఆలనాపాలనా కోసం మిగిలిన అందరికీ తమతమ నిత్య కార్యక్రమాలు దెబ్బతింటాయి.

అదీకాక అతనో, ఆమెగానీ ఆస్పత్రిలో ఉంటే ఔషధాలూ, వైద్యసేవా క్రమంతప్పక జరుగుతూ ఉండచ్చేమోగాని, బాధపడే ఆ వ్యక్తుల బాధని ఎవరు పంచుకుంటారు? వైద్యం ఉచితమే కదాని వ్యాధి బాధగా, ఉచితంగా పడగలమా?

## కరోనా మార్గదర్శకం

దురదృష్టవశాత్తూ ప్రపంచ దేశాలన్నింటినీ కదిల్చివేసిన కరోనా రాక ఓ తీరుగా ఎందరిలోనో ఆరోగ్య శ్రద్ధ ఉండాలనే బుద్ధిని కల్గించింది.

రుచో పచో ఇంటి భోజనమే చేయాలనే ఊహని పుట్టించింది ఎందరికో.

మళ్ళీ ఎప్పుడైతే కరోనా టీకా వచ్చిందో- కొద్దిగా లాక్‌డౌన్ సడలింపబడిందో-అంతే! మళ్ళీ కుక్కతోక వంకరన్నట్టుగా పాతధోరణే ప్రబలి పోయింది- ప్రబలిపోతుంది కూడా.

ఆదివారం వచ్చిందనగానే కుటుంబం మొత్తం ఉదయం 9కి లేవడం, కొద్దిగా ఫ్రెష్ అయ్యారో లేదో ఏదో ఓ హోటల్‌కెళ్ళి అల్పాహారాన్ని పూర్తిచేసి ఎవరో ఓ స్నేహితునింట్లో మధ్యాహ్నంవరకూ బాతాఖానీ కొట్టి మళ్ళీఎక్కడో ఓ హోటల్లో భోజనంముగించి,

రాత్రికోసం ఆహార పదార్థాలని ప్యాక్ చేయించుకుని తెచ్చుకోవడమనేది ఓ ఫ్యాషన్‌గా మారిపోయింది. దాన్నే లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్నట్టుగా భావించడం అయిపోతుంది.

## నివారణోపాయం

తెలిసి తెలిసి ఇలా అనారోగ్యంపాలై వైద్యంకోసం తిరిగి తిరిగి, మనోవేదనకి పాల్పడి ఇటు ఆర్థికంగా, అటు హార్దికంగానూ బాధపడేకంటే తేలికైన నివారణోపాయాలు మన ముందు-నిత్యం పాటించదగినవెన్నో ఉన్నాయి. వాటిలో కొన్నిటిని చూద్దాం!

1. తెల్లవారుజామునే లేద్దాం! అపరిశుభ్ర హానికర కణాలు తొలగడంకోసం గోరువెచ్చనినీటిని తాగుదాం!

2. ఆకలి వేస్తున్న సమయంలోనే అల్పాహారాన్ని తిందాం! కాఫీ, టీలని రోజుకి రెండుమార్లకంటే తాగకుండా చూసుకుందాం!

3. ఇంటి భోజనాన్నే పట్టుకెళ్దాం! ఒకవేళ అన్నం ఆ పాటికి ఇంట్లో సిద్ధం కాకపోయినట్లైతే అటుకులని కడిగి దాంట్లో చిక్కటి మజ్జిగని పోసుకుని ఆఫీసుకో, సంస్థకో లేక పనిచోటుకో పట్టుకెళ్ళి తినినట్లైతే ఆకలిని ఆపుతుంది ఆ భోజనం.

4. ఫాస్ట్‌ఫుడ్స్, పిజ్జా వంటివాటిని క్రమంగా తగ్గించేసుకుందాం! వాటి బదులు ఒక పండుని తినడం మొదలెడదాం! రోజూ తేనే, నిమ్మరసం కలిపిన ద్రవాన్ని కొద్దిగా తాగినట్లయితే ఎంతో ఆరోగ్యం తప్పక సిద్ధిస్తుంది. వస్తున్నది మంచి వేసవి కాబట్టి పల్చటి మజ్జిగ, నిమ్మరసం, కొత్తిమీర కలిపి తాగుదాం!


ఈ తీరు ప్రచారం ఎక్కడా దాదాపుగా జరగదు విస్తృతంగా. ఇలా ఎవరికి వాళ్ళు జాగ్రత్తపడితే ఇన్ని ఆస్పత్రులూ, ఇందరు వైద్యులూ, ఇన్ని రోగాలూ ఉండనే ఉండవు. ఇలా చేసుకోని పక్షంలో 'ప్రపంచ ఆరోగ్య ఉత్సవ దినం' కూడా ఓ వేడుక దినమే అవుతుందనేది యథార్థం!!!



Scanned with CamScanner



# ఒత్తిడి హుష్‌కాకి



ఎప్పుడూ తీరికలేకుండా, పరుగులు పెడుతూ పనిచేస్తున్న వృత్తిదారులకు నేటి పరిస్థితి పూర్తి రిలాక్సేషన్‌ను ఇచ్చిందని చెప్పుకోవాలి. ప్రతి కూల పరిస్థితులు అన్నింటినీ పక్కనపెడితే తమ జీవితంలో పట్టునుని పదిరోజులు కూడా విశ్రాంతి తీసుకోలేని వర్క్‌హాలిక్స్‌కు కొన్నినెలలు విశ్రాంతి లభించింది.

అంటే, పనిపట్ల నిబద్ధత,శ్రద్ధ, హార్డ్‌వర్క్ వంటి వన్నీ పూర్తి ఫలితాలు, ప్రయోజనాలు ఇచ్చే మాట నిజమే. కాని, మధ్య మధ్యలో రిలాక్సేషన్ అనేది అత్యవసరం. శరీరానికి, మనస్సుకు అప్పుడప్పుడూ విశ్రాంతి ఇస్తుండాలి లేనట్లయితే మంచికంటే హానేఎక్కువ జరుగుతుంది.

ఆరోగ్యం దెబ్బతింటుంది. దీర్ఘకాలంలో పనిలో పర్ఫార్మెన్స్ సన్నగిల్లుతుంది.

డాక్టరా? టీచరా? వ్యాపారవేత్తా? రాజకీయ నాయకులా? అన్నదాంతో నిమిత్తం లేకుండా అనుకూల దృక్పథాన్ని మెయిన్‌టెయిన్ చెయ్యడానికి, ప్రశాంతతను అనుభవించడానికి ఏవిధంగా రిలాక్సవ్వాలన్న విషయాన్ని అభ్యసించడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడం, ఫిట్‌గా వుండడం అంత ముఖ్యం.

## ఏ దేశాల్లో ఎలా

ప్రపంచంలోని విభిన్న సంస్కృతులలోని ప్రజలు విభిన్న మార్గాల్లో రిలాక్సవుతుంటారు.

పని విషయంలో జపనీస్ ఎంత విలువలతో వుంటారో వ్యక్తిగత పునరుత్తేజంకోసం కొంత సమయాన్ని తమకోసం కేటాయించుకోవడంలోనూ అంతే నిరాడంబరంగా వుంటారు.

హోలిస్టిక్ హీలింగ్, షిన్‌రిన్-యోగు (ఫారెస్ట్-ఎయిర్ బాతింగ్, వాకింగ్) వంటివి చేస్తారు. అడవుల్లో నడవడమే కాకుండా కొద్దిరోజులు వుంటుంటారు కూడా. ఇవి వారి జీవితంలో అంతర్భాగాలు.

వీటివల్ల తమలోని శత్రుత్వ ధోరణి, డిప్రెషన్ వంటివి తగ్గడం తదితర అనుకూల ప్రభావాలుంటాయన్నది వారి నమ్మకం. అత్యంత చురుకైన జీవితం సాగించే జపనీయులు ఒత్తిడి తగ్గించుకోవడానికి ఇది అత్యంత ప్రభావవంతమైన ప్రక్రియగాభావిస్తారు.

రష్యన్లు వర్క్‌హాలిక్స్‌గా పేరొందారు. వారి వర్క్‌వీక్‌ను చాలా అద్భుతంగా ప్లాన్‌చేసుకుంటారుకూడా. వారాంతాలు వచ్చేసరికి, బ్యాగ్స్ ప్యాక్ చేసేసి తమ వాహనాల్లో వేసుకుని, సాధారణంగా నగరాలు, పట్టణాల శివార్లకు ప్రయాణం కట్టేస్తారు.

సరదాలకు, స్విమ్మింగ్, టెన్నిస్, జిమ్‌లో వర్కవుట్లకు, ఇంకా ఏది బావుందనుకుంటే ఆ యా కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇచ్చుకుంటారు. హాయిగా రిలాక్సయి, ఒత్తిడికి చెక్ చెప్పి, మళ్ళీ పని వారానికి తాజాగా సిద్ధమైపోతారు.

ఆఫ్రికన్లకు సంగీతం,రిథమ్,సౌండ్స్‌పట్ల మక్కువ ఎక్కువ. కమ్యూనిటీ డ్యాన్సులుచేసి రిలాక్సవుతారు. కుటుంబసభ్యులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారితో ఈ డ్యాన్సులతో అనుబంధాన్ని మరింత పెంచుకుంటూ రిలాక్సవుతారు.

మెడిటేషన్, రిథమిక్ చాంట్స్, డ్రమ్‌బీట్స్ డ్యాన్సులతో కలగలసి వుంటాయి.

ఇవన్నీ తమ మనస్సు, శరీరాలపై అనుకూల ప్రభావాన్ని చూపుతాయని విశ్వసిస్తారు.

ఇలా ఒక్కో దేశంలో ఒక్కో రిలాక్సేషన్ ప్రక్రియల్ని పాటిస్తుంటారు.

మెడిటేషన్ అనేది అత్యంత ప్రాచీన,ప్రసిద్ధిగాంచిన రిలాక్సేషన్ ప్రక్రియకాగా ప్రపంచవ్యాప్తంగా దీన్ని అనుసరించి మానసిక స్వాంతన చిక్కించుకుంటున్నారు. ఇక్కడ మానసిక క్రమశిక్షణపై ఫోకస్‌వుంటుంది. ప్రస్తుత స్థితిని మరింత మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా సాగుతుంది. శరీరానికి, మనస్సుకు, అద్భుతమైన రిలాక్సేషన్ ప్రక్రియ. విభిన్న రూపాలు యోగ, పిలేట్స్,థాయ్‌చి (బ్యాలెట్‌ వంటి వ్యాయామం) కదలికల్లోనూ మెడిటేషన్‌కలగలిసి వుంటుంది.

## చురుకుదనం

ఎక్కువ శారీరక చురుకుదనం కోరుకునే వారికి సైకిలింగ్, జాగింగ్, ఇతర అనేక క్రీడలు చెడు ఎమోషన్లను, కోపం-ప్రతికూల శక్తి వంటి వాటి నుంచి బయటపడడానికి బాగా ఉపయోగపడతాయి. పడకమీద విశ్రాంతిగా చేరి మంచిపుస్తకం చదువుకోవడం, మధురమైన సంగీతం వినడం ఒత్తిడి నుంచి బయటపడే ఇతర మంచి మార్గాలు.

ఓ రోజు అంతా స్పాలో గడపడంవల్ల కూడా వృత్తిదారులు రిలాక్సవుతుంటారు.

ఫేషియల్స్, మడ్ బాత్స్, మసాజ్‌లు, ఆక్యుపంక్చర్ థెరపీలు, మానిక్యూర్‌లు, పెడిక్యూర్‌లు, బాడీ ర్యాప్స్ వంటివి ఏవైనా అప్పుడప్పుడు చేయించుకుంటుంటే ఒత్తిడి మాయమైపోయి, ప్రశాంతంగా వుంటుంది.

మరో గొప్ప రిలాక్సేషన్ ప్రక్రియ సామాజిక అనుబంధాలు. ఖాళీ సమయంలో మనస్సుకు నచ్చిన వారిని కలిసి కబుర్లు చెప్పుంటే, మంచి ఎక్స్‌పోజర్ వుండడమే కాకుండా, విభిన్న అభిరుచులు, అభిప్రాయాలు తెలుస్తాయి.

మానసిక, శారీరక, భావోద్రేక, ఆధ్యాత్మిక అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడంలోనే రిలాక్సేషన్ దాగుంటుంది. అటువంటి రిలాక్సేషన్ ఒత్తిడికి దూరంగా వుంచుతుంది. ఎవరికి ఎప్పుడు, ఎలా బావుంటుందనుకుంటే అటువంటి రిలాక్సేషన్ పద్ధతుల్ని అనుసరించాలి.



Scanned with CamScanner



సీనియర్ రైటర్

## మల్లాది వెంకటకృష్ణమూర్తి

సీరియల్

టి.వీలో ఓ ఫైనాన్షియర్ వర్ణచిత్రాన్ని చూపిస్తున్నారు · అతను మరణించాడని రేపే అంత్యక్రియలని ఆ వార్తని చూస్తున్న ఆ చిత్రకారుడు అదిరిపడ్డాడు. ఆ ఫైనాన్షియర్ చిత్రాన్ని తను గీసి 24 గంటలు కాలేదు. ఇంతలోనే మరణించాడా?! అతనొక్కడే కాదు, అలా తను గీసిన వర్ణచిత్రాలలోని వారంతా వరసగా మరణిస్తుండటం చూసి ఇదెలా సంభవమని ఆందోళనలోపడ్డాడు

# 'వర్ణచిత్రం'లో

ఇలాంటి సంఘటనలెన్నో

**వచ్చేవారమే ప్రారంభం!**

# మళ్ళిన వయసులో



దాంపత్యబంధంలో భార్యాభర్తలను బాగా దగ్గరికి చేర్చేది, ఒకరికొకరుగా బతికేలా చేసే అంశాలలో సెక్స్ కూడా ఒకటి. అయితే వయసుతో సెక్స్‌సామర్థ్యం, సెక్స్‌కోర్కెలు తగ్గటం సహజం. అలాగని వయసు మళ్ళగానే సెక్స్ అవసరమే వుండదనేది అబద్ధం. వయసు పెరిగినా కావాలనిపించే అంశాలలో సెక్స్, దగ్గరితనం రెండూ వుంటాయి. 'రిటైర్ అయ్యారు... అయినా ఏమిటి ఆ యావ' అని మగాళ్ళను ప్రశ్నించే ఆడవాళ్ళు కనిపిస్తారు.

మనం ఇంకా ఏమైనా చిన్న పిల్లలనుకుంటున్నారా అని నిలువరించే వారు వుంటారు. అది సామాజిక ఒత్తిడివల్ల ఏర్పడిన అభిప్రాయం, నోటినుండి వచ్చే మాటే కాని, నిజానికి సెక్స్ కోర్కెలు, ఇద్దరు కలిసి వుండాలనే ఆలోచనలు ఏ వయసుకు తగ్గవు.

## వయసు కారణం కాదు

వయసుకు సెక్స్‌కి సంబంధం లేదంటూ ఇటీవల బ్రిటన్‌లో జరిపిన సర్వేలో తేలింది. వయసుతో సెక్స్ పట్ల ఆసక్తి తగ్గిపోతుందనే అబద్ధం అని ఆ సర్వే నిర్వహించిన వారు తేల్చారు.వయసు పెరిగినతర్వాత మగవారికన్నా సెక్స్ ఆసక్తి మగువలకు వుండదు అని చాలామంది అనుకుంటారు ఇదేకాదు వయసు మళ్ళినవారి సెక్స్‌పట్ల వున్న ప్రతి అభిప్రాయం తప్పేనంటున్నారు పెద్దలు.

షష్టిపూర్తి వయసు నుండి ఏడు పదుల వయసు వైపు వెళుతున్న మగవారిలో దాదాపు 85 శాతం మంది సెక్స్ విషయంలో చురుకుగా వ్యవహరిస్తున్నారు. డెబ్బైదాటి 80కి చేరుతున్న వారిలో 60శాతం సెక్స్‌హుషారు కనిపించగా, 80దాటిన తర్వాత కూడా 32 శాతం మగవాళ్ళు లైంగిక సంబంధాలకు, అనుభవాలకు సుముఖం అంటున్నారు.

మహిళలలో ఆ సెక్స్ చురుకుతనం కొంచెం తక్కువగా వుంటున్నది. మగవారి కన్నా ముందుగా సెక్స్ విముఖత వారిలో కనిపిస్తున్నది. అయితే అమెరికాలో జరిగిన సర్వేలో సెక్స్ విషయంలో వయసు మళ్ళిన ఆడవారు మగవారికి ఏ మాత్రం తీసిపోవటంలేదని తేలింది. అసలు వయసు సెక్స్‌కి అడ్డంకి కాదని, ఇతర అనారోగ్య సమస్యలవల్ల, సంసార జీవితంలో ఏర్పడిన అసంతృప్తి, భార్యాభర్తల మధ్య వచ్చిన విభేదాల వంటివాటివల్ల సెక్స్‌కి దూరమవుతున్నారుగాని లైంగిక కోర్కెలు కరువైకాదన్నది మరో పరిశోధనలో తేలిన విషయం.


## ఆడవారిలో ఆనందం

వయసుతోపాటువచ్చే సెక్స్ మార్పులు అనే అధ్యయనంలో రెండువేల ఐదువందలకు పైగా పురుషులు,మూడువేల రెండువందల మంది స్త్రీలు పాల్గొన్నారు. వీరంతా కూడా 50 ఏళ్ళకు పైబడినవారే. వారందరికి ఒక ప్రశ్నాపత్రం ఇచ్చి వారి లైంగిక జీవితం 50ల వయసులో ఎలా వున్నది వివరించమన్నారు. అలా ఒక పదేళ్ళపాటు వారి లైంగిక అంశాలను గమనించారు. అందులో వారికి కలుగుతున్న సెక్స్ కోర్కెలు, ఆ సెక్స్‌కోర్కెలుకలుగుతున్న సందర్భాలు, సెక్స్‌కోరిక తీవ్రత, స్థాయి, ఎంత తరచుగా సెక్స్‌లో పాల్గొంటున్నారు అనే అంశాల మీద ప్రశ్నలు అడిగారు. పురుషులను విడిగా అంగస్తంభన అంశాల మీద పరిశీలించారు.



Scanned with CamScanner

# మజా



• వయసుతో కోర్కెలు తగ్గవు • మగవారు మరింత చురుకుగా
• కాదనుకున్నా కలుగుతాయి • కొత్త ప్రారంభం... ప్రయోగాలు

స్తంభన సమస్యలు ఏర్పడుతున్నాయా! గతంలో కన్నా స్తంభనకు సమయం ఎక్కువ పడుతున్నదా, స్తంభించి వుండే సమయంలో వచ్చిన మార్పుల మీద సమాచారం రాబట్టారు. అదేవిధంగా స్త్రీలను సెక్స్ కోర్కెలు ఎలా కలుగుతున్నాయి, కొత్తగా ఏ అంశాలు సెక్స్‌వైపు మనసును మళ్ళిస్తున్నాయి, ఎంతగా సెక్స్‌ను ఆనందిస్తున్నారు, అందులో లభిస్తున్న తృప్తి ఎటువంటిది, దానిలో వచ్చిన మార్పు ఏమిటి అనేవి వారిని ప్రశ్నించి తెలుసుకున్నారు.

సెక్స్ అంశాలమీద జరిగిన ఇటువంటి సర్వేలు పరిశోధనలు వగైరాలన్ని కలిపి ఆసక్తికర ఫలితాలను వెల్లడించాయి. వయసు మళ్ళుతున్నా సెక్స్‌లో చురుకుగా వ్యవహరించటం ఆరోగ్యకర లక్షణంగా వారు తేల్చారు. ఎవరైతే లైంగికంగా చురుకుగా వుంటారో వారి ఆరోగ్యం బాగుంటుంది.ఏవేవో కారణాలతో సెక్స్‌కి దూరం అవటం అయితే వయసుతోపాటు వచ్చే శారీరక, మానసిక సమస్యలకు దగ్గరవటమేనని వివరించారు.

## సెక్స్ తగ్గితే...

ఏభైఏళ్ళు పైబడినవారి సెక్స్ జీవితానికి, వారి శారీరక ఆరోగ్యానికి సంబంధం వుంటుంది. ఎవరైతే ఏభై ఏళ్ళకే అంగస్తంభన సమస్య ఎదుర్కొంటున్నారో వారికి డయాబెటిస్ వచ్చి వుంటుంది.

ఆ డయాబెటిస్‌ని నిర్లక్ష్యం చేస్తే క్రమంగా సెక్స్‌ను మరచిపోవాల్సి వస్తుంది. సెక్స్‌కోర్కెలు, చురుకుదనం తగ్గుదల డయాబెటిస్‌లేని వారిలో కూడా కనిపించవచ్చు. అటువంటి వారు తమ రోజువారి జీవితంలో చురుకుదన్నాన్ని కోల్పోతారు.

నడకలో వేగం తగ్గుతుంది. కాళ్ళు, కీళ్ళు నొప్పులు ఫిర్యాదు చేస్తుంటారు.

చివరికి వారు దీర్ఘకాల అనారోగ్యాల బారినపడే అవకాశాలు పెరుగుతాయి. అంగస్తంభన సమస్య మొదలైందంటే మగవారిలో రక్తనాళ, గుండె సమస్యలు పెరగబోతున్నాయన్నది సంకేతం.

సెక్స్‌పట్ల మక్కువ తగ్గటం మగ, ఆడలిద్దరికీ అనారోగ్య సంకేతమే. పడకగది విముఖత అనేది వారిలో బయటపడని అనారోగ్య లక్షణం. క్రమంగా ఆ అనారోగ్యం ఏదో వెలుగులోకి వస్తుంది.

మానసికంగా చిరాకు, నిస్సత్తువ ఇతర బాధలు కారణంగా చెప్పి లైంగిక అనుభవానికి దూరం అవుతుంటారు ఆడవారు. అలాంటి వారు వైద్యుని సంప్రదించటం అవసరం. ఆ అనారోగ్యంతో శరీరం మీద, అలంకరణ మీద శ్రద్ధ తగ్గుతుంది.

అలా తగ్గిన శ్రద్ధ సెక్స్‌కి దూరం చేస్తుంది. పెరుగుతున్న వయసుకు, ఆ వయసులో ఆరోగ్యానికి, నాటి వరకు అనుభవించిన సెక్స్ జీవితానికి సంబంధం వుంది. సెక్స్‌వల్లనే ఆ తర్వాతి వయసులో మెరుగైన ఆరోగ్యాన్ని కొనసాగించగలరు.

వయసు మళ్ళిన తర్వాత సెక్స్‌లో చురుకుగా వున్నవారిలో ఆలోచనలు ఆరోగ్యంగా, శారీరకంగా చేసే పనుల్లో చురుకుగా, ప్రవర్తనలో లోపం లేకుండా అందరినీ ఆకట్టుకుంటారు.

## హుషారు పెంచేది

సెక్స్ అనేది శారీరక సుఖం, తృప్తిని మాత్రమే కాదు మెదడుకు ప్రశాంతతని ఇస్తుంది. మనుషుల్లో హుషారు తెస్తుంది.సంతృప్తికర సెక్స్ తర్వాత మనసు తేలిపోతూ, కొత్త శక్తి వస్తుంది. మార్పుకు కారణం సెక్స్‌లో పాల్గొన్నప్పుడు మెదడు ప్రభావాన విడుదలయ్యే ఎండార్ఫిన్‌లు. వీటిని 'ఫీల్‌గుడ్ హార్మోన్'లు అంటారు. అవి విడుదలైనప్పుడు మనసు ప్రశాంతత, ఆనందం కలుగుతాయి.

ఎండార్ఫిన్‌లు అధికంగా ఉత్పత్తి అయితే వాటి ప్రభావాన రోగనిరోధక వ్యవస్థ మెరుగువుతుంది. తృప్తికర సెక్స్ జంటని మరింత దగ్గర చేస్తుంది. ఎప్పుడూ భాగస్వామిని అంటిపెట్టుకుని వుండాలన్న కోరిక వస్తుంది. అది వారి బంధానికి బలమిస్తుంది. భార్యాభర్తల మధ్య అవగాహన వారి మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. విభేదాలు లేని సంసారం ఇచ్చే ఆనందానికి వెలకట్టలేము.

సెక్స్ అనేది పడకగదిలోచేసే వ్యాయామం వంటిది. ఆ వ్యాయామం శరీరంలోని క్యాలరీలను కరిగిస్తుంది. సెక్స్‌లో నిమిషానికి 4 క్యాలరీలు కరుగుతాయన్నది లెక్క. కాబట్టి సెక్స్‌ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం బాగుపడటం, చక్కని శరీరరూపం నిలవటంసాధ్యమే.

వయసు మళ్ళిన తర్వాత సెక్స్ ఆసక్తి తగ్గకూడదన్నా, సెక్స్‌వల్ల వచ్చే లాభాలనన్నింటినీ పొందాలన్నా దంపతులు ఒకరికొకరు సహకరించుకుంటూ, కొత్తరకం ప్రయోగాలు చేసుకోవటం అవసరం. ఈ వయసులో ప్రయోగాలా! అనే సందేహం అనవసరం. వయసుకు తగిన భంగిమలను ఎంచుకోవాలి.

శరీర కదలికలకు తగిన భంగిమలను ప్రయోగాత్మకంగా ప్రారంభించవచ్చు. సంసార జీవితపు ప్రారంభ దశలో సెక్స్‌గురించి తెలుసుకునేందుకు కొత్తజంటలు పలు రకాల ప్రయత్నాలు చేస్తారు.

సెక్స్ బొమ్మలు చూస్తారు. ఇద్దరు కలిసికట్టుగా వాటిని చూసి ఆనందించి, అనుసరిస్తారు. సెక్స్‌జీవిత ప్రారంభంలో ఎన్నిరకాల ప్రయత్నాలుచేసి గరిష్టతృప్తి పొందుతారో అదేవిధంగా వయసు మళ్ళిన తర్వాత సెక్స్ జీవితం కొనసాగింపుకు తిరిగి అటువంటి ప్రయత్నాలనే చేయాల్సి వుంటుంది.

పెద్దల్ని సంప్రదించి తమ వివాహ జీవితాన్ని మధురం చేసుకుంటాయి కొత్తజంటలు.

డి. ప్రణయ కుమార్

# నేనెవరో తెలుసా!

సమాజంలో పలురకాల ఉద్యమాలు పుడుతుంటాయి. స్వార్థప్రయోజనాల కోసం కొందరు పుట్టించే ఉద్యమాలు కొన్ని అయితే, ప్రజాప్రయోజనముకోసం సంయుక్తంగా చేసే ఉద్యమాలు మరికొన్ని ప్రతి ఉద్యమం ద్వారా పాత నాయకులు ఎదగటంలేదా కొత్త నాయకులు పుట్టుకు రావటం జరుగుతుంది. ఆ ఉద్యమంలో వేలమంది పాల్గొంటారు. త్యాగాలు చేస్తారు. కాని తమకంటూ ఏమీ ఆశించకుండా తమకోసం ఏదీ మిగుల్చుకోకుండా మరుగున పడిపోతారు కొందరు.

ఆ రెండవ కోవకు చెందిన వ్యక్తి ఒకరున్నారు. ఆయన ప్రస్తుతం గుర్తుకురావటానికి కారణం ఆంధ్ర దేశంలో నేడు నలుగుతున్న చర్చ. ఈ రాష్ట్రానికి చెందిన ఒక కర్మాగారం, ప్రజల త్యాగాలతో సాధించుకున్నది. ప్రైవేటుపరం కాబోతున్నది. అది ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నది.

నిజానికి ఆ కర్మాగారం సాధించుకున్ననాటికి, ఇప్పుడు ఆందోళనలో పాల్గొంటున్న తరం పుట్టి వుండదు. వారికి ఊహ తెలియని కాలంలో జరిగిన ఉద్యమం, ఆ సమయంలో తన ప్రాణాలు త్యాగం చెయ్యటానికి సిద్ధమయిన ఆ త్యాగమూర్తి గురించి ఇప్పుడు తెలుసుకోవాలనుకుంటున్నారు.

ప్రతి పెద్ద నడక చిన్న అడుగుతోనే మొదలవుతుంది. అలాగా ఒక వ్యక్తి ఆనాడు ఇచ్చిన నినాదం, వేసిన అడుగులు గొప్ప ఉద్యమంగా రూపుదిద్దుకున్నాయి. తన ఊరుకాదు, తన జిల్లా కాదు, కాని అది తన ప్రాంతం. తన ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించే కర్మాగారం. అది ఇవ్వాల్సినది, ఇస్తామన్నది. ఏ కారణంచేతనో ఇవ్వకుండా అడ్డుపడుతున్నది.

పైగా ఆ నిర్ణయం తీసుకునే వ్యక్తి తాను బాగా అభిమానించే నాయకురాలు అధికారంలో వున్నది. తాను సభ్యుడిగా వున్న పార్టీ.

కాని ఇవి ఏవీ ఆయనకు పట్టలేదు. ఒక చిన్న సంచీలో దినవారీ అవసరమయిన వస్తువులు, ఒక జత అదనపు బట్టలు తీసుకుని బయలుదేరాడు. తాను ఎక్కడికి వెళుతున్నది, ఏమీ చేయబోతున్నది అతని మనసుకుమాత్రమే తెలుసు.

స్టేషన్‌లో దిగాడు. తాను ఎంచుకున్న నినాదం చేస్తూ, పిడికిలి బిగించి స్థిరంగా అడుగులు వేసుకుంటూ ఆ జిల్లా కలెక్టర్ ఆఫీసువైపు సాగిపోయాడు. ఆ కలెక్టర్ భవనం ముందు కూర్చుని నేను ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటున్నా అంటూ కూర్చున్నాడు. అప్పటికప్పుడు ఆయనచుట్టూ జనం చేరారు. తనకోసం ప్రాణత్యాగం కోసం సిద్ధపడిన ఆ నేత ఎవరా! అని విచారణ మొదలుపెట్టారు.

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు **ఇన్‌లాండ్ కవర్‌పై** రాసి స్వాతిచిరునామాకు **10 ఏప్రిల్ 2021 తేదీలోగా** పంపించండి.
కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి **₹500/-** నగదు బహుమతిని అందజేస్తాం.

పథకాలు అంతగా పట్టించుకోలేదు. ఇలాంటి వాళ్ళని ఎంతమందిని చూడలేదు అనుకునివుంటారు. కాని మీరు ఎందరినో చూసి వుండటం వేరు నన్ను చూడటం వేరు అన్న ధీమాలో కూర్చున్నాడు ఆయన. అప్పటికి ఆ జిల్లా కేంద్రం నుండి పత్రికల ప్రచురణ కూడా సరిగా లేదు. అయితేనేం ఆయన దీక్ష విషయం ఆ నోట ఈ నోటా బాగా సాగింది.

ప్రభుత్వ రేడియో కూడా రోజువారి ఆయన దీక్ష, ఆరోగ్య పరిస్థితి ప్రజలకు చేరవేయక తప్పలేదు.

తన జాతికోసం ఇంతగా పరితపించి, దీక్ష చేస్తున్న ఈ వ్యక్తి ఎవరు అనే వెతుకులాట అప్పుడు మొదలైంది. అయితే ఇలా నిరాహార దీక్ష చెయ్యటమనేది ఇప్పుడు మొదటిసారిగా చేయటం లేదు. ఆయనలోని భాషా జాతి అభిమానం చాలాకాలం క్రితమే వెల్లడైందని తేలింది. బ్రిటీష్‌వారి కాలంలో దక్షిణాదంతా మద్రాసు రాష్ట్రంగా వుండేది.


ఆంధ్రులకు ప్రత్యేక భాషా రాష్ట్రం కావాలన్న తీర్మానం 1914వ సంవత్సరములోనే జరిగింది. కాని స్వాతంత్ర్యం వచ్చినతర్వాత కూడా ఆ డిమాండ్‌ని అంగీకరించలేదు. నాడు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం డిమాండ్‌తో మద్రాసులో నిరాహారదీక్షకుకూర్చున్నాడు ఈయన. తన రక్తంతో నాటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంకి ఉత్తరం రాశాడు. ఐతే నాడు ఆయనచేత నిరాహారదీక్ష విరమింపచేశారు. ఆ తర్వాత పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష సాగింది. ఆ విధంగా ఆంధ్ర రాష్ట్రంకోసం నిరాహారదీక్ష మార్గాన్ని ఎంచుకున్న తొలి వ్యక్తి అతనే. ఆయన పుట్టింది సాదాసీదా నిరుపేద సామాజికంగా వెనకబడిన వర్గంలో.

తల్లిదండ్రులిరువురిని చిన్నతనంలోనే కోల్పోయాడు. బంధువుల అండతో కర్నూలు జిల్లాలో స్కూల్ చదువువరకు చదివాడు. నాటినుండే ఆయనది గాంధేయమార్గం. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టుకాబడి జైలుశిక్ష అనుభవించాడు.

1948లో నైజాం ప్రాంతంచేరి రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు. ఉద్యమాలలోకి రాక ముందు ఆయన నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీలో చేరాలని ప్రయత్నం చేశాడు. సత్యాగ్రహమే ఆయుధంగా పనిచేశాడు.

1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినతర్వాత గాంధీజీ బోధనలకి అనుగుణ జీవితంకోసం గాంధీమిషన్ పేరుతో ఒక సంస్థను స్థాపించి స్వచ్ఛందసేవలో, నిమ్నవర్గాల ప్రగతికోసం కృషిచేస్తూ వుండేవారు.

తాను మకాం ఏర్పరుచుకున్న ఆ పట్టణంలో పొట్టిశ్రీరాములు పేరుమీదన ఒక కాలనీ నిర్మాణం ఆయన చేసినదే. ప్రజలకోసం పనిచేసిన నాయకులు అంటే గౌరవం. అందుకే ఆయన ఆలోచనమండి వచ్చిన మరో కాలనీకి యడ్లపాటి వెంకట్రావ్ పేరు పెట్టించాడు.



ప్రత్యేక ఆంధ్రకోసంవచ్చిన జై ఆంధ్ర ఉద్యమంలో ఆది ఆంధ్రసేన అనే పేరున ఒక బృందాన్ని తయారుచేశారు. 1977లో జనతాపార్టీ ఇందిరా గాంధీని అరెస్టు చేసినప్పుడు ఆమె విడుదల కోసం ఢిల్లీ వెళ్ళి నిరాహారదీక్ష చేశాడు.

ఆ మరుసటి సంవత్సరం వచ్చిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెటుమీద గెలిచి ఎమ్.ఎల్.ఏ. అయ్యాడు.

**రాష్ట్రంలో తొలిసారిగా ఎస్‌సి కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పుడు దానికి అధ్యక్షుడుగా నియమించింది ఈయననే. అలా చివరి వరకు బడుగు వర్గాల ఉన్నతికోసం కృషిచేసిన...**

**26.3.2021 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు :**
**1. సూరి భగవంతం**
**2. ఆగిరిపల్లి (కృష్ణాజిల్లా)**
**₹500/- బహుమతి పొందిన విజేత :**
డా॥ జానకీ సుభద్ర, ప్రొఫెసర్ ఇన్ అనెస్థీషియా, క్వార్టర్ నెం. 1, బ్లాక్ నెం. 1, ప్రొఫెసర్స్ క్వార్టర్స్, సిమ్స్, తిరుపతి - 517 501

***1. ఆ నాయకుడి పేరేమిటి? 2. ఆయన గెలిచిన నియోజక వర్గం ఏది?***



Scanned with CamScanner

# అనిల్

Dare to seek truth
even through hell

## దండనలు వద్దు

పిల్లలు తప్పులు చెయ్యడం అన్నది అత్యంత సహజం. దండనలూ మామూలే. అయితే, పిల్లలకు పనిష్మెంట్లు ఇస్తున్నప్పుడు పెద్దలు విచక్షణ కోల్పోకూడదు.

పిల్లల తప్పులు, అల్లరి శృతిమించుతున్నప్పుడు పెద్దవాళ్ళు కాస్తంత సహనం వహించాలి.

క్రమశిక్షణపేరిట కొట్టడం, తిట్టడంలాంటివి చేస్తుంటే పిల్లలుమరింత మొండికేస్తుంటారు. మొండితేలిపోయి మాట వినడం మానేస్తారు. ఎటువంటివారైనా మరీ కోపంగా ఉన్నప్పుడు కోపంతో విచక్షణ కోల్పోతుంటారు.కాబట్టికోపం తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు వీలైనంత తక్కువ స్థాయిలోకి నియంత్రించుకోవాలితప్ప ఆ సమయములో దండనలు విధించకూడదు.



పిల్లల ప్రవర్తన మితిమీరినప్పుడు కొద్దిసేపు వారితోకనుక మాట్లాడడం మానేస్తే, కొద్దిసేపటికి వారి కోపం చల్లారిపోతుంది. అలా కొంచెంసేపు వారిని పట్టించుకోకుండా వదిలేస్తే వాళ్ళుకూడా దారిలోకి వచ్చేస్తారు. *

## డయపర్ ర్యాష్‌కు మందు

ఈ సీజన్‌లో పిల్లలకు తరచూ డయపర్ ర్యాష్ వస్తుంటుంది.

ప్రతిసారీ ఏవోక క్రీముల్నే కాకుండా ఇతరత్రా లేపనాలతో కూడా ఉపశమన చర్యలు చేపట్టవచ్చును.

ర్యాష్‌వచ్చి చర్మం ఎర్రబడిన ప్రదేశంలో ఫ్రెష్‌గా ఉండే పెరుగు రాయాలి. కొద్దిసేపు డయపర్ వేయకుండా గాలి తగలనివ్వాలి. తీవ్రతను అనుసరించి గంటకు ఒకసారి లేదా రోజులోరెండు మూడుసార్లు రాస్తుంటే చర్మం సాధారణ స్థితికి వస్తుంది.

టీట్రీ ఆయిల్‌ను రోజుకు రెండు సార్లుగా రాసినా సమస్య తగ్గుతుంది. ఒక స్పూన్ టీట్రీ ఆయిల్, ఒక స్పూన్ కొబ్బరినూనె కలిపి రాయాలి. *

## ప్లాస్టిక్ బొమ్మలు వద్దు

బొమ్మలు ముందుంటే పిల్లలకు మరేదీ గుర్తుకురాదు. దెబ్బతగలకుండా సురక్షితంగా ఉంటాయనుకుంటూ పిల్లలకు ప్లాస్టిక్ బొమ్మలు ఇచ్చేస్తుంటారు.అయితే అవి వారికి చాలా హాని చేస్తాయన్న విషయాన్ని ముందుగా తెలుసుకోవాలి.


హానికర థాలేట్స్ ఉన్న బొమ్మలపై ఇప్పటికే చాలా దేశాలు నిషేధాన్ని విధించాయి. వీటిపై మిచిగన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు విస్తృతమైన అధ్యయనాలు నిర్వహించారు.

పిల్లలు ఆడుకునే ప్లాస్టిక్ బొమ్మలను పరిశీలించగా వాటిలో క్యాన్సర్‌కు దారితీసే 126 రకాల రసాయనాలు ఉన్నట్లు వారు గుర్తించారు.

కాబట్టి పిల్లలు ప్లాస్టిక్ బొమ్మలతో ఆడుకోకుండా చూడాలని, వారు ఆడుకునే, చదువుకునే గదులలో వీలయినంత వెంటిలేషన్ ఉండేవిధంగా చూడాలని వారు సిఫార్సు చేశారు. *

## బొమ్మల పజిల్

ఈ రెండు బొమ్మల్లో గల ఏడు వ్యత్యాసాలను గుర్తించండి.



## గుహలమాదిరి ఇళ్ళు

ట్యూనీషియాలోని మాట్మాటీలో ఒక తెగ ప్రజలు ఇప్పటికీ భూగర్భంలో నిర్మించుకున్న ఇళ్ళలోనే నివసిస్తుంటారంటే అబ్బురంగానే ఉంటుంది. ఇలాంటి ఇంటికోసం ముందుగా పెద్ద బావివంటిగుంతను తవ్వుతారు. ఆ తర్వాత అందులోని మట్టి అంతా తీసివేసి గుహలమాదిరి ఇళ్ళను తయారుచేసుకుంటారు.

ఇటువంటి నిర్మాణాలను ట్రోగ్లోడైట్‌లు అంటారు. వీళ్ళ భాష బెర్బర్. ఈ గుహవంటి ఇళ్ళలో వంటగది, పడకగది ఉంటాయి.

ఈ ఇళ్ళను, వాటిలో నివసించే ప్రజలను చూడడానికి పర్యాటకులు అమితాసక్తి చూపుతుంటారు. *

## పొడుపు కథ

కట్లకట్ల బండి, ఇనుపకట్ల బండి, మద్దూరు చెరువులో మాయమైపోతుంది.

జ: పొయ్యి *

## నుడి - నానుడి

- ఇల్లు చూసి ఇల్లాల్ని చూడు
- పారవేసినచోటనే వెదుక్కోవాలి
- చెడగా చెడగా కాపురాలు కావు
- అన్నం బెట్టేవాడికే సున్నం బెడతాడు
- పిలచి పిల్లనిస్తామంటే కులం తక్కువ అన్నాడు. *

## మీకు తెలుసా?

- మనిషిముక్కు ఎంతో శక్తివంతమయింది. కనీసం లక్ష కోట్ల వాసనలను గుర్తించగలదు.
- చీమలెంతో శ్రమజీవులు. ప్రతి పన్నెండుగంటల వ్యవధిలోనూ అవి విశ్రాంతి తీసుకునేది ఎనిమిది నిమిషాలుమాత్రమే. *



Scanned with CamScanner

సీరియల్



గొర్లి శ్రీనివాసరావు

# నీ కనులలో నేను...

"వరుణ్,ఆ బైక్‌పైన హరిత ఉందా?"అడిగింది సౌదామిని."ఒక అమ్మాయి ఉంది అన్నారు, కానీ ఇద్దరూ బాగానే ఉన్నారట, అయినా హరిత అయి ఉండదేమో,ఇంకా వివరాలు కనుక్కోమన్నాను"అన్నాడు వరుణ్.

"వరుణ్, నాకు ఎందుకో వాళ్ళు హరిత, అనుదీప్ అనిపిస్తుంది. వాళ్ళు ఇప్పుడు ఎక్కడున్నారు? అది కనుక్కోవా ముందు, ప్లీజ్" అంది సౌదామిని.

బాణం దెబ్బతగిలిన పావురంలా విలవిలలాడుతోంది ఆమె మనసు. మౌనంగా ఉండిపోయాడు వరుణ్. కొద్దిక్షణాలు ఆలోచించి-

మళ్ళీ ఫోన్ అందుకున్నాడు. కాల్ చేసి అవతలి వ్యక్తి ఆన్సర్ చెయ్యగానే, "బల్బీర్, వాళ్ళు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు?" అన్నాడు.

అవతలనుంచి బల్బీర్ ఒక నిముషం ఆగకుండా మాట్లాడాడు. అంతా వినకుండా, "ఒక్క నిమిషం, వాళ్ళ పిక్స్ ఏమైనా తీశారా మనవాళ్ళు?"అన్నాడు.

బల్బీర్ తీయలేదు అని చెప్పాడు.

"ఎలా ఉన్నారు చెప్పగలవా?"అడిగాడు వరుణ్.

బల్బీర్ మళ్ళీ మొదలుపెట్టాడు తన నాన్‌స్టాప్ మాటలు. రెండు నిమిషాలు విన్నతర్వాత కూడా ఏమీ స్పష్టంగా తెలియకపోవడంతో, "ఠీక్, ఠీక్. మేము బయల్దేరుతున్నాం" అని ఆ కాల్ కట్ చేశాడు వరుణ్. అతని వైపే చూస్తున్న సౌదామినితో "మనం వెళ్ళి చూస్తే బెటర్ కదా" అన్నాడు వరుణ్.

"అవును, నేను చేంజ్ చేసుకుని వస్తాను, అని తన గదిలోకి వెళ్ళింది సౌదామిని. వరుణ్ కూడా తన బట్టలలోకి మారిపోయాడు.

12

## జరిగిన కథ

ఫార్చ్యూన్ రిసార్ట్స్ మేనేజ్‌మెంట్‌కి, హరిత మిస్సింగ్‌గురించి ఎలాంటి సమాచారం లేదని సౌదామిని వరుణ్‌కి చెబుతుంది.

సంజనా-అనుదీప్ అనే కుర్రాడితో హరిత వెళ్ళిందన్న విషయం కూడా చెప్తుంది. వరుణ్ తనకి పంపిన వీడియో క్లిప్‌ని సంజనాకి పంపిస్తుంది సౌదామిని. నిన్నెవరో టార్గెట్ చేస్తున్నారని అర్థమవుతోంది అంటుంది సంజనా.

కోపాన్ని కంట్రోల్ చేసుకునేందుకు రన్నింగ్ చేస్తున్న వరుణ్, సౌదామిని పిలిచేసరికి ఆమె ఫ్లాట్‌కి వెళ్తాడు. అక్కడుండగా వరుణ్‌కి ఫోన్ వస్తుంది. ఎవరిదో ఓ వెహికల్ బైక్‌ని గుద్దేసిందని మావాళ్ళు చెబుతున్నారు. వెళ్ళిచూసొస్తా" అంటూ బయల్దేరతాడు వరుణ్. చదవండి.



Scanned with CamScanner



"ముందు మీ రూమ్‌కి వెళ్దాము. అక్కడ నువ్వు చేంజ్ చేసుకున్నాక వెళ్దాము" అంది సౌదామిని. అతని వైపు కొద్దిగా సానుభూతితో చూసి.

"ఓకె" అని తల ఊపాడు వరుణ్.

వరుణ్ ఇంటికి వెళ్ళి రెండే రెండు నిమిషాలలో బట్టలు మార్చుకుని వచ్చేశాడు. సౌదామిని కార్ అతనే డ్రైవ్ చేశాడు. ఖాళీగా ఉన్న రోడ్లవెంబడి వేగంగా ప్రయాణించారు వాళ్ళిద్దరు.

"మనం ఎక్కడకు వెళ్తున్నాం"అంది సౌదామిని.

"బల్బీర్‌సింగ్ చెప్పిన హాస్పిటల్‌కి. అక్కడకు మావాళ్ళే తీసుకువెళ్ళారు. హాస్పిటల్ వాళ్ళు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వాళ్ళకి ట్రీట్‌మెంట్ జరుగుతూ ఉంది" అన్నాడు వరుణ్.

"వాళ్ళకి ఏమీ అవదు కదా!" అడిగింది సౌదామిని. మామూలుగా అయితే వరుణ్ అటువంటి ప్రశ్నలకు సమాధానం ఇవ్వడు. మిర్రిమిర్రి చూస్తాడు. దానికి శరత్‌గాని సరోజగానీ "నాకేం తెలుసు?" అని అర్థం చెప్పుకుంటారు.

వాళ్ళుకాకుండా వేరే వాళ్ళయితే ఆ ప్రశ్నవాళ్ళు అడగనట్లు లేదా వాళ్ళు అడిగినా తను విననట్లు ఉండిపోతాడు. కానీ ఇప్పుడు అడిగింది సౌదామిని. అతని కళ్ళల్లో వెలుగుకి కారణం అయిన అమ్మాయి. సరోజ కూడా చెప్పింది ఆమెను జాగ్రత్తగా చూసుకోమని, అంతేకాదు హరిత కూడా చెప్పింది వాళ్ళ అక్క మనసు నొప్పించకూడదు అని.

హరితకు సౌదామిని పైన ఉన్న ప్రేమ గుర్తుకి రాగానే అతని నోరంతా చేదుగా అయిపోయింది. ఆ అమ్మాయి ఎక్కడ ఉందో, ఎలా ఉందో అనుకున్నాడు. ఇప్పుడు తాము చూడబోయే అమ్మాయి హరిత అయితే, ఆమెకు ఏమీ ప్రమాదం లేకపోతే ఎంత బాగుంటుంది అనిపించింది వరుణ్‌కి.

సౌదామిని ఆలోచనలు అలానే ఉంటాయి అనుకున్నాడు. కాకపోతే ఆమె తననోట హరిత బాగుంటుంది, ఆమెకు ఏ ప్రమాదమూ లేదు, రాదు అనే మాటలు వినాలనుకుంటూ ఉంది అని అర్థమైంది."ఊహు, ఏమీ అవదు"అన్నాడు వరుణ్.

"మనవాళ్ళు కాకపోయినా వాళ్ళకు ఏమీ కాకుండా దేవుడు కాపాడాలి వాళ్ళను" అంది సౌదామిని, తన మనసులోని ప్రార్థనను బయటికి చెప్తూ.

"ఓకె" అన్నాడు వరుణ్.

కొంచెంసేపటికి హాస్పిటల్ చేరుకున్నారు వాళ్ళు. కార్ పార్కింగ్‌లో పెట్టి రిసెప్షన్ దగ్గరకు వెళ్ళబోతుంటే బల్బీర్ సింగ్ కనిపించాడు. అతనితోపాటు ఒక అరడజను మంది కుర్రాళ్ళు ఉన్నారు. అందరూ లారీలలో పనిచేసేవాళ్ళులా ఉన్నారు.

వరుణ్‌ని చూసి వడివడిగా ఎదురు వచ్చాడు బల్బీర్. వరుణ్ చెయ్యి పట్టుకుని ఒక పక్కకు తీసుకెళ్ళి ఏమో చెప్పసాగాడు. అతన్ని ఆపి యాక్సిడెంట్‌కి గురయిన వాళ్ళ గురించి అడిగాడు వరుణ్. వాళ్ళను ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్ళారు అనిచెప్పారు.

"ఇతను బల్బీర్" అన్నాడు వరుణ్ అతన్ని సౌదామినికి పరిచయం చేస్తూ.

"మేడమ్ సిస్టర్ కనిపించడం లేదు ఆమె గురించే మనం వెతుకుతున్నాము. మాట్లాడు" అన్నాడు బల్బీర్‌తో వరుణ్.

"నమస్తే మేడమ్" అన్నాడు బల్బీర్ కొద్దిగా ఇబ్బందిపడుతూ.

"వాళ్ళిద్దరిని చూడొచ్చా, ఇప్పుడు?" అంది.

"ఊహు చూడలేము, వాళ్ళను ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకువెళ్ళారు" అన్నాడు బల్బీర్.

తమకు లోపల ఆపరేషన్ థియేటర్‌లో ఉన్నది హరిత అవునా కాదా అని ఎలా ఇప్పుడు తెలుస్తుంది, అని ఆలోచించాడు వరుణ్.

"నీ మొబైల్‌లో హరిత ఫొటో ఉందా?" అడిగాడు సౌదామినిని.

"ఉంది" అంటూ తన మొబైల్ ఓపెన్ చేసి దానిలో హరిత ఫొటో చూపించింది.

ఆ ఫోన్ పట్టుకుని స్క్రీన్ బల్బీర్ వైపు తిప్పి "చూడు, ఈ అమ్మాయేనా?" అన్నాడు వరుణ్.

"నేను వాళ్ళను చూడలేదు" అన్నాడు బల్బీర్.

"మరి?" అన్నాడు వరుణ్ ఆశ్చర్యంగా.

"అదిగో వాళ్ళు చూశారు. వాళ్ళే అంబులెన్స్‌కి ఫోన్ చేసి వాళ్ళను తెచ్చి ఇక్కడ అడ్మిట్ చేశారు" అన్నాడు బల్బీర్. చెయ్యెత్తి ఆ కుర్రాళ్ళను రమ్మని సైగ చేశాడు. వాళ్ళు బిలబిలమని వచ్చేశారు.

"చూడండి, ఆ ఫొటో. ఆ అమ్మాయేనా మీరు ఇక్కడకు తెచ్చింది?" అడిగాడు బల్బీర్.

ఒకళ్ళిద్దరు అనుమానంగా చూశారు, కానీ తక్కిన వాళ్ళు "అవును, ఆ అమ్మాయే" అని కన్ఫర్మ్ చేశారు. రెండు చేతులలో ముఖం దాచుకుని వెక్కివెక్కి ఏడ్చింది సౌదామిని. చటుక్కున ఆమె పక్కకు వెళ్ళి ఆమె భుజాలచుట్టూ చేతులు వేసి, "ఓకె, ఓకె. ఆమె దొరికింది కదా! మెడికల్ అటెన్షన్ కూడా దొరుకుతూ ఉంది. కంగారుపడకు" అన్నాడు వరుణ్.

"వరుణ్, నా చిన్ని చెల్లి, వరుణ్. ఎందుకు యాక్సి

## కీర్తి టెన్షన్

'మహానటి' సినిమా ముందు వెనుక చాలా ఫ్లాప్‌లే కీర్తి సురేష్‌కు. ఇలాంటి బ్యాక్‌డ్రాప్‌తో 'రంగ్ దే' సినిమా వస్తోంది. ఈ సినిమా కూడా హిట్ కాకపోతే మార్కెట్ తేడాగా వుంటుంది. లెగ్ అని ముద్రపడి పోతుంది. నితిన్ హీరోగా చేస్తున్న రంగ్ దే కాకుండా కాస్త హోప్ వున్న సినిమా మహేష్‌బాబుతో చేస్తున్న 'సర్కారువారి పాట'. కానీ ఆ సినిమా విడుదల ఇంకా చాలా దూరంలో వుంది. ఈలోగా కీర్తి కెరీర్ సజావుగా సాగాలంటే 'రంగ్ దే' హిట్ కావాలి.







డెంట్ అయిందో దానికి? ఎవరు చేశారో ఈ యాక్సిడెంట్? చూడు వరుణ్ ఇప్పుడు దానికి ఆపరేషన్‌అంట. ఏమవుతుందో, నాకు చాలా భయంగా ఉంది.

అసలు చిన్న ఇంజక్షన్ కూడా చేయించుకునేది కాదు. ఇప్పుడు కత్తులతో దాన్ని కోస్తారా?'' అంటూ వెక్కివెక్కి ఏడుస్తుంటే, ఎలా ఓదార్చాలో అర్థంకాలేదు వరుణ్‌కి. ఆమెను ఎడమచేత్తో దగ్గరగా తీసుకుని తన భుజానికి హత్తుకున్నాడు. అతని భుజంపై తల వాల్చి కన్నీరు కారుస్తూ ఏడ్చింది సౌదామిని.

బల్బీర్, అతని కుర్రాళ్ళు ముఖముఖాలు చూసుకున్నారు. బల్బీర్ ఏదైనా మాట్లాడాలి అనుకుంటూ, "ఈ హాస్పిటల్‌కి మంచి పేరు ఉంది. యాక్సిడెంట్ కేసులను బాగా చూస్తారు. ఇది హైవేకి దగ్గర కాబట్టి యాక్సిడెంట్ కేసులను ఇక్కడకే తెస్తారు.అందరికీ బాగవుతుంది. ఏం భయంలేదు'' అంటూ తన ధోరణిలో తాను అనునయవాక్యాలు చెప్పాడు.

లాంజ్‌లో ఉన్న సోఫాదగ్గరకు తీసుకువెళ్ళిఆమెను సోఫాలో కూర్చోబెట్టాడు. తన దగ్గర ఉన్న తెల్లటికర్చీఫ్ తీసి ఆమెకు ఇచ్చాడు. సరోజ ఇచ్చిన సలహాలో అది కూడా ఒకటి."నీకు గాళ్‌ఫ్రెండ్ ఉంటే, నువ్వు ఎప్పుడూ ఒక చక్కటి పర్‌ఫ్యూమ్ స్ప్రే చేసి ఉన్న తెల్లటి హ్యాండ్ కర్చీఫ్ ఒకటి సిద్ధంగా జేబులో ఉంచుకోవాలి. అది నువ్వు వాడుకోవడానికి కాదు, నీ గాళ్‌ఫ్రెండ్ కోసం'' అని చెప్పింది.

"ఎందుకు అది'' అని వరుణ్ అడిగితే, "ఎందుకు ఆ కర్చీఫ్, ఆమెకునువ్వు ఎప్పుడుఇవ్వాలి అన్నవి ఆ సందర్భంలో తెలుస్తాయి, ఇప్పుడు తెలుసుకున్నా తెలుసుకోకపోయినా ఏమీ తేడా ఉండదు'' అని చెప్పి నవ్వేసింది సరోజ.

## మహేష్... కొత్త కేరవాన్

హీరోలు అంటే వాళ్ళ ఇళ్ళు, కార్లు కూడా ఆ లెవెల్‌లో వుండాలి. అందుకే హీరో మహేష్‌బాబు కొత్త కేరవాన్ తయారుచేయించుకున్నాడు జస్ట్ ఏడు కోట్లు ఖర్చుతో.

ఈ వ్యాన్ ఓ సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు లాంటిది. స్మాల్ గెస్ట్‌హాల్, బెడ్‌రూమ్, కిచెన్ ఇంకా సకల సదుపాయాలు ఇందులో వుంటాయి.


రిచ్ ఇంటీరియర్స్‌కు లోటే లేదు. ఓ వ్యాన్ కొని దాన్ని పూనేలోని ఓ ఆటోమొబైల్ ఇండస్ట్రీలో తన అభిరుచులకు అనుగుణంగా మోడిఫై చేయించుకున్నాడు. మహేష్‌బాబు హీరోలు అందరికన్నా ముందుగానే ఓ కేరవాన్ ఎప్పుడో ఏళ్ళక్రితం చేయించుకున్నాడు. ఇది రెండోది.

సౌదామిని అలా వెక్కివెక్కి ఏడుస్తూ ఉంటే, ఆ హ్యాండ్‌కర్చీఫ్ తీసి ఆమెకు ఇవ్వవలసిన సమయం అదే అని అనిపించింది వరుణ్‌కి.

అతను అందించిన కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకుంది సౌదామిని. అలా ఆమె మనసులో గూడు కట్టుకున్న ఆందోళన ఆ కన్నీటి రూపంలో బయటకు వచ్చాక ఆమెకు తేలికగా అనిపించింది.వరుణ్‌వైపు ప్రేమగా చూసింది.

ఆమె విశాలమైన కాటుక కళ్ళు దుఃఖంతో ఎర్రబడి ఉన్నాయి. ఆమె భుజంపైన చెయ్యివేసి, "ఏమీ కాదు. అంతామంచి జరుగుతుంది''అంటూ ఊరడించాడు వరుణ్. కొంచెంసేపటికి తెప్పరిల్లిన సౌదామిని, సంజనాకి ఫోన్ చేసి జరిగింది చెప్పింది. వెంటనే అక్కడకు ఒకపెట్రోలింగ్ టీమ్‌నిపంపిందిసంజనా!

"థ్యాంక్ గాడ్, ఇది యాక్సిడెంట్‌మాత్రమే, అత్యాచారంకాదు''అనుకుని ఊపిరి పీల్చుకుంది సంజనా. కానీ ఆ యాక్సిడెంట్‌ని తేలికగా తీసుకోలేకపోయాడు వరుణ్. అది హరితపైన కావాలని జరిగిన ఎటాక్‌అయి ఉంటుంది అని అతనికి అనిపించింది.



అస్సాం మినహా అన్ని రాష్ట్రాలలో బి.జె.పి. ఓడిపోతుంది.

-శరద్ పవార్, ఎన్.సి.పి. నేత

సౌదామినికి వచ్చిన లెటర్స్, ఆమెకు వచ్చిన బెదిరింపు ఫోన్స్ అన్నీచూస్తే హరితకు జరిగిన యాక్సిడెంట్ ఏదో హిట్ అండ్ రన్ కేస్ కాదని స్పష్టంగా తెలుస్తుంది అని వరుణ్ ఉద్దేశం.

సంజనాకి ఫోన్ చేశాక ఇంటికి కూడా ఫోన్‌చేసి హరిత కనిపించింది అని ఏదో చిన్న యాక్సిడెంట్ అవడం వల్ల డాక్టర్లు డ్రెస్సింగ్ చేస్తున్నారు అంటూ వాళ్ళు కంగారుపడకుండా పరిస్థితి చాలా సింపుల్ అన్నట్లు చెప్పింది సౌదామిని.

హరిత దొరికినందుకు సంతోషించినా ఆమెకు దెబ్బలు తగిలినందుకు బాధపడ్డారు రంగనాథ, మృణాళినిలు. వెంటనే బయల్దేరి హాస్పిటల్‌కి వస్తానంటే, "మేమే బయల్దేరి వచ్చేస్తాము, మీరు కంగారు పడకండి, పడుకోండి'' అని చెప్పింది సౌదామిని. వాళ్ళకి నిద్రపట్టదు అని తెలిసినా!

పెట్రోలింగ్ వాళ్ళు వచ్చి బల్బీర్‌ని అతని దోస్తలను ప్రశ్నించి వాళ్ళ దగ్గర స్టేట్‌మెంట్స్ తీసుకుని, వాళ్ళ వివరాలు రాసుకున్నారు.మామూలుగా అయితే అప్పుడే వెళ్ళిపోయేవారు. కానీ సంజనా చెప్పిందికాబట్టి సౌదామినికి కొంచెంఎక్కువ మర్యాదచూపించి,హరిత గురించి డాక్టర్లతోమాట్లాడేవరకు అక్కడేఉన్నారు.

ఆపరేషన్ థియేటర్ నుంచి బయటకు రావడానికి గంటన్నర పట్టింది. తగిలిన గాయాలన్నీ అదృష్టవశాత్తూ శరీరం బయటనే ఎక్కువ ఉన్నాయిగానీ ఇంటర్నల్ ఆర్గాన్స్ అన్నీ సేఫ్. తలకి కూడా దెబ్బలు తగలలేదు. హరితకు గడ్డం దగ్గర లోతుగా గాయం తగిలింది. అక్కడ కుట్లుపడ్డాయి. రక్తం చాలాపోవడంతో ఆమెకు బ్లడ్ ఎక్కించారు.

తలకి, కాళ్ళకి, చేతులకు బ్యాండేజీలతో వచ్చిన అనుదీప్, హరితలను చూసి ఒకేసారి దుఃఖమూ, ఆనందమూ రెండూ అనుభవించింది సౌదామిని.

ఈలోగా అనుదీప్ పేరెంట్స్‌కి కూడా ఫోన్లు వెళ్ళిపోయాయి.పెట్రోలింగ్‌చేస్తున్న పోలీసులు అనుదీప్ తల్లిదండ్రులకు అతన్ని అప్పచెప్పి, హరితను సౌదామినికి అప్పచెప్పి వెళ్ళిపోయారు.

సెడేషన్‌లో ఉండడంవల్ల హాస్పిటల్‌లోనే కొంచెంసేపు ఉన్నారు అందరూ. సౌదామినిని, వరుణ్‌ని చూసి కన్నీళ్ళతోనే నవ్వడానికి ప్రయత్నించింది హరిత. తన ప్రియమైన చెల్లెలిని దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకుంది.

"నువ్వు క్షేమంగా ఉన్నావు. అంతే చాలు. ఇంటికి వెళ్ళి మాట్లాడుకుందాము'' అంది సౌదామిని.

"వద్దు నీ ఫ్లాట్‌కి వెళ్దాము. రేపు ఇంటికి వెళ్దాము'' అంది హరిత. కార్‌లో వెనుక సీట్‌లో హరిత పడుకుంది. సౌదామిని ముందు కూర్చుంది.వరుణ్ నింపాదిగా కుదుపులు లేకుండా డ్రైవ్ చేశాడు. కార్ సౌదామిని ఉండే అపార్ట్‌మెంట్‌కి చేరుకుంది. లిఫ్ట్‌లో హరితను జాగ్రత్తగా నడిపించుకుంటూ తీసుకువెళ్ళింది సౌదామిని. వారిద్దరి వెంట వరుణ్ వెళ్ళాడు.

"ఏం జరిగింది మేడమ్" అన్నాడు సెక్యూరిటీవాడు హరితను గుర్తుపట్టి.

"చిన్నయాక్సిడెంట్"అని సమాధానం చెప్పింది సౌదామిని. ముగ్గురూ ఫ్లాట్‌కి వెళ్ళాక హరితను గెస్ట్ బెడ్‌రూమ్‌లో పడుకోబెట్టింది సౌదామిని. పాలు వేడిచేసి తెచ్చింది, హరిత కోసం.

"నొప్పిగాఉంది తాగలేను" అందిహరిత.

"కొద్దిగా తీసుకో" అంది సౌదామిని.

వరుణ్ కిచెన్‌లో ఒకచోట ఉన్నలావుపాటి స్ట్రా ఒకటితీసుకువచ్చి "దీనితోతాగు" అన్నాడు. పాలు ఇంకాస్త చల్లార్చి అందులో స్ట్రా పెట్టి ఇచ్చింది సౌదామిని. కొద్దిగా తాగి "నాన్నతో మాట్లాడుతా" అంది హరిత. సౌదామిని తన ఫోన్ నుంచి తండ్రికి డయల్ చేసింది.

వెంటనే ఎత్తాడు రంగనాథ. "అమ్మా..." అన్నాడు.

"చెల్లికి ఇస్తున్నా, మాట్లాడండి నాన్నా" అంది సౌదామిని. "మృణాళినీ, హరిత మాట్లాడుతుంది" అంటూ స్పీకర్ ఆన్ చేశాడు రంగనాథ. గబగబా వచ్చి అతని పక్కనే సోఫాలో కూలబడింది మృణాళిని.

"నాన్నా, అమ్మా..." అంది హరిత. ఇద్దరూ ఒక్కసారే పలికారు "ఎలాగున్నావమ్మా?" అంటూ.

"బాగున్నా... చిన్నచిన్న దెబ్బలు తగిలాయి. నొప్పిగా ఉంది" అంది హరిత.

"అయ్యోనా బంగారు తల్లీ.ఎంతపనయిందమ్మా" అని ఏడవసాగింది మృణాళిని.

"నువ్వు ఊరుకో. మన అమ్మాయి క్షేమంగా ఉంది. ఏడవకు" అని ఊరడించాడు రంగనాథ.

"సౌదా చెల్లిని తీసుకుని వస్తావా, మేమే రావాలా?" అన్నాడు రంగనాథ.

"ఇప్పుడు రెస్ట్ తీసుకుని రేపు ఉదయం బయల్దేరిరండి నాన్నా. చెల్లి నా దగ్గరే ఉంటుంది. నేను చూసుకుంటాను" అని భరోసా ఇచ్చింది సౌదామిని.

"హమ్మయ్య ఆ భగవంతుడు మా మొర ఆలకించాడు" అన్నాడు రంగనాథ తేలికైన మనసుతో. సౌదామిని వరుణ్‌వైపు చూసి ప్రేమగా నవ్వింది.

"అవును నాన్నా, దేవుడు మంచివాళ్ళ పక్షాన తప్పక ఉంటాడు" అంది సౌదామిని.

"సరే అమ్మా ఇక రెస్ట్ తీసుకోండి" అన్నాడు రంగనాథ. "అలాగే నాన్నా" అంది హరిత.

"గుడ్‌నైట్" అంది సౌదామిని. మృణాళిని కూడా "ఇక పడుకోండమ్మా" అని కాల్ కట్ చేసింది. ఫోన్ పక్కనపెట్టి పాలగ్లాస్ తీసేసి వచ్చింది సౌదామిని.

"హరితా... ఏం జరిగింది?" అంది.

ఆగి ఆగి మాట్లాడుతూ, జరిగిన విషయాన్ని తనకు తెలిసినంత వరకు చెప్పింది హరిత. అలా మాట్లాడి అలసిపోవడంతో ఆమె నుదుట చిరు చెమటలు పట్టాయి. తన చున్నీతో ఆ చెమటనుఅద్ది, "ఇక పడుకో నువ్వు" అని లైట్స్ ఆపిఆమె బెడ్‌రూమ్ తలుపు దగ్గరకు చేరవేసి హాల్‌లోకి వెళ్ళింది సౌదామిని. ఆమె వెనకగా వరుణ్ కూడా వెళ్ళాడు.

హరితకు అసలేం జరిగిందంటే...

పార్క్‌వ్యూ రిసార్ట్స్‌లో ఒక గదిలోకి వెళ్ళి తలుపు వేసుకుంది హరిత. తెలియని చోట, ఒంటరిగా పడుకోవాలంటే అంత సౌకర్యంగా అనిపించలేదు హరితకు. కాసేపు అక్కడే ఉన్న సోఫాలో కూర్చుంది. మొబైల్‌లో ఏవో మెసేజ్‌లు చూసుకుంది.

తర్వాత కాసేపు నడుము వాల్చుదామని బెడ్‌పైన పడుకుంది. వైన్ తాగిన మత్తులో నిద్రపట్టింది ఆమెకు. కొంచెంసేపటికి ఎవరో తలుపు తడుతున్నట్లు అనిపిస్తే "ఎవరూ" అని అరిచింది.

బయట నుంచి సమాధానం లేదు. తలుపు తెరవడానికి భయంవేసింది హరితకు. ఎవరైనా జొరబడితే ఎలా? అనుకుంది. మొబైల్ తీసి అనుదీప్‌కి ఫోన్ చేసింది. అతని ఫోన్ కొంచెంసేపు అయ్యాక ఆన్సర్ చేశాడు. చుట్టూ పెద్దపెద్ద శబ్దాలు వస్తున్నాయి. "వస్తున్నా, రెండు నిమిషాలలో" అన్నాడుఅనుదీప్.

ఒక్కసారిగా నిలువెల్లా భయంతో వణికిపోయింది హరిత. అంటే తన తలుపు కొట్టింది వేరెవరో అన్నమాట. తలుపు తీయకపోవడం మంచిది అయింది అనుకుంది. ఆమె తలుపు మరలాకొట్టిన శబ్దం వినిపించింది. ఇంకా భయంతో బెడ్‌మీద ముడుచుకుని కూర్చుంది హరిత తలుపు వైపుకి భయం భయంగా చూస్తూ. కొంచెంసేపు భయంకరమైన నిశ్శబ్దం రాజ్యమేలింది అక్కడ.

తర్వాత మళ్ళీ తలుపుకొట్టిన శబ్దం వచ్చింది. బెడ్‌మీద నుంచి దిగలేదు హరిత. అలాగే భయం భయంగా చూస్తూ ఉంది తలుపు వైపు. అప్పుడు ఆమె ఫోన్ రింగ్ అయింది. అనుదీప్ పేరు చూసి ఫోన్ ఆన్సర్ చేసింది. "ఎంతసేపు, తలుపు తియ్యవా?" అన్నాడు అనుదీప్.


"ఎక్కడున్నావు?" అడిగింది హరిత మరోసారి కన్ఫర్మ్ చేసుకోవడానికి. "నీ గది తలుపు దగ్గర నుంచుని ఉన్నాను" అన్నాడు అనుదీప్ విసుగ్గా. అప్పుడు లేచి వెళ్ళి తలుపుతీసింది, హరిత.

"ఏంటి హరితా, తలుపు తీయడానికి ఇంతసేపా?" అన్నాడు అనుదీప్. ఎవరో తలుపుకొట్టడం తను అనుదీప్‌కి ఫోన్‌చెయ్యడం అంతాచెప్పింది హరిత.

"ఓహ్ నిజమా, నేను వచ్చినప్పుడు ఇక్కడ ఎవరో ఉన్నారు, నన్ను చూసి అటువైపు వాక్ చేసుకుంటూ వెళ్ళాడు" అని చెప్పాడు అనుదీప్.

"చూశావా? అందుకే నాకు భయం. ఇలాంటి రిసార్ట్స్ సేఫ్ కాదు. పద వెంటనే వెళ్ళిపోదాము" అంది హరిత.

"సరే" అంటూ పార్కింగ్ వైపుకి నడిచాడు అనుదీప్. ఇద్దరూ అతని బైక్ ఎక్కి అక్కడ నుంచి బయల్దేరారు. వాళ్ళ వెనకే ఒక మెరూన్ కలర్ సుమో బయల్దేరింది. కొంతదూరం రోడ్‌పైన వెళ్ళాక. అనుదీప్ అన్నాడు, "మన వెనక వస్తోంది చూడు ఆ సుమో. దాని డ్రైవరే నీ తలుపు దగ్గర కనబడ్డాడు నాకు" అన్నాడు.



**స్థానిక ఉత్పత్తుల కొనుగోలు పెంచటమే మహాత్మునికి మనం ఇవ్వగలిగిన నివాళి.**

-నరేంద్రమోడీ, ప్రధాని

## పొలంగట్టుమీద రష్మిక

పొలం పనులు చేస్తున్న రష్మిక వీడియో ఒకటి ఇన్‌స్టాలో హల్‌చల్ చేస్తోంది. ఇదేదో... వ్యవసాయంపై రష్మికకు ప్రేమ ఎక్కువైపోయి చేసిన పని కాదు. ఓ సినిమాకోసం 'సుల్తాన్' అనే ఓ తమిళ సినిమాలో నటిస్తోంది రష్మిక. కార్తి హీరో.

ఆ సినిమా కోసమే... రష్మిక ఇలా పొలంగట్టు మీద విన్యాసాలు మొదలెట్టింది.

అమ్మాయిలు, అందునా కథానాయికలు ఏం చేసినా అందంగానే ఉంటుంది. ఆఖరికి బురదలో పొలంపనులు చేసినా, కనులకు ఇంపుగానే కనిపిస్తోంది. అందుకే ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యింది.





Scanned with CamScanner

# అనిల్ అవార్డ్ నవలల పోటీ



## బహుమతి ₹ 50,000

'చూడ చూడ రుచులు జాడవేరు...' అన్నట్లు మారుతున్న పాఠకదేవుళ్ళ అభిరుచులకు తగినట్లు గత ఐదు దశాబ్దాలకుపైగా స్వాతి సచిత్ర మాసపత్రికను తీర్చిదిద్దుతున్నాం. ఎన్నో రకాల పోటీలు. అందులో అనిల్ అవార్డ్ నవలల పోటీ అన్నది సాహిత్య ప్రక్రియలోనే విభిన్నం. ఈ పోటీలో అనిల్ అవార్డును గెలుచుకుని ఆ ఏటి మేటి రచయితగా నిలబడాలన్న అభిలాష రచయిత(త్రు)లది. అందుకోసం వారు చేసే కృషి అభినందనీయం.

**ఈ పోటీకి వచ్చిన నవలల్లో ఉత్తమమైన నవలకు 'అనిల్ అవార్డ్' మొత్తం ₹ 50,000 అందజేస్తాం.**

**మీరు పంపే నవలలు ఈ క్రింది నిబంధనల ప్రకారం ఉండాలి.**

- నవల అరఠావు సైజులో సుమారు 120 పేజీలవరకూ ఉండాలి. అంటే మాసపత్రిక సైజులో (1/8 డెమ్మీ), ప్రింటింగ్‌లో 96 పేజీలు రావాలి (ఈ నవల ప్రింటింగ్‌లో ప్రతి పేజీకి 34 లైన్లు ఉంటాయి. లైనుకు సుమారుగా 32 అక్షరాల చొప్పున పడతాయి). మాసపత్రిక సైజులో ప్రింటింగ్‌లో 96 పేజీలకు తక్కువ పేజీలున్న నవలలు సాంకేతిక కారణాలవల్ల పోటీ పరిశీలనకు అనర్హమైనవిగా పరిగణించబడతాయి.
- అముద్రితమని, దేనికీ అనువాదంగానీ, అనుసరణగానీ కాదని స్వదస్తూరితో రాసిన హామీ పత్రాన్ని విధిగా జతచేయాలి.
- బహుమతి పొందని నవలల్లో యోగ్యమయినవి మామూలు ప్రచురణకు తీసుకునే హక్కు స్వాతికి ఉంది. నవలల ఎంపికలో స్వాతి సంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు.

ఈ 'అనిల్ అవార్డ్ నవలల పోటీ' గడువు తేదీని పొడిగించేందుకుగానీ, పోటీని రద్దుచేసేందుకు గానీ స్వాతి పబ్లికేషన్స్ యాజమాన్యానికి సర్వహక్కులూ ఉన్నాయి.

- ప్రచురణకు స్వీకరించని నవలలను తిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులు అతికించిన కవరు పంపాలి.
- నవల పంపే కవరుమీద '2021 అనిల్ అవార్డ్ నవలల పోటీ'కి అని రాయాలి.

**సాధారణ ప్రచురణకి తీసుకున్న ప్రతి నవలకి పారితోషికం ₹15,000**

నవలలు పంపవలసిన చిరునామా :
ఎడిటర్, స్వాతి సచిత్ర మాసపత్రిక, అనిల్ బిల్డింగ్స్,
సూర్యారావుపేట, పోస్ట్ బాక్స్ 339, విజయవాడ 520 002

**నవలలు మాకు చేరవలసిన ఆఖరు తేది 15 ఏప్రిల్ 2021**


ఒకసారి వెనక్కి తిరిగి చూసింది హరిత. ఆమెకు డ్రైవర్ స్పష్టంగా కనబడలేదు. కళ్ళద్దాలు, గెడ్డంతో ఉన్న ఒక రూపం మాత్రం కనబడింది.

"ఎందుకు మన వెంట పడుతున్నాడు?" అంది హరిత. "ఏమో, మనం వేగంగా వెళ్దాం" అంటూ స్పీడ్ పెంచాడు అనుదీప్. ముందు ఉన్న కార్లను దాటివెళ్తూ, తమకు, ఆ సుమోకుమధ్య వేరే వాహనాలు ఉండేలా జాగ్రత్త తీసుకున్నాడు. కానీ కొంచెంసేపటికి రోడ్డు పైన వాహనాలసంఖ్య తగ్గిపోయింది.

చాలాదూరం వేరే వాహనాలు వారి మధ్యలో లేకుండానే నడిచింది. ఏం



**అస్సాం ప్రజలు శాంతి, అభివృద్ధికోరుకుంటున్నందున మేమే తిరిగి గెలుస్తాం.**
**-సర్బానంద్ సోనోవాల్, అస్సాం సి.ఎమ్.**

చేస్తాడో ఈసుమోవాడు అనుకుంటూనే ఉన్నారు ఇద్దరూ.

అంతలోనే అకస్మాత్తుగా వారి మీదకు దూసుకువచ్చింది సుమో. దాన్ని తప్పించడానికి రోడ్డుకి ఒక అంచు వరకు వచ్చేశారు. అప్పుడు వాళ్ళనుపక్క నుంచి డాష్ ఇచ్చాడు సుమోవాడు.

ఆ అదుటికి గాల్లోకి లేచింది అనుదీప్ బైక్. పల్టీలు కొట్టి రోడ్డుకి పక్కన పడిపోయింది. అక్కడ చీకటిగా కూడా ఉంది. అనుదీప్, హరితలు ఇద్దరూ రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కల మధ్య పడిపోయారు.

ఆ సుమో అలాగేముందుకి వెళ్ళిపోయింది. చాలాసేపటికి బల్బీర్ మనుషులు టార్చ్ వేసుకుని అక్కడకు వచ్చి వాళ్ళను రక్షించకపోతే అక్కడే నిస్సహాయంగా ఉండి దెబ్బల వలన జరిగే రక్తస్రావానికి ఇద్దరూ ప్రాణాలు పోగొట్టుకునేవారు.

అంతా తెలుసుకున్న తర్వాతవరుణ్ గనుక తనస్నేహితులను పనిలోకిపెట్టకపోతే హరిత తమకు దక్కేదికాదు అన్న గ్రహింపు కలిగి సౌదామినికి అతనిపైన మరింతగా ప్రేమ పొంగింది.

వరుణ్‌ని గట్టిగా కౌగిలించుకుంది. ఏం చెయ్యాలో అర్థంకాలేదు వరుణ్‌కి. ఆమె తనప్రాణం అనిపించిందిమెత్తగా హత్తుకున్నాడు ఆమెను.

"హగ్ మి టైట్" అంది సౌదామిని. మరింతగా ఆమెను కౌగిలించాడు వరుణ్. అతని ఎదవులపైన సున్నితంగా ముద్దుపెట్టుకుని "చాలు" అంది సౌదామిని. ఇద్దరూ కౌగిలినుంచి విడివడి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్నారు.

"సౌదామినీ? ఎవరు మీమీద ఇంత పగబట్టారు? నీకు ఎవరి గురించైనా అనుమానంగా ఉందా? చెప్పు నాకు" అన్నాడు వరుణ్. "నాకు ఇలాంటి ఉత్తరాలు రావడం వలనే జడ్జిగా నా కెరీర్‌ని ఊహించుకున్నదాన్ని కాస్తా ఇలా అడ్వకేట్‌గా కెరీర్ నిర్మించుకోవడానికి సిద్ధపడ్డాను" అంది సౌదామిని.

"ఏమిటీ నువ్వు జడ్జివా? మరి అదే గొప్ప పదవి కదా, దాన్ని వదిలేసి ఇలా అడ్వొకేట్‌గా అవ్వడం ఎందుకు?" అన్నాడు వరుణ్.

"నువ్వు అలా అనడంలో అర్థం ఉంది. కానీ జడ్జి అంటే ఏ హైకోర్ట్ జడ్జిగానో కాదు. నిచ్చెనలో పై అంతస్తులలో హైకోర్ట్ జడ్జిలు, సుప్రీమ్ కోర్ట్ జడ్జిలు ఉంటారు. మొట్టమొదటి మెట్టుమీద కొత్తగా జడ్జీలుగా ఎంపికైన వాళ్ళు ఉంటారు.

నిజానికి జడ్జి అనేది ఒక ఉద్యోగంగానే నువ్వు చూడాల్సి ఉంది.

అది పదవిగా మారడం పైస్థాయిలకు వచ్చాక ఉంటుంది"

"ఓ, అలాగా?" అన్నాడు వరుణ్.

"అవును అయితే ఉద్యోగికి జీతం మాత్రమే వ్యాపారికి లాభం తను చేసే వ్యాపారం బాగా జరిగితే ఎక్కువగా ఉంటుంది. అలాంటి లాభదాయకమైన వ్యాపారంలాంటిది అడ్వొకేట్ పని.

అందువలన కూడా చాలామంది జడ్జిగా మారడంకంటే అడ్వొకేట్‌గా రాణించడానికే ప్రయత్నిస్తారు.

**ఇంకా ఉంది**



Scanned with CamScanner



# సత్యాన్వేషణ

## శ్రీ లలితాదేవి స్తుతి

ప్రాతర్నమామి లలితా చరణారవిందం
భక్తేష్టదాన నిరతం భవసిందుపోతం
పద్మాసనాది సురనాయక పూజనీయం
పద్మాంకుశ ధ్వజ సుదర్శన లాంఛనాఢ్యం

ఆ పాదములు నిరంతరం భక్తుల అభీష్టములిచ్చుచుండును. సంసార సముద్రమును దాటుటకు అని పడవవంటివి. బ్రహ్మాది దేవతలు వాటిని పూజించుచుందురు. ఆ పాదతలములందు రేఖ, చక్రరేఖ, పద్మరేఖ ఇత్యాది శుభచిహ్నములు ప్రకాశించుచుండును. అటువంటి లలితాదేవి పాదపద్మములను స్మరించుచున్నాను. ❐

## కట్టకాడ పూర్ణిమ

**(తేది : 28.3.2021)**

కడ అంటే చివర అని అర్థం. కట్టకడ (కడ + కడ) అంటే చిట్టచివర అని అర్థం. సంవత్సరంలో 12 పూర్ణిమలు వస్తుంటే అన్నిటికీ చివరి పూర్ణిమ అని 'కట్టకడ పూర్ణిమ' అనే మాటకి అర్థం.

పూర్ణిమనాడు సాధారణంగా చంద్రపూజని మన శ్శాంతికోసం చేస్తారు. శారీరక, మానసిక ఆహ్లాదకత్వం కోసం పూర్ణిమనాడు చంద్ర దర్శనాన్ని చేస్తారు ఎందరో. పూర్ణిమనాడు చంద్రుడు తనకున్న ఒక్క కళతోపాటు ఒక్కో తిథికీ వచ్చే ఒక్కో కళ చొప్పున ఆ వచ్చే 15 తిథుల ప్రకాశాన్నీ కలుపుకుని 16 కళల తోనూ ప్రకాశిస్తూవుంటాడుకాబట్టి ప్రతి పూర్ణిమా ఆరోగ్యాన్నిచ్చేదే అవుతుంది.

అందుకే ప్రాచీనులు 'కౌముదీ చికిత్స' అనేపేరిట సంపూర్ణ చంద్రుడు వచ్చిన సమయంలో ముహూర్త కాలం (48 ని॥లపాటు) ఆ చంద్రుణ్ణే వెల్లకిలా పడు కుని దర్శిస్తూవుండేవాళ్ళు. ❐

{ ప్రతిఫలాపేక్ష లేక నిస్వార్థమైన ప్రేమను నీలో పెంచుకుంటే దైవశక్తి నీలో ప్రవేశిస్తుంది. }

## జాగరణోత్సవం

ఒకప్పటి రాజపరిపాలన సాగుతూవుండేకాలంలో ఏ చీకూ చింతా లేక అందరూ ఉండే ఆ కాలంలో, రాజులకుండే ఉద్యానవనాల్లో మహారాజ పుత్రిక తన చెలికత్తెలతో చక్కగా ఈ పూర్ణిమనాటి రాత్రివేళ నృత్యగీత వాద్య వినోదాలతో ఆనందించి, ఆ రాత్రిని వెళ్ళబుచ్చుతూండేది.

ఆ అందరూ ఉద్యానవనంలో విహరిస్తూండేవాళ్ళు కాబట్టి, ఏ చెట్టు ఏ పూలమొక్క ఏ పూలపాద పేరే మిటో ఏ పుష్పానికి ఏ ఔషధీశక్తి సౌందర్యం ఉంటుందో వాళ్ళకి బాగా తెలుస్తూవుండేది.

అందుకే ఆనాటి రోజుల్లో మల్లికా జాజి సంపంగీ నవమల్లికా పారిజాతా అనుకుంటూ ఆ పేర్లతో చెలి కత్తెల్ని పిలుచుకుంటూ ఆటపాటలతో ఆ రాత్రినివెళ్ళ బుచ్చుతూండేవాళ్ళు.నిజానికి ఆ చెలికత్తె పేరు అది కాకపోయినా ఏ చెలికత్తెకి ఏ పుష్పమిష్టమో ఆ పుష్పం పేరుతో ఆమెనిపిలుస్తూవినోదిస్తూండేవాళ్ళు.సంస్కృత నాటకాల్లో ఈ విశేషాలన్నీ కన్పిస్తూంటాయి. ❐

## అమ్మవారికిష్టమైన తిథి

లలితాదేవి పూజని ఎందరెందరో చేస్తూండడాన్ని ఇటీవలి కాలంలో మనం మళ్ళీ చూడగలుగుతున్నాం. దాదాపుగా ఎందరో అమ్మవారి దసరా పూజల్లో విజయదశమివరకూ పూజల్ని చేసి వాటితో ముగిం చేస్తూ కనిపిస్తారు. అయితే అమ్మవారి లలితా సహస్ర నామాల్లో ఉన్న ఓ నామం- ప్రతి పన్మమ్ఖ్యారాకాంత తిథి, మండల పూజితా- అనేది.

శుద్ధపక్షంలో వచ్చే పాడ్యమి నుండి పూర్ణిమ వరకూ చేయబడే పూజకి సంతోషించేదీ, అలా చేసిన భక్తుల పూజలకి విశేషంగా సంతోషాన్ని పొంది మరిం తగా అనుగ్రహించేదీ లలితాంబ అని ఈ నామా నికి అర్థం. ఆ కారణంగా సంవత్సర చక్రంలోని ఏ పూర్ణిమనైనాసరే అమ్మవారి పూజకి వినియోగిం చడంవల్ల మనోభీష్టాలు నెరవేరతాయన్నమాట.

ఒకే పూర్ణిమ వెన్నెలని విరహవేదనతో కొందరూ, ఓషధీచికిత్సగా, వినోదపూర్ణిమగా కొందరూ, భక్తిప్రపూ ర్ణంగా కొందరూ... ఇలా గడుపుతూండడం,ఇన్నిటికీ ఆధారం పూర్ణిమేకావడమెంత ఆనందకరం.

# ఎయిర్‌పోర్ట్
# AIRPORT

మల్లాది వెంకటకృష్ణమూర్తి



## విమానాలు ఎగరని ప్రదేశాలు

విమానాలు ఎన్నడూ సూటిగా దగ్గర దారిలో ప్రయాణించవు. చుట్టూ తిరిగి వెళ్తాయి. ఎందుకు? కొన్ని ప్రదేశాలమీద ఎగరడానికి అనుమతి లేకపోవడం ఓ కారణమైతే, మరికొన్ని స్వచ్ఛందంగా ఎగరకపోవడం ఇంకో కారణం.

**1. టిబెట్ :** చైనాకి, నేపాల్‌కి ఈశాన్య దిశగా; మైన్మార్, భూటాన్‌లకి ఆగ్నేయ దిశగా, ఇండియాకి ఉత్తరంగా చైనా సరిహద్దులో ఉన్న టిబెట్ మీద కూడా విమానాలు ఎగరవు.ఇందుకు నాలుగు కారణాలున్నాయి. టిబెట్ ప్రపంచంలోని అతిఎత్తైన, అతిపెద్ద పీఠ భూమి. 9,65,000 చదరపు మైళ్ళ దీన్ని టిబెట్ ప్లాటో అంటారు.

ఇది ఫ్రాన్స్‌కి ఐదురెట్లు. టిబెట్ సముద్రమట్టానికి 13,000 నించి 15,000 అడుగుల ఎత్తులో ఉంది. అందుకే దీనికి రూఫ్ ఆఫ్ ది వరల్డ్ అని పేరు.

టిబెట్ సరిహద్దుల్లోనే 29,029 అడుగుల ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరం, కె-2 అనే 28,251 ఎత్తైన మరో హిమాలయ శిఖరం ఉన్నాయి. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ బర్మాని ఆక్రమించాక ఇండియా నించి టిబెట్ మీదుగా చైనాకి సరుకు రవాణా చేశారు. టిబెట్ ఆకాశమార్గంమీది ప్రయత్నాన్నిది హంప్ (మూపురం)అని పిలిచేవారు.

టిబెట్‌మీద ఎగిరిన విమానాల్లోని సిబ్బందిలో అధికశాతంమంది మరణించారు.

**2. పసిఫిక్ మహాసముద్రం :** పసిఫిక్ మహాసముద్రం మీద విమానం ఎగురుతూండగా ఏదైనా ఉపద్రవం వచ్చి పాడైతే, విశాలసముద్రంలో దిగడానికి భద్రమైన ప్రదేశం ఉండదు. నీళ్ళల్లోకి కూలి పోక తప్పదు. కాబట్టి తూర్పు నించిపశ్చిమానికి, పశ్చిమం నించి తూర్పుకి విమానాలు ప్రయాణించవు. ఉత్తరం నించి దక్షిణానికి యురప్, మిడిల్ ఈస్ట్ మీంచి ప్రయాణిస్తాయి. కాలం, ఇంధనం ఇందుకు అధికంగా ఖర్చైనా సరే. అంతర్జాతీయ విమానాశ్రయాలు తక్కువగా ఉన్నఅలాస్కా పక్కనించి కొన్నివిమానాలు ప్రయాణిస్తాయి.

**3. అంటార్కిటికా :** దీనిమీద కూడా విమానాలు ఎగరవు. రెండు కారణాలు. పైలట్‌కి పొగమంచులో ఏం కనపడదు. రెండోది, ఎమర్జన్సీలో దిగడానికి కింద ఎయిర్‌ఫీల్డ్‌లు ఉండవు.

4. నార్త్ పోల్, సౌత్ పోల్స్ మీదనించి కూడా విమానాలు ఎగరవు. అక్కడి మేగ్నెటిక్ ఫీల్డ్ వల్ల విమానంలోని రాడార్ పని చేయదు. కాబట్టి ముందు అనుకున్న మార్గంలో వెళ్ళడం పైలట్‌కి కష్టం.

5. అమెరికాలోని ఆరిజోనాలోని ఫీనిక్స్ మీంచి కూడా విమానాలు ఎగరవు. కారణం అక్కడి వేడిగాలి. విమానం రెక్కల మీది గాలి ఒత్తిడి రెక్కల కింద కన్నా ఎక్కువగా ఉంటే అది ఎగరగలదు. వేడిగాలి వల్ల ఈ ఒత్తిడి రద్దైపోవడంతో ఎగరడం కష్టం. ఈ కారణంగా ఫీనిక్స్‌లో ఒకరోజు 45 విమానాలు రద్దైన సంఘటనలు లేకపోలేదు.

6. సౌదీ అరేబియా లోని కాబా (మక్కా) మీద విమానాలు ఎగరకూడదనే నియమం ఉంది. మొదటి కారణం అక్కడి మేగ్నెటిక్ ఫీల్డ్‌వల్ల రెండు పోల్స్‌లా పైలట్లకి విమానాన్ని సరైన దిశలో పోనించడం కష్టం. మరోటి కాబా వారికి పవిత్రమైంది. దానిమీద విమానం కూలిదానికేం కాకూడదని.

7. లండన్‌లోని బకింగ్ హేమ్ పేలస్‌మీంచి విమానాలు ఎగరకూడదు. అది వారి క్వీన్ నివశించే ప్రాంతం. బ్రిటీష్‌ప్రజలకి ముఖ్యమైన ప్రదేశం.

ఒక్కోసారి ముఖ్య మైన అతిథులు కూడా క్వీన్ ఆహ్వానం మీద వచ్చిఅందులో ఉంటారు. ఇంకా బ్రిటీష్ విండ్సర్ కేజిల్, హౌసెస్ ఆఫ్ పార్లమెంట్, ప్రధానమంత్రి నివాసమైన 10. డౌనింగ్ స్ట్రీట్ మీంచి విమానాలు ఎగరకూడదనే నియమముంది.

**ఫన్ ఫేక్ట్:** 10 మే 1927న ఛార్లెస్ లిండ్‌బర్గ్ అనే పాతికేళ్ళ పైలట్, న్యూయార్క్‌నించి పేరిస్‌కి 'స్పిరిట్ ఆఫ్ సెయింట్‌లూయీ' అనే విమానాన్ని 34 గంటలు ఏకబిగిన నడిపి, అట్లాంటిక్ మహాసముద్రాన్ని ఒంటరిగా దాటాడు.

8. ఇలాగే తాజ్‌మహల్‌కి వాతావరణ కాలుష్యం కలగకూడదనే ఉద్దేశంతో, తాజ్‌మహల్ మీంచి కూడా విమానాలు ఎగరకూడదన్న నియమాన్ని ఇండియన్ ప్రభుత్వం 2006లో విధించింది.

9. అమెరికాలో వర్జీనియా రాష్ట్రంలోని మౌంట్ వెర్నన్‌లో నేషనల్ మాన్యుమెంటైన జార్జ్ వాషింగ్టన్ ఇంటిమీంచి కూడా విమానాలు ఎగరకూడదు.

10. సెప్టెంబర్ 11, 2001లో న్యూయార్క్‌లోని ట్విన్ టవర్స్ మీద ఉగ్రవాద దాడి జరిగాక డిస్నీ వరల్డ్, డిస్నీ లేండ్ మీంచి కూడా విమానాలు ఎగరకూడదన్న నియమం 2003లో పెట్టారు. ఇందుకు డిస్నీవాళ్ళు ప్రభుత్వానికి చాలాడబ్బు చెల్లిస్తున్నారు.

11. అమెరికాలో 30,000కి మించిన సీటింగ్ కెపాసిటీ గల స్టేడియాల మీంచి కూడా విమానాలు ఎగర కూడదనే నియమం ఉంది.

12. టెక్సాస్ రాష్ట్రంలోని అమెరికాలో అనే చోట గల పేంటెక్స్ న్యూక్లియర్ ఫెసిలిటీ, ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్, వాషింగ్టన్‌కి వంద కిలోమీటర్ల దూరంలో థర్‌మాంట్ దగ్గర కేంప్ డేవిడ్ మీంచి కూడా విమానాలు ఎగరకూడదు.

కేంప్ డేవిడ్ అమెరికన్ ప్రెసిడెంట్స్‌కి ముఖ్యమైంది. వారు విశ్రాంతికోసం అక్కడకి వెళ్ళి గడుపుతూంటారు. అక్కడ చాలా చారిత్రాత్మక ఒప్పందాలమీద సంతకాలు కూడా జరిగాయి.

13. నెవెడా ఎడారిలో లాస్ వెగాస్‌కి 134 కిలోమీటర్ల దూరంలోని 'ఏరియా 51'అనే రహస్యప్రదేశం మీదనించికూడా సివిల్, మిలటరీ విమానాలు ఎగరకూడదు.అక్కడ యుఎఫ్‌వోలు దిగాయని ఓ నమ్మకం. ది వారి ఎయిర్‌ఫోర్స్ బేస్,శిక్షణ కేంద్రం. ఏరియా 51లో ఏం ఉందో ఎవరికీ తెలీదు.

14. రష్యా రాజధాని మాస్కోలోని రెడ్ స్క్వేర్ మీద నించికూడా విమానాలు ఎగరకూడదనే నియమం ఉంది.



Scanned with CamScanner



# రకుల్‌ప్రీత్‌సింగ్

## పర్సనల్ ఎజెండా

నిలువెత్తు అందాల బొమ్మ రకుల్‌ప్రీత్‌సింగ్. ఆరడుగులకు దగ్గరలో ఉన్న ఈ అందాల కొమ్మ ఒళ్ళంతా శృంగారాల పువ్వులే. గ్లామర్‌ను ఎంతలా పండిస్తుందో అంతటి ఆత్మవిశ్వాసాన్నీ వెలిబుచ్చుతుంది. ఆమె వ్యక్తిగత కబుర్లు :

▸ **ఓ నటిగా :** సినిమా సినిమాకు ఒక్కో మెట్టు ఎక్కాలనుకుంటాను. అభినయాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న ఆలోచన నాలో ఎప్పుడూ ఉంటుంది

▸ **నేను ఎప్పుడూ కూడా :** ఒకే తరహా పాత్రలకు పరిమితంకావాలని అనుకోను. అయిదేళ్ళక్రితం చేసిన పాత్రలవంటివే ఇప్పుడూ చేస్తే ఏం ఉపయోగం ఉంటుంది

▸ **పాత్రలపరంగా :** ప్రయోగాలు చేయడం నాకు ఇష్టం. నేను చేసిన చాలా సినిమాలు ప్రయోగాలకు అవకాశం ఇచ్చాయి

▸ **భయపడిన సందర్భాలు :** లాక్‌డౌన్ తర్వాత సెట్స్‌కు వెళ్ళడానికి భయపడ్డాను. మేడే షూటింగ్‌లో కరోనా రావడంతో ఆ భయం పెరిగింది.

నాలుగైదు రోజుల్లోనే సరైపోయి యోగా, ప్రాణాయామాలు వంటివి చేశాను. కోలుకున్నాక వర్కవుట్లు చేస్తే శారీరక నొప్పులు వచ్చేవి

▸ **సంతోషించే విషయం :** పంజాబీకంటే ప్రస్తుతం ఎక్కువగా తెలుగు అమ్మాయిగా గుర్తింపు పొందడము. ఎవరు కనిపించినా తెలుగులోనే కబుర్లు ఆరంభిస్తాను

▸ **సెట్స్‌కు వెళ్ళే ప్రతిరోజూ :** ఎగ్జయిటింగ్‌గా ఉండాలి. ఆ ఎగ్జయిట్‌మెంట్ లేకపోతే సరిగ్గా పని చెయ్యలేమన్నది నా అభిప్రాయం

▸ **హిందీ సినిమా చిత్రీకరణలో సైతం :** నా పేరులో ప్రీత్ లేకపోతే అసలుసిసలు తెలుగమ్మాయి అనుకుంటారని వ్యాఖ్యానించినవారున్నారు

▸ **చేస్తున్న పాత్రలు :** క్రిష్‌దర్శకత్వంలోని సినిమాలో పల్లెటూరి అమ్మాయిగా చేశా. మేకప్ లేదు. హిందీలో అర్జున్‌కపూర్‌తో 'సర్దార్ గ్రాండ్ సన్'లో దక్షిణాది అమ్మాయిగా, 'డాక్టర్‌జీ' చిత్రంలో గైనకాలజిస్ట్‌గా, 'మేడే'లో పైలెట్‌గా నటిస్తున్నా



Scanned with CamScanner




కామెడీ కథ

# ఒక చిన్న కాంప్లిమెంట్

అది తిరుపతిలో పేరుప్రఖ్యాతులున్న స్కూల్. చదువు చెప్పటంలో, డిసిప్లిన్ నేర్పటంలో... దానితరువాతే మరే స్కూలైనా అని చుట్టుపక్కల పేరు. అలాంటి ఆ స్కూల్లో ప్రస్తుతం వాతావరణం వేడివేడిగా ఉంది. ఏదో ఘోరం జరిగిపోయినట్లు ప్రిన్సిపాల్ తన గదిలో అటూ ఇటూ తిరుగుతున్నాడు.

అప్పటికే ఆ ఘోరానికి కారణమైన కుర్రాడి తల్లిదండ్రులకు, బాధితురాలి తల్లిదండ్రులకు కబురు వెళ్ళింది. చూస్తుండగానే బిరబిరమంటూ రెండు కార్లు ఆ స్కూలు ఆవరణలోకి వచ్చాయి. అందులోనుండి రెండు జంటలుదిగి ప్రిన్సిపాల్ గదివైపు నడిచారు.

ఇలా అర్జంటుగా రమ్మనటంతో, ఏం జరిగిందో అని హడావుడిగా వచ్చారు. అక్కడ ప్రిన్సిపాల్ గదిలో తమ పిల్లలు క్షేమంగా కనపడటంతో వారి భయం కాస్త తగ్గింది. పిల్లలిద్దరూ తమ తమ తల్లిదండ్రులదగ్గరకు వెళ్ళారు.

"ఏమైంది? ఎందుకర్జంటుగా రమ్మన్నారు?" కూతుర్ని దగ్గరకు తీసుకుంటూ అంది ఆ పాప తల్లి. ప్రిన్సిపాల్ కూడా సీటునుండి లేచి ఆ పాప ఉన్నవేపు వచ్చేశాడు 'నేను మీ పక్షమే' అన్నట్లు.

"మళ్ళీ ఏంచేశావురా?" అంటున్నాడు కుర్రాడితండ్రి.

"మీవాడు ఈ అమ్మాయికి లవ్‌లెటర్ రాశాడు..." గంభీరంగా చెప్పాడు ప్రిన్సిపాల్ తండ్రితో.

ఉలిక్కిపడింది పాప తల్లి. కాసేపటికి తేరుకుని "మూడోక్లాసు పిల్లాడు లవ్ లెటర్ రాయటమా?"

"అంటే నేను నేను అబద్ధం చెపుతున్నాననంటారా? ఇదుగో చూడండి" అంటూ ఒక కాగితం చూపించాడు ప్రిన్సిపాల్. అందులో చిన్నపిల్లల దస్తూరితో, కలర్ పెన్సిల్‌తో 'ఐలవ్‌యు' అని రాసివుంది.

"నేను చెప్పలా వాడికి పట్టుమని మూడుముక్కల కంటే రాసే తెలివిలేదని. ఆ మూడుముక్కల్నే లవ్‌లెటర్ అంటారని మీరు టీకా తాత్పర్యంచెప్పి ఇంత పబ్లిసిటీ ఇవ్వాలా?" కొడుకు తరపున వకాల్తా తీసుకుంటూ అన్నాడు ఆ తండ్రి.

అమ్మాయి తల్లి ఆ మాటలు పట్టించుకోకుండా కుర్రాడిని దగ్గరకు రమ్మని పిలిచింది. ఏ బెరుకూ లేకుండా ఆమె దగ్గరకు వెళ్ళాడు కుర్రాడు. "దీని మీనింగ్ ఏంటో తెలుసా?" కుర్రాడు రాసిన మాటలను చూపిస్తూ అడిగిందామె. "తెలుసు. మొన్ననే ఒక సినిమాలో చూశా. పెళ్ళి చేసుకునేముందు ఇలా చెప్పుకుంటారు" చెప్పాడు కుర్రాడు.

"అంటే, మా అమ్మాయిని పెళ్ళి చేసుకుంటావా?" అడిగిందామె.

"ఇప్పుడు కాదు, నేను పెద్దయ్యాక" కొద్దిగా నిట్టూర్చింది పిల్ల తల్లి. 'బతికించావ్...' అన్నట్లు చూసి.

"మరి ఆ అడిగేదేదో పెద్దయ్యాకే అడగచ్చుగా"

"మా నాన్నకి ట్రాన్స్‌ఫర్ అయింది. నేను ఈ స్కూలునుండి వెళ్ళిపోతున్నాను. అందుకే ఆలస్యం చేయకుండా ఇప్పుడే అడిగాను" తన రీజన్ చెప్పాడు కుర్రాడు. "మీకు ట్రాన్స్‌ఫరైందా? ఇక్కడ ఉండివుంటే, నేనే మీవాడిని సస్పెండ్ చేద్దామనుకున్నాను" అని అన్నాడు ప్రిన్సిపాల్.

"మూడోక్లాసు పిల్లాడిని సస్పెండ్ చేయటం ఏమిటండీ అసహ్యంగా. టీసీ ఇప్పించండి. ఎలానూ వేరే ఊరెళ్ళిపోతున్నాం" అన్నాడు పిల్లాడి తండ్రి.

"మా అమ్మాయికి కూడా టీసీ కావాలి" అంది పిల్ల తల్లి. "అయ్యో... మీరు ఎందుకు స్కూలు మారటం" అంటూ బాధపడ్డాడు ప్రిన్సిపాల్.

"అబ్బే! మీ స్కూలు నచ్చక కాదండీ. మాకు

పుట్టగంటి గోపీకృష్ణ



Scanned with CamScanner

కూడా ట్రాన్స్‌ఫరయింది. వేరే ఊరు వెళ్తున్నాం. అందుకు" అందామె.

తరువాత కుర్రాడివైపు తిరిగి "నువ్వు పెద్దయ్యాకకూడా మా అమ్మాయి నీకు నచ్చుతుందని గ్యారంటీ ఏంటి? ఇంకా అందమైన అమ్మాయిలు నీకు పరిచయంకావచ్చుగా" అంది సరదాగా.

"అలా జరగదు ఆంటీ. అప్పటికి అచ్చు తను మీలా ఉంటుంది. మీరు ఇప్పుడు బాగున్నారుగా" అన్నాడు వాడు. ఆ మాటలకు అందరూ షాక్ తిన్నారు. ఎలా రియాక్ట్‌కావాలో అర్థంకాక దిక్కులు చూస్తున్న అందరినీ 'దభ్'మన్న శబ్దం ధ్యాస మరలించింది.

ఆ శబ్దం ప్రిన్సిపాల్ స్పృహతప్పి కిందపడటంవల్ల వచ్చిందని అర్థమై సబ్జెక్ట్ డీవియేట్ అయింది.

"ఒరేయ్! నువ్విటురా" అంటూ పిల్లాడిని బర్రున తనదగ్గరకు లాక్కుని "సారీ మేడమ్!" అన్నాడు కుర్రాడి తండ్రి పాప తల్లితో. పాప తల్లి ఒకింత అడ్మైరింగ్‌గా కుర్రాడిని చూస్తూ "పర్లేదండీ..." అంది.

వైస్ ప్రిన్సిపాల్ పడిపోయిన ప్రిన్సిపాల్ మొహం మీద నీళ్ళు చల్లాడు. ఐనా లేవని ప్రిన్సిపాల్‌వైపు జాలిగా చూస్తూ, "మీ పిల్లల టీసీలు మీ ఇంటికి పంపించే ఏర్పాటు నేనుచేస్తాను. ఈయన ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇక మీరు దయచేస్తారా?" అన్నాడతను.

ఇరవైఏళ్ళతరువాత...

"అదీ జరిగింది. ఆ అమ్మాయే నా ఫస్ట్ క్రష్. తనే నా లాస్ట్ క్రష్ కావాలని కోరుకుంటున్నాను" చెప్పాడు అనిల్ తన స్నేహితుడు ప్రకాష్‌తో.

వాళ్ళిద్దరూ కాఫీ షాపులో కూర్చునివున్నారు. అనిల్ అందంగా ఉంటాడు. మంచి హోదా ఉన్న ఉద్యోగంలో ఉన్నాడు. అందుకే అతని స్నేహంకోసం పాకులాడే అమ్మాయిల సంఖ్యకూడా ఎక్కువే. కానీ, అనిల్ ఎవరినీ దగ్గరకు చేరనివ్వడు. కారణమింతవరకు ఎవరికీ చెప్పలేదు. మరీ బలవంతం చేయటంతో ఇప్పుడు ఈ స్నేహితుడికి ఫ్లాష్‌బాక్ చెప్పాడు.

"ఇంత కాలం నీకు ఒకింత ఛాదస్తం అనుకున్నాను కానీ, మరీ ఇంత అనుకోలేదు..." అని నిట్టూర్చి "కనీసం ఆ అమ్మాయి పేరు అయినా తెలుసా?" సాలోచనగా అడిగాడు ప్రకాష్

"అదొక్కటే తెలుసు... ఆమె పేరు దేవయాని. ఆ అమ్మాయికోసం ఎన్నో రకాలుగా వెతికాను. కనీసం వాళ్ళు ఆ ఊరినుండి ట్రాన్స్‌ఫర్‌మీద ఎక్కడికి వెళ్ళారోకూడా తెలియలేదు. అఫ్‌కోర్స్ అది తెలిసినా ఉపయోగంలేదనుకో. ఆ తర్వాత వాళ్ళు మరెన్ని ఊర్లు మారివుంటారో?" అన్నాడు అనిల్.

"నీలాంటివాడే ఎవడో, మబ్బుల్లో నీళ్ళను చూసి చేతిలో నీళ్ళను ఒలకబోసుకున్నాడంట. నువ్వు ఆ అమ్మాయిని చూసింది తిరుపతిలో. ఇప్పుడున్నది ఢిల్లీలో. ఆ అమ్మాయి ఈ ఊరిలో ఉండే ఛాన్సు లక్షల్లో ఒకటి. ఉన్నా నీకు కనిపించే ఛాన్సు కోట్లలో ఒకటి. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆచూకీ దొరకలేదని చెప్తున్నావు. ఇన్నాళ్ళలో దొరకని దేవయాని ఇప్పుడు ఎక్కడనుండి ఊడిపడుతుంది? నా మాటవిని జరగని విషయాల్ని పట్టుకుని వేలాడకుండా, నీకోసంపడి చస్తున్నవాళ్ళలో ఎవరో ఒకరిని సెలక్ట్ చేసుకో..."

"ఇంత మంచి సలహా ఇచ్చినందుకు థాంక్స్..." నిరసనగా అంటూ బయటకు నడిచాడు అనిల్.

"ఉన్న మాటచెప్తే అలానే ఉంటుందిలే" తను కూడా మరోవైపు వెళ్తూ అన్నాడు ప్రకాష్

అనిల్ అక్కడనుండి వందమీటర్ల దూరంలో ఉన్న జనపథ్ అండర్‌గ్రౌండ్ మెట్రోస్టేషన్‌కి వచ్చాడు. ప్లాట్‌ఫాం ఒన్‌మీద నిలబడి అయిదు నిమిషాలు ఎదురుచూడగానే 'ఓల్డ్ ఫరీదాబాద్' వెళ్ళాల్సిన ట్రైన్ వచ్చింది. ఎప్పుడూ లేనిది ఆ రోజు కంపార్ట్‌మెంట్ ఖాళీగా కనిపించింది. కంపార్ట్‌మెంట్ పొడవునా ఉన్న సైడ్ సీట్‌మీద కూర్చున్నాడు.

ట్రైన్ బయలుదేరింది. తల వెనక్కివాల్చి కళ్ళు మూసుకున్నాడతను. ఎప్పుడు కాస్త ఖాళీ సమయం దొరికినా అతని ఆలోచనలు ఠక్కున ఒక దిక్కుకే వెళతాయి. అది దేవయానివైపు.

ఆమె తనకు పరిచయమైనట్లు, ఆమెకూడా తన కోసం ఎదురుచూస్తున్నట్లు ఊహించుకుంటుంటాడు. నిజంగా దేవయాని తనకు దొరికితే రకరకాల సిట్యుయేషన్లలో తానెలా ప్రవర్తించాలో రిహార్సల్స్ వేసుకుంటూ ఉంటాడతను. నెహ్రూ ప్లేస్ స్టేషన్లో ట్రైన్ ఆగటంతో ఫాంటసీ చెదిరిపోయింది.

తన స్టేషన్ ఇంకా రాలేదని నిర్ధారించుకుని తిరిగి ఊహలోకి వెళ్ళాడు అనిల్. ఈసారి ఇద్దరూ శోభనంగదిలో ఉన్నారు. అందంగా అలంకరించిన పాన్పుమీద కూర్చుని అతను ఆత్రంగా ఎదురుచూస్తుంటే ఎట్టకేలకు లోపలకు వచ్చింది దేవయాని.

ఆమె కట్టుకున్న తెల్లచీర మరగకాచిన పాల రంగులో ఉంది. ఆమె శరీరం మంచి గంధంలో మీగడకలిపిన రంగులో ఉంది. ఆ రెంటి కాంబినేషన్ చూస్తేనే తిమ్మిరెక్కిపోతోందతనికి. చీర రంగు, శరీర ఛాయల్లో ఏది బాగుందో తేల్చుకోలేకపోతున్నాడతను.

ఇంతలో ఏదో కలకలం వినిపించి ఇక తన ఫాంటసీని కంటిన్యూ చేయలేక కళ్ళు తెరిచాడు అనిల్. ట్రైన్ 'ఓఖ్లా' స్టేషన్‌లో ఆగి తిరిగి బయల్దేరబోతోంది. ప్లాట్‌ఫారంమీద ఒక అమ్మాయిల గుంపు కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేస్తున్నారు.

అందరి మధ్యలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌లా ఉందో అమ్మాయి. వేరేవాళ్ళ తలలు అడ్డురావటంతో ఆ అమ్మాయి మొహంమాత్రం ఇంకా అతనికి కనిపించలేదు. తిరిగి కళ్ళుమూసుకోబోతుంటే ఎవరో ఆ అమ్మాయిని 'దేవయానీ...' అని సంబోధించటం వినిపించింది.

ఆమెను కలుసుకోవటానికి కిందకు దిగాలి అనుకున్న అతను తలుపులవైపు దూకాడు. కానీ అప్పటికే అవి మూసుకున్నాయి. ట్రైన్ బయలుదేరింది. చేసేదేంలేక కదిలిపోతున్న ట్రైన్ అద్దాలనుండి ఆ గుంపునే చూస్తూండిపోయాడు.

ఇక వాళ్ళు కనుమరుగు కాబోతున్న ఆఖరి క్షణంలో దేవయానికి, అతనికి ఉన్న అడ్డుతొలగింది.



ఎన్నికలు చిన్నవైనా, పెద్దవైనా బి.జె.పి. సీరియస్‌గా తీసుకుంటుంది. మా పార్టీకూడా అలా చేస్తేనే పోటీ ఇవ్వగలం.

-రషీద్ అల్వీ, కాంగ్రెస్ నేత

## 'శ్రద్ధ'గా డైవింగ్

సినిమాలు ఎన్ని ఉన్నాయన్నది, ఎంత బిజీగా ఉన్నామన్నది క్వశ్చను కాదు. సోషల్‌మీడియాలో ఎంత యాక్టివ్ అన్నది పాయింట్. ఈ లెక్కన మంచి మార్కులే పడతాయి శ్రద్ధాకపూర్‌కు. ఎందుకంటే, తరచూ మంచి ఫోటోలు పోస్ట్ చేస్తుంటుందిగా.

లేటెస్ట్‌గా ఈ 'సాహో' భామ మాల్దీవులకెళ్ళింది. అక్కడ జలకాలాటలు, స్క్యూబా డైవింగ్‌లు, ఒకటేమిటి, ఎన్ని వయ్యారాలు పోవాలో అన్నీ పోయింది. అంతకు అంతా కలర్‌ఫోటోలు సోషల్‌మీడియాలోకి వదిలింది. వాటిని 'శ్రద్ధ'గా చూస్తూ మురిసిపోవడం, మైమరచిపోవడం కుర్రకారు వంతయింది.





Scanned with CamScanner



ఆమె చూపు అతని చూపుతో కలిసింది. ఒక్క క్షణం ఆ కళ్ళలో కలవరం, వెంటనే మెరుపు మెరవటం అనిల్ దృష్టిపథాన్ని దాటిపోలేదు.

"యస్! ఈ అమ్మాయే నా దేవయాని..." అని అతని మనసు నూటొక్కసార్లు చెప్తోంది. కానీ చూస్తూవుండటంతప్ప మరేమీ చేయలేక నిస్సహాయంగా మిగిలిపోయాడతను.

ఒకసారి ప్రకాష్‌కి విషయం తెలిశాకదానికి ఇంకొకరికి చెప్పకుండా ఆపటం ఎవరి తరమూ కాదు. ప్రస్తుతం అనిల్ ఫస్ట్ క్రష్ కథ ఆఫీసులో తెలిసిపోయింది. పైగా ఆ అమ్మాయి ఢిల్లీలోనే ఓఖ్లా ప్రాంతంలో ఉంటోందని తెలిశాక ఆఫీసంతా రెండు గ్రూపులుగా విడిపోయింది.

అమ్మాయిలంతా మూతిముడుచుకుని దూరంగా వెళ్ళిపోతే, అబ్బాయిలుమాత్రం ఎలా అయినా దేవయానిని అనిల్‌తో కలపాలని స్థిరనిశ్చయానికొచ్చారు. అందుకుగానూ ఒక టీమ్ ఫార్మ్ చేశారు.

ప్రస్తుతం ఆ టీమ్ సమావేశమై దేవయాని ఆచూకీ ఎలా పట్టుకోవాలనే విషయం చర్చిస్తోంది. వారి ఎనాలిసిస్ ఎలా సాగిందంటే- ఆ అమ్మాయికి కూడా అనిల్ వయసే ఉంటుందికాబట్టి ఈపాటికి చదువు పూర్తయివుంటుంది. ఉంటే ఇంట్లో ఖాళీగా ఉండాలి. లేదూ ఉద్యోగం చేస్తూవుండాలి.

ఆ రోజు రైల్వే ప్లాట్‌ఫారంమీద చూసిన ఫ్రెండ్స్ సర్కిల్‌నిబట్టి ఆమె ఉద్యోగం చేస్తోందనే అనిపిస్తోంది. ఉద్యోగం అంటే ఢిల్లీలో ఎక్కడైనా కావచ్చు. కాబట్టి ఓఖ్లా ప్రాంతంలో ఆఫీసులు వెతికి ఉపయోగం ఉండదు. ఆ రోజు ఇక్కడ ట్రైన్ దిగిందంటే బహుశా ఇక్కడే నివాసం ఉండివుంటుంది.

అలా అనుకున్నతరువాత ఆ ఏరియాలో ఉన్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్ళన్నీ వెతకటం మొదలు పెట్టారు. ఒకరిద్దరు దేవయానులు తగిలారుకానీ వారెవరూ అనిల్ వెతుకుతున్న అమ్మాయిలు కాదు. నాలుగు రోజుల్లో ఆ రూటు మూసుకుపోయింది. ఇక ఇంటింటి సర్వే మొదలుపెట్టారు.

ప్రతి ఇంటికి వెళ్ళి ఆ ఇంట్లో 'దేవయాని' అనే పేరు గల అమ్మాయి ఎవరైనా ఉన్నారా అని అడగటం మొదలెట్టారు. కొంతమంది అవునో, కాదో వెంటనే చెప్పేవారు. కొంతమందిమాత్రం 'మీకు ఎందుకు?', 'నేనెందుకు చెప్పాలి?', 'అసలు కథ ఏమిటి?' అని అన్ని వివరాలూ తెల్సుకునికానీ చెప్పటంలేదు.

ఈ ప్రక్రియలో కాస్త కలిసొచ్చిన అంశం ఏదన్నా ఉందంటే అది దేవయాని పేరు కామన్ కాక పోవటమే. ఐతే వారి ప్రయత్నాలేవీ ఫలించలేదు. ఎక్కడా అనిల్ కోరుకున్న దేవయాని జాడకనిపించలేదు. అయినా అనిల్ టీమ్ నిరుత్సాహం దరిచేరనివ్వలేదు. న్యూస్‌పేపర్లలో పాంపెట్లు పెట్టిపంచారు. వీధి దుకాణాలలో కంప్యూటర్ ప్రింట్లు తగిలించారు. రెంటల్ బ్రోకర్లకి కమీషన్ ఆశచూపారు. ఎఫ్ఎమ్ రేడియోలో చెప్పించారు. అయినా కాలం కలిసిరాలేదు. "పోనీ పేపర్‌లో ఎడ్వర్టైజ్‌మెంట్ వేస్తే?" అన్నాడు అనిల్.

"ఏ పేపర్లో అని వేస్తాం...? మనం యాడ్ వేసిన పేపర్ దేవయాని తెప్పిస్తుందని గ్యారంటీ ఏముంది?" అన్నాడు ప్రకాష్. "ఆ అమ్మాయి తెలుగమ్మాయి" మరోసారి వారికి గుర్తుచేశాడు అనిల్.

"అయితే?" అన్నాడు ప్రకాష్. "తెలుగు పేపర్లోవేస్తే చాలు" సింపుల్‌గా చెప్పాడు అనిల్. ఢిల్లీలో తెలుగు పేపర్ చదవని తెలుగువాళ్ళు తక్కువ. అందరూ ఆ ఐడియాని మెచ్చుకున్నారు.

"యాడ్‌మేటర్ డిసైడ్ చేయండి..." అన్నాడు ప్రకాష్. అందరూ తలా ఒక సలహా చెప్పారు. అన్నీ కాదని అనిల్ ఒకటి ఫైనల్ చేశాడు.

దేవయాని వేలికి అనిల్ ఉంగరం తొడుగుతుంటే వారి కలయికకోసం కష్టపడ్డ టీమ్ మొత్తం చప్పట్లు కొట్టింది.

తెలుగు పేపర్లో యాడ్ ఇచ్చిన గంటలోపు అనిల్‌కి ఫోన్ వచ్చింది. అటువేపు మాట్లాడుతోంది దేవయాని వాళ్ళ అమ్మ. ఐదునిమిషాల సంభాషణతరువాత అంతా కొలిక్కివచ్చింది.

ఏ ఇబ్బందీ లేకుండా వారిద్దరి ఎంగేజ్‌మెంట్ ఏర్పాట్లు జరిగిపోయాయి. అనిల్ దేవయానికోసం ఎంత ఆరాటపడ్డాడో, దేవయాని కూడా అతనికోసం అంతే ఆశపడిందని తరువాత తెలిసింది.

ఎప్పటికైనా అనిల్ కలుస్తాడన్న ఆశతో ఎన్నో సంబంధాలు వద్దనుకుందంట. వెళ్ళిపోతున్న ట్రైన్ నుండి ఆమెను అనిల్ చూసి గుర్తుపట్టినప్పుడు తనుకూడా అతన్ని గుర్తుపట్టిందంట.

ఈ విషయాలన్నీ తర్వాత అనిల్ ప్రకాష్‌తో చెప్తే వాడొక పిచ్చినవ్వు నవ్వి, 'రెండు మైనస్‌లు ఒక ప్లస్ అయినట్లు, ఇద్దరు పిచ్చివాళ్ళు కలిస్తే ఇద్దరికీ పిచ్చి తగ్గుతుందేమోలే" అన్నాడు. తర్వాత దేవయానిఅమ్మ ఒంటరిగా ఉన్న సమయం చూసి ఆమెదగ్గరకెళ్ళిన ప్రకాష్, "ఆంటీ! వీడికి పిచ్చి అని నేను ఎప్పుడో డిసైడ్ అయిపోయాను. మీ అమ్మాయికి మీరయినా నచ్చచెప్పి ఉండాల్సిందికదా..." అన్నాడు.

"అలా ఎలా కుదుర్తుందబ్బాయ్! ఎప్పటికైనా తనకోసం అనిల్ వస్తాడని మా అమ్మాయికి చెప్పి ఎంకరేజ్ చేసిందే నేనైతే" అంది ఆవిడ.

"వాళ్ళిద్దరూ అంటే ఒకరినొకరు ప్రేమించుకున్నారు. కాబట్టి ఎప్పటికయినా కలుసుకుంటామని నమ్మకం ఉందనుకుందాం. మీకేమిటాంటీ వాడిమీద అంత నమ్మకం" అడిగాడు ప్రకాష్. "మా ఆయనకాకుండా నా అందాన్ని పొగిడిన ఏకైక వ్యక్తి తనే" చెప్పింది.

"అదేదో చిన్నతనం చేష్టలే ఆంటీ. దాన్నిపట్టుకుని ఇప్పుడు కూడా..." అంటూ ఏదో అనబోతున్న ప్రకాష్ వాగ్ధాటిని ఆపి, అతని చేతిలో అనిల్ ఇచ్చిన యాడ్ ఉన్న తెలుగు పేపర్ పెట్టింది ఆవిడ.

మరోసారి యాడ్ చూశాడు ప్రకాష్.

"రెండు దశాబ్దాల క్రితం కనిపించిన తిరుపతి ఆంటీ... ఆ రోజు మీ అందాన్ని చూసి మీ అమ్మాయికి ఐ లవ్ యు చెప్పాను. ఇప్పుడు మీరు ఢిల్లీలో ఎక్కడో ఉన్నారని తెలుసు. మీ అమ్మాయికి ఐ లవ్ యు చెప్పటానికి ఇప్పటికైనా పర్మిషన్ ఇస్తారా?" అని ఉంది అందులో.

కింద అనిల్ ఫోన్ నెంబర్ ఇచ్చాడు.

అదిచూసిన ప్రకాష్‌కి అప్పుడర్థమైంది-ఒక పొగడ్త ఎంత మంచి చేయగలదో...

## సంతోషం పెరగలేదు

*భారతీయులలో ఆనందపు ర్యాంక్‌లో ఒక్క అడుగే ముందుకు వెళ్ళింది. కోవిడ్ తర్వాత కాలపు మనుషుల జీవితం వారి ఆనందం అంశాలమీద జరిగిన సర్వేలో ఎప్పటిలాగానే ఫిన్‌లాండ్ ముందు నిలిచింది. 149 దేశాలలో జరిగిన సర్వేలో భారతదేశం కిందనుండి పదవ స్థానంలో వుంది.*

*2019 సర్వేలో 140లో వున్నదికాస్తా 139వ స్థానానికి పెరిగింది. మనకన్నా ఆర్థికంగా వెనకబడిన ఆఫ్రికా దేశాలు, ఉగ్రవాదంతో సతమతమవుతున్న ఆఫ్ఘనిస్థాన్‌లు మనకన్నా వెనకపడున్నాయి.*

*అదే సమయంలో మిగిలిన ఆసియాఖండ దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, చైనాలు మనకన్నా ఆనందపు ర్యాంకుల్లో ముందున్నారు. వ్యక్తిగతఆనందపు అంశాలకుతోడుగా ఆ యా దేశాల ఆర్థికఅంశం, ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సామాజిక మద్దతువంటి అంశాలన్నీ కలగలిపి ఈ ర్యాంకులుమాత్రమే.* ◆

**ధనబలం, అంగబలం ఎన్నికల్లో గెలిపించవు... ప్రజాబలం వున్నవారే గెలుస్తారు.** -శశిథరూర్

కాంగ్రెస్ నేత







Scanned with CamScanner

# ఫర్ U

## ఎండ తగలాలి

నేటి కాలంలో శరీరానికి ఎండ అనేది సోకనీయకుండా ఎయిర్ కండిషన్డ్ గదులకు పరిమితమవుతున్నారు యువత. ఎండ తగిలితే శరీరం కమిలిపోతుందంటూ ఎండలోకి వెళ్ళడానికి అస్సలే ఇష్టపడడంలేదు. కాని, ప్రతిరోజూ కనీసం ఓ పావుగంటసేపు అయినా ఉదయం వేళ నీరెండలో గడపడం ఎంతో మంచిదంటున్నారు నిపుణులు.

ఎండవలన చర్మం పై పొరల్లోని నైట్రిక్ ఆక్సైడ్ చురుగ్గా మారి రక్తనాళాలను వెడల్పు చేస్తుందని, దీనివల్ల రక్తపోటు తగ్గడానికి అవకాశం ఉంటుందని వారు వివరించారు.

నిద్రలేమితో ఇబ్బందిపడేవాళ్ళు ఎండలో నిలబడ్తే నిద్రకు కారణమయ్యే మెలోటోనిన్ అవసరమైన విటమిన్ 'డి' సమకూరుతుంది. చాలామంది భావించినట్లు ఈ ఉదయపు వేళ నీరెండలోని సూర్యకిరణాలు చర్మానికి ఎటువంటి హాని చెయ్యవు. పైగా, సొరియాసిస్‌వంటి చర్మవ్యాధులని తగ్గించడంలో ఉపకరిస్తాయి. ◆

## ఒకదానికొకటి

ఉదరంలో మండుతుంటే మానసికంగా, అస్థిమితంగా ఉంటుంది. తీవ్రమయిన అల్సర్లతో బాధపడేవారు డిప్రెషన్‌కూ గురౌతారు. కుంగుబాటుకు గురైనవారిలో అల్సర్ల సమస్యలు ఎక్కువగానే ఉంటాయి.

రెండూ ఒక దానితో ఒకటి ముడిపడివుంటాయని, కనుక రెండింటిలో దేనికి చికిత్స చేసినా, రెండోది దానంతట అదే తగ్గిపోతుందని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయ నిపుణులు వివరించారు. రెండు సమస్యల్లో దేన్ని ముందుగా గుర్తించినా, రెండింటికీ ఒక్క చికిత్సతో సరిపోతుందని తెలిపారు. ◆

## కునుకుతో ప్రయోజనాలు

మధ్యాహ్నం వేళ ఎన్ని పనులున్నా తీరిక చేసుకుని ఓ చిన్న కునుకు తీస్తే మంచిదంటున్నారు బీజింగ్ యూనివర్సిటీ పరిశోధకులు.

ఇలా మధ్యాహ్నం వేళ ప్రతిరోజూ కునుకుతీసే వారిలో మానసిక సామర్థ్యం బావుంటుందని, జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటుందని, చిన్నపాటి కునుకువలన మెదడు పునరుత్తేజం పొందుతుందని వివరించారు.

అంతేకాకుండా, భాషాప్రావీణ్యం మెరుగవుతుందని, వయస్సుమళ్ళినవారికైతే పగటి నిద్రవల్ల మతిమరపురాకుండా, ఆలోచనాశక్తి తగ్గకుండా ఉంటుందని పరిశోధకులు వివరించారు.

మొత్తంమీద, అన్ని వయస్సులవారిలోనూ పగటివేళ చిన్న కునుకువల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, భాషాపరిజ్ఞానం బావున్నట్లు విస్తృత అధ్యయనాల్లో గుర్తించారు. ◆

## రెండు ప్లస్ మూడు

కూరగాయలు, పండ్లు దైనందిన ఆహారంలో భాగం చేసుకోవాలన్న మాట పదేపదే వినేదే. అయితే ఎన్నిసార్లు వీటిని తినాలి? ప్రతిరోజూ ఓ రెండుసార్లుపండ్లు, మూడుసార్లు కూరగాయలు తప్పనిసరిగా తింటుంటే ఆరోగ్యంగా జీవిస్తారని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ పేర్కొన్నది.

అయితే, ప్రతి పదిమందిలో ఒక్కరు మాత్రమే ఇలా క్రమంతప్పకుండా తింటున్నారని, మిగతావాళ్ళు ఎప్పుడో గుర్తువచ్చినప్పుడు తింటుంటారని అధ్యయనాల్లో గుర్తించామని నిపుణులు వివరించారు.


ఏదో ఒక పండో, కాసిని కూరగాయముక్కలో తిని సరిపెట్టుకోకూడదని సిఫార్సు చేశారు. విటమిన్ సి, బెటాకెరాటిన్ ఎక్కువగా ఉండే సిట్రస్ పండ్లు, బెర్రీలు, క్యారెట్లవలన ఎక్కువ ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ⓢ

## ఏం తినాలి?

వ్యాయామాలు చేశాక సరైన ఆహారం తినాలి. బాగా మంచినీళ్ళు తాగడంతోపాటు కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్లు తగిన మోతాదుల్లో తీసుకోవాలి. ఇవి కండరాలలో ప్రోటీన్ ఉత్పత్తిని పెంచుతాయి కాబట్టి, వ్యాయామాలతో కష్టపడిన కండరాలు త్వరితంగా కోలుకుంటాయి.

తదుపరి వ్యాయామాలకు కండరాల సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి. త్వరగా అలసిపోకుండా చూస్తాయి. వ్యాయామాలుచేశాక అరటిపండ్లు తినడం మంచిది.

ఇతర ఏ పండ్లు అయినా తినవచ్చు. ఇవి కణాల్లో వాపు ప్రక్రియ తగ్గడానికి దోహదపడతాయి. వ్యాయామాలు పూర్తయ్యాక వీలైనంతవరకు నలభైఅయిదు నిమిషాల్లోపు తినేయడం ఉత్తమం. ◆





Learn obedience first. Always learn to be a servant and then you will be fit to be a master




Scanned with CamScanner

# సెక్స్ సైకాలజీ Q AND A



**డా॥జి. సమరం**

ఎం.కె. నిజామాబాద్

**నా యోని వదులుగా ఉంటుంది. యోని లోపల పురుషాంగం ఉన్నట్లుగానే అనిపించడం లేదని మా ఆయన చిరాకుపడతారు.నా యోని టైట్‌గా మారి వారికి తృప్తి కలగాలంటే ఏంచేయాలి?**

పెల్విక్ కండరాలు బలహీనం కావడంవల్ల యోని వదులు అనిపిస్తుంది. రోజూ కొద్దిసేపు వ్యాయామం చేస్తే, జిమ్‌చేస్తే యోని కండరాలు టైట్‌గా మారతాయి. స్విస్‌బాల్‌మీద రెండు కాళ్ళు వెడల్పు చేసి కూర్చుని ఇటు-అటు కదిలితే పెల్విక్ కండరాలు బలంగా మారతాయి. పెల్విక్ వెజైనల్ ఎక్సర్‌సైజెస్ వల్ల కూడా యోని టైట్‌గా మారుతుంది.

మీ డాక్టర్‌ని కనుక్కుంటే పెల్విక్ వెజైనల్ ఎక్సర్‌సైజ్ గురించి వివరంగా తెలియజేస్తారు. వీటివల్ల యోని టైట్‌గా మారకపోతే కాల్పో పెరీనియార్ఫి సర్జరీద్వారా యోని మార్గాన్ని సన్నగా తయారుచేయవచ్చు. దాంతో యోని టైట్‌గా అనిపిస్తుంది.

జె.ఆర్.కె. విశాఖపట్నం

**వృద్ధాప్యం వచ్చినతర్వాత అంగస్తంభన సరిగ్గా లేకపోతే అంగం గట్టిపడటానికి వయాగ్రాలాంటి బిళ్ళలు వాడవచ్చా? ఆ బిళ్ళలు వాడటంవల్ల నాకు ఏమైనా ప్రమాదం ఉంటుందా?**

గుండెజబ్బు ఉండి సార్బిట్రేట్‌వంటి బిళ్ళలు వాడుతున్నవాళ్ళు, కొన్నిరకాల రక్తనాళాల వ్యాధులు ఉన్నవాళ్ళుతప్ప ఇంకెవరైనా సరే వృద్ధాప్యం వచ్చినప్పటికీ వయాగ్రా బిళ్ళలు డాక్టరు సలహాపై వాడవచ్చు. సాధారణంగా వృద్ధాప్యం వచ్చేసరికి షుగరు, బి.పిలు వచ్చి సెక్స్ దెబ్బతింటుంది. అంతేకాకుండా హార్మోన్ల

## క్షణకాల స్వర్గం... భావప్రాప్తి

భావప్రాప్తి ఒక అద్భుత అనుభవం. యుక్త వయసు వచ్చినప్పటినుండి యువతీయువకులిరువురు కోరుకునేది, ఊహలలో తేలియాడేది. అంతగా ఆశగా ఎదురుచూసే ఆ అనుభూతి నిజానికి నిలిచేది నిమిషం లేదా అంతకన్నా తక్కువే.

అయితేనేం అది స్వర్గపు అంచులవరకు తీసుకువెళ్ళి వెనక్కి తెస్తుంది. ఒకసారి అనుభవంలోకి వస్తే మళ్ళీ మళ్ళీ కావాలనిపిస్తుంది. ఒకే రాత్రి పలుమార్లు అనుభవించాలనిపించేది. భావప్రాప్తిగురించి ఇంత వివరంగా పుస్తకాలలో వివరించినా, పాతికేళ్ళసంసారం తర్వాతకూడా భావప్రాప్తా అదేమిటి అనే ప్రశ్న వేసేవారుంటారు. మాకు ఒక్కసారి కూడా తెలియలేదు. అయినా పిల్లల్నికన్నామని వాపోయేవారుంటారు.

పిల్లల్ని కనటానికి భావప్రాప్తికి అసలు సంబంధమే లేదు. భావప్రాప్తి ఒక అనుభవం. గర్భం ఒక ఫలితం. గర్భం రావటానికి పురుషాంగం సంపూర్ణం ప్రవేశం కూడా అక్కరలేదు. స్ఖలనం యోని వెలుపల జరిగినా అది గర్భానికి దారితీయవచ్చు.

భావప్రాప్తిని అనుభవించాలంటే తమ లైంగిక అంగాలగురించిన పరిజ్ఞానం అవసరం. తమ జననాంగాల్ని చూసుకోటమే తప్పనుకునేవారు ఎక్కువ. వాటిని చూడటం, వాటితో ఆటలాడటం పాపం అనే భావన ఉన్నవారున్నారు. అయితే వాటిని సరిగా చూసుకోని, తెలుసుకోని వారికే లైంగిక అనుభవంలో నిరాశ అధికం. స్త్రీ, పురుషులలో అంగం గురించి తెలియనివారిలో స్త్రీలు అధికం.

పురుషాంగం వెలుపల కనిపించేలా ఉన్నందున, వారికి తెలియకుండానే స్థంభన అప్పుడప్పుడు జరగటంతో వారు తెల్సుకునే అవకాశం ఎక్కువ.

కాని స్త్రీలకు వారి అంగాలలో క్లైటోరిస్ అనేది ఎక్కడ ఉందో చాలామందికి తెలియదు. అది పురుషాంగం అంత పెద్దది కాకపోవటం, అక్కడ వచ్చే మార్పులు మరీ స్పష్టంగా కనిపించకపోవటం కారణం. క్లైటోరిస్ గురించి స్త్రీలే కాదు, పురుషుడు తెల్సుకున్నప్పుడే భావప్రాప్తికి చేరటం సులభమవుతుంది.


క్లైటోరిస్‌లో నాడీతంతువులు అనేకం ఉంటాయి. కోరిక కలిగినపుడు క్లైటోరిస్ భాగం పురుషాంగం లాగానే స్తంభిస్తుంది. పురుషాంగం యోనిలో ప్రవేశించాలంటే క్లైటోరిస్‌ని తాకుతూనేవెళ్ళాలి.

పురుషుడు అంగప్రవేశంతర్వాత ఇచ్చే పైకి కిందికి కదలికలు క్లైటోరిస్‌మీద రాపిడిని తెస్తాయి. ఆ క్లైటోరిస్‌మీద కరిగే రాపిడి ఆమెను భావప్రాప్తికి చేరుస్తాయి. సెక్స్ అనే లైంగిక క్రీడలో ఫైనల్ స్థాయి భావప్రాప్తి. అది లైంగిక భావనలో పర్వత శిఖరం చేరటం. ఆ సమయంలో పురుషాంగం వేగంగా కదిలి ఆ రాపిడికి చివరిగా స్ఖలిస్తుంది.

పురుషాంగం తన పని ముగిస్తుందని పసిగట్టిన వెంటన స్త్రీ శరీర స్పందనలు భావప్రాప్తికి చేరతాయి. క్షణాలమీద జరుగుతుంది ఈ సమాచారం ఇవ్వటం, స్పందించటం. భావప్రాప్తి దశ చివరి నిమిషంలో ఉంటుంది. జననాంగాల పరస్పర రాపిడి ఇద్దరినీ ఉన్నత ఆనందానికి తీసుకువెళుతుంది.

ఆ ఆనందం అత్యున్నతానికి చేరగానే అతను స్ఖలిస్తాడు. ఆ స్ఖలనంతో అంగం నెమ్మదిగా సాధారణ స్థితికి రావటం మొదలవుతుంది. సరిగా అదే సమయంలో వీర్యం విడుదల ఆమెను భావప్రాప్తి నుండి వెనక్కితీసుకురావటం జరుగుతుంది.

ఇద్దరికీ ఏకకాలంలో భావప్రాప్తి కలగటం గొప్ప అనుభూతి. ఆ క్షణంవరకు ఎంతో ఉత్తేజానికి గురైన శరీరం, బిగుతుగా తయారైన కండరాలు భావప్రాప్తి తర్వాత రిలాక్సవుతాయి. ఆ అనుభవం అందించిన పురుషుడిని కదలనివ్వదామె. అలానే ఉండి తాను రిలాక్సైనతర్వాతే బయటకెళ్ళమన్న సంకేతమిస్తుంది. ఆ స్వర్గానుభవం మాటలతో వర్ణించలేనిది. ◆



పరంగా కూడా సెక్స్ తగ్గుతుంది. పురుషాంగంలో ఎంజైమ్స్ కూడా తగ్గుతాయి. ఇలాంటి కారణాలవల్ల అంగం గట్టిపడనివాళ్ళు వాటికి చికిత్సపొందుతూ డాక్టరు సలహాపై వయాగ్రా వాడటమే సరైన పద్ధతి.

జె.జె. తెనాలి

***ఎందుకనో సెక్స్‌లో నాకూ, మా ఆవిడకిగాని తృప్తి లభించడం లేదు. సెక్స్‌లో ఎంతసేపు పాల్గొంటే సరైన తృప్తి కలుగుతుంది? సలహా చెప్పగలరు.***

సెక్స్‌లో సరైన తృప్తి కలగాలంటే ముందు దంపతులిద్దరికీ సెక్స్ మీద చక్కని ఆసక్తి ఉండాలి. ఒక రంటే మరొకరికి మోజు ఉండాలి. సెక్స్ కావాలనే తహతహ ఉండాలి. శృంగారంలో పాల్గొన్నప్పుడు ఫోర్ ప్లేకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. పరస్పరం ఇద్దరూ ప్రేరేపించుకోవాలి. దాంతో ఇద్దరిలోనూ మంచి మూడ్ వస్తుంది.

ఆ మూడ్‌లో అంగప్రవేశం జరిపి సెక్స్‌లో పాల్గొంటే మంచి థ్రిల్ అనిపిస్తుంది. ఎటువంటి కామక్రీడలు లేకుండా నేరుగా సెక్స్‌లో పాల్గొంటే సెక్స్‌లో థ్రిల్ అనిపించదు.

పురుషునికి క్షణాల్లో వీర్యం పడిపోయి తృప్తి అనిపించవచ్చుగాని స్త్రీకి ఏమీ అనిపించదు. ఫోర్‌ప్లేలేని శృంగారం అసంపూర్ణమని గుర్తించాలి. అలాగే ఇద్దరూ మనస్సుపెట్టి సెక్స్‌లో పాల్గొనాలి. అదే అసలైన తృప్తికి సోపానం.

ఎస్.ఆర్. కాకినాడ

***నా వయస్సు 28. అయినా సెక్స్‌లైఫ్ యాంత్రికంగా మారిపోయింది. రోజూ సెక్స్‌లో పాల్గొంటాను. కాని మొక్కుబడిగా పాల్గొనడం అవుతోంది. సెక్స్‌లో ఆసక్తికరంగా, హుషారుగా పాల్గొనాలంటే ఎలా?***

జీవితం యాంత్రికంగా, డల్‌గా, బోరుగా అనిపించడానికి మనస్సే మూలం. జీవనశైలి యాంత్రికంగా మారిపోతే సెక్స్‌లో కూడా మొనాటని చోటుచేసుకుంటుంది. మనిషి ప్రతీదాన్ని పాజిటివ్‌గా తీసుకుంటే అంతా హ్యాపీగా ఉంటుంది. నెగెటివ్ థింకింగ్ ఉంటే ఆనందం దూరం అవుతుంది. నిరాశ, నిస్పృహ చోటుచేసుకుంటాయి.

బతుకు భారం అనిపిస్తుంది. రోజూ కొంతసేపు తప్పనిసరిగా వాకింగ్ చేయండి. స్నేహితులతో కూర్చుని సరదాగా కబుర్లు చెప్పండి. రొటీన్ లైఫ్‌నుంచి బైటపడ్డానికి మీ హాబీలకి కొంత సమయం కేటాయించండి

ఆ హాబీలు ఆటలు కావచ్చు, పాడటం కావచ్చు, చిత్రలేఖనం కావచ్చు, మరొకటి కావచ్చు. హాబీలకి సమయం కేటాయిస్తే అందులో చక్కని తృప్తి కలుగుతుంది. ఆనందం వస్తుంది. వాటితో రిలీఫ్ అనిపిస్తుంది. జీవితం యాంత్రికంగా మారిందనే భావానికి చోటు లేకుండా అవుతుంది. ఇలా హుషారుగా మారినప్పుడు సెక్స్‌కూడా థ్రిల్లింగ్‌గానే అనిపిస్తుంది.

డా॥ జి. సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్
విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370
E-mail drsamaram@hotmail.com
www.gsamaram.com



Scanned with CamScanner

# ఎంతెంత దూరం

డాన్ చాంగ్ వైపు నడవబోతున్న గౌరవ్‌నిచూసి, "నన్ను చంపొద్దు. మీరు అడిగినట్లుమిమ్మల్ని మూన్‌స్టేషన్‌దగ్గరకు తీసుకువెళ్తాను"అన్నాడు.

"ఈ పనిముందే చేస్తే వీడు బ్రతికి ఉండేవాడుగా..." అన్నాడు గౌరవ్. ఇక మరో ఆలోచన లేకుండా చెన్ డాంగ్ ముందు నడుస్తుంటే గౌరవ్, విద్యుత్ వెనుక అనుసరిస్తున్నారు. "నువ్వు చెయ్యి వేయగానే అతనెలా చనిపోయాడు?" తెలుగులో అడిగాడు విద్యుత్. ఇందాకటి నుండి ఆ మ్యాజిక్ ఎలా జరిగిందో అర్థంకాక అతను సస్పెన్సులో ఉన్నాడు.

"బ్లేడ్ తెచ్చానుగా. స్పేస్ సూట్ మీద ఒక్క గీత పెట్టాను..."గౌరవ్‌కి కొద్దిగా దూరంజరిగాడు విద్యుత్ ఆ మాట వినటంతోనే. మూన్‌స్టేషన్ చేరే వరకు ఎవరూ ఏమీ మాట్లాడుకోలేదు.

సరిగ్గా మీరు అక్కడకు చేరే సమయానికి మూన్ స్టేషన్ నుండి ఇద్దరు వ్యక్తులు స్పేస్ సూట్లు ధరించి బయటకు రాబోతున్నారు.వాళ్ళు ప్రతీక్ష, ఆయుష్మాన్ అని తేలిగ్గా తెలిసిపోయింది. ప్రతీక్షకి మాత్రంవచ్చింది ఎవరో అర్థంకాక వాళ్ళమీద దాడి చేయబోయింది.

"ఓ... ఓ... నేను గౌరవ్‌ని" అన్నాడతను వెను కడుగువేస్తూ. "మీరు ఎలా వచ్చారు?" అడిగింది ప్రతీక్ష ఆశ్చర్యంగా.

"చెప్పాగా! నీకోసం ఎంతదూరం అయినా వస్తానని..." అయినా నమ్మలేనట్లు చూస్తూ ఉండిపోయింది ప్రతీక్ష. ఇంతలో చెన్ డాంగ్ మూన్‌స్టేషన్‌లోకి వెళ్ళబోయాడు. అతన్ని గట్టిగాపట్టుకుని లోపలకు తీసుకువెళ్ళి అంతకుముందు వరకు తమను బంధించిన గదిలోపెట్టి తలుపువేసింది ప్రతీక్ష.


"ఇక త్వరగా ఇక్కడ నుండి పదండి. ఈ స్టేషన్ మరోపదినిమిషాల్లో పేలిపోబోతుంది"అంది ప్రతీక్ష.

"ఎందుకు పేలిపోతుంది?" అడిగాడు విద్యుత్.

"వాళ్ళు మన రాకెట్ ఎలా సెల్ఫ్ డిస్ట్రక్ట్ చేయాలనుకున్నారో, మనం ఇప్పుడు వాళ్ళస్టేషన్‌ని వాళ్ళే డిస్ట్రిక్ట్ చేసుకునేలా చేస్తున్నాం.." అన్నాడు ఆయుష్మాన్. అందరూ వడివడిగా బయటకు వచ్చి తార ఉన్న ప్రదేశానికి చేరుకున్నారు.

ప్రతీక్ష, ఆయుష్మాన్ ఎక్కి వచ్చిన తార ఇంకా

## పుట్టగంటి గోపీకృష్ణ



Scanned with CamScanner

అక్కడే ఉంది. అయితే దానిలో ఆక్సిజన్ సప్లయ్ అంతా నాశనం అయిపోయి ఉంది.

"డామిట్! మనం ఆక్సిజన్ లేకుండా అడుగు కూడా ముందుకు వేయలేం మరికొద్దిసేపట్లో మన స్పేస్ సూట్లోని ఆక్సిజన్ అయిపోతుంది. ఆ తరువాత స్పేర్ లేకపోతే క్షణాల్లో చనిపోతాం..." అంది ప్రతీక్ష తమ నౌకలోని పరిస్థితి చూసి.

"పోనీ వెనక్కి ఆ మూన్‌స్టేషన్ దగ్గరకు పదండి. ఆ చైనావాళ్ళు పోగేసుకున్న ఆక్సిజన్ కాస్త తెచ్చుకుందాం..." అన్నాడు గౌరవ్.

"ఆ వీలు కూడా లేదు. ఆ మూన్‌స్టేషన్ నిమిషాల్లో పేలిపోబోతుంది. అది పేలిపోబోయేలోపు మనం దాని దగ్గరకు వెళ్ళలేం..." అంది ప్రతీక్ష.

ఇంతదూరం వచ్చి ఆక్సిజన్ లేని కారణంగా ప్రతీక్షని కోల్పోవలసి వస్తుందా ఏమిటని ఆందోళనకు గురయ్యాడు గౌరవ్. "పోనీ మన ఆక్సిజన్ వీళ్ళకి ఇద్దాం..." అన్నాడు విద్యుత్.

"అప్పుడు మీరు చనిపోతారు. సారీ! మీ ప్రాణాలు పణంగా పెట్టి మేము మా ప్రాణాలు రక్షించుకోలేం" అంది ప్రతీక్ష. అదే అభిప్రాయం వెలిబుచ్చాడు ఆయుష్మాన్ కూడా.

ఇంతలో విద్యుత్ చూపు దూరంగా పాడయిపోయిన పాత వ్యోమనౌక మీద పడింది.

"అక్కడ పాత వ్యోమనౌక కనిపిస్తోంది చూశారా?



## జరిగిన కథ

గౌరవ్ విద్యుత్‌లిద్దరూ చంద్రునిమీదకు దిగి అక్కడ స్పేస్ స్టేషన్‌లో వున్న చంద్రయాన్ వ్యోమనౌకలోకి ప్రవేశించి సంజయ్‌ని కలుస్తారు. తగిన జాగ్రత్తలు తీసుకుని ఆ ఇద్దరూ ప్రతీక్ష, ఆయుష్మాన్‌లని వెదికేందుకు బయల్దేరతారు. తాళ్ళతో కట్టివేసిన బంధనాలకు తప్పించుకుని మూన్‌స్టేషన్‌లోకి ప్రవేశిస్తారు ప్రతీక్ష, ఆయుష్మాన్‌లు.

క్రిందవున్న ఎర్త్‌స్టేషన్ నుండి వచ్చిన ఆదేశం ప్రకారం రష్యా భూభాగంమీద ప్రయాణిస్తున్న ఒక అమెరికన్ విమానాన్ని లేజర్ ఆయుధంతో కూల్చివేయాలని ప్రయత్నిస్తున్న ఇద్దరు సైంటిస్టులను స్పృహ పోగొడతారు ప్రతీక్ష, ఆయుష్మాన్‌లు.

చెన్‌డాంగ్ అతని అనుచరుడి దగ్గరకువస్తారు గౌరవ్, విద్యుత్. ఎగిరే పళ్ళెంలా వున్న వాహనం లోంచి దిగిన ఆ ఇద్దర్ని చూసి భయపడిపోతాడు చెన్‌డాంగ్. మేము వేరే గ్రహ వాసులమని చెబుతాడు గౌరవ్. తర్వాత జరిగేది చదవండి.

23

అదే మన మానవరహిత వ్యోమనౌక. ఆ వ్యోమనౌకని టెస్టింగుకు పంపుతున్నప్పుడు మనిషి బరువు ఉన్న లోడ్ ఏదో ఒకటి వేయాలి. కాబట్టి ఆక్సిజన్ సిలెండర్లు ఉంచిన గుర్తు..." అంటూ ఆ వ్యోమనౌక ఉన్న వైపు ఒక్కదూకు దూకాడు విద్యుత్.

అతనితో పాటు గౌరవ్ కూడా ఆ పాత వ్యోమనౌకలోకి వెళ్ళాడు. దూరంనుండి జరుగుతున్నది చూస్తున్నారుప్రతీక్ష,ఆయుష్మాన్.

రెండు నిమిషాల్లో గౌరవ్ నౌక నుండి ఒక ఆక్సిజన్ సిలిండర్‌తీసుకుని బయటకు రావటం కనిపించింది. ఆ వెనుకే విద్యుత్‌కూడా మరో సిలిండర్ తీసుకుని బయటకు వచ్చాడు. ఇంకా కూడా కావలసినన్ని సిలిండర్లు అక్కడ ఉన్నాయని వారి సైగల ద్వారా తెలిసింది.

**శరీరానికి మరణం ఒక్కసారి మాత్రమే కాని మనసుకు తప్పుచేసిన ప్రతిసారీ మరణమే!**

తిరిగి ఉత్సాహం వచ్చింది ప్రతీక్షకి. వెళ్ళేముందు చేయాల్సిన పని ఒకటి ఉంది... అంటూ ప్రతీక్ష తారలోకి వెళ్ళి భారతీయ జెండా తీసుకువచ్చి దానిని అక్కడ పాతింది. "మన ప్రధానమంత్రి గారి కోరిక ఇది. ఇది నెరవేరకపోతే ఎలా?" అంది.

తరువాత తను నౌక ఎక్కబోతూ, "మరి మీరు ఎలా వస్తారు?" అంది ప్రతీక్ష. దూరంగా ఉన్న ఎగిరే పళ్ళాన్ని చూపించాడు గౌరవ్. అదేమిటో అర్థంకాక నోరు తెరచింది ప్రతీక్ష. "అనుమానాలకు సమాధానాలు తరువాత. కబుర్లు చెప్పుకోవటానికి బోలెడంత సమయం ఉంది..." అన్నాడు గౌరవ్.

"హనీమూన్‌లో చెప్తాడులే" అన్నాడు విద్యుత్.

"అందరూ పెళ్ళి అయ్యాక హనీమూన్ చేసుకుంటారు. మేము మూన్ మీదకు వెళ్ళి వచ్చాక పెళ్ళి చేసుకోబోతున్నాం..." అన్నాడు గౌరవ్.

ముందు 'తార' చంద్రుని మీద నుండి పైకి లేచింది. ఆ తరువాత ఎగిరే పళ్ళెం పైకి ఎగిరి సరాసరి భూమి మీదకు వెళ్ళిపోయింది.

ఆ రెండు వాహనాలూ గాలిలోకి లేచాయో లేదో పెద్ద శబ్దంతో మూన్‌స్టేషన్ పేలిపోవటం కనిపించింది. చైనా శాస్త్రవేత్తలకు మరో మార్గం కనపడలేదు.

తమ ఎర్త్‌స్టేషన్ మీదకు తమ మూన్ స్టేషనే లేజర్ ఆయుధాన్ని గురిపెట్టింది. దానికి కారణం ఏమిటో సరిగ్గా తెలియకపోయినా, తమ ఎర్త్‌స్టేషన్‌ను రక్షించుకోవాలంటే మూన్‌స్టేషన్‌ను నాశనం చేయటం తప్ప మరోమార్గం కనిపించలేదు.

అందుకే సెల్ఫ్ డిస్ట్రక్షన్ మోడ్ యాక్టివేట్ చేసి ఆ స్టేషన్‌ని పేల్చి వేశారు. ఒకప్పుడు అక్కడ ఒక మానవ నిర్మిత స్టేషన్ ఉండేదన్న ఆనవాలు కూడా లేకుండా తునాతునకలయిపోయింది ఆ కట్టడం.

తారమాత్రం చంద్రుని కక్షలోకి ప్రవేశించి, చంద్రుని చుట్టూ తిరుగుతూ చంద్రయాన్‌కోసం ఎదురుచూడసాగింది.

చంద్రయాన్‌ను దొరకబుచ్చుకుని దానితో తారను కలిపారు ప్రతీక్ష, ఆయుష్మాన్. వీరిని చూడగానే సంజయ్ మొహం ఆనందంతో విచ్చుకుంది. అందరూ చంద్రయాన్‌ను భూమివైపు నడిపించారు.

ఉపసంహారం : ఇస్రో సమీక్షా సమావేశం జరుగుతోంది.

చాలా ఆలస్యంగా వచ్చిన విద్యుత్, ఆ వెనుకే వస్తున్న గౌరవ్‌వైపు అసహనంగా చూశాడు గోయల్. "ఇంత ముఖ్యమైన ప్రయోగం గురించి చర్చించుకుంటుంటే ఎవరికి తోచినప్పుడు వారు వస్తే ఎలా?" అన్నాడు అసహనంగా గోయల్.

"ఇప్పుడు ఏ సమస్యా లేదు సర్! ఇంకాసేపట్లో బంగాళాఖాతంలో మన చంద్రయాన్ దిగుతుంది. విశాఖపట్నంలోని నావీ అధికారులు రెండునౌకలను తయారుగా ఉంచారు. చంద్రయాన్ దిగగానే నౌకని మనుషులతో సహా భూమి మీదకు తీసుకువస్తారు" చెప్పాడు విద్యుత్. ప్రతీక్షతోపాటే బయలుదేరిన వారి ఎగిరే పళ్ళెం ఎప్పుడో భూమికి వచ్చేసింది.

అప్పటి నుండి కంట్రోల్ రూములో కూర్చుని ఈ ఏర్పాట్లన్నీ చూస్తున్నాడు విద్యుత్. అందుకే ఈ సమావేశానికి రావటం లేటయింది.

"ఈ సంగతులన్నీ నాకూ తెలుసు. సరిగ్గా మన వ్యోమగాములు భూమిమీదకు వచ్చే సమయానికి ప్రధానమంత్రి అక్కడ ఉండాలన్నారు. ఆ ఏర్పాట్లన్నీ చేశారా?" అడిగాడు గోయల్. "అవన్నీ నేను చూసు



Scanned with CamScanner

## ▶■ సీరియల్

కుంటున్నాను..." చెప్పాడు.

"ఇవన్నీ సరే! ఈ ప్రయోగం మధ్యలో అనేక సమస్యలు వచ్చాయి. అసలు మన వ్యోమగాముల క్షేమం గురించి కూడా ప్రజలకు సరిగ్గా చెప్పలేని పరిస్థితి వచ్చింది.ఇలా ఎందుకు జరిగింది? ఈ ప్రయోగంలో మన లోపాలేంటి? ఆ విషయాల గురించి ఎవరూ మాట్లాడరే..." అధికారయుతంగా అడిగాడు గోయల్. "మన నౌకలో ఎలాంటి లోపమూ లేదు సర్..." చెప్పాడు ఒక ఇంజినీర్.

"మరి సమస్యలు ఎందుకు వచ్చాయి?" ఎవరూ సమాధానం చెప్పలేదు.

"ఎవరయినా మాట్లాడండయ్యా. అందరూ మౌనంగా ఉంటేదాని అర్థం ఏమిటి?" ఇంకా కోపంగా అన్నాడు గోయల్. ఇక తప్పదన్నట్లు లేచి నిలబడ్డాడు విద్యుత్.

"సర్! అసలేం జరిగిందంటే?"

"వద్దు. నువ్వు చెప్పవద్దు.నువ్వుచెప్పే కథలు నాకు తెలుసు. ఏదో వేరేదేశం వాళ్ళు చంద్రుడి మీద ఇళ్ళు కట్టుకున్నారు. ఇంకెవరినీ రాకుండా ఆపు తున్నారు... అంతేగా నువ్వు చెప్పేది"

అవునన్నట్లు తల ఊపాడు విద్యుత్.

"సరే! మరి ఇప్పుడు మనవాళ్ళు చంద్రుడి మీదకు వెళ్ళి సక్సెస్‌ఫుల్‌గా వెనక్కి వస్తున్నారుగా. నువ్వు చెప్పినట్లు ఏదో దేశం వాళ్ళు అక్కడ ఉండి మన వాళ్ళని బంధించిన పక్షంలో, ఇలా మనవాళ్ళుక్షేమంగా ఎలా తిరిగి వస్తున్నారు?" ప్రశ్నించాడు గోయల్.

సమాధానం చెప్పటానికి గొంతు సవరించుకున్నాడు విద్యుత్.

"దీనికి కూడా ఏమి చెప్తావో నాకు తెలుసు..." మళ్ళీ తనే కల్పించుకుంటూ అన్నాడు గోయల్.

"...భూమ్యాకర్షణ ప్రభావం పడని ఒక వాహనం తయారుచేసి దానిమీద చంద్రుడిమీదకు వెళ్ళి, మన వ్యోమగాములను రక్షించి తీసుకొచ్చాననంటావ్"

"నిజంగా జరి గింది అదేసర్.." ఎగ్జయిట్ అవుతూ అన్నాడు విద్యుత్. "అదే నిజమయితే ఆ వాహనం



ఏది? నన్నుకూడా దానిలో ఏ మార్స్ మీదకో తీసుకు వెళ్ళ వచ్చుగా?" అందరూ పెద్దగా నవ్వారు."వాహనం మీరు కూడా చూశారు..." అన్నాడు విద్యుత్.

"చూశాను. ఎందుకు చూడలా? నన్ను పిలిచిమరీ చూపించారుగా... ఏ సినిమా సెట్టింగులోదో ఎత్తుకు వచ్చినట్లున్న దానిని వాహనం అంటారా? ఒకవేళ మీరు చెప్పిందే నిజమని ఒప్పుకుందాం. అది ఇప్పుడు ఎందుకు ఎగరటం లేదు?" "దానిని కావలసిన ఇంధనం అయిపోయింది సార్.

సరిగ్గా మేమువెనుతిరిగి వచ్చేటప్పటికి ఒక్కబొట్టు కూడా లేకుండా దాంట్లోఇంధనం అయిపోయింది" "ఐతే చెప్పు. ఇంధనం ఏం కావాలి? పెట్రోలా, డీజిలా? క్షణంలో తెప్పిస్తాను. ఆ సినిమా సెట్టింగును ఎగిరించి చూపించు..."

"అది పని చేయాలంటే... పాదరసంలో వనమూలి కలువేసిన ఇంధనం ప్రత్యేకంగా తయారుచేయాలి" చెప్పాడు విద్యుత్.

"అంతేకాదు, అది పనిచేయాలంటే.... ఇస్రో ఛైర్మన్ చెవిలో పువ్వులు పెట్టుకునిఉండాలి"ఎకసెక్కంగా అన్నాడు గోయల్.

"సార్! నా కళ్ళతో నేను స్వయంగా చంద్రమండలం మీద చైనా వాళ్ళను చూశాను సార్.వారి స్టేషన్, వారి లేజర్ ఆయుధం..."

"షటప్ విద్యుత్...ఏ ఆధారం లేకుండాఅలాంటిమాటలుమాట్లాడితే పొరుగుదేశంతో యుద్ధంవచ్చినా వస్తుంది. సరే! మరో శాటిలైట్ పంపుదాం. దానిద్వారా నువ్వు చెప్పిన ప్రదేశంలో ఫొటోలు తీయిద్దాం.

అప్పుడయినా నువ్వు చెప్తున్నట్లు చైనా వాళ్ళ స్థావరాలు ఉంటే బయటపడాలిగా?"

"అవన్నీ పేలిపోయాయి" ఈసారి తను చెప్పాడు గౌరవ్. "ఆ విషయం నీకు ఎలా తెలుసు?"

"నా కళ్ళారా చూశాను"

"ఎక్కడ చంద్రమండలం మీదా?"

"అవును"

"నువ్వు కూడా అక్కడకు వెళ్ళావా?"

"అవును"

"అదీ సంగతి. రాత్రి బాగా మందు ఎక్కువయినట్లుంది వీళ్ళిద్దరికీ. లేకపోతే ఫారెస్టాఫీసర్ చంద్రుడి మీదకు వెళ్ళాననటం ఏమిటో నాకేమీ అర్థం కావటం లేదు..." మరింత వ్యంగ్యంగా అన్నాడు గోయల్.

"నిజమేసార్! నా కళ్ళతో నేను చూశాను"కల్పించుకుంటూ అన్నాడు బోస్. అతనివైపు కృతజ్ఞతగా చూశారు గౌరవ్, విద్యుత్.

"ఎక్కడ చూశావ్?" "మా పెరట్లో చూశాను. ఆ వాహనం అక్కడ నుండే ఎగిరింది"

"అప్పుడు ఇంకెవరన్నా ఉన్నారా? నువ్వు ఒక్కడివేనా?" "ఇంకో పదిమంది దాకా ఉన్నారు"

"వారిపేర్లు కూడా చెప్తే ఒకేసారి అందరినీ డిస్మిస్ చేస్తాను. ఇట్లాంటి తాగుబోతులను సంస్థలో ఉంచుకోకూడదు. చెప్పు అప్పుడు అక్కడ ఎవరెవరు ఉన్నారు?" "ఎవరూలేరు సార్! మేము కూడా కొద్దిగా మందు పుచ్చుకున్నమాట వాస్తవమే సార్..." ఎట్టకేలకు నిజం చెప్తున్నట్లు చెప్పాడు విద్యుత్.

"గుడ్! నిజం చెప్పేవాళ్ళంటే నాకు ఇష్టం. మొదటి తప్పు కింద మీ పిచ్చి మాటలు సహించి ఊరుకుంటున్నాను. ఇంకొకసారి చైనావాళ్ళు, మూన్‌స్టేషన్, పేలిపోవటంలాంటి మాటలు మీలో ఎవరి నోటినుండి వచ్చినా, బయట ప్రెస్ వాళ్ళతో మాట్లాడినా అదే ఇస్రోలో మీకు ఆఖరిరోజు..." అంటూ సమావేశం నుండి వెళ్ళిపోయాడు గోయల్.

సముద్రంలో దిగిన చంద్రయాన్‌ను జాగ్రత్తగా నావీ షిప్ బయటకు తెచ్చింది.



### ఆచితూచి ఖర్చులు

కోవిడ్ కొట్టిన దెబ్బకు ప్రపంచవ్యాప్తంగా వినియోగదారుల మనసు మారింది. అనవసరపుఖర్చుల జోలికి వెళ్ళమంటున్నారు. వాస్తవంలో తగ్గిన వారి ఆదాయం కూడా ఒక కారణమే. ఇప్పుడున్న దానికన్నా ఆర్థిక పరిస్థితి మరింత అధ్వాన్నం అయితే ఎలా! అనే ఆందోళనలో 60 శాతం వినియోగదారులున్నారు. రాబోయే ఆ పరిస్థితి తట్టుకునేందుకు ఇప్పటి నుండే జాగ్రత్తపడుతున్నారు.

16 దేశాలలో జరిగిన సర్వేల్లో తేలింది ఆ విషయం. భారతదేశంలో ఇప్పటికే 10 శాతంమంది వినియోగ దారులు ఆచితూచి ఖర్చుచేస్తున్నారు. విదేశాలతో పోల్చినప్పుడు మన దేశంలో తక్కువ శాతంమంది ఆదాయాలే దెబ్బతిన్నాయి.

అయినా బ్రాండెడ్ వస్తువులే కొని తీరాలన్నఆలోచన మారింది. ఇదివరలోలాగా 'షో'కన్నా 'అవసరం' కోసమే వస్తువులు కొనాలని అనుకుంటున్నట్టుగా తేలింది. ఖర్చు తగ్గితే ఆర్థిక వ్యవస్థకు మంచా!చెడా! ఇది తదుపరి ప్రశ్న. ◆

**చట్టం, న్యాయం లేకుంటే దేశం క్షీణించిపోతుంది. ప్రభుత్వానికి నైతికత అవసరం.**

-ఇమ్రాన్‌ఖాన్, పాకిస్తాన్ ప్రధాని

స్పేస్ సూట్ల నుండి విడివడి బయటకు రావటానికి వారికి కాస్త సమయం పడుతుంది.

చంద్రయాన్ నుండి బయటకువస్తున్న వారిని స్వయంగా అభినందించటానికి అక్కడ నౌక మీదే ఉన్నాడు ప్రధానమంత్రి.

ఆయన పక్కన ఉన్నాడు గోయల్.

"నిజంగా చైనా అంత పనిచేసిందా?" ఆశ్చర్యంగా అన్నాడు ప్రధానమంత్రి.

"అవును సార్. కానీ మీరు చెప్పినట్లు గట్టిగా దబాయించి అందరి నోళ్ళూ మూయించాను. ఇక ఆ విషయం ఎవరూ మాట్లాడరు"

"అలా కాకపోతే అంతర్జాతీయంగా సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ఆ దేశానికి పొరుగున ఉన్న మనకు సమస్యలు పెరుగుతాయి. ఇకనుండి ఆ దేశం చేస్తున్న కార్యక్రమాల మీద ఒక కన్ను వేసి ఉంచుదాం. మన జాగ్రత్తలో మనం ఉందాం..." అన్నాడు ప్రధానమంత్రి.

"వీలయితే అన్ని దేశాల సహకారంతో చంద్రుని మీద ఒక మూన్‌స్టేషన్ నిర్మించుకోవచ్చు.అన్ని దేశాల ప్రయోజనాలకు అది పనిచేస్తుంది" అన్నాడుగోయల్.

"మంచి సలహా. నాకొక అనుమానం.



**ఇండోపసిఫిక్ ప్రాంతంలో కొత్త ఉదయంకోసం జపాన్, భారత్‌తో కలిసి పనిచేస్తాం.**

**-స్కాట్ మారిసన్, ఆస్ట్రేలియా ప్రధాని**

మీ ఉద్యోగస్తుల నోర్లయితే దబాయించి మూయించారు. ఈ వ్యోమగాములు ఆ విషయాలు మాట్లాడకుండా ఎలా నిరోధిస్తారు?" అని అడిగాడు ప్రధానమంత్రి.

"వారిని ప్రయోగానికి సెలక్ట్ చేసినప్పుడే వారి దగ్గర అగ్రిమెంట్లు తీసుకున్నాం. మన అనుమతి లేని ఏ విషయమూ వారు బయట మాట్లాడకూడదు. అలా చేస్తే అది క్రిమినల్ నేరం అవుతుంది. కాబట్టి వీరితో మనకి ప్రమాదంలేదు" చెప్పాడు గోయల్.

"గుడ్..." అన్నాడు ప్రధానమంత్రి.

ఇంతలో ముగ్గురు వ్యోమగాములు ఒకరి తరువాత ఒకరు బయటకు వచ్చారు.అందరినీ స్వయంగా అభినందించాడు ప్రధానమంత్రి. మీడియా కెమేరాల వెలుగులమధ్య తడిసిముద్దయ్యారు ఆ ముగ్గురు.

రాబోయేరోజుల్లో వారికి ఎదురుకాబోతున్న అభినందనల పరంపరకు ఇది ఆరంభం మాత్రమే.


దట్టమయిన అడవిలో ఒక పెద్ద చెట్టు కొమ్మల మధ్య వేసి ఉన్న మంచె మీద కూర్చుని ఉన్నారు ప్రతీక్ష, గౌరవ్. రకరకాల అడవి పూలు మంచె నిండా

## సమంత రేటు ఘాటు

గుణశేఖర్ డైరెక్షన్‌లో దిల్‌రాజు నిర్మించే 'శాకుంతలం' సినిమాకు సమంత రెమ్యునరేషన్ మామూలుగా లేదు. రెండున్నర కోట్లు అంట.

ఆ సినిమాలో కీలకపాత్ర సమంతదే. సినిమానే సమంత పాత్ర కీలకంగా నడుస్తుంది. అందువల్ల ఆ మాత్రం రెమ్యునరేషన్ వుండాల్సిందే. కానీ సమంత సన్నిహిత వర్గాలు ఇంకో ముచ్చట చెబుతున్నాయి. ఈ సినిమాకు సమంత ముచ్చటపడి యాభై లక్షలు తగ్గించుకుంది. లేదూ అంటే మూడు కోట్లు తీసుకోవాల్సి వుంది అంటున్నారు.

ఇప్పటికే సోనీ సంస్థ నిర్మాణంలో నందిని రెడ్డి డైరెక్షన్‌లో సమంత ఓ సినిమాకు మూడు కోట్ల రెమ్యూనిరేషన్‌కే సైన్ చేసిందట. అదీ సంగతి.



పరచి ఉన్నాయి. చుట్టూ కీచురాళ్ళ అరుపులు కర్ణకఠోరంగా వినిపిస్తున్నాయి.

"చెట్ల మీద పాములుంటాయంటారు..." చుట్టూ భయంగా చూస్తూ అంది ప్రతీక్ష.

"భయం వేస్తుందా?" ఆమె భుజం మీద చెయ్యి వేసి అన్నాడు గౌరవ్. "భయం అనికాదూ..." తన తల అతని భుజం మీద ఆనించి అంది ప్రతీక్ష.

"చంద్రమండలానికి వెళ్ళి వచ్చావ్. నువ్వు ఇదే మాట అంటావని నాకు తెలుసు.

ఎట్లా అయినా నిన్ను భయపెట్టాలన్న నా ప్లాను ఇవాళ కూడా ఫలించేటట్లులేదు" అన్నాడు గౌరవ్ ఆమె మీదకు వంగుతూ.

"అయినా ఇలా అడవిలో ఫస్ట్ నైట్ పెట్టుకోవాలన్న ఐడియా ఎలా వచ్చింది? ఎందుకు వచ్చింది?" కొద్దిగా అతన్ని దూరం జరుపుతూ అంది ప్రతీక్ష.

"నీ మొహంలో భయం చూడాలన్న కోరికే నాకీ ఐడియా ఇచ్చింది"

"అయితే ఒక పందెం వేసుకుందాం..." అంది ప్రతీక్ష. "ఏమిటి?" "నేను భయపడిందాకా నువ్వు నా మీద చెయ్యి వెయ్యకూడదు"

ఆమెకు మాట ఇవ్వటానికి తటపటాయించాడు గౌరవ్. "నేను భయపడతానో లేదో తరువాత సంగతి. నువ్వు పందెం వేయటానికి కూడా భయపడుతున్నావ్" ఎగతాళిగా అంది ప్రతీక్ష.

"అదేం లేదు"

"అయితే మరి ఒప్పుకో. భయపెట్టకుండా నన్ను అంటుకుంటే నువ్వు ఓడిపోయినట్లు..."

"ఒకరినొకరు అంటుకోకుండా ఇక ఫస్ట్‌నైటేంటి?" గుణుస్తున్నట్లు అన్నాడు గౌరవ్.

"అయితే నువ్వు ఓడిపోయానని ఒప్పుకో..."

"అదేం లేదు. పందానికి నేను రెడీ. నువ్వు భయపడిందాకా కబుర్లు చెప్తూ కూర్చుందాం..." అన్నాడు గౌరవ్. దాదాపు రెండు గంటల సమయం గడిచింది. మాటమీద నిలబడి కేవలం మాటలతో కాలక్షేపం చేస్తున్నారు ఇద్దరూ. ఇప్పుడిప్పుడే ఆ పందెం వేసి పొరపాటు చేశానేమో అనిపిస్తోంది ఆమెకి.

ఆ పందానికి ఒప్పుకుని వేసిన పొరపాటు ఎలా సరిచేసుకోవాలో అతనికి అర్థం కావటం లేదు.

ఇంతలో కీచురాళ్ళ రొద ఒక్కసారిగా ఆగిపోయింది. గాఢమైన నిశ్శబ్దం అడవినంతా ఆక్రమించింది. "ఏమిటిలా ఒక్కసారిగా శబ్దాలూ ఆగిపోయాయి?" అంది ప్రతీక్ష.

నవ్వాడు గౌరవ్. "నువ్వు పందెం ఓడిపోబోతున్నావ్ అన్నదానికి అది సంకేతం" అన్నాడు. పులి దరిదాపుల్లో ఉంటే అన్ని జంతువులు, కీటకాలూ శబ్దాలు ఆపుతాయని అతను విని ఉన్నాడు.

తలెత్తి ఆకర్షణీయంగా కనిపిస్తున్న అతని మొహంలోకి చూసింది ఆమె.

"నేను పందెం ఓడి పోవటం ఏమిటి?..." అనబోతున్నంతలో అడవి అంతా దద్దరిల్లేలా వినిపించింది పులి గాండ్రింపు.

ఒక్కసారి అతన్ని కరచుకుపోయింది ఆమె.

తెల్లవారేవరకు విడివడలేదు వాళ్ళు.

ఆమె భయపడిందని అతననుకున్నాడు.

అతన్ని గెలిపించానని ఆమె అనుకుంది.

**- అయిపోయింది -**

# గుండెకు ఒత్తిడి వద్దు



Courtesy : ABHIYAAN

ఒత్తిడి మానవ జీవితంలో ఒక భాగం. అతిగా సంతోషంగానీ, కోపంగానీ, భయంగానీ, దుఃఖంగానీ కలిగితే వాటిని సరిగా నియంత్రించుకో లేకపోతేగుండెపోటువచ్చే అవకాశాలు పెరుగుతాయి.

భావోద్వేగాలు, ఆటుపోట్లకు గురైతే ఎన్నోరకాల సమస్యలు వస్తాయి. దీర్ఘకాలంలో పూర్తిగా ఆరోగ్యం దెబ్బతినటం, అకస్మాత్తుగా తీవ్రమైన అనారోగ్యాలు మీదపడటం జరుగుతుంది.

## భావోద్వేగాలు

మన మెదడులో వుండే లింబిక్ వ్యవస్థలో భాగమైన ప్రత్యేకకేంద్రం అమిగ్దలాలో సంకేతాలు ప్రాసెస్ అయి భావోద్వేగాలను మనం అనుభూతి చెందుతాం. సంతోషం, కోపం, భయం లేదా బాధ బాగా పైస్థాయిలో వున్నప్పుడు, ఈ అమిగ్దలాకేంద్రం హైపోథాలమస్‌ను ఉత్తేజపరచటంతో మొదలుపెట్టి అనేక సంఘటనలప్రవాహానికి కారణమవుతుంది.

హైపోథాలమస్ మన మెదడులో స్వతంత్రంగా పనిచేసే అతిపెద్ద కేంద్రం. స్వయం చాలకంగా ఇది పనిచేస్తుంది. బయటినుంచి మన శరీరంపై దాడిచేసే వైరస్ మరియు బ్యాక్టీరియాపై పోరాటం చేయటానికి లేదా వాటి బారినుంచి తప్పించుకోవటానికి అవసరమైన రసాయనాలను విడుదల చేస్తూ వుంటుంది.

దీనివల్ల గుండె కొట్టుకునే వేగం పెరిగిశరీరంలోకి రక్తసరఫరా పెరిగేందుకు సహాయపడుతుంది. కండరాలకు అవసరమైన అధికశక్తిని అందించటం కోసం ఇలా చేస్తుంది. గాలిని పీల్చే వేగం పెరిగి శరీరానికి ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది.

ఏదైనా కష్టంలో వున్నప్పుడు ఇలా జరగటం మన రక్షణకు ఉపయోగిస్తాయి. అదేవిధంగా విడుదలైన రసాయనాలు కిందకు పడదోస్తాయి.

ఎప్పుడయితే హార్మోన్లు అతివేగంగా గుండెకు చేరతాయో గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఇది మరీ ఎక్కువైతే గుండెపోటు వస్తుంది.

దీర్ఘకాలంగా రక్తనాళాల్లో అడ్డు ఏర్పడటంవల్ల గుండెపోటు వస్తుందని తరచుగా భావిస్తూవుంటారు. కానీ ఆధునిక వైద్యశాస్త్రం అర్థం చేసుకున్న దాన్నిబట్టి గుండె రక్తనాళాల్లో పగులు ఏర్పడటం కానీ లేదా అవి చిట్లిపోవటం వల్లగానీ గడ్డలు ఏర్పడుతున్నాయని, అడ్డుపడుతున్నాయని తెలుస్తుంది.

గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో కొవ్వు పేరుకుపోయిన చోట రక్తనాళాల్లో సాధారణంగా పగుళ్ళువస్తాయి. కొవ్వు పేరుకుపోవటం అనేది అన్ని చోట్ల జరిగేదే. కానీ ఎవరైతేమానసికంగా బాగా ఒత్తిడికి గురి అవుతారో వారిలో రక్తనాళాలు చిట్లిపోవటం జరుగుతుంది. నేడు యువతరంలో చాలామంది గుండెపోటుకు గురవుతున్నారు.

కానీ వారి రక్తనాళాల్లో గడ్డల పరిమాణం చూస్తే గుర్తించదగిన స్థాయిలో లేవు. ఎక్కువశాతం గుండెపోట్లు తెల్లవారుజామునే వస్తుంటాయి.

ఆ సమయంలో రసాయనాలు విడుదలవుతూ వుంటాయి. అలాగే అత్యంత సంతోషం, దుఃఖం, కోపం లేదా శారీరక శ్రమ చేసినప్పుడు గుండెపోటు వస్తుందన్నట్లుగా తేలింది.

## ఒత్తిడి నియంత్రణ

వ్యాయామం వల్ల ఒత్తిడిని అదుపులో పెట్టవచ్చు. ఒత్తిడిని తగ్గించుకుని మనస్సును సానుకూల దృక్పథంవైపు మళ్ళించి మంచి ఆలోచనలు చేస్తూ వుంటే గుండెజబ్బులువచ్చే అవకాశాలు తగ్గిపోతాయి.

భావోద్వేగాల వల్ల వచ్చే ఒత్తిడి వల్ల గుండెజబ్బులు వస్తాయన్నది నిజమే. అలాగే శారీరక శ్రమ లేకపోతే కూడా గుండెకు సమస్యలువస్తాయి.

ఈ రోజుల్లో మనకు మంచి రుచిగా వుండే రెడీమేడ్ ఆహారాలు దొరుకుతున్నాయి. వాటిల్లో కొలెస్ట్రాల్ నిండుగా వుంటోంది. శారీరక శ్రమలేకుండా కొవ్వు ఎక్కువైనపదార్థాలు తినటంవల్లగుండెజబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతోంది.

వ్యాయామం లేకపోవటంవల్ల శరీరంలోకి చేరిన ఆహారం కొవ్వుగా మారి చెడ్డ కొలెస్ట్రాల్‌గా మన శరీరంలోకి జమ అవుతోంది.

దీనివలన చిన్న వయస్సులోనే అధిక రక్తపుపోటు, మధుమేహం, ఊబకాయం, మానసిక ఒత్తిడి వస్తున్నాయి. రోజూ వ్యాయామం యోగా ఒక అరగంటసేపు చేస్తే చాలావరకు గుండెజబ్బులు రాకుండా ఆగుతాయి. యువకులుగా ఉన్నప్పుడే వ్యాయామం చేయటం మొదలుపెట్టాలి.

వ్యాయామం చేయటంవల్ల మన సంతోషానికి కారణమయ్యే ఎండోర్ఫిన్స్ అనే రసాయనాలు మన శరీరంలో విడుదలవుతాయి. దానివల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది.

## గుండెపై ప్రభావం

తీవ్రమైన ఒత్తిడి, భావావేశాలవల్ల గుండె, రక్తాన్ని సరఫరా చేయటంలో బలహీనపడుతుంది. ప్రాథమికంగా కండరాలు పనిచేయవు. ఈ పరిస్థితిని వైద్యపరిభాషలో ఒత్తిడి వల్ల వచ్చే కార్డియోమయోపతి అని పిలుస్తారు.

ఇలా బలహీనపడిన గుండె భవిష్యత్తులో ఆగిపోవచ్చు. రక్తపుపోటు, రక్తప్రసరణలో లోపంవల్ల పడిపోతుంది. ఒత్తిడి తీవ్రత ఎక్కువైతే శారీరకంగా, భావావేశాల పరంగా మనిషి బాగా బలహీనుడవుతాడు. పరీక్షల కోసం చదువుకునే సమయంలో కొంతవరకు ఒత్తిడి మనల్ని చదువుమీద మనస్సు నిలబడేట్టు చేస్తుంది. కానీ ఒత్తిడినిదీర్ఘకాలం కొనసాగిస్తూపోతే, గుండెరక్తనాళాలు దెబ్బతింటాయి.


దీర్ఘకాలంగా ఒత్తిడి కొనసాగుతూ వుంటే అధిక రక్తపుపోటు, హైపోథైరాయిడిజమ్ ఊబకాయం, కృంగుబాటులాంటి ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. అవి అనేక విధాలుగా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

అనుబంధాలలో ఇబ్బందులు, చదువులో అధిక ఒత్తిడి కారణంగా నేటికాలపు యువత, అనేక విధాల గుండెజబ్బుకు దగ్గరవుతున్నారు.

సమయానికి తగినవిధంగా స్పందించి ఒత్తిడికి అడ్డుకట్ట వేయలేకపోతే చిన్న వయస్సులోనే గుండె జబ్బులు వస్తాయి.



Scanned with CamScanner



# బతుకుబాట!

ప్రత్తిపాడులో నివసించే కనకమ్మకు, సత్తెయ్య ఏకైక సంతానం. లేక లేక పుట్టిన కొడుకని అపురూపంగా పెంచింది. వాడికి అయిదేళ్ళు తిరగ కుండానే తండ్రి హఠాత్తుగా కాలంచేయడంతో తల్లి వాణ్ణి మరింత గారాబంగా చూసుకోసాగింది.

సత్తెయ్య స్వతహాగా మంచివాడేకానీ, చుట్టూ చేరిన దుర్వ్యసనపరులైన స్నేహితుల కారణంగా వృథా ఖర్చులుపెడుతూ, ఉన్న కాస్త ఆస్తిని కర్పూ రంలా కరిగించసాగాడు. తల్లి హితబోధలు వాడి తలకెక్కేవి కావు. వాడికి ఇరవయ్యేళ్ళు వచ్చేసరికి, కొడుకు ఎలా బతుకుతాడో అన్న దిగులుతో కన్న కమ్మ కూడా కన్నుమూసింది.

ఆ తర్వాత కొద్దికాలానికి ఉన్న ఆస్తి, ఇల్లు మొత్తం దుబారాగా ఖర్చుపెట్టి కట్టుబట్టలతో మిగిలాడు సత్తెయ్య. వాడికి ఎలా బతకాలో తోచింది కాదు. ఉన్న ఊరిలో అడుక్కుతినలేక పుట్టెడు దిగులుతో పొరుగూరు బయలుదేరాడు. అక్కడ కూడా వాడికి ఆకలి తీరేంతగా మెతుకు పుట్టలేదు.

ఆకలితో, నీరసంతో ఊరొదిలి బయల్దేరాడు. ఇలా బతకేకన్నా చనిపోవడమే మంచిదన్న ఆలోచన వచ్చింది వాడికి. దారిలో ఒక చింతచెట్టుకింద కూర్చుని చిల్లర లెక్కపెట్టుకుంటున్న ముసలి అవ్వ,సత్తెయ్యను చూసి చెట్టునీడకు రమ్మన్నట్టుగా చేయి ఊపింది.


వాడు, ఆమెను సమీపించగానే అవ్వ "ఏమిటి నాయనా! మిట్టమధ్యాహ్నంపూట ఎర్రటి ఎండలో తిరుగుతున్నావు?" అంటూ వాడిపోయిన వాడి ముఖంకేసి పరీక్షగా చూసి "ఇదిగో, ఈ రెండు సీతా ఫలాలు తిను" అంటూ పక్కన వున్న బుట్టలోంచి పళ్ళు తీసి ఇచ్చింది ఆప్యాయంగా.

సత్తెయ్య పళ్ళు తీసుకోవడానికి సంశయిస్తూ- "నా దగ్గర అణా డబ్బులు కూడా లేవే!" అన్నాడు నీరసంగా. "పోనీలే నాయనా! డబ్బులు వద్దు. నా మనవడి వంటివాడివి తీసుకో!" అన్నది అవ్వ.

సత్తెయ్య రెండు పళ్ళూ తిని, అవ్వ ఇచ్చిన మంచి నీళ్ళు తాగాడు. అవ్వ కాసేపు తనలో తను ఏదో గొణుక్కుని "చూడు నాయనా, నాకు ఎనభైఏళ్ళు నిండాయి.కొడుకులూ,మనవలూ అందరూ నా ముందే ఆ దేవుడిదగ్గరకు వెళ్ళిపోయారు.

నాక్కూడా పిలుపు వచ్చేవరకూ బతకాలిగదా! అందుకే ఈ పళ్ళమ్ముకునే బతుకుబాట పట్టాను!" అంటూ బుట్ట నెత్తినపెట్టుకుని, కర్ర ఊతంగా నడుచుకుంటూ వెళ్ళిపోయింది.

సత్తెయ్య, ఆ ముసలవ్వకు బతుకుమీద వున్న ఆశకు ఆశ్చర్యపడుతూ ముందుకు సాగి, ఒక చిట్ట డవిలో నడవసాగాడు. కొంత దూరం నడిచాక హఠా




చిత్రకళ : చందమామ రావే

త్తుగా ఒక చెట్టుమీదినుంచి విరిగిన కొమ్మలు నేల మీద పడడంచూసి వాడు తల పైకెత్తి చూశాడు.

ఒక పన్నెండేళ్ళ కుర్రవాడు కొమ్మలు నరుకుతూ కనిపించాడు. వాణ్ణిచూసి జాలిపడిన సత్తెయ్య "ఏరా అబ్బీ! ఇంత చిన్నవయసులో ఇంత బండచాకిరీ ఎందు కురా, నీడపట్టున ఇంటిదగ్గర వుండక" అన్నాడు.

కుర్రవాడు కొమ్మల్లోంచి తలవంచి సత్తెయ్యకేసి చూస్తూ "అయ్యా! ఇంటిదగ్గరకూర్చుంటే తిండి ఎవరు పెడతారు. ఈ కట్టెలమ్ము కున్న పైసలతోనే నాకింత తిండి దొరుకు తుంది. అమ్మా, అయ్యా లేరు. కష్టపడి నాపొట్ట నేనేపోషించుకోవాలి" అన్నాడు.

ఆ జవాబు సత్తెయ్య మనస్సును ఎంతగానో కలవరపరిచింది. కడుపునింపు కోవడంకోసం కష్టపడుతున్న మూడు కాళ్ళ ముసలవ్వ, అనాధ బాలుణ్ణిగురించి ఆలోచన రాగానే, తన దీనస్థితికి తనే



కారణమన్న నిజం వాడికి తెలిసివచ్చింది. వెంటనే వాడు వెనక్కుతిరిగి తన ఊరు దారిపట్టి, తిన్నగా ఊరు పెద్ద పరాంకుశం ఇంటికి వెళ్ళాడు.

ఆ సమయంలో ఇంటి వసారాలో కూర్చునివున్న పరాంకుశం, సత్తెయ్యను చూస్తూనే "ఏరా సత్తెయ్యా ఏమిటి సంగతి?" అని అడిగాడు.

సత్తెయ్య ఆయనకు రెండు చేతులూ ఎత్తి దణ్ణంపెట్టి "అయ్యా, మీరు మా అయ్యనెరుగుదురు. ఆయన ఇచ్చిపోయిన కొద్ది ఆస్తినీ, బుద్ధిమాలిన వ్యసనాలకు ఖర్చుపెట్టేశాను. ఇప్పుడు పొట్టపోసు కునేందుకు, మీరు ఏ కూలీనాలీ పనులు ఇప్పిం చినా శ్రమపడి చేస్తాను" అన్నాడు.

వాడి మాటలకు పరాంకుశం చిన్నగా నవ్వి- "ఆ కూలీనాలీ పనులు కావాలనుకున్నప్పుడల్లా దొరక వురా సత్తెయ్యా! నీలో ఇలాంటి మంచి మార్పుకోసం మీ అమ్మ ఎంతగానో ఆశపడింది.

నీకు నిజంగా సొంతాన కష్టపడి బతకాలన్న ఆలో చన వచ్చినప్పుడు నీ పరం చెయ్యమని కొంత డబ్బూ, రెండెకరాల పొలం నా స్వాధీనంలో వుంచింది.

కొంచెం ఆగు!" అంటూ ఇంటి లోపలికి పోయి డబ్బు సంచీ, పొలానికి సంబంధించిన కాయితాలూ తెచ్చి సత్తెయ్యకి ఇచ్చాడు.

సత్తెయ్య దాన్ని తీసుకుని గ్రామపెద్దకు దణ్ణం పెట్టాడు. అప్పుడు గ్రామపెద్ద-

"సత్తెయ్యా, నీలో మంచి మార్పు రాగలదనే మీ అమ్మ ఆశ, ఈ రోజు నిజమయింది.

పదిమందిలో పరువుగా బతకాలన్న పట్టుదలతో మంచిమార్గంలో కష్టపడి పనిచేశావంటే మీ అమ్మ ఇచ్చిన ఈ ఆస్తిని పదింతలు చేయగలవు. నువ్వే నలుగురికి బతుకు తెరువు చూపగలవు. మొదట కష్టపడి బతకడం నేర్చుకో" అన్నాడు.


సత్తెయ్య గ్రామపెద్దకు మరొకసారి దణ్ణంపెట్టి తల్లి ముందుజాగ్రత్తకు సంతోషిస్తూ, ఆమెకు మనసు లోనే కృతజ్ఞతలు చెప్పుకుంటూ, కష్టపడి పనిచేస్తూ పదిమందిలో మంచి పేరుతో బతకాలన్న దృఢ నిర్ణ యంతో అక్కడినుంచి ఇంటిదారి పట్టాడు.

నందిరాజు పద్మలతా జయరాం



Scanned with CamScanner

# కుక్కలకు భయపడే పిల్లలు



Courtesy : PARENT CIRCLE

పిల్లలలో జంతువులను దగ్గరగా చూడాలని, తాకాలని వుంటుంది. ముఖ్యంగా కుక్కపిల్లల విషయంలో ఇది చాలా సహజం. అదే సమయంలో కుక్కలంటే భయము వుంటుంది.

పెద్దవాళ్ళ సంగతి వదిలేసినా, కుక్కపిల్లల విషయంలో పిల్లలకు వుండే ఆసక్తి, భయంవంటి అంశాల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలి. నేడు పలువురి ఇళ్ళల్లో పెంపుడు కుక్కలుంటున్నాయి. అవి భిన్న రూపాలలో, రంగులలో కనిపిస్తాయి.

సాధారణ కుక్కలకన్నా భిన్నంగా కనిపించే ఆ కుక్కలను చూస్తే భయం వేయటం సహజం. అటువంటి కుక్కలు కలిగిన ఇళ్ళకు రావటానికి పిల్లలు భయపడతారు. మరీ చిన్నపిల్లలైతే వాటిని చూడగానే ఏడుపు అందుకుంటారు.

కుక్కలు ఏమీ చేయవని నచ్చచెప్పే ప్రయత్నం చేస్తారు. అయినా పిల్లలు ఏడుపు ఆపకపోతే పెద్దలకు కోపం వస్తుంది.తన కడుపున పుట్టిన పిల్లలు పిరికివారు అనిపించుకోవటం ఏ తల్లిదండ్రులకు ఇష్టం వుండదు. ఫలితంగా భయపడుతున్న పిల్లలను సముదాయించాల్సిందిపోయి దండించి, ఏడుపు ఆపి, భయం పోయేలా చేయగలం అనుకుంటారు.ఆ ప్రయత్నంవల్ల పిల్లలలో భయంపోకపోగా మరింత పెరుగుతుంది. దీర్ఘకాలం నిలిచివుంటుంది.

## ప్రయత్నంతో పోగొట్టాలి

పిల్లలలో కుక్కల భయం పోవాలంటే అందుకు పెద్దల ప్రయత్నం అవసరం. ఒక్కో అడుగు వేయిస్తూ వారి మనసులోని భయాలను వెనక్కినెట్టాలి.

- పిల్లల భయాన్ని అర్థంచేసుకోవటం మొదటిమెట్టు. వారి భయం చూసి నవ్వవద్దు. పిరికివాడు అని తప్పుపట్టవద్దు. బలవంతంగా కుక్క దగ్గరికి తీసుకువెళ్ళి కూర్చోపెట్టటం చెయ్యనే చెయ్యవద్దు. తల్లిదండ్రులుగా చేయవలసింది వారి భయాన్ని తాము అర్థంచేసుకున్నామన్న భరోసా ఇవ్వటం. “భయపడటంలో తప్పులేదు. చాలామంది పిల్లలు భయపడతారు.నిజానికి నేను నీ వయసులో వున్నప్పుడు భయపడినవారమే” అని తల్లిదండ్రులు చెపితే పిల్లలకు ధైర్యం పెరుగుతుంది.
  తమ భయాలను అర్థంచేసుకునే తల్లిదండ్రుల మీద భరోసా ఏర్పడుతుంది. బాల్యంలో వుండగా మీకు కలిగిన భయాలు, వాటిని వదిలించుకున్న తీరు వివరిస్తే పిల్లలలో మార్పు వస్తుంది.
- పిల్లలు భయాలను గురించి చెప్పనివ్వండి. వారు ఏమి చెపుతున్నా ఆపమనక వినాలి. అదే సమయంలో వారి పిరికితనాన్ని వెక్కిరించవద్దు. “నలుగురిలో వున్నప్పుడు వీడికి ఎంత భయమో కుక్కలు అంటే” అని చెప్పవద్దు. తన స్నేహితుల మధ్య తక్కువ చేయటాన్ని ఏ వయసు పిల్లలు అంగీకరించలేరు.
- కుక్కలంటే భయం, ఆసక్తి వుండేవారు కొందరైతే, భయం తప్పించి అసలు ఆ జంతువులపట్ల ఆసక్తే వుండదు కొందరిలో. ఆసక్తి వుండి భయానికి గురయ్యే పిల్లలను దగ్గరికి తీసుకుని వారిలో ఆసక్తిని పెంచుతూ భయం తగ్గించాలి.
  ఇందుకోసం కుక్కలు లేదా ఇతర పెంపుడు జంతువుల బొమ్మలు వున్న పుస్తకాలను చూపించండి. జంతువుల కథలు,అవి మాట్లాడే మాటలతోకూడిన బొమ్మల కథలు లేదా సాధారణ కథలను వారికి పరిచయం చేయండి. బొమ్మలను తాకటంద్వారా వారి భయాలు కొంతమేర పోతాయి.
- కుక్కలను దూరంనుండి చూపిస్తూ ఆ జీవులకు భాషవుందన్న విషయం తెలియచెప్పండి.కుక్కలు నోరు తెరిచి నాలుకను ఎందుకు ఆడిస్తుంటాయి, కుక్కతోక ఎలా ఆడిస్తుంది, ఏ మూడ్‌లో వున్నప్పుడు తోకఎలా ఊపుతుంది,కోపంగా వున్నప్పుడు పళ్ళు ఎలా చూపుతుంది అనేది వివరించండి. కుక్క చెవుల కదలిక, అరుపులు ఎలా అన్నింటినీ వారికి తెలియచెపితే కుక్కకూడా మనవంటి జీవేనని, దానితో ఎలా వ్యవహరించాలి అనేది అర్థమవుతుంది.
- కుక్కల ప్రవర్తన గురించి పిల్లలకు తెలియచెప్పాలి. దానికి విశ్వాసం కలిగినవారి దగ్గరికి తోక ఎలా ఊపుతూ వస్తుంది, కుక్కలు మనుషులను వాసన చూసి గుర్తుపెట్టుకునే తీరు వివరించండి.
  దగ్గరికి వచ్చి నీ వాసన చూసి నిన్ను గుర్తుపెట్టుకుంటుంది. అది దగ్గరికి వచ్చినప్పుడు భయపడక



Scanned with CamScanner



నిలిచివుంటే అదేమి చేయదనే విషయం పిల్లలకు అర్థమయ్యేలా చెప్పండి.

## పెంపుడుకుక్క తెచ్చేముందు

ఇంటికి కుక్కను తెచ్చి పెంచాలనుకుంటున్నప్పుడు ఆ విషయం ముందుగా పిల్లలకు చెప్పాలి. మానసికంగా పిల్లలు దానిని అంగీకరించిన సమయంలోనే కుక్కపిల్లను తీసుకురావాలి.

- పిల్లలలో కుక్కల భయాన్ని పోగొట్టాలంటే వారిని ఇతరుల ఇళ్ళలో వున్న పెంపుడుకుక్కల దగ్గరికి తీసుకువెళ్ళండి. ఎంతసేపు దానిని గమనిస్తే అంతసేపు గమనించనివ్వండి. తాకినా ఏమనవద్దు. మీ పిల్లలను గమనించండి చాలు.


  అలా పలుమార్లు ఆ ఇంటి పెంపుడు కుక్కలతో పరిచయంపెంచిన తర్వాత వారి ప్రవర్తనను గమనించండి. కుక్కపిల్లలతో వారికున్న భయాలు పోతున్న విషయం గుర్తించి ప్రశంసించండి. ధైర్యంగాతాకావు...భయపడి వెనకడుగు వేయలేదు అనేపదాలు వారిలో ధైర్యం పెంచుతాయి.

- కుక్కలను తాకటం అనేది పిల్లలలో వుండే పెద్ద భయం. వారిని ఎదురుగా తీసుకువెళ్ళి, కుక్క ముందు కూర్చోపెట్టటం పెద్ద సవాల్.

  ఎదురెదురుగా వెళ్ళటం భయంతో కూడినది కాబట్టి, పిల్లలను పక్కనుండి లేదా వెనకనుండి తాకేందుకు అనుమతించండి.

  కుక్కపిల్లను పెద్దల ఒళ్ళో వుంచుకుని దానిని ఎలా తాకి ముద్దుచేయ వచ్చో చూపండి.

- తోకపట్టుకు లాగటం, గట్టిగా పట్టుకోవటం లేదా కర్ర తీసుకుని కొట్టటం వంటివి చేయకూడదు, నీలాగానే దానికి నొప్పివేస్తుంది అని పిల్లలకు చెప్పాలి. కుక్కకి ప్రాణం వుంటుంది, బాధ తెలుస్తుంది. ఆ విషయం పిల్లలకు తెలియచెప్పాలి.



అదే విధంగా ఏ భాగంమీద చెయ్యివేసి కుక్కను నిమిరితే అది ప్రశాంతంగా వుంటుంది అనే విషయం పిల్లలకు చేసి చూపించాలి.

## వీధి కుక్కల భయం

ఇంటిలోని పెంపుడు కుక్కలతో వుండే భయాందోళనలుపోయినంత త్వరగా వీధి కుక్కల భయాలు పోవు. బయటకు వెళ్ళినప్పుడు కనిపించే కుక్కలతో వ్యవహరించటంకూడా పిల్లలకు నేర్పాలి.

పక్కనే నడుస్తున్న పిల్లలు కుక్క కనపడగానే తల్లి చెయ్యి పట్టుకుంటారు. ఎంత గట్టిగా పట్టుకుంటే వారిలో అంత భయం వున్నట్టు. వారి భయం పోగొట్టేందుకు వారిని దగ్గరిగా తీసుకుని నడిపించండి. గాలి పీల్చుకుని వదలమనండి.

అలా శ్వాస వదలటంతోపాటుగా భయం బయటకుపోయి రిలాక్స్ అవుతారు. పెద్దవాళ్ళు భయపడక అడుగులేస్తే క్రమంగా పిల్లలకు ధైర్యం వస్తుంది.

వారి భయాలను అర్థంచేసుకుని, అండగా నిలిస్తే పిల్లలలో జంతు భయాలు త్వరగా వదులుతాయి.

కుక్కల విశ్వాసం ప్రదర్శించిన సంఘటనలు, కథలు పిల్లలకు చెప్పాలి.

కుక్కలతో పిల్లలు హాయిగా ఆడుకుంటున్న సన్నివేశాలు కలిగిన సినిమాలను చూపించాలి. కుక్కలు, ఇతరజంతువులు కలిసి మెలిసి తిరుగుతున్న దృశ్యాలను చూపటం మంచిది.

ఇంటిగుమ్మం నుండి లేదా బాల్కనీలనుండి బయట తిరిగే కుక్కలను చూపటం, వాటికి ఆహారం పెట్టి మచ్చిక చేసుకోవటం వంటివి పెద్దలు చేస్తూ, పిల్లలను అందులో భాగస్వాములను చేయాలి.

## పెంచడం మంచిదే

సమాజంలో కనిపించే మరో చిత్రమైన విషయం తల్లిదండ్రులకు పెంపుడు జంతువులు ఇంట్లో వుండటం నచ్చకపోవటం కాని పిల్లలు పెంపుడు కుక్క పిల్ల కావాలని మారాం చేయటం. కుక్కలన్నా, వాటిని తాకటం అన్నా అస్సలు ఇష్టంలేని తల్లి పిల్లలుకుక్కపిల్లలను తాకటాన్ని సహించలేదు.

అటువంటి సమయంలో పిల్లల పెంపుడు కుక్క కోరిక తీర్చలేక తన సొంత భయాలు వదిలించుకోలేక ఇబ్బందిపడతారు. ఆ సమయంలో పిల్లలకు తమ అయిష్టతను, అందుకుగలకారణాల్ని, కుక్కలంటే వున్న భయాలు, అవి ఎలా ఏర్పడింది వివరించండి.పిల్లలు వెక్కిరించినాసరే వివరణ అవసరమే. మీ భయం పిల్లలకురాలేదన్నవాస్తవాన్ని వారికి చెప్పండి. తన అయిష్టతను పక్కనపెట్టి పిల్లలకోసం కుక్కను తెస్తున్న సంగతి వివరించి, మీరు ఆశించే నిబంధనలు స్పష్టం చేయాలి.

కుక్కలకు ఎటువంటి పేరైనా పెట్టుకునే స్వాతంత్ర్యం పిల్లలకు ఇవ్వండి. ఆటలు ఆడనివ్వండి.

అయితే ఎంత పెంపుడు కుక్క అయినా దాని ద్వారావచ్చే రోగాలు, ఇతర ఇబ్బందులు పశు వైద్యుని చేత చెప్పించండి.

ఆ తర్వాత పెంపుడు జంతువుల ఆరోగ్య విషయం రాజీపడదనేది పిల్లలకు తెలియ చేయాలి.

ఆరోగ్యంతో వున్న పెంపుడు జంతువు మంచిదే. అది ఒక రకంగా వినోదం ఇస్తుంది.

ఒత్తిడిని తొలగించే సాధనమవుతుంది. పిల్లలకు సమయం గడిపే అవకాశం ఇస్తుంది.జాగ్రత్తలు తీసుకుంటూ కుక్కలతో అనుబంధం పిల్లలకు పెంచటం, భయాలను పారద్రోలటం మంచిది.

డి.వెంకటేశ్వరరావు



Scanned with CamScanner



# పోలమారిన జ్ఞాపకాలు

# ప్రియురాలి కోసం కట్టిన అద్దాల మేడ!

అది 1930 ప్రాంతం...

ఆ మేడ వెనక రకరకాల రంగుల గులాబీ పూలతో నిండిపోయున్న ఆ ఉద్యానవనం కళకళ్ళాడి పోతుంది. ఆ శీతాకాలం పండు వెన్నెల జాబిలిలో, ఆ నిండు పున్నమి రాత్రిలో చుట్టూ తెల్లగులాబీలు పూచిన ఆ చీడీమీద కూర్చుని తన ఒళ్ళో ఉన్న ఆ వీణమీద కొండ మలహరి రాగం వాయిస్తున్నారా శాస్త్రిగారు. ప్రవరాఖ్యుడి పోలికల్తో వున్న ఆ శాస్త్రినే చూస్తున్న అందాల ఆ జగదాంబ -

"మొల్లలేని నాకు తన్నే ముడుచుకొమ్మననే నే జెల్లపూవు కొప్పుతావి చెంచుదాననే" అంటా పాడతా ఆడుతుంటే గూళ్ళల్లో పక్షులన్నీ మైమరచిపోతా వింటున్నాయి. అందంగా విచ్చు కున్న గులాబీలు ఆనందంగా నవ్వుతున్నాయి.

అలా చాలాసేపయ్యింది.

నిగనిగలాడే చంద్రుడు నల్లటి మబ్బుల్లోకెళ్ళిపోయే టప్పటికి వనమంతా చీకటి. అడుగులో అడుగేసు కుంటా ఆ శాస్త్రి దగ్గరగా వచ్చేసినా జగదాంబ అతన్లో కలిసిపోతుంది. శృంగారంలో వాళ్ళు స్వరాల్ని పలుకు తుంటే మరి భరించలేని ఆడ నెమలి తన గూడు తలుపులు తెరుచుకుని బయటికొచ్చింది.

కలగలిసిపోతున్నాళ్ళకేసి చూడ్డం సబబు కాదని పించి విప్పుకున్న పురిలో తన ముఖం దాచుకుంటా పచ్చగడ్డి మీద పడున్న ఆ పట్టుచీరా, పట్టుపంచల్ని తొక్కుకుంటా ఆకు సంపంగి చెట్టుకిందికెళ్ళిపో తుంటే, నవ్వుతా విరబూస్తున్న ఆ రంగుల గులాబీలు చప్పుడురాని నవ్వులు నవ్వుతున్నాయి.

చామనఛాయ, వెనక్కి నొక్కి దువ్విన ఉంగరాల జుట్టు, పంచె, లాల్చీ, కండువా. అగ్రహారీకుడైన ఆ ఆణివిళ్ళ చినవెంకట శాస్త్రి అందగాడు. ఆవేళ అగ్రహారం వీధిలోంచి చాలాదర్జాగా నడిచెళ్తుంటే

Scanned with CamScanner

రెప్పార్పకుండా ఆయన్నే చూస్తున్నారా వూరి జనం.


ఎదురొచ్చిన వేదుల సుబ్బారాయ శాస్త్రితో ఏదో మాటాడేకా ఏనుగుల రావి దాటి, నక్కల కాలవగట్టు దాకా వెళ్ళి తిరిగొస్తున్న తనకిలా చీడీలమీద కూర్చున్న జనాలు లేచి నిలబడి దణ్ణాలుపెడ్తున్నారు.

తండ్రిద్వారా ఐదునందల ఎకరాలొచ్చింది శాస్త్రికి. అదంతా ఈ కాకరపఱ్ఱులోనూ, తూర్పు గోదావరి జిల్లా జగన్నాథగిరి, విశాఖ జిల్లా బొదుగుల్ల, వల్లూరి పల్లి అగ్రహారాల్లో వుంది.



చిన్నవయసులోనే చాలా విద్యలబ్బిన శాస్త్రి, సంస్కృతాంధ్ర పండితుడు 'చెంపు రామా యణం' రాసేరు. బొబ్బిలి వీణ ముందు కూర్చుంటే డబ్బై రెండు మేళకర్త రాగాల ఆరోహణ అవరోహణలు అవలీలగా వాయించి చూపించే అతనికి ఉదయ రవిచంద్రిక రాగంఅంటే చాలా ఇష్టం. మలయమారుతం కూడా ఇష్టమే. వాళ్ళ అద్దాలమేడకి ముందూ వెనకా పెద్ద గులాబీపూల తోట. ఇంటి వెనకో అందమైన పర్ణశాల. పండిత గోష్టులూ కవి సంగమాలు అందులోనే. సుస్వరం కావడంతో పాడుతుంటే వింటున్న జనం ముగ్ధులైపోతున్నారు.

మేడనిండా దాసదాసీ జనం. ఏ బంధువొస్తున్నాడో ఏ బంధువుపోతున్నాడో. పోతూపోతూ ఏం పట్టుకుపోతున్నాడో ఏ మాత్రం తెలీటంలేదు. ఒకవేళ తెల్సినా పల్చగా నవ్వేస్తా -




"పోన్లెద్దూ పాపం ఏ అవసరమో వాడికి" అంటున్నారు. అంతేగాకండా ఆ వచ్చినవాడు ఏంఅడిగినా సరే ఇచ్చెయ్యడమే. కాదు, లేదు అన్నమాటలేదు. ఇంట్లోంచెప్పుడూబయటికిరాని భార్య సూరమ్మగారికియ్యేం తెలీవు.

పుట్టిన కూతురికి జానకీదేవి అని పేరు పెట్టిన శాస్త్రి, ఆ చంటి బిడ్డ ఆడుకునే బొమ్మలు రంగూన్ నించి తెప్పించేరు. అలా జానకీదేవికి మూడో ఏడు వచ్చేక సూరమ్మగారు చనిపోతే తూర్పుగోదావరి జిల్లాలో ఇంజరం గ్రామం మనిషైన బుల్లెమ్మాయిని రెండో పెళ్ళిచేసుకున్నారు.

ఒకరోజు వాళ్ళ కాకరపఱ్ఱు జనమంతా శాస్త్రిగారి మేడలోకొచ్చి ఊరికి మీరు ప్రెసిడెంటుగా చెయ్యాలంటా పట్టుబట్టేరు. నవ్వేసిన శాస్త్రి 'సరే' అంటా రంగంలోకి దిగేరో లేదో వీధి దీపాల వ్యవస్థకి శ్రీకారం చుట్టేసేరు. వీధుల్లో స్థంభాలు పాతించి వాటి మీద పలకల గాజు తలుపులున్న చిమ్నీ దీపాలు పెట్టించి సొంత ఖర్చుల్తో పెట్టుకున్న పనోడితో రోజూ దీపాల వేళప్పుడు ఆ దీపాల్లో చమురుపోయించి మా గొప్పగా వెలిగిస్తుంటే ఊరు మొత్తం ఆ చమురు దీపాల్తో వైకుంఠపురంలా గెలిగిపోతుంది.

అది చెప్పడానికి ఊరి జనమొస్తే "అవునా... అయితే పదండోసారి చూసొద్దాం" అంటా వాళ్ళతోపాటు కదిలిన శాస్త్రిగారు, మా గొప్పగా వెలిగిపోతున్న ఆదీపాల్నిచూస్తా నడుస్తున్నారు. వేదుల రామచంద్ర శాస్త్రి గారింటి దగ్గర ఐదునిమిషాలపాటు నిలబడిపోయేకా నెమ్మదిగా కదుల్తా చర్ల కామరాజు గారింటి దగ్గర మళ్ళీ ఆగిపోయేరు.

అక్కడ్నించి బ్రాహ్మణవీధివేపెళ్ళి ఎప్పటికో వాళ్ళ మేడలోకి తిరిగొచ్చిన శాస్త్రి ఒకసారి లోపలి పరమా నందంగా గప్‌గప్‌మని పొగవదుల్తా చుట్టకాల్చుకుంటా వచ్చేరు.

వచ్చినోళ్ళలో ఒకడైన ఆకుండి ఆదినాణ ఆయన కాలుస్తున్న చుట్టని పరిశీలనగా చూసేడు.

అది వల్లూరుపల్లినించొచ్చే ఏడాది శిస్తుకి సమానమైన వందరూపాయిలనోటుతో చుట్టుకున్న చుట్ట. అలా ప్రవర్తిస్తా ఊర్నలాగపరిపాలిస్తా వస్తున్నా అణివిళ్ళచిన వెంకటశాస్త్రి ఖర్చులు బాగా పెరగటంతో బొదుగుల్ల అగ్రహారం భూమిపూర్తిగా అమ్మేసేరు.

పెదనాన్న కొడుకు అణివిళ్ళ వీరవెంకటసత్యనారాయణమూర్తి (అబ్బాయి) పెళ్ళి. ఒక రోజూ, రెండ్రోజులుగాదు ఏకంగాఐదురోజులు.

పెళ్ళి కొడుకుని ఏనుక్కి కట్టిన అంబారీ మీద ఊరేగిస్తున్నారు. అసలీపెళ్ళిలో మాగొప్ప ఆకర్షణేంటంటే మేళాలు. చిలకలూరిపేట, పెద్దాపురం, మురమండ, వేల్పూరు, మండపేటలనించి ఐదురోజుల రాత్రుళ్ళూ ఆడ్డానికి, తెప్పించిన ఆ మేళాల్ని అనుసింగరాజు గారింట్లో పెట్టి ఆ ఇంటి ముందరే పెద్ద పందిరి, మేళంఆడ్డానికి దానికిందబల్లలూ వేసేరు.

కొత్తగా వచ్చిన పెట్రొమాక్స్ లైట్ల వెలుగుల్లో ఒకో రాత్రీ ఒకో మేళం. వాటిని పరమానందంగా చూస్తున్న శాస్త్రి ఆఖరి రోజున మండపేట నించొచ్చిన ఆ మేళంలో అందాల రాశి ఆ జగదాంబని ఆ కంచు కాగడాల వెలుగులో చూసేరు మొదటిసారి.

అలా చూసినప్పుడు అసలిలాంటి అందగత్తెని పుట్టేకా ఎప్పుడూ చూళ్ళేదని చాలా గట్టిగా అనేసుకున్నారు. మేళం అంటే ప్రధానంగా నాట్యం, అభినయం వాటిలో మాంచి ప్రావీణ్యం వున్న జింకావధాని, నల్లమందు వెంకన్న, భాష్యకారశాస్త్రి, వేదుల రామచంద్రుడులాంటోళ్ళు చెప్పిన రీతులకి మా గొప్పగా నాట్యంచేసి అందరి మెప్పులూ పొందిన ఆ జగదాంబని రెప్పార్పకుండా చూస్తున్నారు శాస్త్రి.

అది గమనించిన జగదాంబ ఆ శాస్త్రినే చురుగ్గా చూస్తా నవ్వేటప్పటికి తనలో తన్మయానందం పాల మారినట్టయ్యిందా శాస్త్రికి.

అన్నమాచార్య కీర్తన.. "చూడగల్గెను రాముని సుందరరూపంతెలుసా?" అనడిగిన ఆయనకేసిచాలా అందంగా చూసి అరవైమూడో మేళకర్త లతాంగి రాగంలో అద్భుతంగా పాడతా నాట్యం చేసేటప్పటికి అలాగుండిపోయిన శాస్త్రి కాసేపటికి తేరుకుని "నారాయణ తీర్థుల హరితరంగం....ఏహి ముదం దేహి శ్రీకృష్ణా..." అని అన్నారో లేదో అరక్షణంలో అందేసుకుని పాడుతా నాట్యంచేస్తుంటే హార్మోనియం, డోలక్‌వాళ్ళు మా గొప్పగా తోడైపోయేరు.



Scanned with CamScanner

# ఎప్పటికీ మరపురాని ఆకుపచ్చని జ్ఞాపకాలు



1984 సంవత్సరం వేసవికాలంలో విడుదలైన వంశీగారి సితార సినిమా చూడగానే మనస్సుకి మధురానుభూతి కలిగింది. ఆమె అందం, ఆ సంగీతం నన్ను అమితానందానికి గురిచేసింది.

ఆ తర్వాత విడుదలైన అన్వేషణ సంభ్రమాశ్చర్యానికి గురిచేసింది. సినిమాలలో ఆయన రాసిన కథలలో గోదావరి అందాలని ఎంతో ఫీల్‌తో... చూపించిన విధానం మలంగానే గోదారిపై మాకు మరింత ఇష్టాన్ని కలగచేసింది.

లేడీస్ టైలర్ సినిమా చూస్తుంటే ఇప్పటికీ గిలిగింతలు పుడతాయి. హృదయాన్ని ద్రవించేలా ఆయన రూపొందించిన మహర్షి ఎప్పటికీ మర్చిపోలేనిది.

ఇలయరాజా గారితో కలిసి ఆయన రూపొందించిన ప్రతిపాటా శ్రావ్యమైనదే వారు రాసిన మా పసలపూడి కథలు, దిగువగోదావరికథలు చదువుతుంటే ఆ ప్రదేశానికి వెళ్ళి, అక్కడి వాతావరణాన్ని ఆస్వాదిస్తున్న అనుభూతికలిగి ఎంతో ఆహ్లాదకరంగా వుంటుంది.

నా ప్రాణమిత్రుడు డాక్టర్ చంద్రశేఖర్ మరియూ వంశీగార్లతో కలిసి చేసిన గోదావరి ప్రయాణం ఎప్పటికీ నిలిచి పోయే మధురానుభూతి. వారి మీద అభిమానంతో మా అబ్బాయికి వంశీ అని నామకరణం చేసుకున్నాను.

భవిష్యత్‌లో మరిన్ని జీవంపోసే చిత్రాలు తీయాలని, కథలు రాయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నాలాంటి అభిమానులకి వారి కథలు ఎప్పటికీ మరపురాని ఆకుపచ్చని జ్ఞాపకాలే.


**-కంబాల కిషోర్‌కుమార్,**
**ఎమ్.ఎస్.సి., ఎమ్.పి.డి.ఓ., గోకవరం**

---

అలాగా రాత్రంతా శాస్త్రి ఇలా అడగడం పాపం. వెంటనే అందేసుకుని ఆడి చూపిస్తుంటే ఆ జగదాంబని అలా చూస్తానే "ఈ మనిషి మామూల్ది కాదు అసలిక్కడ పుట్టాల్సిన మనిషి కాదు" అని మళ్ళీ మళ్ళీ అనేసుకున్నారు.

ఇంటికెళ్ళేరుగానీ నిద్రరావడం లేదు. కంచుకాగడా వెలుగులో జగదాంబ ముఖమే కనిపిస్తుంది. చిత్రమైన నవ్వుతో కనిపిస్తుంది. చిత్రమైన నవ్వుతో కనికరిస్తుంది. మర్నాడు వాళ్ళ మేళంలో కొందరితోపాటు జట్కాబండి ఎక్కుతా ఆ మనిషి చేసిన ఆ గమ్మత్తైన సైగ సుతిమెత్తగా అర్థమైందా శాస్త్రికి.

ఆ తెల్లవారురూామునే కాకరపర్రులో వాళ్ళ మేడముందు జట్కా బండి ఎక్కినా చిన వెంకటశాస్త్రి ఆ ఎర్రకంకర దారమ్మట పెరవలిమీదుగా సిద్ధాంతం రేవులో ఆగి అక్కడ పడవెక్కి వశిష్టగోదారి పాయ దాటి, అక్కడ మళ్ళీ ఇంకో జట్కా బండెక్కి, రావులపాలెం రేవుదాకా వెళ్ళి దిగి మళ్ళీ పడవెక్కి, గౌతమీ గోదారి పాయదాటి ఆలమూరు రేవులోమళ్ళీ జట్కా బండెక్కి మండపేట ఊళ్ళో ఆ జగదాంబ ఇంటిముందు దిగేటప్పటికి తనకోసమే ఎదురు చూస్తున్న ఆ అందాల జగదాంబ వెచ్చగా తన చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకెళ్తుంటే జన్మలో ఎప్పుడూ ఎరగని తన్మయత్వం. ఎప్పుడూ లేని చిత్రమైన అదురు విచిత్రమైన బెదురు.



మేడమూల ఉన్న సింహం బొమ్మ

రెండు గోదావరి పాయలు దాటి అలిసిపోయి వచ్చినాయనకి పన్నీరు కలిపిన వేడ్నీళ్ళ స్నానం చేయించి, లుంగీలా చుట్టుకోడానికి పొందూరు ఖద్దరు పంచ, లాల్చీ ఇచ్చి దానిమీద పిఠాపురం నూర్జహాను సెంటు రాస్తున్న ఆమె శరీరంలోంచి చిత్రమైన సువాసనలు.

వాటిని అనుభవిస్తా తన కళ్ళల్లో కాంతిని తాగేస్తున్న ఆ శాస్త్రిని నెమ్మదిగా పందిరి మంచం దగ్గరకి తీసుకెళ్ళి, ఆ బూరుగు దూది పట్టుపరుపు మీదకి జారేసి అతని పక్కన తనూ చేరేకా జరిగిన శృంగారం ఎంత సువాసనొచ్చిందోచెప్పడం ఎవరితరంకాదు.

అసలు అనుభవిస్తున్న వాళ్ళతరం కూడా కాదు. ఆ జగదాంబ ఒలకబోస్తున్న ఆ శృంగారం రుచికి ఎలాంటి పేరు పెట్టాలో అంత భాషతెల్సినా శాస్త్రిగారికసలు అర్థంగావటం లేదు. అలాగలా అనుభవించి అలిసిసొలసిన ఆ శాస్త్రిగారు నిద్రలోకెళ్ళి, ఎప్పుడో పొద్దోయేకా లేచేరు.

రాత్రి ఆయన ముందు పరిచిన అరిటాకులో అతిరుచికరమైన కొత్తపల్లి కొబ్బరి ఆవకాయ వేసింది. బ్రాహ్మల వంటావిడ్ని పిలిపించి చేయించిన ఆవ పెట్టిన పనసపొట్టుకూర, ములక్కాళ్ళేసి కాచిన పప్పు పులుసు ఆ వంకసన్నం బియ్యంతో వండిన అన్నంలో కలుపుకుంటున్న శాస్త్రి ఎంత ఆరగించేడో ఆయనకే తెలీదు.

ఆ వేళ వెన్నెల మొదటి రోజు. దొడ్లో తీగమల్లి పందిరి కిందేసిన మంచం మీద తెల్లటి ఆ పరుపు. పరిమళాలు చిందిస్తున్న తన ప్రియురాల్ని మృదువుగా తన గుండెలకి హద్దుకుని మల్లెపందిరి తీగల సందుల్లోంచి చంద్రుడ్ని చూస్తుంటే ఎలా చెప్పాలా అనుభూతి గురించి??


వాత్స్యాయన కామసూత్రాల్ని ఔపోసన పట్టిన ఆ జగదాంబ అతనక్కడున్న ఆ వారం రోజులూ స్వర్గం ఎక్కడోలేదు ఇక్కడేవుందనినిరూపించింది.

ఇక్కడ్నించి ప్రయాణంలో శ్రమని మర్చిపోయిన శాస్త్రి మండపేట వెళ్ళడం ఒకోసారి జగదాంబే కాకరపర్రు రావడం సాధారణం అయిపోయింది.

ఇంట్లోంచి బయటికి రాని ఆ శాస్త్రిగారి రెండో భార్య బుల్లెమ్మాయి రంగుల కిటికీ అద్దాల్లోంచే ఆ అందాల జగదాంబని చూస్తుంది.

ఇంగ్లండ్ నించి బొంబాయికి, ఆ బొంబాయి నించి కాకరపర్రుకీ తెప్పించిన కారులో జగదాంబనెక్కించి షికార్లు చేస్తున్న శాస్త్రి, కారులో పోసే పెట్రోల్ని బెజవాడ నించి తేవడానికి ఇద్దరుగుమాస్తాల్ని పెట్టేరు. నిడదవోలు రైలెక్కెళ్ళి ఆ పెట్రోలు తెచ్చి కార్లో పోసే వాళ్ళకి బోల్డన్ని జీతాలు.

ఆ రాత్రి ఆ జగదాంబని ముద్దు పెట్టుకున్నప్పుడు "పంచదార పాకంలా ఇంత బాగున్నాయేంటి మీ పెదాలూ?" అంది. అంతే. దగ్గర్లో ఎక్కడా దొరకని



మేడ మధ్యభాగం



Scanned with CamScanner

ఆ ఖరీదైన పంచదార రాజమండ్రీ నించి తెప్పించి చేయించిన మిఠాయిలు మొహం మొత్తేలా ఆ జగదాంబతో తినిపించడమే గాకుండా వాళ్ళ కాకరపఱ్రు వూరి వాళ్ళందరికీ పంచిపెడ్తుంటే ఒకటే సందడి తింటున్న ఆ జనాల్లో.

జగదాంబకి పుట్టిన ఆ కూతురు అచ్చంగా ఆ శాస్త్రిగార్లాగే వుంది. ఆ పసిబిడ్డనే ఎత్తుకుని తెగాడిస్తా ఆ పిల్ల ఆడుకునే బొమ్మలు ఇక్కడ్నించీ అక్కడ్నించీ గాకుండా సరాసరి నేపాల్నుంచి తెప్పించేరు. వాటితో ఆనందంగా ఆడుకుంటున్న ఆ పిల్లని పరమానందంగా చూస్తా "జానకీ దేవీ" అని పిలుస్తుంటే అది వింటా చూస్తున్న జగదాంబ కూడా అలాగే పిలుస్తుంది.

రేపట్నుంచి వెన్నెల రోజులు మొదలవుతాయనగా పసిబిడ్డ జానకీదేవిని ఎత్తుకుని మండపేటనించి వచ్చేసే జగదాంబ ఆ మేడలో పరమానందంగా కల తిరుగుతుంటేచూస్తున్న శాస్త్రిసంబరం ఇంతాఅంతా గాదు. వెన్నెల రాత్రుళ్ళప్పుడు ఇంటి వెనకున్న ఆ




కాకరపఱ్రులో శ్రీ శాస్త్రిగారి మేడ

గులాబీ తోటలో తప్పటడుగులేస్తున్న ఇద్దరు జానకీ దేవిల్నీ ఆడిస్తా వుంటే నిద్రొచ్చితూల్తున్న ఆ బిడ్డల్ని పాలేరోళ్ళొచ్చి తీసుకెళ్ళిపోయేరు. ఆ తర్వాత బొబ్బిలి వీణ అందుకుని పిభరే రామరసం వాయిస్తా వుంటే కాళ్ళకి గజ్జెలుకట్టిన ఆ జగదాంబకోమలమైన తన గొంతుతోపాడతా నాట్యంచెయ్యడం మొదలెట్టింది... అలాగ ఎంతసేపో. ఆ తర్వాతెప్పుడో తన ఒళ్ళో వాలిపోయేకా వాత్సాయనుడు నిద్రలేచేడు.

అప్పుడప్పుడూ చంటిబిడ్డతో పాటు కాకరపఱ్రుచ్చేసి ఈ మేడలోకలతిరగడంఅలవాటైపోయినా జగదాంబకోసం వాళ్ళమండపేటలోఅచ్చం ఇలాంటి అద్దాలమేడ కట్టడంమొదలెట్టేరు శాస్త్రి.

మేస్త్రి గుఱ్రం ఆంజనేయులు, వడ్లా పాపయ్య గుమ్మాలకి నెగిషీలు చెక్కడం మొదలెట్టారు. కిటికీలకి బెల్జియంనించితెప్పించినఅద్దాలుబిగిస్తున్నారు.

ఇదే గాకుండా ఇలాంటి విచ్చలవిడి ఖర్చులు చాలా పెరిగిపోడంతో వాళ్ళ కాకరపఱ్రుకి పాతికమైళ్ళ దూరంలో వున్న వల్లూరుపల్లిలో మొత్తం పొలం, కాకరపఱ్రులో మూడొంతుల పొలం మాయమైపోయినియ్యి. అయినా ఆ శాస్త్రిగారి విచ్చలవిడి ఖర్చులేమాత్రం తగ్గటం లేదు. అవే దానధర్మాలు.



ఆనాడు శాస్త్రిగారూ, జగదాంబా స్నానాలు చేసిన బావి

అవే జల్సాలు. వచ్చినోళ్ళు ఎంతెంత పట్టుకుపోతున్నారో ఏ మాత్రం గమనించటం లేదు. బంధువునంటా పాలకొల్లు అవతల శివదేవుని చిక్కాల నించొచ్చినా మనిషి తన అవసరాలు చెపితే జాలిపడి ఖాళీ దస్తావీదుల మీద సంతకం పెట్టేసేరు.

యలమంచిలి పక్కన కొక్కిరాపల్లి నించొచ్చిన బంధువు బీదరుపులరిస్తే ఇనప్పెట్లో రొక్కం మొత్తం ఇచ్చేసేరాడికి. రాజమండ్రీలో కారు అమ్మేసి డబ్బట్టుకుని లాంచీలో వస్తుంటే కొడుకూ కోడలూ అన్నం పెట్టడంలేదని ఒక ముసలితల్లి ఏడ్చేటప్పటికి మొత్తం డబ్బు ఆవిడకిచ్చేసి వాళ్ళ కాకరపఱ్రు రేవులో దిగిపోయి మేడలోకొచ్చేసేరు.

మండపేటలో కడ్తున్నఅద్దాలమేడ వెనక దూలాలు కావాలి. చేతిలో చూస్తే డబ్బులేదు. అప్పుడీ కాకరపఱ్రు మేడ వెనక దూలాలు పీకి పట్టుకెళ్ళి ఆ మండపేట మేడకి బిగించేరు. ఇక్కడున్నట్టే అర్ధచంద్రాకారం గేటు ఇక్కడది పీకి అక్కడ పెట్టేరు. బూదుగుల్లి పొలం మొత్తం పరాయిదైపోయింది.

ఆరొందల ఎకరాల ఆస్థి హారతి కర్పూరమైపోయింది.అప్పుల వాళ్ళయితేనేం,బంధువులమంటా ఇంజరం పక్కన పల్లెపాలెం నించొచ్చిన జనాల కారణంగానైతేనేం ఇంట్లోవున్న సామాన్లన్నీ మాయమైపోతున్నాయి. ఇనప్పెట్లో బంగారు నగలెప్పుడో వెళ్ళిపోతే, అద్దాల బీరువాల్లో వెండి సామాన్లూ, సరంబీల మీద రాగీ, ఇత్తడి సామాన్లిప్పుడెళ్ళిపోతున్నాయి.

ఆఖరికి ఎంతో మోజుపడి తెప్పించుకున్న తన పడగ్గదిలో పందిరిమంచం, బిళ్ళూరీ అద్దాలూ, చిమ్నీ దీపాలూ అమ్మకానికి పెట్టాల్సొచ్చింది.

సవ్వారీ బళ్ళ మీద సామాన్లెళ్ళిపోయినియ్యిగానీ డబ్బులు రాలేదు. అదంతా చూస్తున్న పెదనాన్న పిల్లలూ వాళ్ళూ మిగిలింది అమ్మకుండా అడ్డుపడ్డంతో శాస్త్రిగారి కష్టాలు మొదలైనియ్యి.

కటిక పేదరికంతో కూరుకుపోతున్నాడా అభం శుభం ఎరగని అమాయకుడైన అందాల శాస్త్రిగారు. గుఱ్రాలకి దాణా పెట్టడానికీ, పడవలోళ్ళకి కిరాయి ఇవ్వడానికీ సాదరు ఖర్చుల్లేక మరి మండపేట వెళ్ళలేకపోతున్నాడు. తన దగ్గరకొచ్చెయ్యమంటా బతిమాల్తున్న జగదాంబ, ఏ లోటూ రాకుండా చూసుకుంటానని ఏడుస్తుంది. ఎటో చూస్తా నవ్వేసిన శాస్త్రి "ఏలోటూ రాకుండా నువ్వు సుఖంగావుండు" అంటా దీవిం చేడు తప్ప వెళ్ళలేదా మండపేట.

శాస్త్రిగారి పరిస్థితి గురించి విన్న పెనుగొండ జమీందారు ఆయనకి సన్మానం చేసి రకరకాల బట్టలూ, వస్తువులూ, నగలూ ఇచ్చి గుఱ్రబ్బండిలో సాగనంపితే... దారిలో ఆ గుఱ్రబ్బండోడు చెప్పిన తన కన్నీటి కథకి కరిగి నీరైపోయిన శాస్త్రి, అవన్నీ వాడినే ఉంచుకోమని ఆ బండి దిగిపోయి కాలి నడ కన కాకరపఱ్రు వచ్చేసేరు.


తణుకు జమీందార్ల మేడలో జగదాంబ మేళం ఆడ్తుందని తెల్సిన శాస్త్రి, కాలినడకన బయల్దేరెళ్ళిపోయి తానెవరో తెలీకుండా ముఖమ్మీద కండువా వేసుకుని తలుపు వెనక నిలబడి చూస్తున్నారు.

ఆ జమీందార్లలో ఒకరైన రఘురామారావు "మొల్ల లేనినాకు తన్నేముడుచుకొమ్మననే" అన్న అన్నమయ్య శృంగారకీర్తన ఆలపిస్తా నాట్యం చెయ్యమన్నారు.

"అది భర్త ముందు మాత్రమే ఆలపిస్తా ఆడ్డం మా సాంప్రదాయం" అంటా పరమ నిజాయితీగా చెప్పేసిన ఆ జగదాంబ కండువా ముసుగులో ఆ భవంతి ద్వారం మూల దాక్కుని చూస్తున్న ఆ శాస్త్రి ముందుకొచ్చి ఆ కీర్తనపాడతా ఆడ్డం మొదలెట్టింది. అది చూసినా జమీందారుగారు నిర్ఘాంతపోయేరు.


అందగాడూ, మహాపండితుడూ, మహాదాత, గులాబీ లాంటి జగదాంబ ప్రేమికుడూ అయినా ఆ ఆణివిళ్ళ చినవెంకట శాస్త్రి, గులాబీలాంటి ఆ జగదాంబనే తపిస్తా చనిపోయేరు.

కానీ, ఆ కాకరపఱ్రులో వున్న ఆ అద్దాలమేడ చుట్టూ ఉన్న ఉద్యానవనంలో ఆనాటి నించీ ఈనాటి వరకూ ఒక్కటంటే ఒక్క గులాబీపువ్వు మళ్ళీ పూయ లేదు.కావాలంటే ఇప్పుడే బయల్దేరెళ్ళిచూడండాకాకరపఱ్రుగ్రామంలోఉన్న ఆ అద్దాల మేడవెనక...






Scanned with CamScanner




# కుకింగ్ మెథడ్స్

వంటచేయడంలో ఎవరిమెళుకువలు వారికి వుంటుంటాయి. ఇంటిల్లిపాదికీ ఆరోగ్యాన్ని అందించే వైద్యశాల వంటగది.

పోషకాలు కోల్పోకుండా పదార్థాలు తయారు చెయ్యడం ఒకకళ. అటువంటి కొన్ని పద్ధతుల గురించిన అవగాహన అవసరం.


## రాఫుడ్ :

అన్నింటికంటే సులువైన, సహజమైన పద్ధతి ప్రకృతి అందించినవాటిని యథాతధంగా తినడం. వృక్షజాతులు అందించేవాటిని చక్కగా కడిగి, నీట్‌గా కట్‌చేసుకుని యథాతధంగా తినేయవచ్చు. వీటిని వేడి చేయాల్సిన, ఉడికించాల్సిన పని లేదు.

అయితే ఎలా కట్‌చేసుకోవాలన్న అవగాహన వుండాలి. మొండి చాకులతో కట్‌చెయ్యడంవల్ల పోషకాలను కోల్పోతాము. త్వరగా పాడయిపోతాయి కూడా. రాఫుడ్స్‌లోని పోషకాలన్నీ చక్కగా శరీరానికి చేరిపోతాయి. ఊరగాయల్లో వాడే పండ్లు, కూరగాయలనూ 'రా'గా తిన్నట్లే కాగలదు.

## సాటింగ్ :

కొద్దిపాటి నాణ్యమైన నూనెలు లేదా నేతిని ఉపయోగించి పదార్థాలు తయారుచేసుకునే ప్రక్రియ ఇది. హెర్బ్‌లు, స్పైస్‌లను అదనపు రుచికోసం ఉపయోగిస్తుంటారు. ప్యాన్‌లో నూనె లేదా నెయ్యి వేసి, హెర్బ్‌లు, స్పైస్‌లు వేసి, కూరగాయ ముక్కలు కలిపి, సాట్‌చెయ్యాలి.మూతపెట్టి, మూతపైన కొద్దిగా నీరు పొయ్యాలి. సన్నని సెగపై పదార్థాలను ఉడికించాలి.



ఈ పద్ధతిలో పదార్థాలు నెమ్మదిగా ఉడుకుతాయి. కాబట్టి అతిగా ఉడకడమన్నది జరగదు. పదార్థాల టెక్చర్, రుచి పెరుగుతాయి. పోషకాల్ని కోల్పోవడంకూడా జరగదు.

## స్టీమింగ్ :

ఆవిరిపై ఉడికించే పద్ధతి ఇది. అత్యంత ఆరోగ్యవంతమైన పద్ధతి. ఒక పాత్రలో నీరుపోసి, దాన్లో మరోపాత్రలో పదార్థాలువేసి వుంచి, మూతపెట్టి ఉడికిస్తాము. ఉడికే పదార్థం అడుగుననీటితో కలవదు. ఆవిరిపై ఉడికిన పదార్థాలు మెత్తగా, సరైన తేమతో వుంటాయి.

నీళ్ళతో సంబంధంలేదు కాబట్టి పోషకాలు నీటిలో కలిసిపోవు. మిగతా ఉడికించే పద్ధతులతో పోల్చితే వీటిలో గ్లైకమిక్ ఇండెక్స్ తక్కువగా వుంటుంది. తక్కువ గ్లైకమిక్ ఇండెక్స్‌గల పదార్థాలు త్వరగా జీర్ణం అవుతాయి.

శరీరం వీటిని త్వరితంగా గ్రహిస్తుంది. జీవక్రియ చాలానెమ్మదిగాసాగుతుంది కనుక రక్తంలో చక్కెరస్థాయిలు, ఇన్సులిన్ కూడా చాలా నెమ్మదిగా పెరుగుతాయి. తక్కువ గ్లైకమిక్ వుంటే



ఆకలిగా తక్కువ ఫీలవుతారు.


దాంతో తీసుకునే క్యాలరీల సంఖ్య తగ్గిపోతుంది. కొవ్వు, హెర్బ్స్, స్పైస్‌లను ఆహారాన్ని స్టీమ్ చేశాక అదనపు రుచికోసం తాలింపులతో జోడించుకోవచ్చు.

## బాయిలింగ్ :

కట్‌చేసి మరిగే నీటిలోవేసి ఉడికించే పద్ధతి ఇది. నీళ్ళలో ఉడకడంవల్ల పోషకాలు కొంతనీటిలోకి చేరిపోతాయి. ఇలా ఉడికించిన నీటిని పారబోయడంమంచి పద్ధతికాదు. ఈనీటినిస్టాక్‌గాఉపయోగించుకోవాలి.

## బేకింగ్ :

నూనెలో వేయించి చేసే పదార్థాల తయారీకి బేకింగ్ సరైన, మంచి ప్రత్యామ్నాయం.వడలు, సమో



సాలనుంచి ఫ్రెంచిఫ్రైలదాకా ఓవెన్‌లో బేక్ చేసుకోవచ్చు. క్రిస్పీగా కావాలనుకుంటే ఇంకొంత సమయాన్ని కేటాయించి, తగుమాత్రపు ఉష్ణోగ్రతతో వండుకోవచ్చు. అయితే, ఇలా చెయ్యడంవల్ల కొన్ని పదార్థాల్లో గ్లైకమిక్ ఇండెక్స్ పెరుగుతుంది.

## ➡ పానియారమ్ :

ఈ పద్ధతిలో కనీసమాత్రపు నూనె మాత్రమే ఉపయోగిస్తారు. ప్యాన్‌కు కొద్దిగా నూనె రాస్తే చాలు. డీప్‌ఫ్రైస్థానే ఈ పద్ధతిని అనుసరించాలి.

ఈ పద్ధతిలో కూరగాయల్లోని, ఇతరత్రా పిండ్ల లోని పోషకాలను కోల్పోము.



Courtesy : LIFE POSITIVE

## ➡ ప్రెజర్‌కుకింగ్ :

భారతీయ వంటగదుల్లో ఖచ్చితంగా వుండే వంట పరికరం ప్రెజర్‌కుక్కర్.

త్వరితంగా వంట పూర్తిచేయడానికి అత్యుత్తమంగా దోహదపడే వంటపాత్ర. ఎక్కువ ప్రెజర్ 120 సెల్సియస్ డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతను సృష్టించి, పదార్థాలు త్వరితంగా, కొద్ది నిమిషాల్లో ఉడికిపోవడానికి దోహదపడుతుంది. ఈ పదార్థాల్లో జీర్ణ సామర్థ్యం ఇనుమడించి వుంటుంది.

కొన్ని ఖనిజాలు పెరిగినప్పటికీ, వంద సెల్సియస్ డిగ్రీలకంటే ఉష్ణోగ్రత ఎక్కువగా వుంటుంది కాబట్టి కొద్దిపాటి విటమిన్లను కోల్పోవాల్సి వుంటుంది.

## ➡ మైక్రోవేవింగ్ :

ఆధునిక వంటగదిలో మైక్రోవేవింగ్ అనేది త్వరితగతిన పదార్థాలను ఉడికించే పద్ధతి. కొద్దిపాటి సమయాన్ని వెచ్చిస్తాము కాబట్టి, పోషకాలను పరిరక్షించుకోవచ్చు. మైక్రోవేవ్-సేఫ్ పాత్రలు మాత్రమే వాడాలి. ప్రతి కుకింగ్ పద్ధతిలోనూ వాటి సాధక బాధకాలు వాటికి వుంటుంటాయి. బేకింగ్‌లో ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి గ్లైకమిక్ ఇండెక్స్ పెరుగుతుంది. స్టీమింగ్‌లో కుకింగ్ సమయం ఎక్కువే పట్టినప్పటికీ గ్లైకమిక్ ఇండెక్స్ పెరగదు.

ప్రెజర్ కుకింగ్‌లో అత్యధిక ఉష్ణోగ్రత గ్లైకమిక్ ఇండెక్స్‌ను పెంచవచ్చు కాని, బయో-ఖనిజాల లభ్యత పెరుగుతుంది. ఏదైనా అన్ని రకాల పద్ధతులనూ అవసరాన్నిబట్టి అనుసరించవచ్చు.

ఇవన్నీ కూడాగరిష్ఠంగా పోషకాలను శరీరం గ్రహించేందుకు సాయపడతాయి. రాపుడ్, స్టీమింగ్ ఎక్కువ పోషకాలను, ఆరోగ్యాన్ని అందిస్తాయి. కొన్ని పదార్థాల తయారీని వీటితో పాటు తెలుసుకోండి.

**ఎ.మనస్విని**


## గ్రీన్ చట్నీ

**కావాల్సిన పదార్థాలు :**

50 గ్రాములు కొత్తిమీర, నాలుగు పచ్చిమిరపకాయలు, సగం నిమ్మ చెక్కరసం, ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు, రుచికి ఉప్పు.

**తయారుచేసే విధానం :**

పదార్థాలన్నీ కలిపి బ్లెండ్ చెయ్యాలి. కావాలంటే కొంచెం నీరు కలుపుకోవచ్చు. ◆





## స్వీట్ చట్నీ

**కావాల్సిన పదార్థాలు :**

50గ్రాములు ఖర్జూరాలు, 10గ్రాములు చింతపండు, ఒక టేబుల్ స్పూన్ బెల్లం, అరటీస్పూన్ కారం, చాలినంత నీరు, రుచికి ఉప్పు.

**తయారుచేసే విధానం :**

ఖర్జూరాలు, చింతపండు, బెల్లం నీటిలో ఒక గంట నానబెట్టాలి. ఉప్పు, కారం కలపాలి. పదార్థాలన్నీ బ్లెండ్ చెయ్యాలి. ◆


## పోహా భెల్

**కావాల్సిన పదార్థాలు :**

ఇది రాపుడ్. 100 గ్రాములు అటుకులు, 200 గ్రాములు కుకుంబర్లు, 250 గ్రాములు టమోటోలు, నాలుగు టేబుల్ స్పూన్లు డేట్స్ చట్నీ, ఆరుటేబుల్ స్పూన్లు గ్రీన్‌చట్నీ, 50 గ్రాములు పచ్చిమామిడికాయ ముక్కలు, నాలుగు టేబుల్‌స్పూన్లు కొత్తిమీర, రెండు టేబుల్ స్పూన్లు వేరుశనగగుళ్ళు, ఒక టేబుల్‌స్పూన్ కొబ్బరి తురుము, రుచికి ఉప్పు, నిమ్మరసం.

**తయారుచేసే విధానం :**

అటుకులను అరగంటసేపు నానబెట్టాలి. నీటిని బాగా పిండేయాలి. విడిగా బౌల్‌లో వేసుకోవాలి.




కూరగాయలన్నీ సన్నగా తరిగి, అన్నీ అటుకులున్న బౌల్‌లోవేసి బాగా కలపాలి. కొబ్బరితురుము, కొత్తిమీరలతో అలంకరించి సర్వ్ చెయ్యాలి. ◆



Scanned with CamScanner

# గ్రాడ్ గ్రీష్మ

సీరియల్



నేపాల్. ఖాట్మండు లోయ.బుద్ధ నీల కంఠపురం. ఇక్కడ ఢిల్లీ సంస్కృతి కిడ్నాపైన మూడో రోజే జగన్నాథం దంపతులు, బామ్మ జయంతీ అగర్వాల్, గైడ్ ద్వారకనాథ్ వెంటరాగా నేపాలొచ్చేశారు.

అప్పట్నుంచీ తమ బిడ్డ సంస్కృతిని కాపాడి క్షేమంగా ఇంటికి చేర్చమని స్వామి బుద్ధ నీలకంఠేశ్వర స్వామివారిని నిష్టతో, దీక్షతో సేవిస్తూ అక్కడే ఉండిపోయారు.

వారం తిరిగేసరికి రుక్మిణీదేవికి తమ ఇంటిమీద కూతురిమీద బెంగ తిరిగిపోయి కన్నీళ్ళు పెట్టుకుంది. "ఏమండీ. మనం వచ్చి ఇక్కడే ఉండిపోయాం.అక్కడ మన అమ్మాయి ఆచూకీ ఏమన్నా తెలిసిందో లేదో తెలీదాయె. ఇంటిదగ్గర పరిస్థితో ఏంటో తెలీదు.

ఇంటి బాధ్యత పనివాళ్ళకి అప్పగించి వచ్చేశాం. ఓసారి ఇంటికి ఫోన్‌చేసి పరిస్థితి ఏంటో తెలుసుకోండి. అలాగే పురాణ్‌కి ఫోన్ చేసి పోలీసులు సంస్కృతి జాడ కనిపెట్టారో లేదో అడగండి. కిడ్నాపర్లు డబ్బు డిమాండ్ చేస్తున్నారేమో అడగండి" అంటూ భర్తను హెచ్చరించింది.

జయంతీ అగర్వాల్‌కూడా రుక్మిణీదేవికి వత్తాసు పలకటంతో ఆ రాత్రి ఏడుగంటలకి ముందుగా తమ ఇంటి ల్యాండ్‌లైన్‌కి ఫోన్ చేశాడు జగన్నాథం.

ఇందులో విచిత్రం అక్కడ అజాతశత్రు ఢిల్లీవదిలి శ్రీనగర్ వెళ్ళిందీ ఆ రోజే. జగన్నాథం ఫోన్ చేసిందీ ఆ రోజే. నిజానికి ఆ రోజు ఉదయమే ఫోన్ చేసుంటే తమ ఇంట్లోనే ఉన్న అజాతశత్రుతో మాట్లాడే అవకాశం ఉండేది. అసలు అజాతశత్రు తమ ఇంటికొచ్చిన సంగతే జగన్నాథం దంపతులకు తెలీదాయె.



ఫోన్‌చేసిన ఇరవైసెకన్లకివంట మనిషి ఫోన్ లిఫ్ట్ చేసింది. ఆమె చెప్పింది విని నిర్ఘాంత పోయాడు జగన్నాథం.ఇంటి వద్ద భద్రంగానే వుంది.

తామంతా ఇంటిని కని పెట్టుకుని జాగ్రత్తగా చూసుకుంటున్నారు.పోతే అమరావతినుంచి అజాతశత్రువచ్చి రెండ్రోజులున్నాడు. సంస్కృతి జాడతెలియక కంగారుపడుతున్నాడు.

పురాణ్ కూడా ఇంటికొచ్చి అతనితో మాట్లాడాడు. అజాతశత్రు వచ్చినట్టు తెలిసి నిర్ఘాంతపోయాడు జగన్నాథం. అజాతశత్రు నేరుగా తమ ఇంటికి వస్తాడన్నది అస్సలు ఊహించని విషయం.

సంస్కృతి కిడ్నాప్ అయిన విషయం తెలిసి ఇల్లు వెతుక్కుంటూ వచ్చుంటాడు. మళ్ళీ వస్తానని చెప్పి అతను వెళ్ళిపోయాడని తెలిసి చాలా బాధ పడ్డాడు. ఇదేదో ఉదయమే ఫోన్ చేసుంటే మాట్లాడే అవకాశం ఉండేదనిపించింది.

ఇక ఆలస్యం చేయకుండా వెంటనే పురాణ్ సెల్‌కి ఫోన్ చేశాడు. జగన్నాథం గొంతు వినగానే చాలా ఎగ్జయిట్‌గా ఫీలయ్యాడు పురాణ్.

"అంకుల్... ఏంటంత సడెన్‌గా నేపాల్ వెళ్ళిపోయారు. ఎక్కడున్నారు?"

"ఇంకా ఇక్కడే ఉన్నాముగాని, పురాణ్, అజాతశత్రు మా ఇంటికి వచ్చాడని తెలిసింది. నిజమేనా?" అని అడిగాడు జగన్నాథం.

"అవును. నిన్న ఉదయం వచ్చి ఇవాళ మధ్యాహ్నం వెళ్ళిపోయాడు" అన్నాడు.

"ఎక్కడికి? అమరావతి వెళ్ళిపోయాడా?"

"లేదు లేదు. సంస్కృతికోసం వెళ్ళాడు"

"ఆచూకీ ఏమన్నా తెలిసిందా? పోలీసులేమంటున్నారు? కిడ్నాపర్లు ఫోన్ చేశారా? సంస్కృతి అజాతశత్రుతో అనుసంధానమై మాట్లాడివుంటుంది.అందుకే వెళ్ళుంటాడు. నీతో ఏమన్నా చెప్పాడా?"

"చెప్పాడు అంకుల్... అదే నేనూ వర్రీ అవుతున్నాను" అన్నాడు పురాణ్.

"ఏం చెప్పాడు. ఏదీ దాచకుండా చెప్పు"

"కంగారుపడకండి... కిడ్నాపర్లు ఇక్కడి వాళ్ళు కాదు" అన్నాడు. "ఎక్కడివాళ్ళు?"

"పాకిస్తాన్ ఏజెంట్లు"


"ఓ మైగాడ్" అంటూ కొయ్యబొమ్మలా ఫోన్ చేత్తో పట్టుకుని కాసేపు అలాగే నిలబడిపోయాడు జగన్నాథం. ఆయనకు ఎంత షాకంటే నేల చీలిపోతున్నట్టు నింగివిరిగి మీదపడుతున్నట్టు విరుచుకుపడిన సునామీ తమని లాక్కుపోతున్నంత షాక్.

కలలో కూడా ఊహించని విషయం. పాకిస్తాన్ ఏజెంట్లకి సంస్కృతికి సంబంధం ఏమిటి?

"అంటే సంస్కృతి ఇప్పుడు..." ఎలాగో నోరు పెకల్చి అడిగాడు.

E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్మోహనరావు



"అవునంకుల్. ప్రస్తుతం మీ అమ్మాయి పాకిస్తాన్ మిలటరీ చేతిలో బందీగా ఉంది" అంటూ అజాతశత్రు చెప్పిందంతా వివరించాడు పురాణ్.

"సంస్కృతికి, పాకిస్తాన్‌కి సంబంధం ఏమిటి? పనిగట్టుకుని వచ్చి కిడ్నాప్ చేసి తీసుకుపోవడం. కొత్తగా సంస్కృతి ఏం చేసిందని ఎత్తుకువెళ్ళారు?" ఆవేదనగా అడిగాడు జగన్నాథం.

"ఆలోచిస్తే మీకే అర్ధమవుతుంది. వాళ్ళిద్దరి మధ్య వున్న దూరదర్శన్ దూరశ్రవణమనే అతీంద్రియ శక్తే ఈ కిడ్నాప్ వెనకవున్న బలమయిన కారణం అనుకుంటున్నాను. అజాతశత్రు ఏమీ చెప్పలేదు. అయినా అంతకుమించి మరో కారణం కనిపించదు.

సంస్కృతిని తమవద్ద వుంచుకుని గుట్టుచప్పుడు గాకుండా మన మిలటరీ సీక్రెట్స్ ఏవో అజాతశత్రు ద్వారా రాబట్టాలని పథక రచన చేసుంటారు"

"అంటే... సంస్కృతిని విడిపించి తెచ్చుకోవడానికే అజాతశత్రు ఒంటరిగా పాకిస్తాన్ వెళ్తున్నాడా?"

"అనే అనుకుంటున్నాను... వెళ్ళొద్దని ఎంత చెప్పినా వినకుండా తన ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. సరిహద్దుదాటితే అనవసరంగా ప్రాణాలు పోగొట్టుకోవడంతప్ప ప్రయోజనం ఏమీ ఉండదు.

మీరు వర్రీచెందకండి అంకుల్... అజాతశత్రుని వెనక్కిరప్పించడానికి, సంస్కృతిని సేఫ్‌గా విడిపించడానికి నేను ఇక్కడి అధికారులతో మాట్లాడి ఏర్పాట్లు చేస్తున్నాను. నేను చూసుకుంటా. సంస్కృతి క్షేమంగా వెనక్కివస్తుంది" అంటూ మాటిచ్చాడు పురాణ్.

36

### జరిగిన కథ

**కాశ్మీర్**కోసమే కదా నా కిడ్నాప్ అని అడుగుతుంది సంస్కృతి. ఔనని ఒప్పుకుంటాడు తుఘ్రుల్‌ఖాన్. కాశ్మీర్ మీకు దక్కటం కలలోని మాట అని నిర్మోహమాటంగాచెబుతుంది. సంస్కృతితో అజాతశత్రుతో అనుసంధానమైన అజాతశత్రుకి ఆమెపక్కన ఉన్న ఇద్దరూ కనపడతారు. ఎవరని అడుగుతాడు. తుఘ్రుల్‌ఖాన్, రెహ్మాన్‌ల గురించి చెబ్తుంది. పూంఛ్ పట్టణానికి నిన్ను రమ్మంటున్నారని, లేకుంటే తనని చంపుతామంటున్నారని చెబుతుంది సంస్కృతి.

పాకిస్తాన్‌లో సంస్కృతి కిడ్నాప్ అయి వుందని తెల్సి నిర్ఘాంతపోతాడు పురాణ్.

ఇండియన్ ఆర్మీ రహస్యాల్ని తమద్వారా తెలుసుకోవడానికి ఆ పాకిస్తానీలు పథకరచన చేసి సంస్కృతిని కిడ్నాప్ చేసుంటారని భావిస్తాడు అజాతశత్రు. సులేమాన్‌ద్వారా అజాతశత్రు, సంస్కృతిల దూరశ్రవణ అతీంద్రియ శక్తుల గురించి పాకిస్తానీయులకు తెలిసివుంటుందని పురాణ్‌కి అర్థమవుతుంది.

సెంట్రల్‌హోమ్ మినిష్టర్‌తో మాట్లాడిసంస్కృతి కిడ్నాప్ విషయాన్ని దౌత్యపరంగా డీల్ చేయాలనుకుంటాడు. ఇక చదవండి.

మరికాసేపు మాట్లాడి ఫోన్ డిస్కనెక్ట్ చేశాడు జగన్నాథం. శిలావిగ్రహంలా కాసేపు అలాగే నిలబడి పోయాడు. ఆలోచించేకొద్ది సమస్య ఇంతకు ఇంతై భయపెట్టసాగింది. ఈ కిడ్నాప్ వెనక పొరుగు దేశం హస్తం వుందనిగాని ఇంత పెద్ద ఇష్యూ అవుతుందనిగాని అస్సలు ఊహించలేదు.

ఈ కుట్రకు మూలం పురాణ్ చెప్పినట్టు వీళ్ళకున్న అతీంద్రియశక్తే. అందులో సందేహంలేదు. కాని ఇప్పుడేం చేయాలి. జరిగింది సాధారణ కిడ్నాపైతే వాళ్ళు డబ్బెంత డిమాండ్‌చేసినా ఇచ్చి కూతుర్ని విడిపించి తెచ్చుకునేవాడే. కాని ఇది అసాధారణ కిడ్నాప్.

విడదీయలేని పీటముడి. భయంకర మైన కుట్ర. ఇరుదేశాల సమస్య. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళినా ఆధారాలు చూపకుండా ప్రభుత్వం కల్పించుకోదు. ఒకవేళ కల్పించుకుని దౌత్యపరంగా



Scanned with CamScanner

ప్రయత్నించినా అడ్డంగా బొంకటంలో ఆరితేరిన పొరుగు దేశం అలాంటిదేమీ జరగలేదు. ఆధారాలు వుంటే పంపించమంటుంది. నివురుకప్పిన నిప్పు వంటి సమస్య ఇది. సంస్కృతికోసం అజాతశత్రు వాళ్ళు ఆడించినట్టు ఆడాల్సిందే.

ఒకటి దేశద్రోహానికి పాల్పడి సైనిక రహస్యాలు సేకరించి సంస్కృతిద్వారా వాళ్ళకి సమాచారం అందించటం లేదా ప్రాణాలకు తెగించి బోర్డర్ దాటి వెళ్ళి సంస్కృతిని విడిపించి తెచ్చుకునే ప్రయత్నం చేయటం. రెండూ ముళ్ళబాటలే. ఏ బాటను అనుసరించినా అజాతశత్రు ప్రాణాలమీదికి వస్తుంది. ఏం జరుగుతుందో అర్థంకావటంలేదు.

అలాగని మొత్తం విషయాన్ని రుక్మిణీదేవికి చెప్పలేదు జగన్నాథం. సంస్కృతి ఆచూకీ తెలిసిందట, విడిపించి తేవటానికి అజాతశత్రు వెళ్తున్నాడనిమాత్రమే చెప్పాడు. ఆపైన భారాన్ని దైవంమీద వేసి ఆ బుద్ధనీలకంఠేశ్వరుని సేవిస్తూ అక్కడే ఉండిపోయారంతా.

అది కాశ్మీర్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌కు చెందిన ఆర్టీసీ బస్సు. శ్రీనగర్ నుంచి పశ్చిమంగా పూంచ్ పట్టణానికి వెళ్ళే హైవేలో పరుగుతీస్తోంది.

ఘాట్ రోడ్లవెంట ఎక్కుతూ దిగుతూ అటూ ఇటూ కొండగుట్టలు వాటిమధ్య ఆపిల్ తోటలు గోధుమ పైరు పొలాలు కూరగాయల తోటలు పూల వనాల మధ్యగా కాశ్మీర్ వయ్యారాలన్నీ పొందిగ్గా చూపిస్తూ ముందుకు సాగుతుంది హైవే.

ఆ బస్సులో ప్రయాణం చేస్తున్నాడు అజాతశత్రు. గ్రామీణ ప్రాంతాలు చిన్న చిన్న బస్తీల గుండా ప్రయాణం. బస్సులో అధిక శాతం గ్రామీణవాసులే వున్నారు. తట్టబుట్టతోసహా ఎక్కేసి కూర్చున్నారు.

బస్సు టాప్‌మీదకూడా ఇరవైమంది ఆడ మగ తీరిగ్గా కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ ప్రయాణం చేస్తున్నారు. ఎక్కడా ముప్పైనుంచి నలభై కిలోమీటర్లకు మించి స్పీడ్ వెళ్ళటంలేదు బస్సు. డ్రైవరు చాలా హుషారయినవాడు. స్థానికులకూ ఈ ప్రయాణాలు అలవాటే. ఇదేకాదు, ఎదురవుతున్న బస్సుల పరిస్థితీ ఇదే. ఢిల్లీనుంచి గత సాయంత్రమే శ్రీనగర్ చేరుకున్నాడు అజాతశత్రు.

ఎయిర్‌పోర్ట్ దగ్గర్లోని ఒక హోటల్లో రాత్రికి స్టే చేశాడు. శ్రీనగర్‌తోబాటు చుట్టుపక్కలంతా దర్శించదగ్గ ప్రముఖ ఆలయాలు పర్యాటక ప్రదేశాలు అనేకం వున్నాయి. ముఖ్యంగా కాశ్మీర్ లోయ అందాలు ల్యాండ్‌స్కేప్‌లు ఎంత చూసినా తనివితీరదు.

బోట్ హౌస్‌లకు, అందాల బోట్లమీద షికార్లకు ప్రసిద్ధిచెందిన దాల్‌లేక్ ఇక్కడే వుంది. అమర్‌నాథ్ గుహ హిమ శివలింగ దర్శనానికి అమర్‌నాథ్ యాత్ర కాశ్మీర్ లోయనుంచే ఆరంభమవుతుంది.

అవంతీపుర, అనంతనాగ్, కుల్‌గామ్, పహల్‌గామ్ ఈ ప్రాంతాలన్నీ పుణ్యక్షేత్రాలు పర్యాటక కేంద్రాలు ప్రముఖ విహారస్థలాలే. అయినా వాటిగురించి అస్సలు ఆలోచించలేదు అజాతశత్రు.

కాశ్మీర్ రావటం అతడికిదే తొలిసారి. కాని ఇతర వ్యాపకాలు వేటిమీద అతడికి ధ్యాస లేదు.

అతడి ఆలోచనలన్నీ సంస్కృతిచుట్టూనే తిరుగుతున్నాయి. ఆమెనుకాపాడి వెనక్కి ఎలా తెచ్చుకోవాలన్న లక్ష్యం ఒక్కటే అతడి మనసులో ఉంది. మరో ఆలోచన లేదు. ఉదయం ఎర్లీగా లేచి స్నానాదులు ముగించి రెడీ అయ్యాడు. చలి బాగా వుంది. కాఫీ, టిఫిన్లు హోటల్లోనే ముగించి బయట పడ్డాడు. బస్టాండ్ కొచ్చేసరికి పూంచ్ పట్టణానికి వెళ్ళే ఆర్టీసీ బస్సు రెడీగా వుంది. ఎక్కి కూర్చున్నాడు. అప్పుడు మొత్తం కలిపి ప్రయాణీకులు ఇరవైమంది కూడా ఉండరు. ఇంచుమించు అంతా పూంచ్‌కి టిక్కెట్ తీసుకున్నవాళ్ళే.

బస్ బయల్దేరింది. బస్సు శ్రీనగర్ వదిలినతర్వాత నుంచి అసలు సమస్య ఆరంభమైంది. ఒక కొండగుట్ట పాదంలోని గ్రామం బస్టాండ్‌కి వచ్చి ఆగింది బస్సు. బస్సు ఆగీ ఆగగానే సీతాకోకచిలుకల్లా ఐదుగురు అమ్మాయిలతో కూడిన గుంపు ఒకటి తోసుకుంటూ ముందుగా బస్‌లోకి ఎంటరైంది.

అంతా ఇరవై రెండేళ్ళ వయసు అమ్మాయిలు. సాంప్రదాయ కాశ్మీరీ దుస్తుల్లో వున్నారు. అజాతశత్రు చూస్తూనేవున్నాడు.

నలుగురు యువతులు అతడ్నిదాటి వెళ్ళి వెనక సీట్లనాక్రమించగా వాళ్ళందరిలోకి సుందరాంగి అయిన అయిదో అమ్మాయి గేటువద్ద ఉండగానే అజాతశత్రుని చూసింది. చూసి చూపు తిప్పుకోలేకపోయింది. అంతే... తనుమాత్రం వచ్చి అజాతశత్రు పక్కనే కూర్చుంది. అది చూసి వెనక అమ్మాయిలు ఏవో కామెంట్ చేసి నవ్వుతున్నారు.

ఆ అమ్మాయి కూడా బదులుగా కౌంటర్ ఇస్తూ నవ్వింది. వాళ్ళంతా స్థానిక కాశ్మీరీ గ్రామీణ భాషలో మాట్లాడుకుంటున్నారు.

అజాతశత్రుకి అర్థంకాలేదు. ఈలోపల వెనకే తోసుకుంటూ లోనకొచ్చేసిన గ్రామీణ జనంతో మొత్తం సీట్లు భర్తీకాగా చాలామంది నిలబడిపోయారు. అంతా రణగొణ ధ్వనిగా ఉంది. అజాతశత్రు విండో సైడ్ వున్నాడు. పక్కన అపరిచిత యువతి, ఆమె పక్కన ఒక లావుపాటి స్త్రీ కూర్చుంది.

పొదుపుగా ముగ్గురు కూర్చునే స్పాంజ్ సీట్ అది. చివర లావుపాటి స్త్రీ కూర్చోవడంతో బాగా ఇరుకైపోయి అజాతశత్రుకి మరింత హత్తుక్కూర్చుందా యువతి. కండక్టరు ప్రయాణీకులందరికీ టిక్కెట్స్ కొట్టాకగాని బస్సు బయలుదేరలేదు. పక్కనవున్న యువతితోబాటు వెనక అమ్మాయిలు నలుగురూ కూడా పూంచ్‌కి టికెట్స్ తీసుకున్నారు.

సీటు బాగా ఇరుగ్గా ఉందని అజాతశత్రు కాస్త ముందుకు జరిగి కూర్చున్నాడు. అంతే... వచ్చిన అవకాశం వదలకుండా అజాతశత్రు వెనక్కివాలి



ఎన్నికలు వ్యక్తుల పేరుమీద కాకుండా, ప్రజా అంశాలమీద జరగాలి. -పిన్నరాయి విజయన్
కేరళ సి.ఎమ్.



## పొడవు పెద్ద సమస్యనా

టాలీవుడ్ హీరోయిన్లు పెద్దగా పొడవుగా ఉండక్కర్లా. అలా అని మరీ పొట్టిగా ఉండకూడదు. మీడియంగా ఉంటే చాలు. అనుష్కమాదిరిగా పొడవుగా ఉంటే హీరోలపక్కన కాస్త ఇబ్బందే.

కెమేరామెన్ తంటాలుపడి అడ్జస్ట్ చేయాల్సిందే. అందుకే మనకు మీడియం హైట్ హీరోయిన్లేతప్ప పొడగరి హీరోయిన్లు తక్కువ. ఈమధ్య వచ్చిన 'జాతిరత్నాలు' సినిమాలో క్రేజ్ తెచ్చుకున్న ఫారియా అబ్దుల్లా మాంచి పొడగరి.

అంతేకాదు, అంతకు తగిన ఫిజిక్ సూపర్‌గా ఉంటుంది అనడం చిన్నమాటే. కానీ ఈ పొడవుకు తగిన హీరోలు కావాలి. ఇప్పటికయితే రెండో సినిమా రవితేజతో సెట్ అయింది. ఆ తరువాత సంగతి ఏమిటో చూడాలి.

Scanned with CamScanner

కూర్చుందామె. కాస్త ఫ్రీ అవటంతో చివర కూర్చున్న స్త్రీ మరింత సీటుపైకి జరిగి కూర్చుంది.

బస్సు కదలగానే జర్క్‌లకి వెనక యువతి బిగి ఎదభారాలు క్రికెట్ బాల్స్‌లా తన వీపును తాకటంతో తృళ్ళిపడ్డాడు అజాతశత్రు. ఇదెక్కడి గొడవరా బాబు అనుకుంటూ తలతిప్పి ఆమె ముఖంలోకి చూశాడు. ఆమె నవ్వింది. వెంటనే ముఖంతిప్పుకున్నాడు. తను పరాయి ప్రాంతంవాడు. భాష తెలీదు. ఏమంటే ఏం తంటా వస్తుందో తెలీదు.

ఇదిచూస్తే చురకత్తిలాంటి పిల్ల.అందుకే మౌనంగా ఉండిపోయాడు. అయితే అమ్మాయిమాత్రం చాలా చాలా అందంగా ఉంది. లక్కపిడతల్లా ఎర్రటి పెదవులు. అది లిప్‌స్టిక్ రంగు కాదు.

సహజమైన రంగు. చక్కటి కోలముఖం, చారడేసి కాటుక కళ్ళు, ఆపిల్ బుగ్గలు, నవ్వితే సూదిలా మొనతేలే చుబుకం, శంఖంలా పొడవు మెడ,కుంకుమ పువ్వు రంగులో ఒళ్ళు, తుమ్మెదరెక్కల్లాంటి నల్లటి కురులు, ఒత్తుగా గుప్పెడులా వున్న నిడుపాటి వాలుజడ, జడ చివర జడకుచ్చులు.

చెవులకు వంపు రింగులు, నడుం దిగువకు జాకెట్టు, పొడవు చేతులు, చేతుల నిండుగా రంగు గాజులు, కుచ్చిళ్ళు ఎక్కువ కలిగిన పరికిణీ, మెడలో చున్నీ అన్నీ రంగు రంగుల దుస్తులు.

మల్లెతీగలా నాజూకయిన ఒళ్ళు. పిటపిటలాడే పరువపు ఎద పొంగులు... సందేహం లేదు ఈ గ్రామీణ యువతి ఎవరోగాని అద్భుత సౌందర్య రాశి. కాశ్మీర్‌కి అనార్కలి. కాని ఇలా తనమీద పడటమే అజాతశత్రుకి సంకటంగా వుంది. బస్సంతా ప్రయాణీకులు ఎవరి గొడవలో వాళ్ళున్నారు.

ఆ అమ్మాయి అజాతశత్రునే దోరదోరగా చూస్తూ భుజంగోకి ఏదో అడిగింది. కాశ్మీరీ భాష రాదు గాబట్టి ఓ పిచ్చి నవ్వు నవ్వి ఊరుకున్నాడు.

ఆమెకు సందేహం వచ్చినట్టుంది. అప్పుడు "నీ పేరేంటి?" అంటూ హిందీలో అడిగింది.

"అవసరమా?" తనూ హిందీలోనే ప్రశ్నించాడు.

"కలిసి ప్రయాణం చేస్తున్నాం. తెలుసుకుంటే తప్పేంటి? నా పేరు చమేలీ. నీ పేరు?"

"అజాతశత్రు"

"ఎక్కడ్నుంచి వస్తున్నావ్?"

"చాలా దూరం... దక్షిణాది మాది"

"మా ఊరెందుకు వస్తున్నావ్?"

"నీకోసం కాదులే"అంటూ తమాషాగా నవ్వాడు.

"నాకోసం అనుకున్నాలే" అంటూ తనూ వెక్కిరిస్తూ నవ్వింది.

చాలా హుషారైన అమ్మాయి. చూస్తే ఇంకా పెళ్ళి అయినట్టు లేదు. ఇలా తగులుకుందేమిట్రా దేవుడా. ఎందుకంటే అటు లావు స్త్రీకి తనకు మధ్య ఇష్టంగా నలిగిపోతుంది చమేలీ. ఆమె వంపుసొంపులు తనకి ఇబ్బందినిస్తూ తుంటరాలోచనలు రేపుతున్నాయి.

అలాగని లేచిపోదామంటే కిక్కిరిసిన బస్‌లో ఎక్కడికి వెళతాడు. భరించాలి తప్పదు. చమేలీ చెవిలో జోరీగలా ఏవేవో చెప్తూనేవుంది. తమ స్నేహితురాలి పెళ్ళికి వెళ్ళి ఈ యువతులంతా పూంచ్‌కి తిరిగొస్తున్నారు. ఆమెతో కాలక్షేపం టైమే తెలీలేదు.

దారిపొడవునా ఊళ్ళలో బస్ ఆగుతూనేవుంది. దిగేవాళ్ళు దిగుతున్నారు. ఎక్కేవాళ్ళు ఎక్కుతున్నారు. క్రమంగా గుల్మార్గ్ బస్‌స్టాండ్‌కు చేరుకుంది బస్. ఇక్కడ చాలావరకు కాళీ అయిపోయింది బస్.

గుల్మార్గ్‌నుంచి చీలిన ఒక హైవే జిల్లా కేంద్రమైన బారాముల్లా చేరుస్తుంది. ఇటుపక్కకు వాలి నైరుతిగా సాగే హైవే పూంచ్ సిటీకి వెళుతుంది. గుల్మార్గ్‌వదిలి తిరిగి బయల్దేరింది బస్సు. క్రమంగా పూంచ్ సిటీ దగ్గరవుతోంది. సిటీ అవుటర్ లోని చెక్‌పోస్ట్ సమీపంలోకి రాగానే వున్నట్టుండి బస్ ఆపేశాడు డ్రైవర్.

అటు ఇటు చాలా వాహనాలు ఆగిపోయాయి. చెక్‌పోస్ట్‌వద్ద పోలీసులున్నారు. ప్రతి వెహికల్‌ను చెక్ చేసిగాని వదలటం లేదు. స్థానికులకు ఇది మామూలే. ఉగ్రవాదుల గాలింపు చర్యలలో భాగంగా అప్పు డప్పుడూ ఇలా చెక్ చేస్తూనేవుంటారు.

అజాతశత్రుకి కొత్తగాబట్టి ఏం జరిగిందో తెలీక ఆత్రంగా చూస్తున్నాడు. ఒకదానితరువాత ఒకటి చెక్‌పోస్ట్‌వైపు ఆగిఆగి కదులుతున్నాయి వెహికల్స్.

ఎదురుగా విరుచుకుపడుతున్న సునామీనిచూశాక బతికినవాడు లేడు. నిలువునా చీలిన భూకంపం బీటలమధ్య జారిపోతూ లేచి బతికొచ్చినవాడూలేడు. అలాంటి ఒక అసాధారణ పరిస్థితిని ఇప్పుడు ఎదుర్కోబోతున్న సంగతి అజాతశత్రుకి తెలీదు.

పోలీస్ చెకింగ్ తనకోసమని అస్సలు తెలీదు. ఆలోచిస్తున్నంతలో ఇద్దరు కాశ్మీర్‌పోలీసులు బిరబిరా బస్సులోకి జొరబడ్డారు. ప్రయాణీకులను పట్టిపట్టి చూస్తూ ముందుకొస్తున్నారు.

అంతలో ఒక పోలీసు దృష్టి అజాతశత్రుమీద పడింది. పట్టిపట్టి చూస్తూ దగ్గరకొచ్చాడు. అంతే, కెవ్వున అరవబోయి ఉత్సాహాన్ని బలవంతంగా ఆపుకుంటూ "సార్ దొరికాడు. దొరికేశాడు సార్. ఆ యువకుడు ఈ బస్‌లో వున్నాడు..." అనరిచాడు బయట ఒక ఎస్సైని చూస్తూ.

"వాడ్ని బస్సులోంచి దించండి" బయటినుంచి హుకుం జారీచేశాడు యస్సై. ఒక్కసారిగా పదిమంద్ర గబ్బులు కసిగా కుట్టేస్తున్నట్టు ఉలికులికిపడ్డాడు అజాతశత్రు. క్షణంలో అర్థమయిపోయింది. ఏదో జరిగింది. డౌట్ లేదు. వాడు మాట తప్పాడు. తనను కాపాడుతున్నా అనుకుంటున్నాడా ఫూల్. కాళ్ళకు అడ్డం పడుతున్నాడనుకోలేదు. ఇంత అమాయకంగా తను ట్రాప్‌లో పడ్డాడేంటి?

"ఏంటి సాబ్ ఇది. మీరు ఎవర్ని చూసి ఎవరను

## అప్సర... అప్సరస అంతే



జ్యోతిలక్ష్మి... జయమాలినిమీదుగా సిల్క్ స్మిత... డిస్కో శాంతివరకు చాలామంది ఐటమ్ సాంగ్‌ల స్పెషలిస్ట్‌లను సినిమా జనాలు చూశారు. కానీ ఆ తరువాత హీరోయిన్లే డబ్బులు తీసుకుని ఆ పనికూడా చేసేయడం అలవాటైపోయింది.

దీంతో ముమైత్‌లాంటి ఒకరిద్దరుతప్ప మాంచి 'క్లబ్ డ్యాన్స్'ల అమ్మాయిలకు తెరపై చోటులేకుండా పోయింది. కానీ ఇదిగో ఇప్పుడు వచ్చింది అప్సర రాణి. దర్శకుడు ఆర్జీవీ పట్టుకువచ్చిన ఈ అమ్మడు ఐటమ్‌సాంగ్‌లతో దుమ్ములేపుతోంది. ఆ మధ్యగోపీచంద్ మలినేని 'క్రాక్'లో 'భూమ్ బదల్' అంది.

ఇప్పుడు లేటెస్ట్‌గా సంపత్ నంది 'సీటీమార్'లో 'నా పేరే పెప్సీ ఆంటీ' అంటూ కుర్రకారు కళ్ళుతిప్పుకోనివ్వడంలేదు. అప్సర... అప్సరస... అంతే.



స్వయంనియంత్రణ మరచిపోయి ఇతరులను నియంత్రించాలనుకునేవారే సమస్యల్లో చిక్కుకుంటారు.

-మాతా అమృతానందమయి

ఆధ్యాత్మిక గురు



దశదిశలా నవ్వులు కురిపించే

# కామెడీ కథల పోటీ



## ఒక్కో కథకి ₹10 వేలు బహుమతి

## అలా పది కథలకు లక్ష రూపాయల బహుమతులు

నవ్వితే నవరత్నాలంటారు. రచయిత(త్రు)లారా! మరి మీరు మీ కథలతో నవ్విస్తే 10 వేలు. నవ్వించండి. మీ నవ్వులు పండించండి. విజేతలై నగదు బహుమతులను అందుకోండి. మనస్ఫూర్తిగా నవ్వితే ఆరోగ్యం పెరుగుతుందిట. స్ట్రెస్‌వుండదు. డిప్రెషన్ రాదు. హార్ట్ సమస్యలుండవు. మనిషికి సహజ ఆభరణం నవ్వు. మనిషి మాత్రమే నవ్వగలడు. నవ్వుతూ బ్రతకడం ఓ వరం. నవ్వేకొద్దీ ఎన్నోలాభాలు. అందుకోసమే ఈ కామెడీ కథల పోటీ.

: నిబంధనలు :

మీ కామెడీ కథ, స్వాతి సపరివార పత్రికలో బొమ్మతో సహా, ప్రచురణలో రెండు పేజీలుమాత్రమే రావాలి. అనగా మీ వ్రాతప్రతి <u>ఆరు అరఠావులకు</u> మించకుండా వుండాలి. కాగితానికి ఒకవైపునమాత్రమే రాయాలి. ప్రతి అరఠావుకు సుమారుగా ఇరవై ఐదులైన్లు ఉండాలి.

**ప్రచురణకు తీసుకున్న ప్రతి కథకు ₹2000**

1. కామెడీ కథలఎంపికలో స్వాతి సంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. ఈ పోటీ గడువు తేదీని పొడిగించేందుకుగానీ, పోటీని రద్దు చేసేందుకుగానీ, స్వాతి పబ్లికేషన్స్ యాజమాన్యానికి సర్వహక్కులూ ఉన్నాయి. 2. అనువాదాలూ, అనుకరణలు, ఇతర పత్రికలకి పంపబడి పరిశీలనలో ఉన్న రచనలను పంపవద్దు. 3. కామెడీ కథలు తమ స్వంతమే అని, అముద్రితమని, తమ స్వదస్తూరితో రాసిన హామీపత్రాన్ని విధిగా జతపరచాలి. 4. బహుమతి యోగ్యం కానివాటిని సాధారణ ప్రచురణకు తీసుకునే హక్కు మాకుంది.

5. ప్రచురణార్హం కాని కథలను తిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవరు జతపరచాలి. 'కామెడీ కథల పోటీ'కి అని కవరుమీద స్పష్టంగా రాయాలి.

**మీ కామెడీ కథలను– ఎడిటర్, స్వాతి సపరివార పత్రిక, అనిల్ బిల్డింగ్స్, సూర్యారావుపేట, పోస్ట్‌బాక్స్ 339, విజయవాడ 520 002కు పంపాలి**

**కామెడీ కథలు మాకు చేరవలసిన ఆఖరు తేది : 15.4.2021**


కుంటున్నారో. నేను దొరకటం ఏమిటి?'' అంటూ సీరియస్‌గా దబాయించాడు పోలీసులిద్దర్నీ చూస్తూ. "నీ పేరు అజాతశత్రు కదూ? ఢిల్లీనుంచి వస్తున్నావ్ కదూ?'' అడిగాడు ఓ పోలీసు. "అయితే?''

"మేం పొరబడలేదు. నీ ఫొటో మావద్దఉంది. నువ్వు ఢిల్లీలో ఏం వెధవపని చేశావో మాకు తెలీదు. నువ్వెక్కడ కనిపించినా వెంటనే వెనక్కి పంపించమని నీ ఫొటోతోసహా రాత్రే మాకు ఫ్యాక్స్‌లో హోమ్ మినిస్ట్రీనుంచి సర్క్యులర్ అందింది. నువ్వేం చెప్పదలచుకున్నా వచ్చి మా యస్పైగారికి చెప్పుకో. పద...'' అంటూ చేయి పట్టుకోబోతుంటే తనే లేచి ఏర్ బ్యాగ్‌తో ఇవతలికి వచ్చాడు.

అంతవరకు పక్కన కూర్చున్న చమేలీతోబాటు ప్రయాణీకులంతా విభ్రాంతి చెంది అజాతశత్రును చూస్తున్నారు.

అజాతశత్రును కిందకు దించి యస్పై ముందుకు తీసుకువెళ్ళి నిలబెట్టారు పోలీసులు ఇద్దరూ. యస్పై వెనక ఒక జీప్ ఉందీ. కొద్ది దూరంలో మరో పోలీస్ జీప్ వుంది. మొత్తం ఇద్దరు యస్పైలు డజనుమంది పోలీసులు ఈ చెకింగ్ కార్యక్రమంలో వున్నారు. బహుశా తనకోసం కాశ్మీర్ స్టేట్ పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని అలర్ట్ చేసుంటారు. ఎదురుగా లేడుగాని ఉంటే తనను ఇలా ఇరికించిన పురాణ్‌ని పొడిచి చంపేయాలన్నంత కోపం ముంచుకువస్తోంది అజాతశత్రుకి.

ఎప్పుడైతే అజాతశత్రు దొరికాడని తెలిసిందో వెంటనే పోలీసులంతా చెకింగ్ నిలిపేశారు. ట్రాఫిక్‌ను వదిలేశారు. వాహనాలు కదిలాయి. బస్‌లోని చమేలీ అజాతశత్రువంక చూస్తూ భారంగా నిట్టూర్చింది.

అజాతశత్రు తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. ఏం చేయాలి? ఏం చేయాలి? ఇప్పుడు ఉన్న పరిస్థితిలో తను పట్టుబడడం అంటే చాలా అనర్థాలు జరిగిపోతాయి.

సంస్కృతివలన ఉపయోగం లేదని తెలిసినవెంటనే అక్కడ తుఫ్రైల్‌ఖాన్ దారుణంగా ఆమెని చంపేస్తాడు. ఇటు చూస్తే తనను అరెస్ట్‌చేసి ఎస్కార్ట్‌తో ఢిల్లీ పంపించేయటానికి సంకెళ్ళతో యస్పై ముందుకొస్తున్నాడు.

చేతులకి హ్యాండ్‌కప్స్ పడితే పీకలోతు కూరుకుపోయినట్టే. ఇప్పుడు కావలసింది తెగింపు. అంతే కోపంతో భగ్గుమన్నాడు అజాతశత్రు. ఎక్కడలేని తెగింపు వచ్చేసింది. ఎడంచేత్తో యస్పై చేతిలోని హ్యాండ్‌కప్స్‌ని లాక్కుంటూ అదే వేగంతో అతడి సర్వీస్ రివాల్వర్‌ని కూడా లాక్కున్నాడు.

ఊహించని సంఘటనకి బిత్తరపోయాడా యస్పై. మీదకు దూకిన ఇద్దరు పోలీసుల ముఖాన్ని హ్యాండ్‌కప్స్‌తో పగలగొట్టి వెనక్కిదూకాడు అజాతశత్రు. చాలా వేగంగా అందర్నీ రివాల్వర్‌తో ముందుకు రాకుండా కవర్ చేస్తూ పోలీస్ జీప్‌ని చేరుకున్నాడు.

సీటులోని కానిస్టేబుల్‌ని లాగి కిందపడేసి ఎక్కి కూర్చుని స్టార్ట్ చేశాడు. హ్యాండ్‌కప్స్‌తోబాటు సర్వీస్ రివాల్వర్‌ని అక్కడే కిందపడేసి జీప్‌ని పోనిచ్చాడు. పరుగున వచ్చిన యస్పై తన రివాల్వర్ తీసుకునేలోపలే బుల్లెట్ రేంజ్ దాటి వెళ్ళిపోయింది జీప్.

**ఇంకా ఉంది**




నా శరీర బరువు, రూపం నా సమస్య. మిగిలినవాళ్ళంతా ఎందుకు చర్చిస్తారో అర్థం కాదు. -విద్యాబాలన్, నటి



Scanned with CamScanner

# గురవాయణం

## అప్పు తీసుకొనువాడు వైద్యుడు



అప్పుల కాగితాలపై సంతకాలు పెడుతూ...

చిన్నప్పుడు చదువుకున్న సుమతీ శతకంలో ఓ పద్యంలో, కామా ఎగిరిపోవడంవల్ల 'అప్పిచ్చువాడు వైద్యుడు' అని అందరూ అపార్థం చేసేసుకుని, ఈ రోజుకీ, చాలామంది పేషంట్లు చికిత్సానంతరం, ఫీజు ఇవ్వరు సరికదా-

"ఓ వందుందాదారి ఖర్చులకి" అని అప్పు అడుగుతుంటారు. నన్నడిగితే, అప్పు తీసుకొనువాడు వైద్యుడు అన్నది సబబంటాను. ఆయన మనమధ్యలేరుకానీ, ఉంటే, ముళ్ళపూడిగారు కూడా అవునని అప్పేసుకునేవారు- క్షమించాలి- ఒప్పేసుకునేవారు. తెగ రిచ్ అనుకు(ంటు)న్న అమెరికాలో సైతం- అందరికంటే ఎక్కువ అప్పుల ఊబిలోలోతుగా ఇరుకున్న వాళ్ళెవరంటే వైద్యులే.

మనదేశంలో, చదువు'కొనకుండా' చదువుకుంటే, వైద్యుడేమీ అప్పుచేయనక్కర్లేదు. అంతాప్రభుత్వమే భరిస్తుంది. నేను చదువుకున్నప్పుడు నా సంవత్సరంఫీజుఅక్షరాలా మూడువందల రూపాయలు.

కాకపోతే- మెడికల్ కాలేజీ రోజుల్లో 'చదువేతర కార్యక్రమాలకు' (Extra Curricular activities) బోల్డంత అప్పుచేయాల్సి వచ్చేది. మెడికో statusని నలుగురికీ చూపించడానికి- శంకర్ విలాస్ (Non AC) ఒన్ బై టు కాఫీనుంచి, ఉదయ శంకర్ (AC) లో Fruit Saladకి ఎదగాలంటే- అప్పు తప్పదు కదా! అంతకు ముందే విన్నవించుకున్నట్లు, అ.సి.టి (అమ్మాయిల సినిమా టిక్కెట్లు సంఘం) నడపడానికి, అప్పు అవసరం కదా!!

పదిసార్లలో, ఒక్కసారన్నా,సుధాకర్‌గాడి స్కూటర్‌లో పెట్రోలు నింపడానికి- అప్పు అనివార్యం కదా!! నాలుగురాళ్ళతో స్నేహితురాళ్ళకు, Sanyo Tape Recordలు బహుమతిగా ఇవ్వాలంటే అప్పు అత్యవసరంకదా!!? చాలామంది మెడికోలకి, "ప్రేమాయణంలో పిడకల వేట'కి ధన సహాయం అవసరం. అలాంటి ప్రేమ పెనుతుఫాను బాధితులకి, ఉడతా భక్తిగా, పిడకలకి అప్పు సర్దేవాడిని.

"నువ్వే అడుక్కుంటున్నావు కదరా- నీకు మళ్ళీ ఈ సంఘసేవ ఏంటిరా" అని అప్పుడప్పుడు అంతరాత్మ ప్రశ్నించినా- "అప్పు మనొక్కరికోసమే కాదు. నల్గురికీ పంచాలి" అనే అప్పులమ్మ దేవి ఆశీస్సులతో అందరికోసం నేనే అప్పు చేసేవాడిని. ఫలితం ఎంతమంది ప్రేమికులు, దంపతులు అయ్యారో. అలా కలిపినందుకు చాలామంది దీవించారు. అలా బలిచేసినందుకు ఇంకా చాలామంది శపించారనుకోండి- అదివేరే విషయం. నా అదృష్టం ఏమిటంటే-

నా సొంత ప్రేమాభిషేకానికి, పైసాకూడా అప్పు తీసుకోలేదంటే నమ్మండి. నేను ఎంత ఖర్చుపెడదాం అని ప్రయత్నించినా (నటించినా అన్నది సరైనమాట) తనే అంతా భరించి, నా పుట్టినరోజుకి బట్టలకైనిచ్చించి, చివరికి గుంటూరు, విజయవాడ, రామపోను ఛార్జీలు కూడా తనే చెల్లించి, వడ్డీలేని ప్రేమని అందించిన భవానికి, ఏమిచ్చి 'రుణం' తీర్చుకోగలను...

మరిన్ని వివరాలకు 'పైసా ఖర్చులేని ప్రేమకి పన్నెండు సూత్రాలు' అని నేను రాసిన పుస్తకంలో, "జేబులోలేని డబ్బులు తీస్తున్నట్లు నటించడం ఎలా" అనే చాప్టర్ చదవవలసిందిగా మనవి.

నాకు ఈ అప్పులు చేయడం ఎలా వచ్చిందా అనే సింహావలోకనం చేసుకుంటే వెంటనే దొరికింది సమాధానం. వంశపారంపర్యం. నా పితృదేవుడి వరం. మా నాన్న అప్పుచేయడంలో అందెవేసిన చెయ్యి అని అమ్మ చెప్పేది. కాకపోతే ఆయన అవసరాలకి అప్పుచేసేవాడు. మనం కొంచెం ఎదిగి, ఆర్భాటాలకు అప్పుచేయడం జరిగింది.

అసలుకంటే వడ్డీ ముద్దుఫక్కీలో నాకైతే మా నాన్నకంటే, బాబాయి ఎక్కువ Inspiration. బాబాయి, హైస్కూల్ వయస్సులోనే బజ్జీల బండీ బ్రహ్మయ్యకి ఐదొందలు అప్పుపెట్టి,మా వంశ మర్యాదని పదిరెట్లు పెంచాడు. రోజుకి ఇరవైమంది స్నేహితులకి బజ్జీల భోజనంపెట్టి, వాళ్ళ ఆకలి ఆర్తిని తీర్చిన బాబాయి, తర్వాత పెట్టుబడిలేక పట్టుబడి, రుణం తీర్చలేక దారుణంగా నాన్నతోదెబ్బలుతిన్నాడు. బెల్ట్‌దెబ్బలు తింటూ "ఒరేయ్ నువ్వుకూడా తిన్నావు కదరా బజ్జీలు-నాకే ఎందుకీదెబ్బలు" అంటూ నావైపు సారించిన జాలి చూపులు- నాకింకా గుర్తొచ్చి, గుండె బరువెక్కుతుంది.

పెద్దయి, పెళ్ళయి, సంపాదన మొదలెట్టినాక అప్పులు చేయడం తగ్గిపోతుందిలే అన్న నా ఆశ అడియాస అవ్వడానికి ఆరునెలలు కూడా పట్టలేదు.పూనాలో పి.జి.చేసేటప్పుడు-నాజీతం 800 రూపాయలు.ఇంటద్దె 1000రూపాయలు. అప్పు చేయడానికి, అగంతకుడైనా, అపరిచితుడు అయినా ఓకే. అయినవాళ్ళ దగ్గరమాత్రం, అణాకూడా అర్థించకూడదు అని గట్టిగానమ్మి, నాన్న వాళ్ళదగ్గర, మామవాళ్ళ దగ్గర రూపాయికూడా తీసుకోకుండా, సంసారాన్ని ఈదిన నా ఆదర్శవాదానికి మీరంతా ఇన్స్‌పైర్ అవుతారని నాకు తెలుసు.

ఆ రోజుల్లో సుమేర్‌సింగ్ అని ఓ స్నేహితుడుండేవాడు. వాడికో సిద్ధాంతం, వెయ్యి రూపాయలకంటే ఎక్కువ అప్పు ఎవ్వరికీ ఇవ్వకూడదని.

ఉదయమే వాడి దగ్గర వెయ్యికొట్టించి, స్కూటర్‌కి పెట్రోలు పట్టించి,పెట్రోలు అయిపోయేసరికి, మరిన్ని అప్పులు దట్టించి 'అప్పాలజీ'లో అనతి కాలంలో డాక్టరేట్ సంపాదించేశాను. ఆ తర్వాత ఇంగ్లాండ్‌లో, ఏ తెల్లవాడి దగ్గరా అప్పుచేయలేదు. ఒట్టు. కాకపోతే, క్రెడిట్ కార్డ్ అనే ఓ ప్లాస్టిక్ అప్పు సదుపాయం బాగా అక్కరకొచ్చింది ఆ పదేళ్ళు.

సన్‌షైన్ ఆసుపత్రి పెట్టినాక, డబ్బులే డబ్బులు అనుకున్న నాకు- "తప్పు నాయనా- అప్పులే అప్పులు అన్నది సరైన విషయం" అని అన్ని బ్యాంకులు అర్థమయ్యేలా చెప్పేశాయి. "ఎంతమందికి అప్పు ఉంటే, అంతమంది నీ ఆరోగ్యంకోసం ప్రార్థిస్తారుతమ్ముడూ" అని జ్ఞానోపదేశం చేసిన బ్రదర్ బాబా భాస్కర్ సలహాను మనసా వాచా నమ్మి, మరిన్ని బ్యాంకులతో సంప్రదింపులు జరుపుతున్నాను.

అన్నట్లు మీకెవరికైనా గుండె ద్రవించి, మెదడు ఘనించి, నాకు అప్పు ఇద్దామనే మంచి ఆలోచన వస్తే- నా ఇ-మెయిల్ ద్వారా కనెక్ట్ అవ్వండి.

'అప్పు'డప్పుడు నాక్కూడా రుణవిముక్తుడనవుదామని పిచ్చి కోరికలు వస్తుంటాయి.


'అప్పు'డు మీ 'అప్పు' తీర్చేస్తా.



డా॥ ఎ.వి.గురవారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్, సన్‌షైన్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, guravareddy@gmail.com



Scanned with CamScanner



# బెంగాలీ కోడలు

**₹ 9,999 బహుమతి పొందిన కథ**

సింహప్రసాద్
సెల్ : 98490 61668

అమెరికా వెళ్ళబోతున్నారు సత్యమూర్తీ, సుమతీ. భూతలస్వర్గం చూడబోతున్నందుకు అతడికి పరమానందంగా వుంది. కానామెకి ఎంతో భయంగా, ఆందోళనగా వుంది.

ఆమె భయం విమాన ప్రయాణం గురించి కాదు. కొత్త కోడలితో ఎలా మాట్లాడాలో, ఎలా మసలాలో అన్నదామె బెంగ, దిగులు, బెదురు, సంకోచం.

వారబ్బాయి శేఖర్ నాలుగేళ్ళనుంచి అమెరికాలో వుంటున్నాడు. ఇవతల వీళ్ళు సంబంధంమీద సంబంధం చూస్తూ నానా హైరానాపడిపోతోంటే, ఒకరోజున చల్లగా చెప్పాడు కుమారరత్నం-బెంగాలీ అమ్మాయిని పెళ్ళి చేసుకోబోతున్నట్టు!

దాంతో ఇంట్లో బాంబుపేలింది.సత్యమూర్తి భరతనాట్యం చేస్తే, సుమతి ఏకంగా కథాకళి ఆడేసింది. తిట్లకి, కన్నీళ్ళకి, దెప్పుళ్ళకి,ముక్కు చీదుళ్ళకి- దేనికే అతగాడు లొంగిరాలేదు.

"మా మాటకాదని నువ్వు ఆ పిల్లని పెళ్ళిచేసుకున్నావో మేం నీ పెళ్ళికి రానే రాం..." అంటూ బ్రహ్మాస్త్రం ప్రయోగించింది సుమతి.

అతగాడు ఒక్క మెట్టుకూడా దిగి రాలేదు. జామ్ అంటూ "అమెరికాలోనే పెళ్ళిచేసుకుంటున్నామోచ్" అని చెప్పే జూమ్ లింక్ పంపాడు.

హతాశులయ్యారు. "మనవాడు మంచివాడే. ఆ పిల్లే ఏదో మందుపెట్టి మనవాడ్ని మాయచేసి వుంటుంది" అని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టింది సుమతి. మొదట కాస్త గునిసినా తర్వాత రాజీపడిపోవడానికి సత్యమూర్తి సిద్ధపడ్డాడుగాని ససేమిరా అనేసింది సుమతి.

పెళ్ళిరోజున జూమ్ లింక్ ఓపెన్ చేశాడు సత్యమూర్తి. "అయిందేదో అయింది. శుభమా అంటూ అబ్బాయి పెళ్ళిచేసుకుంటున్నాడు. ఒక్కగానొక్క కొడుకాయె. పెళ్ళిచూద్దాంరా. లేకపోతే పాపం వాడు బాధపడతాడే" అనునయంగా చెప్పాడు.

"మీకు మీ కొడుకు బాధేగాని నా బాధ, నా ఏడుపు పట్టదా.కోడలు పిల్ల బెంగాలీదండీ. ఆవిడగారి మాట, కట్టుబాటు అన్నీవేరండీ..."

"అవన్నీ తరువాత డిస్కస్ చేద్దాంలే... ముందువచ్చి పెళ్ళిచూడు"

ముక్కుచీదుతూనే వచ్చి అతడిపక్కన కూర్చుని



Scanned with CamScanner




## హీరోల కోసం కాదు

చిత్రసీమ హీరోల చుట్టూనే తిరుగుతుంటుంది. స్టార్ హీరోల సినిమాలో ఛాన్సులొస్తేనే హీరోయిన్లు చకచకా ఎదుగుతారు. అందుకే హీరోయిన్లు కూడా వాళ్ళ పేరే జపిస్తుంటారు.

కానీ లావణ్య త్రిపాఠి మాత్రం హీరోల చేతుల్లో ఏం లేదు.. అంటోంది. "అవును... హీరోల చేతుల్లో ఏం ఉండదు. ఏం సృష్టించాలన్నా దర్శకులతోనే. సరికొత్త పాత్రలు వాళ్ళే రాస్తారు.

అలాంటి సినిమాలో అవకాశాల కోసమే నేను కలలుకంటాను. ఫలానా హీరోతో ఓ సినిమా చేయాలి... అని ఎప్పుడూ అనుకోను. ఫలానా దర్శకుడితో పనిచేయాలి అనుకుంటా" అని అసలు సిసలు సీక్రెట్ బయటపెట్టేసింది. తాను పనిచేయాలనుకున్న దర్శకుల పేర్లయితే చాలానే ఉన్నాయట. అవన్నీచెప్పాలంటే...ఓ పేజీ సరిపోదుఅంటోంది.



ఐప్యాడ్‌లో పెళ్ళి తతంగం చూసింది. "సంప్రదాయంగానే పెళ్ళి జరిపిస్తున్నారు. ఆ అమ్మాయి కూడా శ్రద్ధగానే పూజచేస్తోంది చూడు" అన్నాడతడు.

"మీ కోడలు కదా మీరే మురిసిపోండి" మూతి ముప్పై వంకర్లు తిప్పింది సుమతి. పెళ్ళయ్యింది. కొత్త దంపతులు కెమెరా ముందు కొచ్చి ఆశీర్వదించమంటూ వంగి నమస్కరించారు.

'శతమానంభవతి' అన్నాడు సత్యమూర్తి.

ఏదో గొణిగింది సుమతి. భార్యని పరిచయం చేశాడు శేఖర్. ఆమె మొదట బెంగాలీలోనూ, తర్వాత ఇంగ్లీషులోనూ ఏదేదో చెప్పింది. చూసీచూడనట్టు కోడల్ని చూసింది. చెవులు రిక్కించి విన్నాగాని ఆమెమాటలు సుమతికి ఒక్కముక్కా అర్థంకాలేదు.

చేతులు తిప్పుతూ "తనకి ఇంగ్లీషొచ్చని మిడిసిపడ్తోంది చూడండి" అంది.

"మనల్ని మిస్సయ్యామంటోందే" వివరించాడు సత్యమూర్తి. "ఇంకేం. కోడల్ని నెత్తికెక్కించుకోండి!"

"బెస్ట్ విషెస్ చెప్పవే" చెవికొరికాడు.

"ఏ భాషలో చెప్పనండి. నాకు ఇంగ్లీష్ రాదు. ఆవిడకి తెలుగు రాదు. ఇక మూగా, చెవిటివాళ్ళలా సైగలు చేసుకోవాలి. ఈ జన్మకి కోడలితో సరదాగా మాట్లాడే యోగం నాకులేదు" పమిటచెంగుతో కళ్ళొత్తుకుంది.

ఆ తర్వాత శేఖర్ ఎంత ప్రయత్నించినా అతడితో మాట్లాడలేదు.

"నీ పెళ్ళాంతోనే కాదు, నీతోనూ మాటల సంబంధం బంద్" అనేసింది.

సత్యమూర్తి ఎంతగా నచ్చచెప్పినా, కోడలు కన్నీటితో అర్థించినా ఆమె దిగిరాలేదు. తల్లి కోపోద్ధృతి తగ్గేక అనునయంగా వివరించాడు శేఖర్. జ్యోతిర్మయి మంచిది, నెమ్మదైనది, దైవభక్తి కలదని చెప్పాడు.

"నీలాగే శుచీ శుభ్రతలకి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తుంది. నీకులానే పనీపాట వచ్చు. ఒక సారి కలిస్తే చాలు నువ్వు వదలనే వదలవు. నాన్న అయితే అన్నిటా నీకు నకలుగా వుందంటారు" అని పొగిడాడు.

కొంచెం మెత్తబడింది సుమతి.

"మీతోపాటు కలిసి కూర్చుని సత్యనారాయణ స్వామి వ్రతంచేద్దామని ఆగాం అమ్మా. మీరు రాకపోతే మేం చేసుకోం. అది మాకు శుభప్రదం కాదు" అనేశాడు కొడుకు. దాంతో లబలబలాడుతూ దిగివచ్చేసింది. విమాన టిక్కెట్లు పంపమంది.

అమెరికా ప్రయాణం వారంలోకొచ్చేసింది.

"కోడల్తో ఎలా మాట్లాడాలి. ఎలా చెప్పాలి. తను చెప్పేది ఎలా అర్థంచేసుకోవాలి? నాకంతా అగమ్యగోచరంగా వుందండీ" బేలగా అంది.

"ఆ పక్కన అబ్బాయి వుంటాడు. ఈ పక్కన నేనుంటాను. మేం ఇద్దరం అత్తా, కోడళ్ళ మధ్య దుబాసీలుగావ్యవహరిస్తూ మేనేజ్ చేస్తాంలే"

"హవ్వ! కోడలికి చెప్పే అన్ని విషయాలూ మీరు వింటారా!" బుగ్గలు నొక్కుకుంది.

"పోనీ అబ్బాయి ఒక్కడూ వుండగా చెప్పు"

"చాల్లెద్దురూ. నా మానాన నేను చెప్పుకుపోతోంటే ఆవిడగారు వినీ విననట్లు వింటుందా? కుదరనే కుదరదు" ఉక్రోషం తన్నుకొచ్చిందామెకి.

"అది కాదే..." నచ్చచెప్పబోయాడుగాని ఆమె విన్పించుకోలేదు.

"ఈ కడుపులో మోసాను. ఈ చేతుల్తో పెంచాను. అమ్మా అమ్మా అంటూ కొంగు వదలకుండా నా చుట్టూతా తిరిగేవాడు. ఎంత పనిచేశాడో చూడండి. అక్కడ ఉద్యోగంచేసి వెలగబెట్టే అమ్మాయే కావాలంటే, అలాగే చూసిపెట్టేవాళ్ళంగా! కనీసం తెలుగమ్మాయినైనా వెదుక్కోవచ్చుగా.

ఆ బెంగాలీ పిల్ల అషుబుషుమని బెంగాలీ భాషలో మాట్లాడితే పాము బుసబుసలే గుర్తొస్తాయి! ఒళ్ళు కంపరంగా వుంటుంది!"

"సుమతీ, నువ్వు గోరంతని కొండంత చేస్తున్నావేమో అనిపిస్తోంది". "మీకేం ఎంచక్కా ఇంగ్లీషులో కబుర్లు చెప్పుకుంటారు. నవ్వుకుంటారు... వెర్రి ముఖం వేసుక్కూర్చునేది నేనేగా!"

"పోనీ నాలుగు ఇంగ్లీషు ముక్కలు నేర్పుతాను. నేర్చుకోకూడదూ. ఏకంగా అమెరికన్లనే హడలగొట్టేయొచ్చు" నవ్వుతూ అన్నాడు.

"మీరేం నన్ను దెప్పిపొడవక్కర్లేదు. మాది పల్లెటూరు గనుక మీలా చదువుకోలేదు. లేకపోతే మీకన్నా ఎక్కువే చదివేదాన్ని. అబ్బాయికన్నా ముందు నేనే అమెరికా ఎగిరి వెళ్ళేదాన్ని తెలుసా!"


"వావ్. నువ్వంతటి ఘనురాలివేనే. ఏదో నువ్వు నాకు రాసిపెట్టి వుండబట్టి ఆ ఛాన్స్ మిస్సయింది. ఫీలవకు సుమతీ. నెక్స్ట్ జన్మలో బెటర్ లక్..."

ముసిముసిగా నవ్వింది.

కొడుక్కి ఇష్టమయినవన్నీ కొన్నది. వాడి కొలతలు అడిగి రెడీమేడ్ దుస్తులు కొన్నది. డిజైన్ దుప్పట్లు, తువ్వాళ్ళు కొని తెచ్చింది.

"శేఖర్ ఇప్పుడు ఒంటరివాడు కాదు. అన్నీ అబ్బాయికే కొంటున్నావుగాని కోడలు పిల్లకి ఒక్కటీ కొనట్లేదు. చిన్నబుచ్చుకోదూ!"

"ఏమనుకుంటే నాకేంటి. తానేమనుకున్నా నాకు అర్థమయ్యేలా చెప్పలేదు. తను ఏం చెప్పినా నాకు ఒక్క ముక్కా అర్థంకాదు. ఆవిడగారి గోల ఆవిడదే. నా ఘోష నాదే. అయినా ఆ షుషు బుషుల్ని నా కోడలే కాదు!" తీసిపారేసింది. నిస్సహాయంగా చూసిఅన్నాడు సత్యమూర్తి. "పెళ్ళికి కంచి పట్టుచీరలు ఎలాగూ కొనలేకపోయాం. ఇప్పుడు ఒక్కటయినా కొందాం, సంతోషంగా వ్రతానికి కట్టుకుంటుంది"



**గెలిచే అవకాశమున్నవారికి మా పార్టీ టిక్కెట్లు ఇస్తుంది.**

**-ఊమెన్ చాందీ, కాంగ్రెస్ నేత**



Scanned with CamScanner

# పుస్తకం కన్నీరుపెట్టిన వేళ...

సరస్వతీ సేవలో తరించిన గొప్పవారిలో రావి క్రింది రామస్వామి ఒకరు.

విక్రమ్ పబ్లిషర్స్ అధి నేతగా, తెలుగు రాష్ట్రాలలో విస్తరించిన ప్రముఖ వ్యాపారవేత్త ఆయన.

గత నాలుగు దశాబ్దాలుగా విక్రమ్ పబ్లిషర్స్, విక్రమ్ లింక్స్‌ల పేరుతో ఎల్‌కెజి నుండి పి.జి.వరకు వేలాది పుస్తకాలను, గైడ్స్‌ను, పోటీ పరీక్షల బుక్స్‌ను ప్రచురించి విద్యార్థులకు బహుముఖ సేవలందించిన రామస్వామి గారి గురించి విక్రమ్ పబ్లికేషన్స్‌గురించి తెలియనివారు లేనే లేరు.

పబ్లిషింగ్ రంగంలో విక్రమ్ పబ్లికేషన్‌ది త్రివిక్రమావతారం. విద్యార్థులకు కావలసి పుస్తకాలను, ప్రచురించడంతోపాటు, ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్స్‌కు కమిటీపాలకవర్గ అధ్యక్షుడిగా, భావ నారాయణ కళాశాల అధ్యక్షుడిగానూ ఆయన చేసిన సేవలు మరువలేనివి.

పుస్తకాలను అందించడమే కాదు, ప్రతిఏటా విజయవాడలో జరిగే పుస్తక మహోత్సవ నిర్వహణలోనూ ఆయనచేయూత వుంది. ఉన్నతుడు, సహృదయుడు, ఆదర్శప్రాయుడు అయిన రావి క్రింది రామస్వామిగారు కానరాని లోకాలకు తరలి వెళ్ళిపోవడంతో పుస్తకం కన్నీరు పెడుతోంది. ◆



రావిక్రింది రామస్వామి

ఇంటికెళ్తానే అన్నాడు. "ప్రేమా లేదు. గాడిద గుడ్డూ లేదు. వట్టి చేతుల్తో వెళ్ళలేక. అంతే. అద్సరేగానండి, బెంగాలీలకి చేప ముక్క లేనిదే ముద్ద దిగదంటారు. మనమేమో పక్కా శాకాహారులం. వంటా పెంటాఅంతా ఎంగిలి మంగళమేనంటారా!" నిస్త్రాణగా కూలబడి ఆందోళనగా చూసింది సుమతి.

"ఇంకో మూడ్రోజుల్లో అమెరికాలో వుంటాం. మన కళ్ళతో మనం చూద్దాం. చూసింది నమ్ముదాం. అంతదాకా తలా తోకా లేనివి వూహించుకోవద్దు. అయినా అబ్బాయికి లేని అభ్యంతరాలు మనకెందుకోయ్" "వాడు అమెరికా గాలికి మారిపోయి కక్కా ముక్కాకి అలవాటుపడ్డాడేమోనని నా అనుమానం. వాళ్ళిద్దరూ మొదటగా ఏదో రెస్టారెంట్‌లోనే కలుసు కున్నామని చెప్పాడు, గుర్తుందా?"

"ఈకకి ఈక, తోకకి తోక లాగకోయ్. ఏదేదో వూహించుకుని బెంబేలుపడేకన్నా చూశాక ఒక అభిప్రాయానికి రావడం మంచిది కదా"

"ఏవిటో. కాబోయే కోడలి గురించి ఎన్ని వూహించుకున్నాను. ఎన్ని వూసులు చెప్పాలి. ఎన్ని పనులు నేర్పాలి. ఎన్ని జాగ్రత్తలు చెప్పాలి-

అని ఎన్నిసార్లు అనుకున్నానో లెక్కేలేదు. ఇప్పుడు నా కొడుక్కి ఈ పనులు ఇష్టం, ఆ కూరలు ఇష్టం, ఈ పిండి వంటలు ప్రీతి, ఇలా వుంటే నచ్చుతుంది అని చెప్పడానికి లేకుండా చేశాడు ఆ భగవంతుడు. నా పూజలూ, పుణ్యాలూ ఏ ఏట్లో కలిశాయో!" గాఢంగా నిట్టూర్చింది.

ఎయిర్‌పోర్టుకెళ్ళబోతోంటే బంధుమిత్రులు వచ్చి అభినందించారు. విమానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏకరువుపెట్టారు.

సుమతి అన్నగారేకంగా క్లాస్ పీకాడు. "నీకసలే ముక్కు మీదుంటుంది కోపం.కోడలంటే ఎంత ఇష్టం లేకపోయినా ఎలావోలా సర్దుకుపో... నీ కోపం, అయిష్టత కంట్రోల్లో వుంచుకో.

కోడలు బాధపడితే కొడుకు బాధపడతాడు. కోడలు సంతోషిస్తే కొడుకుకీ సంతోషమే కదా.

ఈ వయస్సులో వాళ్ళ సుఖసంతోషాలు గాక మనకింకేం కావాలి చెప్పు. ఇష్టంలేని పనులు చేసినా సరే నోరుజారకు సుమా"

"అయ్యో రామా. నేను పొగిడినా, తిట్టినాచెవిటి వాడి ముందు శంఖం ఊదినట్టేరా అన్నయ్యా. ఆ పిల్లకు తెలుగు అన్నపదమే తెలీదు. నాకేమో బెంగాలి వాసన కూడా తెలీదు.

"ఆ పిల్లకి మన చీరకట్టు వచ్చో రాదో ఎవరికి తెలుసు!" "రాకపోతే నువ్వు నేర్పుదువుగాన్లేవే. నువ్వు చీర కడితే చక్కగా వుంటుందని పెళ్ళికూతుళ్ళకి నీతోనే చీరకట్టిస్తుంటారుగా!"

మౌనంగా ఉండిపోయింది. ఓ గంట పోయాక, "అబ్బాయికి కొని వాడి పెళ్ళానికి కొనకపోతే అబ్బాయి చిన్నబుచ్చుకుంటాడు.

పోనీ ఒక చీరకొందామండీ" అంది. ఆ వెంటనే నల్లి సిల్క్స్‌కి లాక్కుపోయి రెండు పట్టుచీరలు, నాలుగు ఫ్యాన్సీ చీరలూ కొనిపించేసింది సుమతి.

"మొదటిసారిగా కోడలి దగ్గరికెళ్తూ గాజులు పట్టుకెళ్ళకపోతే ఏం బావుంటుందండీ. ముత్తైదువకి పసుపు, కుంకాలు, పూలే అష్టైశ్వర్యాలు!" అంది.

అతడ్ని మరి మాట్లాడనివ్వకుండా చార్‌మినార్ చుడీ బజార్‌కి తీసుకెళ్ళి నాలుగు డజన్ల రకరకాల గాజులు కొన్నది. సుల్తాన్‌బజార్లో రంగుల బొట్టు బరిణె, బొట్టుబిళ్ళలు, తలకి పెట్టుకునే కొత్త రకాల క్లిప్పులూ, రబ్బరుబ్యాండ్లూ కొనేసింది. ఆర్టిఫిసియల్ పూలు కొంటోంటే తోడికోడలు కనిపించింది.

"అబ్బో. కొత్త కోడలికోసం చాలా మోసుకు వెళుతున్నావే. ఎన్ని కేజీల రసగుల్లాలు పట్టుకెళ్తున్నావక్కా" సుమతి ముఖం ఎర్రబడింది.

"పది కేజీలు.. ఏకంగా కలకత్తానుంచి తెప్పించాను" అంది దురుసుగా. "ఏదో పరిహాసానికంటే, అలా పెడసరంగా మాట్లాడతా వేంటక్కా"

"నీ గురించి నాకూ తెలీదూ! మా కోడలు బెంగాలీదని నువ్వేం దెప్పక్కర్లేదు. నా కోడలు పక్కా ఇండియన్.24 క్యారట్ల బంగారం.బాగా గుర్తుపెట్టుకో"

స్కూటరెక్కేక "మరదల్ని అలా కరిచేశావేంటోయ్. తనేంకాని మాట అందనీ. బెంగాలీ కోడలని నువ్వేఅస్తమానూ ముఖం చిట్లిస్తావుగా!"అన్నాడు సత్యమూర్తి.

"నా కోడలు. నా ఇష్టం. ఒకటి కాదు వెయ్యి అంటాను. అనుకుంటాను. అలాగని ఆ చుప్పనాతీ అంటే ఎలావూరుకుంటాను?" నవ్వుకున్నాడతను.

"అంటే అన్నదిగాని సమయానికి భలే గుర్తుచేసిందండీ. బెంగాలీలకి రసగుల్ల అంటే ఎంతో ఇష్టం కదా. పెద్ద స్వీట్సు షాపుకి పోనివ్వండి"

రసగుల్లాతోపాటు నిల్వవుండే ఐదురకాల బెంగాలి స్వీట్లు కొని "అమెరికాకి తీసుకెళ్ళాల"ని చెప్పి రసం కారకుండా చక్కగా ప్యాక్ చేయించింది. "కోడలు వూసెత్తితే రుసరుసలాడతావు గాని, లోపల ఇంత లావు ప్రేమ వుందోయ్"



మీడియా పెరగటంతో ప్రతి చిన్నవిషయాన్ని పెద్దదిచేసి చూపిస్తున్నారు. - ఆమని, నటి



పట్టభద్రుల నియోజక వర్గ ఓటింగ్‌లో 21 వేల చెల్లని ఓట్లు పడటం బాధ అనిపిస్తోంది. -సురభి వాణీదేవి, తెలంగాణ ఎం.ఎల్.సి.

ఇక ఇంగ్లీషులంటే ఇప్పటికీ నేను ఏబీసీడీలే అనుకుంటాను. అంచేత నేనేమీ అనన్లే. అనాలనుకున్నా అనలేను. ఒకవేళ అన్నా ఆమెకేమీ అర్థంకాదు.

కంఠశోష తప్ప ఫలితం ఏమీ వుండదులే. వున్న నాలుగురోజులూ తపస్సు చేస్తున్నట్టు ముక్కు మూసుకుని ఒక మూలన కూర్చుంటాను. వాళ్ళు నవ్వితే నవ్వి, మర్యాదగా వెనక్కొచ్చేస్తాను" అంది తడిసిన కళ్ళు తుడుచుకుంటూ సుమతి.

ఆమె గుండెల్లో ఎంత వేదన సుళ్ళు తిరుగుతోందో సత్యమూర్తికి అర్థమయింది. సానుభూతిగా చూశాడు.

"కోడల్తో మంచీ చెడూ మాట్లాడటానిగ్గాని, కష్టసుఖాలు చెప్పుకోవడానిగ్గాని వీలే లేకుండా చేశాడు కనికరంలేని దేవుడు!" అంది విమానం ఎక్కేక.

"ఇంక కోడలు సంగతి వదిలెయ్. మొదటిసారిగా విమానం ఎక్కాం. దేశం ఎల్లలు దాటి ఆకాశమార్గాన ఎగిరిపోతున్నాం. ఎంజాయ్ డియర్. అమెరికాలో కోడలే కాదు, చూడాల్సినవీ,ఆనందించాల్సినవీ చాలా చాలా వున్నాయి. అవన్నీ అబ్బాయి చూపిస్తాడు. మనం ఒళ్ళంతా కళ్ళుచేసుకుని చూసొద్దాం"

"అంతే లెండి. అంతకుమించి ఏం చేయగలం. ఎవరికెంత ప్రాప్తమో అంతే దక్కుతుంది. తక్కువ నోములు నోచి ఎక్కువ కావాలని పాకులాడితే వస్తుందా నా పిచ్చిగానీ!"



నల్లజాతి, ఆసియా ఖండాల వారిపై అమెరికాలో జరుగుతున్న క్రూర హింసలకు బాధ్యులైనవారిని శిక్షించాలి. -మిషెల్లే బాచెలెట్, యు.ఎన్. మానవ హక్కుల చీఫ్

"ఇకనైనా ఆ పిచ్చి ధోరణి కట్టిపెట్టు. అసలు మనకు ఇష్టంలేని పెళ్ళిచేసుకున్నాననీ, మనం దగ్గర లేకుండా పెళ్ళిచేసుకున్నాననీ అబ్బాయి కుమిలిపోతున్నాడు. మనం వెళ్ళి వాడిని ఆనందపెట్టాలిగాని మరింత బాధపడేట్టు చేయకూడదు" మందలింపుగా అన్నాడు సత్యమూర్తి.

అతడి వంకోసారి చూసి, కళ్ళు తుడుచుకుని, బిగుసుకుపోయి కూర్చుంది ఒక మాటామంతీ లేకుండా. విమానం దిగి బ్యాగేజ్ తీసుకుని ఎయిర్ పోర్టులోంచి బయటపడ్డారు.

శేఖర్ ఇంత ముఖంతో ఎదురొచ్చాడు. వెంటనే వంగి పాదాలనంటి నమస్కరించాడు.

"బెంగాలీల్లా పాదధూళి తీసుకుంటున్నాడే నీ కొడుకు. వీడిమీద కోడలి ప్రభావం బాగా పడింది" కన్నుగీటి నవ్వాడు సత్యమూర్తి.

"చాల్లెద్దురూ" అని కసిరి, కొడుకుని హత్తుకుంది. "ఈ సంప్రదాయం నాకు బాగా నచ్చింది నాన్నా"

"భాషలు వేరైనా భారతీయ సంస్కృతి ఒక్కటేరా. పెద్దల్ని పూజించాలి. గౌరవించాలి. నాకూ బాగా నచ్చిందొరేయ్" అంటూ భార్యవంక ఓరగాచూశాడు. సంబరంగా నవ్వుకొంటోంది.

ఆమె కళ్ళు ఎవరికోసం వెదుకుతున్నాయో అర్థమై చిన్నగా నవ్వుకున్నాడు. బ్యాగులు ఒకచోటుకి చేర్చి -

"మీరిక్కడే వుండండి. కారు తీసుకొస్తాను" అంటూ శేఖర్ వెళ్ళాడు.

"మీ కోడలు మహారాణి మనకి స్వాగతం చెప్పడానికి రాలేదు చూడండి"

"విమానంలో ఏం తిన్నామో ఏమో ననివంట ఏర్పాట్లు చేస్తోందే మోనే"

"చేపలకూర వండటానికా?"

"సుమతీ!" బాధగా చూడగా ముఖం తిప్పేసుకుంది. "ఎంత సముదాయించుకుందామన్నా సాధ్యం కావట్లేదండీ. గలగలమంటూ అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడాల్సిన కోడలితో...!"

"అదిగో అబ్బాయి కారు?" మాట మార్చాడు. కారెక్కి సత్యమూర్తి ప్రయాణ విశేషాలు చెబుతోంటే, పరిసరాలు అబ్బురంగా చూస్తూనే అన్యమనస్కంగా వుంది సుమతి.

ఇంటికెళ్ళారు. బెల్ కొట్టగానే తలుపుతీసింది జ్యోతిర్మయి. అత్తమామలకు హారతిచ్చి ఆహ్వానించింది. లోపల అడుగుపెట్టగానే పాదధూళి స్వీకరించింది. "నూరేళ్ళు సుమంగళిగా చల్లగా వర్ధిల్లమ్మా" దీవించింది సుమతి.

"నాకు మీ ఆశీస్సులు లభించాయి. ఆ భాగ్యం చాలు"

ఇద్దరూ తుళ్ళిపడ్డారు. ఆశ్చర్యంగా, అపనమ్మకంగా చూశారు.

"నువ్వు తెలుగులో మాట్లాడావా, నాకలా విన్పించిందా?" వింతగా చూస్తూ అడిగింది సుమతి.

"నీతో బాగా కలిసిపోవాలని పట్టుబట్టి తెలుగు నేర్చుకుందమ్మా" చెప్పాడు శేఖర్.

పరమానందపడిపోయింది సుమతి.

"మా అమ్మే మా తల్లే. నాతో మాట్లాట్టానికని తెలుగు నేర్చుకున్నావా!

ఈ అత్తంటే నీకెంత ఆపేక్ష తల్లీ!" ఆనంద భాష్పాలు జలజలరాలిపోతోంటే అంది.



## పదకొండేళ్ళ తరువాత

ఆషిక్ బనాయా... పాటతో అప్పట్లో ఓ ఊపు ఊపేసింది తనుశ్రీదత్తా. ఆ ఒక్క పాటతో పది హిట్లకు సరిపడా మైలేజీని సంపాదించేసింది.

అయితే... ఆ మెరుపు ఆ ఒక్కసారే. ఆ తరువాత డీలా పడిపోయింది. తెలుగుతో సహా దాదాపు అన్ని భాషల్లోనూ సినిమాలు చేసినా, తగినంత గుర్తింపు రాలేదు. దాంతో బాలీవుడ్ వదిలి వెళ్ళిపోయింది. విదేశాల్లో స్థిరపడింది.

తన కెరీర్ ఇంకా అయిపోలేదని, సెకండ్ఇన్నింగ్స్ మొదలెట్టడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించింది తనుశ్రీ. నిజానికి తనుశ్రీ గ్లామర్ ఏమాత్రం చెక్కు చెదరలేదు. ఇప్పుడు ఇంకాస్త హుషారుగా కనిపిస్తోంది. అప్పటిలానే గ్లామర్ త్రలు వేస్తారా? అంటే "ఏం ఎందుకు వేయకూడదు.నాకేం తక్కువ' అని హొయలుపోతోంది. ఏం తక్కువకాదు. వయసేకాస్త ఎక్కువ.మరి ఈ ముదురువయసులో తాను ఇదివరకటిలా మెప్పించగలదా? అనేదే పెద్ద ప్రశ్న.

"నేను బెంగాలీ అమ్మాయినైనా, తెలుగువారి కోడల్ని అత్తయ్యా" అమాంతం కోడల్ని వాటేసుకుంది.

"నా కోడల్ని చూశారా. మేలిమి బంగారం.

ఈ జ్యోతిర్మయి మనింటి జ్యోతిఅండీ"భర్తకి పోజుకొట్టింది సుమతి.



Scanned with CamScanner

# ఈ వికాసం ఎంతో



తమిళ, తెలుగు సినీతార రెజీనా కెసెంద్రా తొమ్మిదేళ్ళ నాడే శివ మనస్సులో శృతికి సీమా అవార్డు అందుకున్నది.
నవ్వితే నవరత్నాలు జిమ్మినట్లుండే రెజీనాకు ఎందుకో కాని సరైనబ్రేక్ దొరకలేదు. ప్రస్తుతం చేతిలో అయితే సినిమాలసంఖ్య బాగానే వుంది. కైవల్య, ట్విస్ట్, పార్టీ, కసడ టబర చిత్రాలు చేస్తున్నది. ఆమెతోఇంటర్వ్యూ విశేషాలు:

**మీ తొలి క్రష్ జ్ఞాపకాలు ఏవైనా ఉన్నాయా?**

(నవ్వేస్తూ) నేను ఫోర్త్ స్టాండర్డ్‌లో ఉన్నప్పుడు మా పక్కింట్లో నా బాయ్‌ఫ్రెండ్ ఉండేవాడు. తన దగ్గర కరాటే క్లాసులు నేర్చుకున్నాను. నాకంటే ఓ ఏడాది పెద్ద. నా స్కూల్ ఫ్రెండ్స్‌తో కొందరితో ఇప్పటికీ టచ్‌లోవున్నాను. ఒక్కొక్కరు పెళ్ళిళ్ళు చేసేసుకుని సెటిల్‌అవుతున్నారు. నేను సినిమాలతో బిజీ.

**ఇటీవల కాలంలో సినీ ప్రయోగాలు బాగా చేస్తున్నారేమో?**

అవుననే చెప్పాలి. సంఖ్యలో ఎక్కువ సినిమాలు







Scanned with CamScanner

# ఆనందదాయకం



చెయ్యాలన్న కోరిక నాకు లేదు. ఏడాదికిఐదారు సినిమాలు చెయ్యమని సలహాలు ఇచ్చేవారు లేక పోలేదు. ఇరవైలలో ప్రయోగాలు చెయ్యలేను కదా.

**సినీపరిశ్రమలో మార్పులగురించి మీ అభిప్రాయం?**

జనరల్‌గా చూస్తే వికాసం చెందుతున్నది. అన్ కన్వెన్షనల్ సినిమాల విషయంలో తమిళ పరిశ్రమ ముందున్నది. తెలుగు పరిశ్రమకూడా అనుసరిస్తున్నది. అదంతా ఎప్పుడూ కూడా ఫిల్మ్‌మేకర్లపై ఆధారపడి వుంటుంది.

వాళ్ళు మార్పుకు అనుకూలంగా ఉంటే, మార్పు వస్తుంది. సినిమా బావున్నప్పుడు ప్రేక్షకులు దేన్నైనా స్వీకరిస్తారు.



ఇప్పుడు మనం పెద్ద బడ్జెట్ కన్నడ చిత్రాలను చూస్తున్నాం. ఓయ్ సినిమా కోసం నా జుట్టు షేవ్‌చేసుకోవడాన్ని నేను గర్వకారణంగా భావిస్తున్నాను.

**కమర్షియల్ సినిమాలకు దూరమా?**

అదేం కాదు. ప్యాకేజ్ బావుంటే అవి కూడా చేస్తాను.

**వరుసగా గ్రేరోల్స్‌చేశావన్న భారంవుందా?**

పూర్తి క్యారెక్టర్‌లోకి ప్రవేశించడం అంటే వైట్, బ్లాక్, గ్రే అన్నది కథ బావున్నంత కాలం ఆలోచించాల్సిన విషయం కానే కాదు.

**దక్షిణాది పరిశ్రమలో మీకు వచ్చిన మార్పు ఏంటి?**

చిన్న, పెద్ద నటీనటులందరూ కలిసి పనిచెయ్యగలగడం. సరైన సామర్థ్యం ఉందనుకుంటే అందరూ కలిసి పనిచేస్తున్నారు. పెద్ద దర్శకులు, కొత్తవారు అంతా కలుస్తున్నారు.

**మహిళాప్రాధాన్య సినిమాలగురించి ఏమంటారు?**

మహిళా ప్రాధాన్యంగల సినిమాలను తియ్యడం, వాటిని ప్రేక్షకులు ఆదరించడం చాలా సరదాగా వుంది.

నయనతార, అనుష్క, సమంత, త్రిష వంటి వారు ఈ మార్పు తీసుకువచ్చారు. ఇంతకు ముందు తారలకు హీరోయిన్‌గా కాల పరిమితి కేవలం ఐదేళ్ళే వుండేది.

ప్రతి శుక్రవారం కొత్తముఖాన్ని కోరుకునేవారు. ఎవరితో కలిసి పని చేస్తున్నామన్నదానిపైనే మార్కెట్ విలువ ఆధారపడి వుండేది. నేను పెద్ద హీరోతో కలిసి సినిమా ఎందుకు చెయ్యడం లేదు అంటే అది నా చేతిలో వుండదు కదా. ఇప్పుడా పరిస్థితులు చాలా భాగం మారిపోయాయి అంటూ ముగించింది రెజీనా.


**అయినపూరి సుజాత**





Scanned with CamScanner

సీరియల్



# టార్గెట్... షాడో

మధుబాబు

రవి అస్తమించని మహాసామ్రాజ్యం తమదని ప్రకటించుకున్న బ్రిటీష్ పాలకులు అడుగుపెట్టక ముందు భారతదేశంలో వున్న చిన్న చిన్న సంస్థానాల మాదిరి మయన్మార్‌లో కూడా వుండేవి చిన్న చిన్న రాజ్యాలు అనేకం. కాలక్రమంలో మటుమాయం అయిపోయాయి వాటిలో చాలా భాగం.

దట్టమైన అడవులు, ఎత్తయిన కొండలు, ఊహించటానికి వీలుకానంత వేగంతో ప్రవహించే వాగులమధ్యన కొనప్రాణాలతో కంటిన్యూ అవుతున్నాయి వేళ్ళమీద లెక్కపెట్టదగినవి నాలుగయిదు.

అటువంటి రాజ్యాలలో ఒకటి ఇన్ ఇన్ వూ. సి.ఐ.బి ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్‌లో తూర్పు దేశాలగురించి,వాటి నాగరికతలగురించి గంటలు గంటలు ఉపన్యాసాలిచ్చి తనకు పిచ్చి ఎక్కించిన ప్రొఫెసర్ మల్‌హోత్రా మాటలువెంటనే గుర్తుకువచ్చాయి షాడోకి.

"మారుతున్న దేశ కాల పరిస్థితులతోపాటు ఇన్ ఇన్‌వూ పాలకుల పద్ధతులు కూడా మారిపోతూవస్తున్నాయి. పాతకాలపు దుస్తుల్ని వదిలేసి, ఆధునికమైన వస్త్రధారణ మొదలయింది. భాష కూడా మారిపోయింది.

కాని వారి ముఖంమీద చిన్నతనంలోనే ముద్రించబడే చిన్న పచ్చబొట్టు మాత్రం మారలేదు.విచ్చుకున్నసంపెంగ పూవుమాదిరి కనిపించే ఆ గుర్తు ఇప్పటికీ అలాగే నిలబడిపోయింది"

గుహలోనుంచి వెలుపలికి పోకుండా మొదట్లోనే నిలబడి కనులు చిట్లించుకు చూసిన షాడోకి స్పష్టంగా కనిపించాయి అప్పుడెప్పుడో ప్రొఫెసర్ మల్‌హోత్రా బ్లాక్‌బోర్డుమీద చాక్‌పీస్‌తో గీసి చూపించిన ఆ దేశపు గుర్తులు.

బంగ్లాదేశ్ బోర్డర్స్ దగ్గర వున్నాడు తను. ఎక్కడో దుజుకూ అడవులలో ఎవరితోనూ సంబంధ బాంధవ్యాలు లేకుండా ఒంటరిగా జీవించే ఇన్ ఇన్ వూ దేశీయులు అంత దూరం రావాల్సిన అవసరం ఏమొచ్చింది?

"ఎవరు? చాటునుంచి మమ్మల్ని చూస్తున్నది ఎవరు?'' ఉన్నట్లుండి బిగ్గిరిగా అడిగాడు కొత్తగా వచ్చినవారిలో ఒక మనిషి. అడగటంతో ఆగలేదు. అర్జంటుగా బయటికి తీశాడు, తన దుస్తుల్లోనుంచి ఒక రివాల్వర్‌ని.

ఎగిరి వెనక్కిదూకి అతని గురికి అందకుండా జాగ్రత్తపడాలని అనుకున్నాడు షాడో.ఆ ఆలోచన కార్యరూపంలోకి రాకముందే, మెరుపు తీగెమాదిరి కదిలింది అతన్ని చెట్లతోపులోంచీ ఆ బండరాళ్ళలోకి లీడ్‌చేసిన యువతి.

"తొందరపడకండి. పరాయివారు ఎవరూ లేరు ఇక్కడ. మీకు అపకారం తలపెట్టేవాళ్ళు కూడా లేరు'' అంటూ అతన్నాపి గుహ లోపలికి చూసింది.

"నక్కి నక్కి చూసింది చాలు, బయటికి వచ్చి ముఖాన్ని చూపించు...'' అని పిలిచింది. వెనక్కి జంప్‌చేసి ప్రమాదంనుంచి తప్పించుకోవాలనే కోరికను వెంటనే వదిలేసి, గుహ వెలుపలికి పోయాడు షాడో.


"మా రక్షణలో వున్న మనిషి ఇంకా కొద్దిసేపట్లో తన దారిన తాను వెళ్ళిపోతాడు...'' సూక్ష్మంగా అతన్ని పరిచయం చేశాడు ఆ గుంపుకు నాయకత్వం వహిస్తున్న వృద్ధుడు.

"ఎప్పుడో వెళ్ళటం దేనికి? ఇప్పుడే పొమ్మని చెప్పండి'' దురుసుగాఅన్నాడు కొత్తగా వచ్చినవాళ్ళల్లో ఇంకో మనిషి.

తమ గుంపుకు వాళ్ళు ఆఫర్‌చేస్తున్న మొత్తాన్ని, ఇతర ఇన్సెంటివ్స్‌ని దృష్టిలో పెట్టుకుని, అతని మాటల్ని నిర్మొహమాటంగా గౌరవించటం జరుగుతుందని అనుకున్నాడు షాడో. అతిదారుణంగా తప్పిపోయింది అతని అంచనా.



Scanned with CamScanner



"మా రక్షణలో వున్నవారిని ఎప్పుడు అవతలకి పంపాలో మాకు తెలుసు. అది మేము తీసుకోవలసిన నిర్ణయం. మేము ఏం చెయ్యాలో మీరు చెప్ప కూడదు. క్షణంకూడా ఆలస్యం చెయ్య లేదు గుంపు నాయకుడు. ఖంగుమం టున్న కంఠంతో గట్టిగా చెప్పేశాడు.

కళ తప్పింది దురుసుగా మాట్లా డిన మనిషి ముఖం. తలవంచుకుని మౌనంగా వుండిపోయాడు.

"మీ నియమాల్నిగురించి పూర్తిగా తెలియకపోవడంవల్ల మా సహచరుడు తొందరపడి మాటతూలాడు. అందుకు మన్నింపు కోరుకుంటున్నాడు.

మీరు మా అభ్యర్థననుగురించి బాగా ఆలోచించి సమాధానం చెప్పవలసిం దిగా వేడుకుంటున్నాను" అతనికిబదు లుగా తను మాట్లాడాడు మరో మనిషి.

"తెల్లవారనీయండి... సమాధానం చెపుదాము. అంతవరకూ విశ్రాంతితీసు కోండి..." అంటూ చేతుల్ని ఊపాడు వృద్ధుడు. వెంటనే లేచి నిలుచున్నారు గుంపులో ఒకపక్కగా వున్న నలుగురు స్త్రీలు. "తీసుకుపోయి తిండి ఏర్పాట్లు చూడండి. తెల్లవారే సమయంలో చలి గాలులు విజృంభిస్తాయి. కప్పుకోవటా నికి కంబళీలు ఇవ్వండి..." అని ఆదే శించాడు వృద్ధుడు.

అతని నిర్ణయం ఎలా వుండబోతున్న దోనన్న టెన్షన్ కొట్టవచ్చినట్లు కనిపి స్తోంది ఆ కొత్తగా వచ్చినవారి కనుల్లో. తలలు వంచుకుని అవతలికి అడు గులు వేశారు వాళ్ళు.ఆ స్త్రీలు చూపిం చిన మార్గంలో నడిచి, అక్కడికి వంద అడుగుల దూరంలో వున్న ఇంకో గుహ లోకి పోయారు.

తనకు కూడా ఇంకో గుహలోకి పోయి విశ్రాంతి తీసుకోమంటా రేమోనని అనుకుంటున్న షాడోకి వెంటనే తగిలింది చిన్న షాకు.

"తన్నులాటలు, తుపాకీ కాల్పులు చూసిన మనిషివి. చంపటానికి వస్తున్న దుర్మార్గులనించి తప్పించుకోవటానికి ఎటువంటి గుండెదిటవు వుండాలో తెలి సినవాడివి. రా... మాతోపాటు కూర్చో" అంటూ ఆహ్వానించాడు వృద్ధుడు.

వారి వారి ఆంతరంగిక వ్యవహా రాలగురించి తెలుసుకోవాలన్న కోరిక గాని, ఇంట్రస్టుగాని తనకు లేదని చెప్ప టానికి ప్రయత్నించాడు షాడో.

మాట అతని నోటినుంచి బయటికి రాకముందే, గబుక్కున అతని చేతుల్ని పట్టుకుని బర్రున ముందుకు లాగారు ముగ్గురు స్త్రీలు. భుజాలమీద చేతులు వేసి, బలంగా అదిమి, అతి బలవం తంగా కూర్చోబెట్టారు.

## జరిగిన కథ

7

షాడోని ఖతం చేసి అతని బాడీనప్పగించు, అప్పుడు నమ్ము తాం అంటారు అబూబకర్‌తో సుప్రీమ్ కమాండ్ సభ్యులు.తనని రెచ్చగొట్టిన గంగారాంమీద,చెబ్బీ మీద చేయిచేసుకుంటాడు అబూ బకర్. చేతనైతే వెళ్ళి మా గురువు గారిని కొట్టు, నీ సంగతి తేలు తుందని షాడో గురించి అబూ బకర్‌తో అంటాడు చెబ్బీ.

బుల్లెట్ల వర్షం ఆపేసిన ఆ దుండ గులు ఈసారి ఏకంగా గ్రైనేడ్స్ విసరడం మొదలు పెట్టేసరికి తనున్న చోటునుండి తనతోపాటు ఉన్న యువతితో పారిపోతాడు షాడో.

బుల్లెట్ల దెబ్బకు గాలిలోకి లేచిన ఓ చిన్నరాయి ఓ ఉడుత శరీరంలోకి దిగి అది కీచుమని అరుస్తుంది.గాయ పడ్డ దాన్ని అందుకుని పరుగులు పెడతాడు షాడో. ఆ యువతితోసహా ఓ కొండవాగులోకి దిగి శత్రువుల బారి నుండి తప్పించుకుం టాడు. అతనికి ఆ యువతి, ఆమె తాలూకు వృద్ధుడు మంచి ఆతిథ్యాన్నిస్తారు. ఉడుత షాడోకి బాగా మచ్చిక అవుతుంది.

షాడో నిద్రనుండి లేచేసరికి ఓ నలుగురు ఖరీదైన మనుషులు వచ్చి తండాలోనివారికి ఏదో చెప్పి ప్రతి నెలా పది లక్షలు, ఆహార సామాగ్రి పంపిస్తామని ఆశపెట్టడం గమనిస్తాడు. ఇక చదవండి.



Scanned with CamScanner



## పెళ్ళయ్యాక తొలి దెబ్బ

ఇండస్ట్రీలో సెంటిమెంట్లు ఎక్కువ. ఎందుకంటే, పెళ్ళయ్యాక అదృష్టం కలిసొచ్చిందా లేదా? అనేది చూస్తారు. ఎన్టీఆర్, అల్లుఅర్జున్ లాంటి స్టార్ హీరోల విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కథానాయికల వంతొచ్చింది. కాజల్‌కి ఇటీవలే పెళ్ళయ్యింది.

శ్రీమతి కాజల్‌గా విడుదలైన తొలి సినిమా 'మోసగాళ్ళు' కాజల్‌కు గట్టి షాక్ ఇచ్చింది. విష్ణుకి అక్కగా నటించిన కాజల్‌కి అనుకున్న ఫలితం రాలేదు. గ్లామర్ పాత్రలో మెప్పించడం కష్టమే. కానీ ఇలాంటి పద్ధతైన పాత్రలోనూ మార్కులు కొట్టేయడం అనుకున్నంత సులభంకాదు. పెళ్ళయ్యాక తన పాత్రల ఎంపికలో కాజల్ మరింత జాగ్రత్తగా ఉండాలన్న విషయాన్ని ఈ 'మోసగాళ్ళు' రిజల్ట్ బైటపెట్టింది.

"ఇన్ ఇన్ వూ రాజవంశంలో ఆధిపత్యపోరు ప్రారంభమైంది. రాజకుటుంబంలో లుకలుకలు మొదలయ్యాయి. రాజుగారి భార్యని, పెద్దకొడుకుని, ఇద్దరు కూతుళ్ళని ఎవరో హత్య చేసేశారు.

రాజు వృద్ధుడు అయ్యాడు. ఒకే ఒక కూతురు ఆఖరిగా జన్మించిన పద్నాలుగు సంవత్సరముల బిడ్డ, అతనితరువాత సింహాసనం అధిష్ఠించాలి..." అని అందరివంకా చూస్తూ చెప్పాడు వృద్ధుడు.

"ఆ బిడ్డను కూడా మట్టుబెడితే వారసులు లేకుండా ఒంటరి అయిపోతాడు వయసు ముదిరిన రాజు" అని కూడా చెప్పాడు.

"ఇప్పుడు మనం చేయవలసింది ఏమిటి? కాపాడవలసింది రాజునా?" అని అడిగాడు ఒక మగమనిషి.

"కాదు. ఆయన కూతుర్ని"

గంభీరంగా తలలు ఊపుతున్న మగవాళ్ళని, వారి స్త్రీలను చూసి, తను కూడా వారి మాదిరిగానే తల ఊపాలని అనుకున్నాడు షాడో. కాని ఎందుకనో ఆ పని చేయలేకపోయాడు. అతని పక్కనే కూర్చుని వున్నవారు ఎవరూ గమనించలేదుగాని, అతన్ని చెట్లతోపులోనుంచి తీసుకు వచ్చిన యువతికి మాత్రం తెలిసిపోయింది.

"ఏమిటి నీ అనుమానం?" అడిగింది వెంటనే.

"ఇన్ ఇన్ వూ రాజవంశంలో సింహాసనం అధిష్ఠించాలంటే కనీసం పదహారు సంవత్సరాల వయస్సు వచ్చివుండాలని ఎవరో చెపుతుంటే నేను విన్నాను. మీరు ఆ పిల్లను ఇంకో రెండు సంవత్సరాలు కాపాడాలి. ఒకవేళ ఆ రాజు ఈ లోపలే బక్కెట్ తన్నేస్తే?" అడిగాడు.

"వయస్సు వచ్చేవరకూ మంత్రులే రాజ్యాన్ని పరిపాలిస్తారు. తరువాత మాత్రమే సింహాసనాన్ని అప్పగిస్తారు" అన్నాడు వృద్ధుడు.

"అప్పుడు మీరు ఆ పిల్లతోపాటు మంత్రుల్ని కూడా కాపాడాలి. రాజవంశాన్ని నాశనం చేస్తున్నవాళ్ళు ఎవరో గాని, చేతులు ముడుచుకు కూర్చోరు" అన్నాడు షాడో.

అతను చెప్పదలచుకున్నది ఏమిటో తనకు అర్థం అయినట్లు, క్షణంకూడా ఆలస్యం చేయకుండా తల ఊపాడు వృద్ధుడు. "ఇప్పుడు మమ్మల్ని ఏం చేయమంటారో చెప్పు. విషయం నీకు పూర్తిగా అర్థం అయినట్లు నాకు తెలిసిపోయింది" అన్నాడు.

"పది లక్షలకు, పదిహేను లక్షలకు ఒప్పుకోకండి-మీ గుంపు మొత్తం అక్కడికి పోవాలి... మీకు అందరికీ ప్రత్యేకమైన వసతి ఏర్పాట్లు జరగాలి. రాజుగారితోపాటు ఆ వంశానికి చెందినవారందరినీ మీ రక్షణలోకి తీసుకోవాలి..." తడుముకోకుండా చెప్పాడు షాడో.

"తరతరాలుగా దేశదిమ్మరుల మాదిరి తిరుగుతున్నాము మేము. ఒకే ప్రదేశంలో కుదురుగా కూర్చునే అవకాశం వస్తోంది" సాలోచనగా అన్నాడు వృద్ధుడు.

"మంచి అవకాశం వదులుకోవటం మంచిది కాదు..." అంటూ కూర్చున్న చోటినుంచి లేచాడు షాడో. అదే సమయంలో బండరాళ్ళ మధ్యలోనుంచి పరుగుపరుగునొచ్చింది ఒక యువతి.

"వచ్చేస్తున్నారు.... వాగును దాటి అందరూ ఇటుగా వచ్చేస్తున్నారు..." ఎక్కడా ఆగకుండా వేగంగా వచ్చింది కాబోలు, ఆయాసముతో వగరుస్తూ రిపోర్టు చేసింది. చెట్లతోపులో గ్రనేడ్స్ విసిరిన మీరుగనుక వాగునుదాటి బండరాళ్ళవైపు వస్తే- హెచ్చరించటంకోసం నియమించబడిన నైట్‌గార్డు ఆమె.

"సిద్ధంకండి... మన సామాగ్రినంతా సర్ది మూటలు కట్టండి..." తడుముకోకుండా ఆర్డర్ ఇచ్చాడు వృద్ధుడు.

అవసరం అయితే అందరూ కలిసి ఆ ప్రదేశాన్ని వదిలి మరో సురక్షిత స్థలానికి వెళ్ళిపోవటానికి రెడీ అవబోతున్నారని తెలిసిపోయింది షాడోకి.

"ఆగండి... మీరెవరూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి..." గుహలోకి పోయి మరోసారి నిద్రకు ఉపక్రమించాలనే మాటను వదిలేసి బిగ్గరిగా చెప్పాడు షాడో.

"వస్తున్న వాళ్ళ దగ్గర ఎటువంటి ఆయుధాలు వున్నాయో మీరందరూ చూశారు. వాళ్ళు కేవలం నా ఒక్కడి కోసమే తారాట్లాడుతున్నారని కూడా మీకు తెల్సు. ఇది నాకు సంబంధించిన సమస్య.నేనే పరిష్కరించుకుంటాను. నన్ను బోర్డర్ దాటించటంవరకే మీ బాధ్యత... అది ఎప్పుడో తీరిపోయింది" అంటూ ఈసారి గుహలోకి పోలేదు. బండరాళ్ళవైపుకు నడిచాడు.

"చూస్తూ చూస్తూ నిన్ను ఆ రాక్షసులకు బలి ఇవ్వటం మాకు బాధగా వున్నది" అన్నాడు వృద్ధుడు.

"బలికావటానికి నేను కాళ్ళు చేతులు చచ్చుపడిన వాడిని కాదు. మీరు బాధపడవలసిన అవసరం లేదు" అంటూ వున్నట్లుండి పరుగు మొదలుపెట్టాడు షాడో.

"అరెరే... అతను ఆ ఉడతను వదిలేసిపోతున్నాడు.." ఉన్నట్లుండి అన్నది ఒక యువతి.

ఆరు బ్యాటరీల సహాయంతో పని చేసే ఒక పొడుగాటి టార్చిలైటును పట్టుకుని గుహలోకి పోయింది షాడోని చెట్లతోపులోనుంచి తీసుకువచ్చిన యువతి. అంతకుముందువరకూ అతను పడుకునివున్న ప్రదేశంలో గాని, ఆ చుట్టుపట్ల ఉన్న చిన్నచిన్న మూటలదగ్గరగాని ఆమెకు కనిపించలేదు ఆ చిన్ని ప్రాణం.

"చీకటిపడగానే అది తన దారిన తను వెళ్ళిపోయివుంటుంది. సందేహం అనవసరం..." ఆమెకు చెప్పాడు గుహ ఎంట్రన్స్‌లో నిలబడిన వృద్ధుడు.

**కాంగ్రెస్ పార్టీలో నేను ఒక పాత్ర కలిగివున్నా... అది నేను బాగా నమ్మే భావజాలానికి సంబంధించినది.**

-రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ నేత





Scanned with CamScanner

టార్చిలైటును ఆఫ్‌చేసి గుహ వెలుపలికి వచ్చేసింది ఆ యువతి. సరిగ్గా అప్పుడే వినబడటం మొదలైంది రైఫిల్స్ మోతలు. పదిక్షణాలు కూడా గడవక ముందే గుండెలు జలదరించేటట్లు వినవచ్చాయి గ్రనేడ్స్ బద్దలైన చప్పుళ్ళు.

"తప్పించుకోగలిగాడా? తల్లక్రిందులైపోయాడా?" తనలోతను అనుకుంటున్నట్టు పైకే అన్నాడు ఒక మగమనిషి.

"పెద్ద జాదూగర్... అంత తేలికగా తల్లకిందులు కాడు. ఏదో మెలికపెట్టే ఉంటాడు..." తనకు తెలియకుండానే సమాధానం ఇచ్చింది ఆ యువతి.

రెండు అడుగుల మందం, ఆరడుగుల పొడవు ఉన్నది వాగు ఒడ్డున షాడోకి కన్పించిన ఒక చెట్టుమొదలు. నీటి ఉరవడికి ఒడ్డు విరిగిపడిపోయినప్పుడు అది కూడా జలప్రవేశం చేసి ఒకచోట స్థిరంగా ఇరుక్కుపోయివుంది.

రెండో ఆలోచన చేయకుండా దాన్ని పైకి ఎత్తి బలంగా విసిరేశాడు షాడో. వేగంగా పోయి వాగు మధ్యభాగంలో పడింది అది. దబ్బుమని వినవచ్చింది శబ్దం. చివ్వున పైకి లేచాయి నీళ్ళు.

"అడుగో... అడుగడుగో... దూకేశాడు నీళ్ళలోకి" బిగ్గరిగా అరిచి, ఒక గ్రనేడ్‌ని అటుకేసి విసిరాడు ఒకమనిషి. తన రైఫిల్‌ని అటుకేసి తిప్పి ఫైరింగ్ మొదలుపెట్టాడు ఇంకో వ్యక్తి.

చాలా వేగంతో ప్రవహిస్తున్నాయి నీళ్ళు. నురుగులు కక్కుతున్నాయి. గ్రనేడ్ల దెబ్బకు మరింతగా అల్లకల్లోలమైపోయాయి. మునుగుతూ, తేలుతూ, అలల ఉన్నతికి ఎగిరెగిరిపడుతూ వెళ్ళిపోతోంది షాడో విసిరిన చెట్టుమొదలు.

"వదిలిపెట్టద్దు. వెంటపడవలసిందే. ప్రాణాలు కోల్పోయినాసరే, మనం ఆ శరీరాన్ని స్వాధీనపరుచుకోవాల్సిందే. పదండి" పెద్దకంఠంతో ఆర్డర్స్ ఇచ్చాడు ఒక దృఢకాయుడు.

రైఫిల్స్‌ని తమ సహచరులకు ఇచ్చి నీటిలో దూకారు కొందరు. వాగు ఒడ్డునే వున్న బండలమీదినుంచి ఎగిరెగిరి దూకుతూ నీటివాలుకు ప్రయాణం ప్రారంభించారు మిగిలినవారు.

"తన సహచరులు నలుగురుఇచ్చిన రైఫిల్స్‌ని భుజాలకు తగిలించుకుని, గ్రనేడ్స్ వున్న సంచీని జాగ్రత్తగా పట్టుకుని, అందరికంటే ఆఖర్న బయలుదేరాడు ఒక మనిషి. వంకరటింకర్లుగా వున్న మూడు బండల్ని అధిగమించబోతుండగా, అతని రెండు పాదాల్ని పట్టుకున్నాయి రెండు చేతులు. అదిరిపడి కిందికి చూసిన అతనికి కనిపించాడు షాడో. ఆ బండల్ని చాటుచేసుకుని వెల్లికిలా పడుకునివున్నాడు.

"ఇక్కడ ఉన్నాడు... ఇక్కడే ఉన్నాడు. రండి అందరూ... వెనక్కిరండి" బిగ్గరిగా అరుస్తూ, తన చేతుల్లోని గ్రనేడ్స్ సంచీని షాడోమీద పడవేయబోయాడు ఆ మనిషి.

"నీకు మతిమందగించింది బ్రదరూ... గ్రనేడ్స్ నా ఒక్కడినే బలితీసుకోవు. నాతోపాటు నిన్ను కూడా ముక్కలు ముక్కలు చేసేస్తాయి..." అంటూ తను పట్టుకున్న అతని పాదాలను బలంగా గుంజాడు షాడో. గ్రనేడ్స్ సంచీని వదిలేసే వ్యవధిలేకపోయింది. దానితోపాటు తను కూడా దభేలున బండలచాటుకు పడి పోయాడు అతను. ఒక బండకు కొట్టుకోబోయిన సంచీని సుతారంగా పట్టుకున్నాడు షాడో. అదే ఊపులో వాగుమధ్యలోకి విసిరేశాడు.

అతని గుండెలమీదపడి, ఆ అదటుకు ఆటంబాంబు శబ్దంచేసి నట్లు భయంకర శబ్దంచేస్తూ బద్దలయిపోవాల్సిన ఆ మారణాయుధాలు కాస్తా నిరపాయకరంగా వెళ్ళిపోయాయి నీటి అడుగు భాగానికి.

తన పట్టులోనుంచి బయటపడటానికి ప్రయత్నిస్తూ, తమకు కావాల్సిన మనిషిని గురించి అందరికీ తెలిసేటట్లు అరుస్తున్న ఆ మనిషి నోటిమీద పిడికిలితో బలంగా పొడిచాడు షాడో.

కరెంట్ షాక్‌కొట్టినట్లు అయింది కాబోలు- ఠక్కున మూతబడిపోయింది అతని నోరు. "వాగు వడ్డున వున్నాము బ్రదరూ. ఈ ప్రవాహం చేస్తున్న శబ్దం నీ అరుపుల్ని డామినేట్ చేసేస్తుంది. నీ గోల ఎవరికయినా వినబడిందేమో ఒకసారి చూసుకో..." అతని మెడను బిగించి పట్టుకుని, బండలమీదికి ఎత్తుతూ చెప్పాడు షాడో.

లావుపాటి ఇనుప సమ్మెట ఏదో వచ్చి తన నోటికి తగిలినట్లు విపరీతమైన పెయిన్‌తో వివశుడైపోతున్నాడు ఆ మనిషి. ఐనాసరే కనులు చిట్లిస్తూ నీటివాలుకు చూశాడు.

వెనుకా ముందు చూసుకోకుండా పరుగులు తీస్తున్నారుకాబోలు- అతనికి కనిపించనంత దూరం వెళ్ళిపోయారు అందరూ.

"అర్థం అయింది కదా పరిస్థితి... ఇప్పుడు మనం ప్రశాంతంగా మాట్లాడుకోవచ్చు..." అంటూ అతన్ని వడ్డున వున్న బండలదగ్గర్నించి కొంచెం ఇవతలికి లాక్కుపోయాడు షాడో.

"నీ పని అయిపోయింది. నీ ఆయుష్షు తీరిపోయే టైముదగ్గరికి వచ్చేసింది. తెల్లారినతర్వాత నువ్వు చచ్చి శవమై

## 'రాధిక' రాదిక

తెలుగువారికి పరిచయమైన బాలీవుడ్ పేర్లలో రాధికా ఆప్టే ఒకటి.కానీ తెలుగులో రెండు మూడు సినిమాలు చేసినా మళ్ళీ ఇప్పట్లో ఇక్కడకు వచ్చే ఆలోచనలతోమాత్రం లేదు.

ఆ సంగతి అలా ఉంచితే ఈ చెన్నై చిన్నది ఈ మధ్య తెగ ఫోటోషూట్స్ చేస్తోంది. ఒక్కో షూట్‌తో కుర్రాళ్ళ మతులు షూట్‌చేసేసి పేల్చిపారేస్తోంది. రాధికా... రాధికా అని కలవరించడం కుర్రకారు వంతైతే, తెలుగులోకి రాదిక... రాదిక అనుకోవడం నిర్మాతల వంతు అయింది. అయినా వర్మ సినిమాలో చేసింది, బాలయ్య బాబుతో చేసింది, ఇంక ఎందుకు చేయదో అన్నదిమాత్రం ఆమెకే తెలియాలి.





మహిళలకు ఇచ్చేది
ఉచిత తాయిలం కాదు...
వారి సేవలకు
గౌరవభృతిమాత్రమే.
-కమలహాసన్, ఎమ్.ఎన్.ఎమ్. నేత



Scanned with CamScanner

పోవటం జరుగుతుంది'' పళ్ళుబిగిస్తూ బెదిరించాడు ఆ మనిషి.

"యువ్వార్ కరెక్ట్ బ్రదర్... మనం చేసే పనిమీద మనకు నమ్మకం వుండి తీరాలి... అపనమ్మకంతో చేసే ఏ పనీ సక్సెస్ అవదు..." అంటూ జేబులు తడుముకున్నాడు షాడో- సిగరెట్ ప్యాకెట్‌కోసం.

అది అంతకుముందే ఎందుకూ పనికిరాకుండా పోయినందువల్ల అవతల పారేయటం జరిగిందని గుర్తుకువచ్చి, నాలుక కొరుక్కుంటూ చేతిని వెనక్కితీసుకోబోతుండగా తగిలింది చిన్న షాకు. ముందు కాళ్ళమధ్య తలను పెట్టుకుని, రబ్బరుబంతిమాదిరి ముడుచుకుపడుకునివుంది ఉడత.

అనుకోనివిధంగా జేబులోకి వచ్చిన చేయి తనను డిస్టర్బ్ చేసినట్లుంది- కసుక్కున కొరికింది. తేలు కుట్టినట్లు జివ్వుమంటున్న చేతివేళ్ళను విదిలిస్తూ పళ్ళు బిగించాడు షాడో.

"నువ్వు నన్ను వదిలిపెట్టి వెళ్ళిపోయావనే అనుకున్నాను.నీ బాధ తప్పిపోయిందని సంతోషించాను.నువ్వు నా జేబులో కాపురం పెట్టావా?'' అంటూ దాన్ని బైటికి లాగబోయాడు.అతని అటెన్షన్ డైవర్ట్ అయిందని అర్థంచేసుకున్నాడు అతనికి దొరికిపోయినమనిషి. నేలకుకొట్టిన రబ్బర్‌బంతిమాదిరి పైకి లేచి, పక్కకు పరిగెత్తబోయాడు.

సున్నితంగా, సుతారంగా నడుము పట్టుకుని, నెమ్మదిగా బయటికి తీస్తున్నాడు షాడో- జేబులోనుంచి బయటికి రావటానికి నిరాకరిస్తున్న జీవాన్ని.

జాగ్రత్తలన్నిటినీ గాలికి వదిలేశాడు. రెండవ చేత్తో ఆ మనిషి పాదాన్ని పట్టుకోబోయాడు. అప్పటికే ఒక మూరెడు దూరం అవతలికెళ్ళిపోయాడతను.

ఆలస్యం చేస్తే అతను మరింత అవతలికి వెళ్ళిపోవడం తెలిసిపోయింది షాడోకి. తనకు తెలియకుండానే, కుడి చేత్తో బయటికి తీస్తున్న ఉడతను పలుగు రాయిమాదిరి అతనిమీదికి విసిరాడు. అదే ఉడత తన కుడిపాదం బూటుకు అడ్డంగా బిగించి వున్న డాగర్‌ని బయటికి లాగాడు.

"చచ్చానురోయ్...చచ్చిపోయాను బాబోయ్'' అని అరుస్తూ, మోకాళ్ళమీద కూలబడిపోయాడు ఆ మనిషి.

తను డాగర్‌ని విసరకముందే అతను కూలబడిపోవడం ఏమిటో అర్థంకాలేదు షాడోకి. ఒకే ఒక అంగలో అతన్ని చేరుకుని కళ్ళు చిట్లించాడు.

ముందు కాళ్ళతో అతని పెదవుల్ని బిగించి పట్టుకుంది ఉడత. అతని ముక్కును తన మునిపళ్ళతో భయంకరంగా కొరుకుతోంది.

"దాహం వేస్తోంది గంగూ... నాలుక పిడచకట్టుకుపోతోంది'' ఉదయం ఎనిమిదిగంటల సమయంలో వున్నట్లుండి గంగారాంకి చెప్పాడు చెబ్బీ.

"పిశాచాలమాదిరి కళ్ళు కూడా కదపకుండా కాపలా కాస్తున్నారుగా. అడుగు వాళ్ళని..." అని సమాధానం ఇచ్చాడు గంగారాం.

"ఇంత బతుకూ బతికి ఆఖరికి ఈ చంచాగాళ్ళని నీళ్ళు అడగటమా? నాలిక ఊడిపోయినాసరే అడగనుగాక అడగను'' కచ్చగా అన్నాడు చెబ్బీ.

"ఓరి పిచ్చి నా చెబ్బీగాడా... భాగవతం ఎప్పుడు వినలేదా?'' అని అడిగాడు గంగారాం.దాహంతో నాలికఎండిపోవటానికి, భాగవతానికి సంబంధం ఏమిటో చెబ్బీకి సమఝవలేదు.

"ఓరిపిచ్చోడా... వసుదేవుడు అంతటివాడు... మన కృష్ణభగవానుడికి తండ్రి అయినటువంటివాడు- గాడిద కాళ్ళు పట్టుకున్నాట్ట ఒక సందర్భంలో. ఆ పెద్ద మనిషికంటే గొప్పోళ్ళమా మనం?''

"అంతేనంటావా? ఈ గాడిదల్ని బతిమాల్సిందేనంటావా...?'' అసలు విషయం అర్థమయిన చెబ్బీ అడిగాడు సాలోచనగా. "తప్పదు బే... గురువుగారు వచ్చేసరికి మనము ఫుల్లు కండిషన్‌లో ఉండాలి. ఏమాత్రం తేడావచ్చినా మన టాపులు లేచిపోతాయి..." అని చెప్పాడు గంగారాం.

"అరేయ్... చంచాగాళ్ళలారా... నీళ్ళు ఇవ్వాలన్న కనీసపు ఆలోచన కూడా చేయటం లేదేంటిరా మీరు? నాస్తా లేదు. చాయ్ లేదు. నీళ్ళయినా పోయండిరా మా ముఖాలమీద'' గది గుమ్మందగ్గర గోడకు ఆనుకుని నిలబడిన నలుగురు దృఢకాయులను చూస్తూ కచ్చగా అన్నాడు చెబ్బీ.

"అరిచి కేకలు పెట్టావంటే నీళ్ళు కాదు... నిప్పులు పోస్తాను మీ ముఖాల మీద'' కోపంగా సమాధానం ఇచ్చాడు ఒక దృఢకాయుడు.

"పొయ్యరా... పొయ్యి చూస్తాను... చెబ్బీగాడినిరా నేను. ఠాకూర్ రాంచంద్ బాడీగార్డ్‌ని. నీలాంటి చచ్చుముఖాల్ని చూసి చెడ్డీలు తడుపుకుంటానని అనుకుంటున్నావా?'' అడిగాడు చెబ్బీ.

పళ్ళు బిగించి ఒక అడుగు ముందుకేశాడు ఆ మనిషి.


**ఇంకా ఉంది**




కోవిడ్‌తో వ్యవసాయానికి ఇబ్బందుల్లేవు... వ్యవసాయం బాగా అభివృద్ధి చెందింది.

-చింతల గోవిందరాజులు
నాబార్డ్ ఛైర్మన్





Courtesy : B+VE

# చియాగింజలు

సన్నగా, చిన్నచిన్నగా తెలుపు, నలుపు రంగులు కలగలిసి వుండే చియాగింజలు ఇటీవలి కాలంలో అత్యంత ప్రాచుర్యం పొందాయి.

వీటిలో నిండివుండే శక్తిని శరీరం నేరుగా గ్రహిస్తుంది. విభిన్నరుచుల దృష్ట్యా చియాగింజల్ని ఆహారంలో వివిధమార్గాల్లో భాగం చేసుకోవచ్చు.

స్మూథీలు, జ్యూస్‌లు, పెరుగుల్లో కలుపుకోవచ్చు లేదా సలాడ్లలో పొడికొట్టి కాని, యథాతదంగా కాని జల్లుకోవచ్చు. అన్నం, సాస్‌లు, సూప్‌లు, కూరలు, బ్రెడ్, చపాతీలు వంటి వాటిలో కలపడంద్వారా ఆహారంలో భాగం చేసుకోవచ్చు.

## ఆరోగ్య ప్రయోజనాలు

ఈ చిన్నిగింజల్లో అనేక పోషకాలుంటాయి. పీచు, ప్రోటీన్లు, క్యాల్షియం, మెగ్నీషియం, మ్యాంగనీస్ మొదలైనవి లభిస్తాయి. వీటిలో పీచు సమృద్ధిగా వుంటుంది కాబట్టి, వీటిని తిన్న తర్వాత ఎక్కువసేపు కడుపునిండిన భావన వుంటుంది. దీనివల్ల క్యాలరీల బరువు తగ్గుతుంది. జీర్ణప్రక్రియ బావుంటుంది.

అధిక రక్తపోటును తగ్గించడంలోనూ చియాగింజలు ఉపకరిస్తాయి. దీనివల్ల గుండెజబ్బుల రిస్కూ తగ్గుతుంది. క్రమంతప్పకుండా ఈ గింజల్ని ఏదో ఒక రూపంలో తీసుకుంటుంటే ఎముకలు దృఢంగా వుంటాయి. వీటిలో క్యాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, ప్రోటీనుపుష్కలంగా వుండడమే ఇందుకు కారణం. చియాగింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని కూడా మెరుగుపరుస్తాయి.

రక్తంలో చక్కెరస్థాయిలను క్రమ బద్ధీకరిస్తాయి. చియాగింజలపొడికి చిక్కబరిచే గుణం ఉన్నందువల్ల బేకింగ్ పదార్థాల్లో గుడ్లకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవచ్చు.

### బరువు తగ్గుదల :


శారీరక బరువును తగ్గించడంలో బాగా ఉపకరిస్తాయి. ఇందుకు వీటిలోని పీచుస్థాయిలే దోహదపడతాయి.వీటినితీసుకోవడంతోపాటు, ఇతరత్రాఆరోగ్య పూరిత ఆహారం తింటూ, చక్కని జీవనశైలిని అనుసరించడంద్వారా మంచి ఫలితాలు వుంటాయి.

### లాభ నష్టాలు :

చియాగింజల్లో బహుళప్రయోజనాలు ఉన్నప్పటికీ, తగు మోతాదులో తీసుకోవడం అవ సరం. అధికంగా తింటే ఉదరంలో నొప్పి, మలబద్ధకం, డయేరియా, వాయువు ఏర్పడడంవంటి జీర్ణసంబంధిత సమస్యలు తలెత్తే అవకాశాలుంటాయి. అధిక పీచు వున్నందున ఈ సమస్యలువస్తాయి. వీటిని ఎక్కువగాతిని, సరిగ్గా నీరుతాగకపోతే మలబద్ధకంసమస్య ఏర్పడుతుంది.

- ఇన్‌ఫ్లమేటరీ వ్యాధులుగలవారు తగుమాత్రంగా తినాలి. మింగడంలో సమస్యలున్నవారు కూడా జాగ్రత్త వహించాలి.కొన్నిసార్లు చోకింగ్ అయ్యే అవకాశాలుంటాయి.
- చియాగింజల్లో అల్ఫా-లినోలెనిక్‌యాసిడ్(ఎఎల్ఎ) ఉంటుంది. ఇదో రకం ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్. సాధారణంగా ఈ యాసిడ్స్ గుండెకు, జ్ఞాపకశక్తి మెరుగుదలకు బహుళ ప్రయోజనాలు అందిస్తాయి. ముందు కొద్దికొద్ది మోతాదులో మాత్రమే ఆరంభించి, క్రమంగా పెంచుకోవాలి.

### చియా డిటాక్స్



**కావాల్సిన పదార్థాలు :** రెండు టేబుల్ స్పూన్లు చియాగింజలు, ఒక టీస్పూన్‌తేనె, రెండు టీస్పూన్లు నిమ్మరసం.

**తయారుచేసే విధానం :** పదార్థాలన్నీ కలిపి, ఫ్రిజ్‌లో కనీసం అరగంట వుంచి, బాగా కలిపి చల్లగా తినాలి. ◆



### ఓట్‌మీల్ విత్ చియాసీడ్స్

**కావాల్సిన పదార్థాలు :** అరకప్పు ఓట్స్, ఒక కప్పు స్కిమ్డ్‌మిల్క్, అరకప్పు పెరుగు, ఒకటేబుల్ స్పూన్ ఖర్జూరముక్కలు, ఒక టీస్పూన్ చియాగింజలు, పావుకప్పు పండ్లముక్కలు.

**తయారుచేసే విధానం :** ఓట్స్, పాలు, పెరుగు బాగా కలుపుకోవాలి. ఖర్జూరముక్కలు, చియాగింజలు వేసి బాగా కలపాలి. రెండుగంటలు ఫ్రిజ్‌లో పెట్టాలి. సర్వింగ్ గ్లాసుల్లో పోసి, పండ్లముక్కలు కలిపి, చల్లగా సర్వ్ చేయాలి. ◆



Scanned with CamScanner

# కదిలే బొమ్మల కబుర్లు

Review

## అరణ్య

### అడవి కాచిన వెన్నెల

ప్రగతి పేరుతో, బతుకు పేరుతో మనిషి ప్రకృతిపై గొడ్డలి ఎత్తి, తనకు తానే గోరీ కట్టుకుంటున్నాడు. ఈ సంగతి అందరికీ తెలుసు. కానీ ఎవరికి వారే ఇది తమ పని కాదన్నట్లు బతికేస్తున్నారు. ఇంటి ఆవరణలో చెట్లకు స్థలం వుంచితేనే, చెట్లు పెంచితేనే ప్లాన్ అప్రూవల్ అన్న చిన్ననిబంధన పెడితే చాలు పరిస్థితి మారిపోతుంది.

ప్రభుత్వానికి సోషల్ ఫారెస్ట్రీమీద వందలాది కోట్లు మిగులుతాయి. కానీ ఇవన్నీ జరిగేవి కాదు. ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే ఈ వారం 'అరణ్య' అనే సినిమా విడుదలయింది. చెట్టును, పిట్టను, అడవిని,అందులోని జంతువులను ప్రేమించే మనిషి కథ. నిజానికి ఫారెస్ట్ మేన్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి కథ. ఈ సినిమా కథేంటీ అంటే... "సిటీకి పక్కనే (అలా అని మనం అనుకోవాలి) కొన్ని వందల ఎకరా లను అడవికోసం దానంచేస్తారు భూపతి అలియాస్ అరణ్య (రానా) తాత ముత్తాతలు.

పక్షుల భాష, జంతువుల భాష నేర్చుకుని అక్కడే బతికేస్తుంటాడు. ఇలాంటి నేపథ్యంలో ఆ భూమిని తప్పుడు డాక్యుమెంట్లతో తీసుకుని ఓ భారీ టౌన్‌షిప్ నిర్మించాలనుకుంటాడు మంత్రి కనకమేడల.


దానిని ప్రతిఘటిస్తాడు అరణ్య. టౌన్ షిప్ చుట్టూ 60 కిలోమీటర్ల గోడ కట్టేస్తారు.

దాంతో ఏనుగులకు మంచినీరు లేకుండా పోతుంది. ఇలాంటి వ్యవహారం చివరకు ఏ పరిస్థితికి దారితీసింది అన్నది మిగిలిన సినిమా. అరణ్య సిని మాకు అన్నీ వున్నాయి.

కానీ హీరోరానా శహభాష్ అనిపించుకునే మంచి నటన అందించాడు. సాంకేతికంగా బలమైన ప్రతిభ సినిమాలో తొంగిచూసింది.సీజి వర్క్‌లు అద్భుతంగా వున్నాయి. దర్శకుడికి ప్రకృతి మీద, ఏనుగుల మీద కన్సెర్న్ వుంది. కానీ ఇవన్నీ కలిసి ఓ మంచి సినిమా మారేందుకు వీలయినంత స్పాన్ వున్న కథ లేదు.

దర్శకుడు కిందా మీదా అయిపోయి చేసిన హడావుడి కనిపిస్తుంది తప్ప అదేమీ ప్రేక్షకులను కూర్చోపెట్టడానికి సరిపోయేది కాదు.

పైగా ఎమోషనల్ డాక్యుమెంటరీ మాదిరిగా తయారైన సినిమాలో ఫన్ కోసం జోడించిన 'గజరాజు' సినిమా కామెడీ ఆర్టిఫిషియల్‌గా మారింది.



## హమ్మయ్య పెళ్లైపోయింది

కథానాయికలకు క్రికెటర్లతో లింకు కడుతూ వార్తలు సృష్టించడం మీడియాకు అలవాటైన పనే. ఇలాంటి గాసిప్పులకు అనుపమా పరమేశ్వరన్ కూడా బాధితురాలే. క్రికెటర్ బూమ్రాతో తాను సన్నిహితంగా మెలుగుతోందని, ఇద్దరికీ పెళ్ళి ఫిక్సయిపోయిందని చాలా కాలంనుంచి వార్తలు వండివారుస్తున్నారు గాసిప్ రాయుళ్ళు.

ఈ ప్రశ్న అనుపమకి ఎదురైన ప్రతీసారీ 'అలాంటిదేం లేదం'టూ సమాధానం చెప్పేది. ఇప్పుడు ఆ బాధకూడా తప్పింది. ఎందుకంటే, బూమ్రాకి పెళ్ళయిపోయింది. కాబట్టి... అనుపమకి ఈ ప్రశ్ననుంచి మినహాయింపు లభించినట్టైంది.

కాకపోతే... ఇకనుంచి బూమ్రాకి పెళ్ళయిపోయిందని బాధపడుతున్నారా' అంటూ మరో కొత్త ప్రశ్న... ఆమెకు ఎదురుకావొచ్చు. దానికీ తన దగ్గర సమాధానం రెడీగా పెట్టుకునేవుంటుంది. ఎందుకంటే తెలివైన అమ్మాయికదా...? ◆



## సోనాల్‌కు స్వాగతం

అప్పుడప్పుడూ... టాలీవుడ్‌కి అతిథిలా వస్తుంటుంది సోనాల్ చౌహాన్. కావల్సినంత గ్లామర్ కురిపించడానికి రెడీగానే ఉన్నా,ఎందుకనో... ఈ అమ్మడి వైపు దృష్టిసారించలేదు దర్శక నిర్మాతలు.

ఓ సినిమాలో కనిపిస్తే... ఓ యేడాది పత్తా లేకుండా పోతుంది. పారితోషికం విషయంలో బెట్టు చేయకపోయినా, అందాల ఆరబోతకు అడ్డుచెప్పకపోయినా... సోనాల్‌ని కనికరించడంలేదు.

అయితే ఇప్పుడు మళ్ళీ సోనాల్‌కి స్వాగతం అందింది. 'ఎఫ్ 3'లో తనకో పాత్ర దక్కిందట. ఐతే ఇది కథానాయికకి తక్కువ, వ్యాంపు పాత్రకు ఎక్కువ అన్నట్లు సాగే పాత్రట. ఈ సినిమాతో అయినా తన టాలెంట్‌ని నూటికి నూరుశాతం ఆవిష్కరించుకోవాలని తపనపడుతోంది సోనాల్. 2021లో కనిపిస్తోంది... మళ్ళీ పునఃదర్శనం ఎప్పుడో...? ◆





అడవికోసం పాటుపడే హీరో, అడవిలో నివశించే జనాలు, నక్సలైట్లు, ఏనుగులు, విలన్ ఇలా అన్ని దినుసులు వున్నాయి. కానీ వంటకమే సరిగ్గా కుదర లేదు. సినిమా తొలిసగం ప్రారంభంకావడమే తెలుగులో లయన్ కింగ్ లెవెల్ సినిమా చూపిస్తున్నట్లు ప్రారంభం అవుతుంది. కానీ ఆ ఆరంభంనుంచే సినిమా సీరియస్ నోట్‌తో మొదలవుతుంది.

పేరుకు ఈ జనరేషన్ హీరో కథ అయినా,టార్జాన్ లేదా మొగిలి టైపులా వుంటాడు. అలాగే ప్రవర్తిస్తుంటాడు. మాట్లాడుతుంటాడు.

ఆఖరికి ఢిల్లీ వెళ్ళినా అదే తరహా. ఎమోషనల్ కంటెంట్‌తో ప్రారంభమైన దగ్గరనుంచి ఇంటర్వెల్ వరకు అదే విధంగా సాగుతుంది. హీరో మీద, అతగాడి ఉద్యమంమీద విలన్ ప్రయోగించే ఎత్తుగడలు అన్నీ పాత వాసనే. కొత్తగా అనిపించవు.

ద్వితీయార్ధం ప్రారంభమయ్యాక, కేవలం వృధా, ఎమోషనల్ సీన్లతో కథను సాగదీశారు. క్లైమాక్స్‌కు వచ్చాక లాజిక్‌లను గాలికి వదిలేసి నానా హంగామా చేశారు. ఎవరో ప్రైవేటు బిల్డర్ (అతను మంత్రి అయితే కావచ్చు) నిర్మించే టౌన్‌షిప్ ఓపెనింగ్‌కు ప్రధానమంత్రి రావడం ఏమిటో?

కాసేపు కొండకోనల్లో, లోయల్లో టౌన్‌షిప్ నిర్మిస్తున్నట్లు చూపిస్తారు. కానీ కొన్నిసార్లు టౌన్ పక్కనే వున్నట్లు చూపిస్తారు. అంత లోయల్లోకి ప్రధాన మంత్రి హెలికాప్టర్‌పై వస్తారని ఓసారి అంటారు.



రోడ్‌మార్గంలో వస్తున్నారని మరోసారి అంటారు.ఆదినుంచి జరిగిన అంత ఫైట్ ఫలించదు కానీ చివర్న చేసిన చిన్నధర్నా వైరల్ అయిపోయి, ప్రాజెక్టును ప్రధానమంత్రి క్యాన్సిల్ అనడం ఏమిటో?

మొత్తంమీద అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్న సామెత మాదిరిగా సకల హంగులు వున్నా, ప్రేక్షకు డిని రెండున్నరగంటలు సినిమాలో లీనం అయ్యేలా చేయడంలో మాత్రం విఫలమైంది అరణ్య.

ప్లస్‌పాయింట్స్...
రానా నటన
నిర్మాణ విలువలు
సాంకేతిక విలువలు

మైనస్‌పాయింట్స్...
సరైన స్క్రిప్ట్ లేకపోవడం

పంచ్‌లైన్
'అరణ్య' రోదన ◆

## కృతికి దక్కిన భాగ్యం

పౌరాణిక చిత్రాల్లో అవకాశం వస్తే... నటీనటులంతా స్ట్రిక్ట్ అయిపోతారు. ఆహార నియమాలు మార్చేస్తారు. మడి, తడి అంటూ ఆచారాలు పాటిస్తుంటారు. కృతీసనన్‌కీ అలాంటి పాత్ర దక్కింది.

'ఆదిపురుష్'లో ప్రభాస్ రాముడైతే... కృతి సీత. నిజానికి గ్లామర్ పాత్రలు పోషించే కృతికి సీత పాత్రేమిటో? అని చాలామంది పెదవి విరిచారు.

కానీ...ఈ పాత్రతో అయినాకాస్త పద్ధతిమార్చుకుంటుందని ఆశించారు.

కానీ కృతిమాత్రం తగ్గేది లేదంటోంది. ఇటీవల ఇన్‌స్టగ్రామ్‌లో కొన్నిఫోటోల్ని పోస్ట్‌చేసింది. అందులో... ఇదివరకటికంటే హాట్‌గా దర్శనమిచ్చింది. దాంతో సీతగాకనిపించేది ఈ అమ్మాయేనా' అంటూ అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. ◆



Review

# రంగ్ దే!

## రంగులే... రంగులు

జీవితం అంటే అనే అనుభవాల రంగుల హరివిల్లు. ఒక్కొక్కరు ఒక్కో రంగుకు కనెక్ట్ అయిపోతారు... ఒక్కో అనుభవం ఒక్కొక్కరిని ఒక్కోలా మార్చేస్తుంది. ఓ చిన్నపాప స్నేహితురాలిగా దొరికిందనే ఆనందం, కానీ అదే పాపవల్ల కాలనీలో తనకున్న క్రేజ్ పోయిందనే బాధ, ఆ పాపవల్లే తరచు తిట్లు తినాల్సివస్తోందన్న కసి అన్నీ కలిసి చికాకు, భరించ లేనితనంగా మారితే... అదే ఈ వారం విడుదలైన రంగ్ దే.

నితిన్-కీర్తిసురేష్ నటించే వెంకీ అట్లూరి సినిమా రంగ్ దే. కథేమీ కొత్తది కాదు. పక్కపక్క ఇళ్ళలో వుంటూ గిల్లికజ్జాలు పెట్టుకునే అమ్మాయి, అబ్బాయిలు చివరికి ఎలా ఒకరికి ఒకరు దగ్గరయ్యారన్నది కథ. ఇలాంటి లైన్‌తో చాలా సినిమాలు వచ్చాయి. ఇంతకీ ఆ రొటీన్ టచ్ వున్న కథేంటీ అంటే....అర్జున్(నితిన్) చిన్నప్పుడే పక్కింట్లోకి వచ్చి నేస్తం అవుతుంది అనుపమ (కీర్తి).

కానీ అనుపమ కారణంగా తరచు తండ్రితో తిట్లు తింటూ వుంటాడు. దాంతో అనుపమను ద్వేషిస్తూ వస్తాడు. అయితే అనుపమ మాత్రం అర్జున్ అంటే చాలా ప్రేమగా వుంటుంది.

ఇలాంటి నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో అను మెడలో అర్జున్ తాళి కట్టాల్సి వస్తుంది. ఎడమొహం పెడమొహంగా వుండే ఇద్దరూ పెళ్ళిచేసుకున్న తరువాత ఏమైందన్నది మిగిలిన సినిమా.

ఇంతకు ముందు వచ్చిన సినిమాలకు,రంగ్ దేకు తేడా ఏమిటంటే, హీరో ప్రారంభంనుంచి చివరి వరకు హీరోయిన్ అంటే చిరాకు, ద్వేషంతోనే ఉంటాడు. పెళ్ళయినా, బిడ్డకు తండ్రి కాబోతున్నా కూడా. ఇంటర్వెల్ బ్యాంగ్‌కో, క్లైమాక్స్‌కన్నా ముందుగానో మారిపోవడం, మళ్ళీ ఆ తరువాత మరోలా ముగించడంలాంటి వ్యవహారాలు వుండవు.





రంగ్ దే తొలిసగం రొటీన్‌గా స్టార్ట్ అవుతుంది. చదువులో వెనుకపడిన సగటు కుర్రాడు,అల్లరిచిల్లరి వ్యవహారాలు, ఇంట్లో తిట్లు చివాట్లు ఇలా.

కొత్త సీన్లు అంతగా ఉండవు.కొత్త నటులు, డైలాగులు మాత్రమే. ఇలాంటి తొలిసగం హీరో, హీరోయిన్ల పెళ్ళికి దారితీసే ట్విస్ట్‌తో ముగుస్తుంది. తొలి సగంలో అలరించేవి రంగులే రంగులే... పాట, అలాగే బ్రహ్మాజీ కామెడీ ఎపిసోడ్.

ద్వితీయార్థం ప్రారంభంనుంచి సినిమా పక్కాగా గాడిలోపడినట్లు అనిపిస్తుంది. వెన్నెల కిషోర్ ఎంట్రీ థియేటర్లో సందడికి స్విచాన్ చేస్తుంది. అక్కడినుంచి సినిమా దుబాయ్‌కు చేరుకున్నాక కాస్త మందగించినట్లు అనిపిస్తుంది. సినిమా ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ ఇరవైనుంచి ముప్పై నిమిషాలు మంచి మార్కులు సంపాదిస్తుంది. ఆ ఇరవైనుంచి ముప్పైనిమిషాలు భావోద్వేగసన్నివేశాలతో సాగి జనాలకు నచ్చుతుంది. దాంతో ఓ మంచి ఫీల్‌తో ప్రేక్షకుడు బయటకువచ్చి సినిమాకు మంచి మార్కులు వేసేస్తాడు.

నిజానికి వెంకీఅట్లూరి దర్శకుడిగా సక్సెస్ అయ్యాడు. అందులో సందేహం లేదు. కానీ రైటర్‌గా మాత్రం ఇంకా కాస్త దిగువనే వున్నాడు. సినిమాలో రైటర్‌గా సత్తా చూపించాల్సిన అవసరం చాలా కనిపించింది. బరువైన సన్నివేశాలను కూడా సాదాసీదాగా పాస్ అయిపోవడానికి కారణం రైటర్‌గా విఫలం కావడమే. ఇవే సీన్లు త్రివిక్రమ్, బుర్రా లాంటి రైటర్ల చేతిలో పడితే వేరే రేంజ్‌లో వుంటాయి.

అప్పుడు సినిమా స్థాయికూడా వేరుగా వుంటుంది.

ఇది ఇటు భావోద్వేగ సన్నివేశాలతోపాటు కామెడీ సీన్లకు కూడా వర్తిస్తుంది. ఇది ఒక్కటే రంగ్ దేకు మైనస్ పాయింట్. ప్లస్ పాయింట్ల విషయం చూస్తే, పిసి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ, ప్రకాష్ ఆర్ట్ వర్క్ కలిసి సినిమాను కలర్‌ఫుల్‌గా మార్చేశాయి. ప్రతి ఫ్రేమ్ రంగుల మయమే. పిసి శ్రీరామ్ సినిమాటోగ్రఫీనే సినిమాను సగం నిలబెట్టేసింది.

దేవీశ్రీప్రసాద్ మూడు పాటలు బాగా చేశాడు. నేపథ్య సంగీతం పక్కాగా సెట్ అయ్యింది. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. ఇవన్నీ కలిసి వెంకీ అట్లూరికి చాలావరకు సాయంచేసేశాయి.

నితిన్-కీర్తి సురేష్ సెటిల్డ్‌గా నటించారు. ఎమోషన్ సీన్లలో కీర్తి ఓ మెట్టుపైనే వుంటుంది. బ్రహ్మాజీ, వెన్నెల కిషోర్ బాగానే నవ్వించారు. మొత్తంమీద ఫరవాలేదు అనే రేంజ్‌కు చేరుకుంది రంగ్ దే.

ప్లస్‌పాయింట్స్...
సినిమాటోగ్రఫీ, క్లైమాక్స్, పాటలు, కీర్తి సురేష్

మైనస్‌పాయింట్స్...
రైటింగ్ పార్ట్

పంచ్‌లైన్
రంగుల హరివిల్లు

-వి.రాజా
90000 15131

## ఎలా ఆడుతున్నాయి?

• బాక్సాఫీస్ డల్‌గాఉంది. 'గాలిసంపత్', 'శ్రీకారం', 'మోసగాళ్ళు', 'చావుకబురు చల్లగా' సినిమా బాక్సా ఫీస్‌దగ్గర వసూళ్ళు రాబట్టడంలో దారుణంగావిఫలమయ్యాయి. ఇప్పటికీ ఇంకా'ఉప్పెన', 'జాతిరత్నాలు' సినిమాలే కలెక్షన్లు సంపాదిస్తున్నాయి.

• 'మోసగాళ్ళు' సినిమా డైరక్ట్ విడుదల చేసుకున్నారు. టోటల్ వాషవుట్ అయిపోయింది.

• 'చావుకబురు చల్లగా' కూడా డైరక్ట్ రిలీజ్‌నే. అయితే చాలా చిన్న బడ్జెట్ కావడంవల్ల విడుదలకు ముందే సేఫ్ అయిపోయారు.

'శ్రీకారం' సినిమా సగానికి సగం ఆవిరి ఐపోయినట్లే. 'గాలి సంపత్' సినిమా బయ్యర్లు ఇప్పుడు నిర్మాత తరువాత సినిమాకోసం ఆత్రుతగా వెయిట్ చేస్తున్నారు. ఈ నష్టాలు అక్కడ పూడ్చుకోవాలని.



## బుల్లితెరను మరువను

బుల్లితెర నుంచి వెండితెరకు చేరిన మౌనీ రాయ్ తాను నడిచివచ్చిన దారిని మరువనే మరువనంటున్నది. ధారావాహిక లేదా ఏదైనా మంచి కార్యక్రమం అవకాశం వస్తే తిరిగి టెలివిజన్‌లో నటిస్తానని చెప్తోంది. "సాధారణంగా వెండితెరకు వచ్చేసిన తారలు మళ్ళీ టెలివిజన్‌లో నటించాలంటే చిన్నతనంగా భావిస్తుంటారు.

కాని, నేనలా కాదు. నేను పొందుతున్న అవకాశాలకు, గుర్తింపుకుకారణం టెలివిజనే.ఆ విషయాన్ని మర్చిపోను" అంటున్నది.



Scanned with CamScanner

# మేడమ్ కామా (1861-1936)

# చివరి రోజుల్లో...



సోషలిజంగురించి,మహిళల సమాన హక్కుల గురించి మాట్లాడినవారు, పోరాటం చేసిన వారున్నారు. కాని ఆ మహిళల గురించి ఈ తరానికి తెలియదు. అన్ని ఆలోచనలు కొందరు వ్యక్తులకు, కొన్ని కుటుంబాలకు పరిమితంచేస్తూ సాగించిన చారిత్రకనిర్మాణం, ప్రచారం మన దేశ స్వాతంత్ర్యపోరాట వీరుల్లో అనేకమందిని అనామకులుగా మిగిల్చింది.

భారతదేశంలో స్త్రీలకు సరైన అవకాశాలు లేవు, అణచివేతకు గురయ్యారు అనే పాశ్చాత్యులు చెప్పిన మాటలనే వాస్తవంలాగా జాతి మొత్తం అంగీకరించేలా చెయ్యగలిగారు. ఐతే భారత స్వాతంత్ర్య పోరాటంలో లింగభేదంలేకుండా అందరూ పాల్గొన్నారు. అందులో అత్యంత ప్రముఖురాలు మేడమ్ బిఖాజి కామా.

'జాతి నిర్మాణంలో మహిళలు పోషించే పాత్రను విస్మరించకండి' అని ఇరవయ్యో శతాబ్దంలోనే హెచ్చరించిన సాహస వనిత మేడమ్ కామా. అంతర్జాతీయ సదస్సుల్లో భారత స్వాతంత్ర్య భావజాలంగురించి, దేశంలో జరుగుతున్న పోరాటం,కోల్పోతున్న ప్రాణాలు, బ్రిటీష్ దమనకాండలగురించి ఐరోపా ఖండంలో విస్తృతంగా ప్రచారం చేసింది బిఖాజీ కామా.

ఆమె విప్లవ వనిత. బ్రిటీష్ పాలకులు ఆమె పేరు చెపితే భయపడేవారు. ఆ వనిత భారతదేశం తిరిగి వస్తే, స్వాతంత్ర్య పోరాటం తీవ్రమవుతుందని భావించింది బ్రిటీష్ ప్రభుత్వం. మూడు దశబ్దాలపాటు ఆమెను భారత్‌కి రాకుండా నిషేధించింది. అయినా ఆమె ఏనాడూ వెనకడుగు వేసింది లేదు.

అరెస్టు అవకుండా ఐరోపా ఖండంలోని ఇతర దేశాలలో స్వాతంత్ర్య భావజాలాన్ని భారతదేశం తరపున ప్రచారం చేసింది. బ్రిటీష్‌వారికి చిక్కివుంటే ఆమెను అండమాన్ జైలుకు పంపాలని నాటి పాలకులు పథకం వేశారు. 1861, సెప్టెంబరు 24న భిఖాజీ కామా ఒక సంపన్న పార్శీ వ్యాపార కుటుంబంలో పుట్టింది. వారి కుటుంబం వ్యాపారంతోపాటు విద్యా, సామాజిక సేవారంగాలలోనూ ముందుండేది.

ఆ రోజుల్లోనే కాలేజీ చదువులవరకు వెళ్ళింది. పలు భాషలు నేర్చుకుంది. ఆ కాలంలో 24 ఏళ్ళకు అమ్మాయి పెళ్ళంటే ఆశ్చర్యమే. బిఖాజీ కామా స్వాతంత్ర్య పోరాటంవైపు వెళ్ళాలనుకుంది.

కుటుంబ ఒత్తిడిమీద 1885లో వివాహం చేసుకుంది. భర్త రుస్తుంజీ కామా బ్రిటీష్ పాలకుల అభిమాని. వారి పాలనే మేలనే ఆలోచనలో ఉన్నవాడు. సంవత్సరములోనే దంప తులమధ్య సైద్ధాంతిక విభేదాలు వచ్చాయి. ఆసమయంలో బొంబాయిలో ప్లేగ్ ప్రబలింది. వేలమంది మరణిస్తున్నారు.

బాధితుల సేవలోకి దిగింది కామా. ఎంతోమందిని ఆదుకున్న కామాకే ప్లేగ్ వచ్చింది. అదృష్టంకొద్దీ మేడమ్ కామా బయటపడినా ఆరోగ్యం దెబ్బతిన్నది. కోలుకునేందుకు లండన్ వెళ్ళింది. అలా 1902లో ఆరోగ్యంకోసం ఇంగ్లండ్ వెళ్ళిన కామా తిరిగి ఆరోగ్యము చెడిపోయేవరకు భారత్ రాలేకపోయింది.

మూడు దశాబ్దాలకుపైగా మాతృభూమిమీద అభిమానం, దానిని చూడలేక పోతున్నానే అనే బాధ, బ్రిటీష్ గూఢచర్యం మధ్య మేడమ్ కామా తన జీవితాన్ని గడపాల్సివచ్చింది.

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనను అని కాగితంమీద రాసిస్తేనే భారత్‌కి పోనిస్తాం అన్న బ్రిటీష్‌వారిమీద కోపంతో అసలు 'నీ దేశమే నాకు వద్దు' అంటూ ఫ్రాన్స్‌కి చేరింది.

ప్యారిస్‌లో ఉంటూ విప్లవకారులకు సహాయపడింది. విప్లవవీరుడు వీరసావర్కర్‌తో కలిసి పని చేసింది.ఐరోపాలో ఉండగానే తొలి భారతీయ జాతీయ పతాకం రూపొందించింది మేడమ్ కామా.

ఆమెది త్రివర్ణ పతాకమే. పైన ఆకుపచ్చ, మధ్యలో తెలుపు, కింద ఎరుపు రంగుల పతకం అది. ఆకుపచ్చ రంగుమీద ఎనిమిది కమలాలు నాడున్న ఎనిమిది రాష్ట్రాలు. తెలుపుమీద వందేమాతర నినాదం. ఎరుపుమీద సూర్యచంద్రులు.

ఆ పతాకాన్ని జర్మనీ నగరంలోని స్టుగార్డ్‌లో ఎగరవేయటమే కాదు, అక్కడికి వచ్చిన ఇతర దేశాల సభ్యులందరిచేత దానికి సెల్యూట్ చేయించింది. నాడు ఆమె ఎగరవేసిన ఆ జాతీయ జెండా నేటికీ పూణేలోని కేసరి మ్యూజియంలో భద్రంగా ఉంది.

ఈజిప్ట్ దేశం వెళ్ళింది ఒక సమావేశానికి.అది ముస్లిమ్ దేశం. ఆ దేశ వేదికమీదనుండి 'ఏరి మహిళలు... మీ తల్లులు, సోదరీమణులు, భార్యలను సమావేశాలకు రానివ్వరా!' అంటూ ప్రశ్నించిన ధైర్యశాలి ఆమె. ఒక దశలో ఫ్రాన్స్, బ్రిటీష్‌వారు మిత్రులయ్యారు. బ్రిటీష్‌వారి ఒత్తిడులకు లొంగి ఫ్రాన్స్ కూడా ఆమెమీద ఆంక్షలు విధించింది.

అయినాసరే మేడమ్ కామా తన పోరాటాన్ని ఆపలేదు. ఒకవైపు స్వాతంత్ర్య పోరాటం, ఆ పోరాటానికి దూరంగా తాను విదేశాల్లో ఉండాల్సిరావటం మేడమ్ కామాని మానసికంగా ఒత్తిడికి గురిచేసింది.

పోరాటంమధ్య ఇతర నాయకులతో కలిసివుండాల్సిన తాను ఒక దేశం కాని దేశంలో బందీలాగా మూడు దశాబ్దాలు జీవితం గడపాల్సిరావటం వేదనకు గురిచేసింది. ఆ ఒత్తిడి ఫలితంగా 1934లో మేడమ్ కామాకి పక్షవాతం వచ్చింది.

అయినా దానిని తట్టుకుని నిలబడింది.ఆ వ్యాధి ఆమెలో మాతృదేశంపట్ల దిగులు పెంచింది. మళ్ళీ మళ్ళీ బ్రిటీష్ పాలకుల అనుమతిని అడిగింది.

ఆమె ఇక ఎటువంటి పోరాటంలో పాల్గొనలేని స్థితిలో ఉందన్న నిర్ణయానికి వచ్చిన బ్రిటీష్ పోలీసులు మేడమ్ కామాకి అనుమతిని ఇచ్చారు.

అప్పుడు కూడా దేశద్రోహ చర్యలకు పాల్పడనన్న ఒప్పందంతోనే అనుమతించారు. 1935లో బొంబాయి చేరింది. తన స్వదేశం చేరిన ఆనందం, ఆ మాతృభూమిని ముద్దాడి పులకించింది కాని, ఆమె కోరుకున్న రీతిలో స్వాతంత్ర్య పోరాటంలోకి దూకలేని ఆరోగ్య పరిస్థితులు. తల్లి, తండ్రి అప్పటికే కాలం చేశారు. దాదాపుగా బొంబాయిలో ఒంటరితనం. స్వదేశంలో ఒక్క సంవత్సరం స్వాతంత్ర్యం కోసం ఎదురుచూస్తూ 1936లో మరణించింది.

తన సంపద మొత్తం అనాథ శరణాలయానికి రాసి, తనకంటూ ఏమీ మిగుల్చుకోకుండా వెళ్ళిపోయిన వీరవనిత భిఖాజీ కామా.

> **'జాతి నిర్మాణంలో మహిళలు పోషించే పాత్రను విస్మరించకండి' అని ఇరవయ్యో శతాబ్దంలోనే హెచ్చరించిన సాహస వనిత మేడమ్ కామా. ఆమె విప్లవ వనిత. బ్రిటీష్ పాలకులు ఆమె పేరు చెపితే భయపడేవారు. ఐరోపాలో ఉండగానే తొలి భారతీయ జాతీయ పతాకం రూపొందించింది మేడమ్ కామా.**



Scanned with CamScanner

## ఉత్తమ ప్రశ్న-సమాధానం

➜ డి.వి.చంద్రశేఖర్, కర్నూలు

**దేవుడెందుకు కనిపించడు?**

కళ్ళు మూసుకొని అతణ్ణే ధ్యానిస్తారుకనుక.

➜ ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్

**తెలుగు, ఇంగ్లీష్ భాషల మధ్య తేడా?**

వచ్చినా రానట్లు మాట్లాడేది తెలుగు, రాకున్నా వచ్చినట్లు మాట్లాడేది ఇంగ్లీష్.

➜ బి.ప్రసాదరావు, హైదరాబాద్


**కళ్ళ డాక్టర్ కంగారుపడేదెప్పుడు?**

'నా కళ్ళు కామంతో మూసుకుపోతున్నాయి పరీక్షించండి' అని పేషెంట్ అన్నప్పుడు.

➜ ఎల్.లక్ష్మీనాయుడు, విశాఖపట్నం

**పెళ్ళిలో నవదంపతులకు 'చుక్క' ఎందుకు చూపిస్తారు?**

తర్వాత జీవితమంతా 'చుక్కలు' కనిపిస్తాయని.



# ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్నకు ₹500

ప్రతి ప్రశ్నకు ₹300 బహుమతి

➜ జి.ఎస్.శ్రీనివాసరావు, విజయనగరం

**గడసరి కోడలు?**

'అత్తయ్యా! నీవు నా బిడ్డను ఆడించు నేను నీ కొడుకును ఆడిస్తాను' అని చెప్పేది.

➜ ఎస్.ఎస్.చంద్రబోస్, విశాఖపట్నం

**నన్ను 'విశ్రాంతి' తీసుకోవడానికీ, 'సింగపూర్' కాని, 'అమెరికా'గాని డాక్టర్ వెళ్ళమన్నారని 'భార్య' అంటే 'భర్త' ఏమంటాడు?**

ఇంకో డాక్టర్‌దగ్గరకి వెళదామంటాడు.

➜ బి.పి.రంగారెడ్డి, కరీంనగర్

**మనం మాట్లాడకుండానే చేసే 'విమర్శ'?**

ఆవులింత.

**ఎక్కడ నిస్వార్థత ఎంత ఎక్కువగా ఉంటుందో, అక్కడ విజయం అంత ఎక్కువగా ఉంటుంది.**

# B హ్యాపీ

**దయాకర్**: చెవులు సరిగ్గా వినిపించకపోవటంతో డాక్టరుకు చూపించుకోవటానికి వెళ్ళాడు. డాక్టరు పరీక్షించి చెముడు వచ్చింది మీకు అని చెప్పాడు.

అంతేకాక, "కొత్తగా ఓ కంపెనీవారు మిషన్ కనిపెట్టారు. అది చెవిలో పెట్టుకుంటే చక్కగా వినిపిస్తోంది. మిగిలినవాటికంటే ఇవే చాలా బాగున్నాయి. నేను వాడుతున్నాను. మీరూ వాడండి..." అని చెప్పాడు అప్పుడు.

**దయాకర్**: డాక్టరు,ఏ కంపెనీ తయారుచేసింది?

**డాక్టరు** : ఇప్పుడు 4.30 అయ్యింది టైము.

కాలనీలో ఒకరోజు పొద్దున్నే పెద్దగా అరుస్తూ తాగుబోతులు రోడ్డుమీద వెళుతున్నారు.

ఆ గొడవకి కోపం వచ్చి సూర్యకాంతం, కిటికీ లోంచి అరిచింది- "తాగుబోతు చచ్చినాళ్ళలారా! నోర్మూసుకుపోండీ. పొద్దున్నే తయారయ్యారు"

ఆమెను ఓ తాగుబోతు గట్టిగా అడిగాడు "దేవదాసు ఈ సందులోనేగా వుండేది?"

**సూర్యకాంతం** : "అవును"

**తాగుబోతు** : "అయితే మాలో దేవదాసు ఎవరో చెప్పు. మిగిలినవాళ్ళం వెళ్ళిపోతాం"

తన 90 ఏళ్ళ మేనత్తను చూడటానికి హాస్పిటల్‌కి వెళ్ళాడు వెంగళప్ప. వెళ్ళేసరికి ఆమె నిద్రపోతూవుంది. లేచేదాకా ఆగుదామని, అక్కడున్న పుస్తకాలు తిరగవేశాడు. ఒక కప్పునిండా బాదంపప్పులు కనిపించాయి. పుస్తకాలు చూస్తూ ఒక్కొక్కటిగా అన్నీ తినేశాడు.

మేనత్త నిద్ర లేచి మేనల్లుడివంక, కప్పువంకా చూసింది. వెంగళప్ప బాధగా చెప్పాడు "అత్తయ్యా! ఏమనుకోకు నీవన్నీ తినేశా"

మేనత్త చెప్పింది "పర్లేదులేరా.నేను చాక్లెట్లు అన్నీ తినేశా. పళ్ళు లేవుగా అని కప్పులో పెట్టా"

రంగబాబు చెట్లు కొట్టటానికి ఒక రంపం కొనాలనుకున్నాడు. షాపుకు వెళ్ళాడు.

షాపు ఓనరు "ఉన్నదాంట్లో ఈ రంపం మంచిది. దీంతో రోజుకు 100 చెట్లు కోయవచ్చు" అని చెప్పాడు రంగబాబు. దాన్ని కొనుకుని వెళ్ళి ఆ రోజు రాత్రివరకు కష్టపడ్డాడు.

అయినా సరే 2 చెట్లే కోయగలిగాడు. ఇలా కాదని మరుసటి ఉదయం 4 గంటలకే లేచి రాత్రి 10 గంటలవరకు పనిచేశాడు. ఈ రోజు 5 చెట్లుకొట్టాడు. అయినా రంగ బాబుకు సంతోషం లేదు.

"షాపువాడు 100 చెట్లు కొట్టవచ్చు అన్నాడు. కానీ నేను 5 చెట్లే కొట్టగలిగాను. అంటే రంపంలో లోపం వుందా"ని షాపువాడిదగ్గరకెళ్ళి అడిగాడు.

షాపు ఓనరు రంపం అంతా పరీక్షించి చూశాడు. అంతా బానే వుంది అంటూ స్విచ్ ఆన్‌చేశాడు సర్రని శబ్దం వచ్చింది. రంగబాబు ఆశ్చర్యంతో "అదేమి శబ్దం" అని నోరు తెరిచాడు.

**అరవింద్** : తనింట్లో కొత్తగా చేరిన కుర్ర పని మనిషి రంగమ్మపై మనసుపడ్డాడు.

ఒకరోజు ఇంట్లో ఎవరూ లేనప్పుడు, ఆమె మనసు గెలుచుకోవాలని లైట్లు ఆపి, ఇల్లంతా కొవ్వొత్తులు వెలిగించిపెట్టి, ఎదురుచూస్తూ కూర్చున్నాడు.

రంగమ్మ వచ్చింది. కొవ్వొత్తులు చూసింది.కరెంటు లేదు.ఇవాళ పనిచేయనక్కరలేదని వెళ్ళిపోయింది.


రజని భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్ళింది. రెండో రోజే భర్తకు ప్రేమగా ఫోనుచేసింది. "ఏమండీ! మీరు వెంటనే వచ్చి నన్ను తీసుకువెళ్ళండి"

ప్రభాస్ అడిగాడు- "ఏంటే, అప్పుడే కోపం తీరిందా?" అని.

**రజని** : లేదండీ. ఇక్కడ పిచ్చబోరుకొడుతోంది. ఇక్కడ అమ్మ, చెల్లి, తమ్ముడు, నాన్న, వదిన, మరదలు, అందరితో గొడవపడ్డానండీ. అయినా ఏమిటో! మీతో గొడవపడితే వచ్చే మజా వీళ్ళతో పడితే రావట్లేదండీ.

Editor : VEMURI BALARAM Managing Editor : MANI CHANDANA Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002
Printed and Published by the owner VEMURI BALARAM Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 6832 Mktg. 243 3938

Scanned with CamScanner




Scanned with CamScanner




RNI 38008 / 1984 REGD NO.VJ / 025 / 2021-23 POSTING ON TUESDAY OF EVERY WEEK TOTAL PAGES 76 (Including Cover Pages)

Scanned with CamScanner